# 2022 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి

# రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై

## భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక

SUPREME AUDIT INSTITUTION OF INDIA

लोकहितार्थ सत्यनिष्ठा

Dedicated to Truth in Public Interest

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

*2023 లో 1 వ నివేదిక*

# విషయసూచిక


| | సంబంధిత | |
|---|---|---|
| | పేరా | పేజి |
| **ముందుమాట** | | vii |
| **కార్య సంగ్రహం** | | ix |
| **అధ్యాయం -1 అవలోకనం** | | |
| రాష్ట్ర స్వరూపం | 1.1 | 1 |
| రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదికకు ప్రాతిపదిక, విధానం | 1.2 | 4 |
| ఆడిట్ నివేదిక కూర్పు | 1.3 | 4 |
| ప్రభుత్వ పద్దుల కూర్పు – అవలోకనం | 1.4 | 5 |
| బడ్జెట్ ప్రక్రియ | 1.5 | 7 |
| ఆర్థిక స్థితిగతుల స్థూల చిత్రం | 1.6 | 8 |
| ప్రభుత్వ ఆస్తులు, చెల్లింపు బాధ్యతల స్థూల చిత్రం | 1.7 | 8 |
| ద్రవ్య నిల్వ: లోటు,మొత్తం ఋణ అంశాలలో లక్ష్య సాధన | 1.8 | 9 |
| సారాంశం | 1.9 | 17 |
| **అధ్యాయం-2 రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు** | | |
| పరిచయం | 2.1 | 19 |
| 2020-21తో పోలిస్తే 2021-22 సంవత్సరంలో కీలకమైన ద్రవ్య సూచికలలో వచ్చిన ముఖ్యమైన మార్పులు | 2.2 | 19 |
| వనరుల లభ్యత, వినియోగం | 2.3 | 19 |
| రాష్ట్ర ఆదాయ వనరులు | 2.4 | 21 |
| వనరుల వినియోగం | 2.5 | 31 |
| ప్రజా పద్దు | 2.6 | 48 |
| ఋణ నిర్వాహణ | 2.7 | 51 |
| హామీలు - ఆకస్మిక చెల్లింపు బాధ్యతలు | 2.8 | 63 |
| నగదు నిల్వల నిర్వహణ | 2.9 | 65 |
| ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఆస్తులు, ఋణ బాధ్యతల పంపకం | 2.10 | 67 |
| సారాంశం | 2.11 | 67 |
| సిఫార్సులు | 2.12 | 68 |
| **అధ్యాయం -3 బడ్జెట్ నిర్వహణ** | | |
| పరిచయం | 3.1 | 69 |
| బడ్జెట్ తయారీ ప్రక్రియ | 3.2 | 69 |
| ఆర్థిక జవాబుదారీతనం, బడ్జెట్ సమీక్ష | 3.3 | 71 |
| వినిమయ పద్దులు | 3.4 | 72 |
| బడ్జెటులో కేటాయించిన నిధుల వినియోగం | 3.5 | 74 |

| | సంబంధిత | |
|---|---|---|
| | పేరా | పేజి |
| బడ్జెట్‌లోని వ్యత్యాసానికి అసంపూర్తి వివరణ/వివరణ ఇవ్వకపోవడం | 3.6 | 75 |
| బడ్జెట్ మరియు అకౌంటింగు ప్రక్రియ సమగ్రత పై వ్యాఖ్యలు | 3.7 | 76 |
| అనుబంధ బడ్జెట్ – విలువ | 3.8 | 78 |
| పునః కేటాయింపులు | 3.9 | 81 |
| గ్రాంట్లు /అప్రోప్రియేషన్లలో పెద్ద మొత్తంలో పునరావృతమౌతున్న మిగుళ్లు | 3.10 | 83 |
| అధిక వ్యయం, వ్యయ క్రమబద్ధీకరణ | 3.11 | 86 |
| ఎంచుకున్న గ్రాంట్ల సమీక్ష | 3.12 | 87 |
| సారాంశం | 3.13 | 90 |
| సిఫార్సులు | 3.14 | 90 |
| **అధ్యాయం –4 పద్దుల నాణ్యత, ఆర్థిక అంశాల నివేదన పద్దతులు** | | |
| పరిచయం | 4.1 | 93 |
| రాష్ట్ర సంచిత నిధికి వెలుపల ఉన్న నిధులు | 4.2 | 93 |
| ఆర్థిక సంవత్సరంలో చెల్లించవలసిన బకాయిలు | 4.3 | 95 |
| వివిధ అమలు సంస్థలకు నేరుగా నిధులు బదలాయించడం | 4.4 | 95 |
| సంక్షిప్త కంటింజెంట్ (ఏసీ) బిల్లులు | 4.5 | 96 |
| వినియోగ ధృవపత్రాలు | 4.6 | 97 |
| వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలు | 4.7 | 98 |
| ఆమ్ని బస్ చిన్న పద్దు 800 వినియోగం | 4.8 | 100 |
| అనామతు, జమల నిల్వలు | 4.9 | 102 |
| భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రమాణాల అమలు | 4.10 | 104 |
| స్వయంపాలక సంస్థల వార్షిక పద్దుల పమర్పణ | 4.11 | 105 |
| ప్రభుత్వ రంగ సంస్థల వార్షిక పద్దుల సమర్పణ | 4.12 | 106 |
| స్థానిక నిధుల డిపాజిట్లు | 4.13 | 107 |
| ఆర్థిక, ఆర్థిక వ్యవస్థల నిర్వహణ | 4.14 | 108 |
| పద్దుల నాణ్యత –సకాలంలో సమర్పించుట | 4.15 | 111 |
| ఆడిట్ నివేదికల మీద తదుపరి చర్యలు | 4.16 | 111 |
| సారాంశం | 4.17 | 111 |
| సిఫార్సులు | 4.18 | 112 |
| **అధ్యాయం –5 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సామాన్య ప్రయోజనాత్మక ఆర్థిక నివేదిక** | | |
| పరిచయం | 5.1 | 113 |
| రాష్ట్ర పీఎస్‌యూల సంఖ్య, వాటి పద్దుల స్థితిగతులు | 5.2 | 113 |
| రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పీఎస్‌యూల తోడ్పాటు | 5.3 | 115 |
| ప్రభుత్వ కంపెనీలు, శాసనబద్ధ సంస్థలలో పెట్టుబడి, బడ్జెటరి సహాయం | 5.4 | 116 |
| పీఎస్‌యూల రాబడులు | 5.5 | 120 |
| సీ ఏ జీ యొక్క పర్యవేక్షణ పాత్ర | 5.6 | 126 |

| | సంబంధిత | |
|---|---|---|
| | పేరా | పేజి |
| సి ఏ జీ పర్యవేక్షణ పాత్ర యొక్క ఫలితాలు | 5.7 | 129 |
| సారాంశం | 5.8 | 132 |
| సిఫార్సులు | 5.9 | 132 |

# అనుబంధాలు



| క్రమ సంఖ్య | అనుబంధం పేరు | పేజి |
|---|---|---|
| 1.1 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్వరూపం | 137 |
| 1.2 | రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితిగతులకు సంబంధించిన కాలక్రమానుగత సమాచారం | 138 |
| 2.1 | 2021-22 లో కేంద్ర వాటా ల్యాప్స్ అయిన కేంద్ర ప్రాయోజిత పథకాల వివరాలు | 141 |
| 2.2 | రాష్ట్ర బడ్జెటేతర ఋణాలు | 142 |
| 2.3 | 2022 మార్చి 31 నాటికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మధ్య నిల్వల పంపకం పరిస్థితి సంక్షిప్తంగా | 143 |
| 3.1 | అనుబంధ బడ్జెటులో వినియోగించని గ్రాంట్ల వివరాలు (₹ ఒక కోటి అంతకు మించి) | 144 |
| 3.2 | అనుబంధ కేటాయింపులు అనవసరమని తేలిన సందర్భాలు (₹ ఒక కోటి అంతకుమించి) | 147 |
| 3.3 | అనుబంధ కేటాయింపులు అనవసరమని తేలిన సందర్భాలు (₹ ఒక కోటి అంతకుమించి) | 149 |
| 3.4 | పునః కేటాయింపు సరిపోలేదని తేలిన సందర్భాలు (₹ ఒక కోటి అంతకుమించి) | 149 |
| 3.5 | పునః కేటాయింపులు అధికమని తేలిన సందర్భాలు (₹ ఒక కోటి అంతకుమించి) | 150 |
| 3.6 | పునః కేటాయింపులు సరిపోలేదని తేలిన సందర్భాలు (₹ ఒక కోటి అంతకుమించి) | 150 |
| 3.7 | ముందుగా ఊహించిన మిగుళ్ళను సరెండరు చేయని సందర్భాలు ( ₹ ఒక కోటి లేదా అంతకన్నా ఎక్కువ) | 151 |
| 3.8 | 2021-22 లో అధిక వ్యయం | 152 |
| 3.9 | గత సంవత్సరాలలో కేటాయింపులకు మించి చేసిన ఖర్చుల్లో ఇంకనూ క్రమబద్ధీకరించవలసినవి | 153 |
| 3.10 | 2014-15 నుండి 2020-21 సంవత్సరాలకు సంబంధించిన అధిక వ్యయాలపై వివరణాత్మక నివేదికలు (ఇఎన్ లు) సమర్పించని మొత్తం | 155 |
| 3.11 | మొత్తం కేటాయింపులలో సరెండర్ చేయబడిన పథకాల వివరాలు — వైద్య, ఆరోగ్య గ్రాంట్లు | 156 |
| 3.12 | 50 శాతం కంటే ఎక్కువ మిగులు ఉన్న పథకాల వివరాలు - వైద్య, ఆరోగ్య గ్రాంట్లు | 158 |
| 3.13 | మొత్తం కేటాయింపు సరెండర్ చేసిన పథకాల వివరాలు - వ్యవసాయ గ్రాంట్లు | 160 |
| 3.14 | 50 శాతం కంటే ఎక్కువ మిగులు ఉన్న పథకాల వివరాలు - వ్యవసాయ గ్రాంట్లు | 162 |
| 4.1 | నిర్వహణలో లేని రిజర్వు నిధులు | 164 |
| 4.2 | స్వయంపాలక సంస్థల పద్దుల సమర్పణ, వాటి ఆడిట్ పరిస్థితి (సిఏజీ (డీపీసీ) చట్టం1971 ,లోని 19, 20 వ సెక్షన్) | 165 |
| 4.3 | ఆడిట్‌కు పద్దులు సమర్పించని సంస్థలు/అథారిటీల వివరాలు (సిఏజీ (డీపీసీ) చట్టం1971 ,లోని 14, 15 వ సెక్షన్) | 167 |
| 4.4 | ఆడిట్‌కు పద్దులు సమర్పించని ప్రభుత్వ రంగ సంస్థల వివరాలు | 174 |
| 4.5 | ఆర్థిక పద్దులలోని నివేదిక 19 లో చూపబడుతున్న కంపెనీల వివరాలు | 179 |
| 5.1 | 2022 నవంబర్ 30 నాటికి సిఏజీ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రంగ సంస్థల (పిఎస్‌యూ) వార్షిక పద్దుల పరిస్థితి | 180 |
| 5.2 | 2022 మార్చి 31 నాటికి ఋణాత్మక నికర విలువ కలిగి ఉన్న పిఎస్‌యూలు | 186 |
| 5.3 | 2022 మార్చి 31 తేదీ నాటికి గడిచిన మూడు సంవత్సరములలో రాష్ట్ర పిఎస్‌యూలలో మూలధన వినియోగం మీద రాబడుల వివరాలు | 188 |

| క్రమ సంఖ్య | అనుబంధం పేరు | పేజి |
|---|---|---|
| 5.4 | 2022 మార్చి 31 తేదీ నాటికి గడిచిన మూడు సంవత్సరములలో రాష్ట్ర పీఎస్‌యూలలో ఈక్విటీ మీద రాబడుల వివరాలు | 190 |
| 5.5 | మేనేజ్‌మెంట్ లెటర్లు జారీ చేసిన పీఎస్‌యూల జాబితా | 192 |
| 6.1 | పారిభాషిక పదాలకు వివరణ | 193 |
| 6.2 | పొడి అక్షరాల వివరణ | 194 |

## ముందుమాట

భారత రాజ్యాంగంలోని 151 వ అధికరణ ప్రకారం రాష్ట్ర శాసనసభ ముందు ప్రవేశపెట్టడం కొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నరుకు సమర్పించే నిమిత్తం ఈ నివేదికను రూపొందించడం జరిగింది.

**ఈ నివేదికలోని అధ్యాయం** 1 లో ఈ నివేదికకు ప్రాతిపదిక, విధానం, కూర్పు, ప్రభుత్వ పద్దుల కూర్పు, బడ్జెటరీ ప్రక్రియలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ద్రవ్య బాధ్యత, బడ్జెటు నిర్వహణ (ఏపీ ఎఫ్ఆర్‌బీఎం) చట్టం లక్ష్యాల పాటింపు రెవెన్యూ మిగులు/లోటు, ద్రవ్య మిగులు/లోటు వంటి కీలక ద్రవ్య కొలమానాల సరళి, ద్రవ్య సంస్కరణల తీరుగా ఉంటాయి.

ఈ నివేదికలోని **అధ్యాయం 2, 3** లలో 2022 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పద్దులు, వినియోగ పద్దులను పరీక్షించగా వెల్లడించిన విషయాలపై ఆడిట్ కనుగొన్న అంశాలు ఉంటాయి. అవసరమైన చోట ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి సమాచారం పొందడమైనది.

**అధ్యాయం** 4 పద్దుల నాణ్యత ఆర్థికాంశాల నివేదిక పద్ధతులు ప్రస్తుత సంవత్సరంలో వివిధ ఆర్థిక నియమాలు పద్ధతులు నిర్దేశాలను రాష్ట్ర ప్రభుత్వం అనుసరించడంపై ఒక అవలోకనాన్ని, పరిస్థితిని తెలియజేస్తుంది.

**అధ్యాయం** 5 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఆర్థిక పనితీరును మరియు చట్టబద్ధమైన ఆడిటర్ల పనితీరును పర్యవేక్షించడం మరియు ప్రభుత్వరంగ సంస్థల (పీఎస్‌యూ) ఖాతాల అనుబంధ ఆడిట్‌ను పర్యవేక్షించడం ద్వారా కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా (సీఏజీ) యొక్క పర్యవేక్షణ పాత్ర ఫలితాలను చర్చిస్తుంది. కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (డ్యూటీలు, అధికారాలు మరియు సేవా షరతులు) చట్టం 1971 (సవరించినట్లు) లోని సెక్షన్ 19ఎ నిబంధనల ప్రకారం ఆంధ్రప్రదేశ్ శాసనసభ ముందు ఉంచడం కోసం ప్రభుత్వ కంపెనీ లేదా కార్పొరేషన్ యొక్క ఖాతాలకు సంబంధించిన ఆడిట్ నివేదికలు ప్రభుత్వానికి సమర్పించబడ్డాయి.

వివిధ ప్రభుత్వ శాఖలలో ఆడిట్ సమీక్ష నియమాల పాటింపుపై ఆడిట్ కనుగొన్న అంశాలు, చట్టబద్ధ సంస్థలు, బోర్డులు, ప్రభుత్వ కంపెనీల ఆడిట్‌లో వెల్లడైన పరిశీలనలు రెవెన్యూ రాబడులపై పరిశీలనలను కలిగిన నివేదికలను విడిగా సమర్పించడం జరుగుతుంది.

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన ఆడిటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఆడిట్ నిర్వహించబడింది.

ఈ తెలుగు నివేదికలో ఏవైనా సందేహాలుంటే, అనువాదానికి మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు

# కార్య సంగ్రహం

## 1 నివేదిక

*2022 మార్చితో ముగిసిన సంవత్సరానికి తనిఖీ చేసిన పద్దుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితిగతులపై ఒక విశ్లేషణాత్మక సమీక్షను ఈ నివేదిక అందిస్తుంది.*

## 2 ఆడిట్‌లో కనుగొన్న విషయాలు

### 2.1 ఆర్థిక పరిస్థితి

*2021-22 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యధికంగా 18.47 శాతం జీఎస్‌డీపీ వృద్ధి రేటును నమోదు చేసింది.*

*ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపిఎఫ్ఆర్‌బిఎం చట్టాన్ని డిశంబరు 2021 లో సవరించింది. 2021-22 నుండి 2025-26 సంవత్సరాలకు గాను ద్రవ్య పరామితుల లక్ష్యాలను/పరిమితులను నిర్దేశిస్తూ జీఎస్‌డీపీ లో మొత్తం బకాయిల లక్ష్యాలను/పరిమితులను లెక్కించడంలో ప్రభుత్వ హామీలు మినహాయించబడినవి. ప్రస్తుత సంవత్సరానికి గాను, గత సంవత్సరంలో మొత్తం రెవెన్యూ రాబడులలో 90 శాతంగా ఉన్న వార్షిక ఇంక్రిమెంటల్ రిస్క్ వెయిటెడ్ హామీల పరిమితిని ద్రవ్య వెసులుబాటును పెంచుకొనుటకు 180 శాతానికి పెంచడమైంది.*

*2017-22 మొత్తం కాల వ్యవధికి గాను రాష్ట్ర ఆర్థిక పరామితులకు సంబంధించిన రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు, ప్రాథమిక లోటులు ఋణాత్మకంగానే ఉన్నాయి.*

*రెవెన్యూ ఖర్చులను మూలధన వ్యయంగా చూపడం, ప్రభుత్వ పద్దులలో ఇతర ఋణాలను లెక్కించకపోవడం వంటి సందర్భాలు ఉన్నాయి. ఫలితంగా, ఈ నివేదికలోనే కాకుండా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై గత కొన్ని సంవత్సరాలకు సంబంధించి సీఏజీ రాష్ట్ర ఆర్థిక ఆడిట్ నివేదికలలో పేర్కొన్న విధంగా, ఈ లోటులు మరింత పెరిగి ఉండేవి.*

*చెల్లించవలసిన ఋణాలు సవరించిన ఏ.పీ.ఎఫ్.ఆర్.బీ.ఎం చట్టంలో నిర్దేశించిన లక్ష్యాలకు లోబడి ఉన్నట్లు చూపినప్పటికీ, బడ్జెటులో చూపని అదనపు ఋణాలను లెక్కలోకి తీసుకున్నట్లైతే అవి లక్ష్యాలకంటే అధికంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వపు అప్పులు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి. 2021-22 సంవత్సరంలో తీసుకున్న ఋణాల్లో ఎక్కువ భాగం రెవెన్యూ ఖాతాను భర్తీ చేసేందుకు వినియోగించడం రాష్ట్రంలో ఆస్తుల కల్పనపై ప్రభావాన్ని చూపడం జరిగింది.*

*(అధ్యాయం 1)*

### 2.2 రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు

*గత సంవత్సరంతో పోలిస్తే 2021-22 సంవత్సరంలో, ప్రధానంగా భారత ప్రభుత్వం ద్వారా బదలాయింపులు 22.90 శాతం పెరగడం వలన రెవెన్యూ రాబడులలో 28.53 శాతం మేర పెరుగుదలను సాధించింది.*

*రెవెన్యూ వ్యయంలో తగ్గుదలగా చూపించవలసిన మొత్తాన్ని రెవెన్యూ రాబడిగా వర్గీకరించడం వలన రాష్ట్ర ప్రభుత్వ రాబడులు ₹ 319.02 కోట్ల మేర పెంచి చూపడం జరిగింది.*

*జీఎస్‌టీ అమలు కారణంగా ఉత్పన్నమయ్యే నష్టాన్ని భర్తీ చేయడం కొరకు జీఎస్‌టీ పరిహారం క్రింద రాష్ట్ర ప్రభుత్వానికి ₹ 6,389 కోట్లు అందాయి. కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ పరిహారాన్ని పాక్షికంగా గ్రాంట్ల రూపంలో (₹ 3,117 కోట్లు) మరియు పాక్షికంగా (₹ 3,272 కోట్లు) బ్యాక్-టు-బ్యాక్ ఋణం రూపంలో అందించింది. ఈ ఋణాన్ని రాష్ట్ర వనరులపై ఎలాంటి తిరిగి చెల్లించాల్సిన బాధ్యత లేకుండా జీఎస్‌టీ పరిహారం నిధిలో వసూలు చేయబడిన సెస్సు నుండి చెల్లించే విధముగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించింది.*

*2021-22 సంవత్సరంలో రెవెన్యూ ఖర్చులు 4.25 శాతం మేర పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం 2021-22 సంవత్సరంలో ₹ 26,380 కోట్ల ఖర్చు చేయని మొత్తాన్ని రాష్ట్ర సంచిత నిధికి ల్యాప్స్ చేయడం గత సంవత్సరంతో పోలిస్తే రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గుదలకు దారితీసింది. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయని నిధులను ల్యాప్స్ చేయడంతో పాటు ఆర్థిక సంఘం సిఫార్సు ద్వారా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆరోగ్య రంగ నిధులను (₹ 488.15 కోట్ల మేర) కూడా ల్యాప్స్ చేసింది. సదరు నిధులను ల్యాప్స్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ చర్య కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉండడంతో పాటు రెవెన్యూ వ్యయాన్ని, రెవెన్యూ లోటును తగ్గించి చూపడానికి దారితీసింది. అంతే కాక, రాష్ట్ర సంచిత నిధిపై వడ్డీ భారాన్ని (₹ 11.33 కోట్ల నిధులను బదిలీ చేయకపోవడం వలన) మోపింది.*

*వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పాస్ త్రూ గ్రాంట్లను సదరు పథకాల సింగల్ నోడల్ ఖాతాలకు బదిలీ చేయాలనే కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ₹ 6,356 కోట్ల మేర వినియోగించని కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను రాష్ట్ర సంచిత నిధికి ల్యాప్స్ చేసింది.*

*రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి సంస్థలకు బదిలీ చేసిన ఆస్తులను ప్రభుత్వ పద్దు నుండి తగ్గించి చూపకపోవడం వలన రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు పెంచి చూపడం జరిగింది.*

*సాధారణ రాష్ట్రాల సగటుతో (మొత్తం వ్యయంలో 14.41 శాతం) పోలిస్తే రాష్ట్ర ప్రభుత్వ మూలధన వ్యయం వాటా (మొత్తం వ్యయంలో 9.21 శాతం) తక్కువగా ఉంది. ఇది రాష్ట్రంలో భౌతిక ఆస్తుల కల్పనను ప్రభావితం చేస్తూ దీర్ఘ కాలంలో ఆర్థికాభివృద్ధిపై ప్రభావం చూపుతుంది.*

*2019-20 సంవత్సరంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధికి సంబంధించిన మొత్తం వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలకు సహేతుకం కానీ పద్ధతిలో మళ్లించి అనుమతులకు అనుగుణంగా కరువు సహాయానికి ఖర్చు చేయకుండా నిరుపయోగంగా ఉంచుట, ఎస్‌డీఆర్ఎఫ్ నియమాలకు విరుద్ధం.*

*గత సంవత్సరంతో పోలిస్తే చెల్లించవలసిన ఋణాలు 6.97 శాతం (₹ 24,257 కోట్లు) పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి బడ్జెటేతర ఋణాల రూపేణా ₹ 1,18,394 కోట్ల బకాయిలు, 2021-22 సంవత్సరాంతానికి గాను డిస్కంలకు చెల్లించవలసిన బకాయిలు (విద్యుత్ బకాయిలకు), నీటి పారుదల ప్రాజెక్టులకు మరియు నీటి సరఫరా పథకాలకు చెల్లించవలసిన చెల్లింపులకు సంబంధించిన తప్పనిసరి బకాయిలు ₹ 17,804.20 కోట్ల మేర ఉన్నవి. ఇవి బడ్జెట్ పత్రాలలో భాగంగా చూపలేదు. ఇది ప్రభుత్వ ఆర్థిక నిర్వహణను, శాసనసభ పర్యవేక్షణ పాత్రను నిర్వీర్యం చేయడమే కాకుండా, కీలకమైన ప్రభుత్వ మౌలిక సదుపాయాల కల్పన పథకాలకు నిధుల కల్పన మీద శాసనసభ నియంత్రణ దాటిపోయే విధంగా ప్రభావము చూపుతుంది.*

*(అధ్యాయం 2)*

## 2.3 బడ్జెటు నిర్వహణ

*పటిష్టమైన బడ్జెట్ నిర్వహణకు, రాబడులు, ఖర్చులకు సంబంధించి ముందస్తు ప్రణాళిక, ఖచ్చితమైన అంచనాలు ఆవశ్యకమౌతాయి. ప్రస్తుత సంవత్సరంలో కేటాయింపుల కంటే అధికంగా ఖర్చు చేసిన లేదా పెద్ద మొత్తంలో నిధులు మిగిలిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఇది ఖర్చుల పర్యవేక్షణ, నియంత్రణలో లోపాలను సూచిస్తుంది. నియంత్రణాధికారులలో ఎక్కువ మంది కేటాయింపులకు, ఖర్చులకు మధ్య వ్యత్యాసాలకు గల కారణాలను ప్రధాన మహా గణకుల (ఎ&ఈ) వారికి వివరించడం లేదు. ఇది ప్రభుత్వంలోని జవాబుదారీతనానికి సంబంధించిన యంత్రాంగంపై ప్రభావాన్ని చూపుతుంది. ప్రజాధన వినియోగంపై విధానపరమైన నియంత్రణను బలహీనపరుస్తుంది.*

*రాష్ట్ర ప్రభుత్వం 2004-05 నుండి 2020-21 సంవత్సరాలకు సంబంధించిన ₹ 3,51,002.61 కోట్ల ఖర్చును క్రమబద్ధీకరించుకోవలసి ఉన్నది. ప్రభుత్వం తన వనరులను వాస్తవంగా అంచనా వేసుకొని, వివేచనాత్మకంగా ఖర్చులను నిర్వహించుకోవాల్సిన అవసరముంది. అదనపు నిధులు ఆవశ్యకమని భావించిన సందర్భాలలో వాటికి శాసనసభ నుండి*

*ముందస్తు ఆమోదాన్ని పొందేలా చూసుకోవాలి.*

*(అధ్యాయం 3)*

## 2.4 పద్దుల నాణ్యత మరియు ఆర్థిక అంశాల నివేదిక పద్ధతులు

*వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలకు ప్రస్తుత సంవత్సరంలో పెద్దమొత్తంలో నిధులను బదిలీ చేసినట్లు చూపుతున్నప్పటికీ, వాస్తవంలో సంబంధిత శాఖల సిబ్బందికి ఖర్చుల నిమిత్తం ఆ నిధులు లభ్యం కాకపోవడంతో వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల నిర్వహణలో స్పష్టత, పారదర్శకత లోపించింది. రాష్ట్ర సంచిత నిధి నుండి వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలకు నిధులను బదిలీ చేసి, ఆ నిధులను వాస్తవంగా ఖర్చు చేయకపోవడం వలన ఖర్చును ఆమేరకు ఎక్కువ చేసి చూపినట్లయింది మరియు శాసనపరమైన అజమాయిషీ లోపించింది. బడ్జెట్ ప్రక్రియ యొక్క మాన్యతను కాపాడుకోవడానికి వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల వాడుకను తగ్గించడం అవశ్యం.*

*స్వయంపాలక సంస్థలు, అభివృద్ధి సంస్థలు/అథారిటీలు, ప్రభుత్వ రంగ సంస్థలు పద్దులను సమర్పించకపోవడం నిర్దేశిత ఆర్థిక నియమాలను మరియు ఆదేశాలను ఉల్లంఘించడం అవుతుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో అంతర్గత నియంత్రణలు సరిగా లేకపోవడాన్ని, పర్యవేక్షణ యంత్రాంగ లోపాన్ని ఇది సూచిస్తోంది.*

*2021-22 సంవత్సరంలో వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలకు సంబంధించి ₹ 11,237.61 కోట్లకు గాను 1,99,616 సర్దుబాట్లకు సంబంధించిన లావాదేవీలు జరిగినవి. సదరు లావాదేవీలు రాష్ట్ర ఆర్థిక నియమావళి/ట్రెజరీ నియమావళిలో ఉన్న నిబంధనలకు విరుద్ధంగా ట్రెజరీ ద్వారా కాకుండా/ట్రెజరీ యొక్క అవసరమైన అనుమతులు లేకుండా కేంద్రీకృత ప్రాసెసింగ్ సెల్ (సీపీసీ) ద్వారా నిర్వహించడం జరిగింది. అంతేకాక, అధిక సర్దుబాటు లావాదేవీలలో సరిపడినన్ని పత్రాలు కనబడలేదు. ఇది ప్రభుత్వ పద్దుల పారదర్శకతను ప్రభావితం చేస్తోంది.*

*రాష్ట్ర ప్రభుత్వం 2021-22 సంవత్సరానికి గాను స్థానిక సంస్థలు డిస్కంలకు చెల్లించవలసిన ₹ 1,351.47 కోట్ల విద్యుత్ బకాయిలను ఆర్థిక సంఘ గ్రాంట్ల నుండి మినహాయించింది. సదరు సంస్థల అనుమతి లేకుండా ఆర్థిక సంఘ గ్రాంట్ల నుండి నిధులను మినహాయించడం స్థానిక సంస్థలకు స్వయంప్రతిపత్తి కల్పించాలనే రాజ్యాంగ ఉద్దేశ్యానికి రాష్ట్ర ప్రభుత్వ చర్య విరుద్ధంగా ఉంది.*

*(అధ్యాయం 4)*

## 2.5 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సామాన్య ప్రయోజనాత్మక ఆర్థిక నివేదిక

*2022 మార్చి 31 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో సీఏజీ పరిధిలోకి వచ్చే మొత్తం 118 పీఎస్‌యూలలో 97 క్రియాశీలకంగా, 21 క్రియారహితంగా ఉన్నవి. మొత్తం 97 క్రియాశీలకంగా ఉన్న పీఎస్‌యూలలో విద్యుత్ రంగానికి సంబంధించినవి 11 కాగా ఇతర రంగాలకు సంబంధించినవి 86 పీఎస్‌యూలు. మొత్తం 97 క్రియాశీలకంగా ఉన్న పీఎస్‌యూలలో 2022 సెప్టెంబర్ 30 నాటికి 47 పీఎస్‌యూల వార్షిక పద్దుల బకాయి మూడు సంవత్సరాల కన్నా తక్కువగా ఉన్నాయి. పీఎస్‌యూలు సమర్పించిన వార్షిక పద్దులు, సమాచారం ద్వారా, 34 క్రియాశీల పీఎస్‌యూల ఆర్థిక పనితీరు మరియు 54 క్రియాశీల పీఎస్‌యూల ఆర్థిక స్థితిని ఈ అధ్యాయంలో విశ్లేషించడం జరిగింది.*

*2021-22 సంవత్సరంలో 34 పీఎస్‌యూలు ₹ 86,101.03 కోట్ల వార్షిక టర్నోవరును నమోదు చేశాయి. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో 7.16 శాతంతో సమానం.*

*2022 మార్చి 31 నాటికి ఈ 54 పీఎస్‌యూలలో మొత్తం ₹ 1,18,108.19 కోట్ల పెట్టుబడికి గాను, వాటిలో రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీ మరియు దీర్ఘకాలిక ఋణాలు ₹ 5,848.13 కోట్లు. సదరు పీఎస్‌యూలలో రాష్ట్ర ప్రభుత్వానికి బకాయిపడి ఉన్న దీర్ఘకాలిక ఋణాలు, 2022 మార్చి 31 నాటికి ₹ 593.46 కోట్ల నుంచి ₹ 881.81 కోట్లకు పెరిగాయి.*

*మొత్తం 34 పీఎస్‌యూలలో 17 పీఎస్‌యూలు లాభాన్ని ఆర్జించగా (₹ 1,483.96 కోట్లు), 17 పీఎస్‌యూలు నష్టాలను*

చవిచూశాయి (₹ 3,723.98 కోట్లు). 2022 మార్చి 31 నాటికి 17 పీఎస్‌యూలలో పేరుకుపోయిన నష్టాలు (₹ 26,531.43 కోట్లు) సదరు పీఎస్‌యూల నికర విలువను (₹ (-) 18,084.34 కోట్లు) పూర్తిగా హరించి వేసాయి. 2022 మార్చి 31 నాటికి ఏపీఎస్‌పీడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ మరియు ఏపీఈపీడీసీఎల్ లో వరుసగా ₹ 13,456.10 కోట్లు, ₹ 9,406.98 కోట్లు మరియు ₹ 7,136.41 కోట్ల మేర నికర విలువ ఋణాత్మకంగా ఉండడం వలన వాటాదారుల నిధులు గరిష్టంగా ఈ మూడు పీఎస్‌యూలలో వాటాదారుల నిధులు హరించుకుపోవడం గమనించడమైనది.

మొత్తం 97 క్రియాశీల పీఎస్‌యూలకు గాను 2022 సెప్టెంబర్ 30 నాటికి 14 పీఎస్‌యూల నుండి మాత్రమే 2021-22 సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికలు పొందడం జరిగింది. 44 పీఎస్‌యూలకి సంబంధించిన వార్షిక పద్దులు మూడు లేదా అంతకన్నా ఎక్కువ సంవత్సరాలు బకాయి పడి ఉన్నాయి. 21 పీఎస్‌యూలు స్థాపించిన నాటి నుంచి ఈనాటి వరకు తమ మొదటి వార్షిక పద్దులను ఇంతవరకూ సమర్పించలేదు.

2021 అక్టోబర్ నుంచి 2022 సెప్టెంబర్ వరకూ సీఏజీ నిర్వహించిన తనిఖీ ఫలితంగా శాసనబద్ధ ఆడిటర్లు మూడు సంస్థలకు సంబంధించిన తమ తనిఖీ నివేదికలను సవరించారు. వార్షిక పద్దులలో ₹ 25.54 కోట్లు లాభదాయకతను, ఆస్తులు/అప్పులుపై ₹ 2,001.68 కోట్లు ప్రభావితం చేసే లోపాలను ఎత్తి చూపుతూ ముఖ్యమైన ఆక్షేపణలను జారీ చేయడమైంది.

(అధ్యాయం 5)

## 1.1 రాష్ట్ర స్వరూపం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విస్తీర్ణం పరంగా భారతదేశంలో 8వ స్థానంలో ఉంది. 1,62,968 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంతో 974 కిలోమీటర్ల పొడవైన కోస్తా తీరాన్ని రాష్ట్రం కలిగి ఉంది. జనాభా పరంగా, 2011 జనాభా లెక్కల ప్రకారం, దేశంలోని మొత్తం జనాభాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనాభా 4.09 శాతం (4.93 కోట్లు) ఉంది. ప్రస్తుత ధరల ప్రకారం 2021-22లో రాష్ట్రం తలసరి ఆదాయం ₹ 2,07,771 గా ఉంది. ఇది భారత దేశ తలసరి ఆదాయం ₹ 1,49,848 కన్నా ఎక్కువ. రాష్ట్రానికి సంబంధించిన సాధారణ మరియు ఆర్థిక సమాచారం ***అనుబంధం 1.1*** లో ఇవ్వడమైనది.

### 1.1.1 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి

రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్డీపీ) అంటే నిర్దిష్టమైన కాల వ్యవధిలో రాష్ట్ర సరిహద్దుల లోపల ఉత్పత్తి అయిన వస్తు సేవల విలువ. ఒక నిర్ణీత కాల వ్యవధిలో జరిగిన ఆర్థికాభివృద్ధి స్థాయిలో వచ్చిన మార్పులను ఇది సూచిస్తుంది. కనుక జీ ఎస్ డీ పీ వృద్ధి ఒక ముఖ్యమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ సూచిక.

ప్రస్తుత ధరల (ఆధార సంవత్సరం 2011-12) ప్రకారం స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ), రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి వృద్ధి సరళి **పట్టిక** 1.1లో ఇవ్వడమైనది.

**పట్టిక 1.1: జీ డీ పీ తో పోలిస్తే జీ ఎస్ డీ పీ పెరుగుదల రేటు సరళి**

| సంవత్సరం | 2017-18 | 2018-19 (టిఆర్ఈ) | 2019-20 (ఎస్ఆర్ఈ) | 2020-21 (ఎఫ్ఆర్ఈ) | 2021-22 (పీఈ) |
|---|---|---|---|---|---|
| **జీడీపీ (₹ కోట్లలో)** | 1,70,90,042 | 1,88,99,668 | 2,00,74,856 | 1,98,00,914 | 2,36,64,637 |
| **వృద్ధి రేటు (శాతం)** | 11.03 | 10.59 | 6.22 | (-) 1.36 | 19.51 |
| **రాష్ట్ర జీ ఎస్ డీ పీ (₹ కోట్లలో)** | 7,86,135 | 8,73,721 | 9,66,099 | 10,14,374 | 12,01,736 |
| **వృద్ధి రేటు (శాతం)** | 14.86 | 11.14 | 10.57 | 5.00 | 18.47 |

***మూలం:*** *గణాంకాలు మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం (ఎంఓఎస్పీఐ); టీఆర్ఈ: మూడవ సవరించిన అంచనాలు; ఎస్ఆర్ఈ: రెండవ సవరించిన అంచనాలు; ఎఫ్ఆర్ఈ: మొదటి సవరించిన అంచనాలు; పీఈ: ముందస్తు అంచనాలు;*

2017-18 నుండి 2020-21 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వృద్ధి రేటు జాతీయ వృద్ధి రేటుతో పోలిస్తే అధిక వృద్ధి రేటును నమోదు చేసింది మరియు ప్రస్తుత సంవత్సరంలో జాతీయ వృద్ధి రేటుతో పోలిస్తే తక్కువ వృద్ధిని నమోదు చేసిందని పై పట్టిక 1.1 నుండి తెలుస్తోంది. 2020-21 సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు తగ్గుదలకు ప్రపంచ వ్యాప్త మహమ్మారి (కోవిడ్ -19) వలన ఏర్పడిన ఆర్థిక సంక్షోభమే ప్రధాన కారణంగా ఉంది.

జీడీపీ మరియు జీఎస్డీపీలను సాధారణంగా వ్యవసాయం, పరిశ్రమలు మరియు సేవల రంగాలను సూచించే విధంగా వరుసగా ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలుగా వర్గీకరించడం జరిగింది. రంగాల వారీగా 2021-22 సంవత్సరంలో దేశ జీఎస్డీపీ వివరాలను **పటం** 1.1లో చూపడమైంది.

**పటం 1.1: 2021-22 సంవత్సరానికి వివిధ రంగాల వారీ జీ ఎస్ డీ పీ**




***మూలం:*** *గణాంకాలు మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం (ఎంఓఎస్‌పీఈ); గమనిక: వ్యవసాయ రంగ పరిశ్రమ మరియు సేవా రంగాల శాతాలు రంగాల వారీ జీడీపీ వాటాల పటంలో జీడీపీ వలెనే సూచించడమైనది మరియు ఉత్పత్తులపై పన్నులు-సబ్సిడీలు మినహాయించబడ్డాయి*

2017-18, 2021-22 సంవత్సరాలలో రాష్ట్ర జీ ఎస్ డీ పీ లో వివిధ రంగాల వాటాలు **పటం 1.2** లో చూపడమైంది.

**పటం 1.2: జీ ఎస్ డీ పీ లో రంగాల వారీ వాటాలలో మార్పు (2017-18 నుండి 2021-22)**




***మూలం:*** *గణాంకాలు మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ, (ఎంఓఎస్‌పీఐ) వెబ్‌సైట్ నుండి పొందిన సమాచారం;*

2021-22లో రాష్ట్ర జీఎస్‌డీపీ కి సేవల రంగం ప్రధాన సహకారాన్ని అందించింది. అయితే, 2017-18 నుండి 2021-22 మధ్య జీఎస్‌డీపీ కి వ్యవసాయం, పరిశ్రమలు రంగాల వాటాలు స్వల్పంగా క్షీణించడం జరిగింది.

2017-18 నుండి 2021-22 మధ్య ఐదేళ్ళ కాలంలో జీఎస్‌డీపీ లో వ్యవసాయం, పారిశ్రామిక మరియు సేవా రంగాల వాటాలలో వార్షిక మార్పు **పటం 1.3** లో చూపడమైంది.

పటం 1.3: జీఎస్‌డీపీ లో రంగాల వారి సహకారం యొక్క సరళి




| ₹ కోట్లలో | 2017–18 | 2018–19 | 2019–20 | 2020–21 | 2021–22 |
|---|---|---|---|---|---|
| వ్యవసాయం | 2,58,939.33 | 2,76,334.61 | 3,10,946.98 | 3,43,243.35 | 3,93,014.11 |
| పరిశ్రమలు | 1,70,743.00 | 1,88,600.90 | 1,96,825.04 | 1,97,610.01 | 2,48,159.42 |
| సేవలు | 2,95,589.55 | 3,33,240.08 | 3,75,447.09 | 3,92,659.35 | 4,66,911.99 |

వ్యవసాయం పరిశ్రమలు సేవలు

*మూలం: గణాంకాలు మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ (ఎంఓఎస్‌పీఐ);*

జీ ఎస్ డీ పీ లో వివిధ రంగాల వారీ వృద్ధి రేటు **పటం 1.4** లో చూపడమైంది.

పటం 1.4: జీ ఎస్ డీ పీ లో రంగాల వారీ వృద్ధి




*మూలం: గణాంకాలు మరియు కార్యక్రమ అమలు మంత్రిత్వ శాఖ, (ఎంఓఎస్‌పీఐ);*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఐదేళ్లలో అత్యధికంగా 18.47 శాతం జీ ఎస్ డీ పీ వృద్ధి రేటును సాధించింది. 2021-22లో, పైన పేర్కొన్న రంగాలలో మొత్తం వృద్ధి జీ ఎస్ డీ పీ పెరుగుదలకు దోహదపడింది.

పారిశ్రామిక రంగం 2020-21లో అత్యల్ప వృద్ధి రేటును నమోదు చేసింది, ఇది మునుపటి ఏడాదితో పోలిస్తే 2021-22లో పుంజుకొని 25.58 శాతం వృద్ధిని సాధించింది. కోవిడ్ మహమ్మారి తర్వాత నిర్మాణ రంగం (27 శాతం పెరిగింది), తయారీ రంగం (25 శాతం పెరిగింది) కోలుకోవటమే వృద్ధికి ప్రధానకారణంగా ఉంది. వ్యవసాయ రంగంలో, ప్రధానంగా చేపల పెంపకం, ఆక్వాకల్చర్ (26 శాతం పెరిగింది) మరియు పంటలు & పశు సంపద (11 శాతం పెరగడం) క్రింద కార్యకలాపాలు పెరగడం వృద్ధి రేటుకు కారణమైంది.

అదే విధంగా, గత ఏడాదితో పోలిస్తే సేవల రంగంలో వృద్ధి ప్రధానంగా వాణిజ్యం, మరమ్మత్తులు, హోటళ్లు & రెస్టారెంట్లు (23 శాతం పెరిగింది), రవాణా, నిల్వల, ప్రసార, సమాచార సేవలు (21 శాతం పెరిగింది), స్థిరాస్తి రంగం (15 శాతం పెరిగింది) కారణంగా జరిగింది.

## 1.2 రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదికకు ప్రాతిపదిక, విధానం

భారత రాజ్యాంగంలోని 151(2) అధికరణం ప్రకారం, రాష్ట్ర పద్దులకు సంబంధించిన భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సీ ఎ జీ) నివేదికలను రాష్ట్ర గవర్నరుకు సమర్పించాలి. రాష్ట్ర గవర్నరు వాటిని శాసనసభలో పెట్టేలా చేస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదికను తయారుచేసి, భారత రాజ్యాంగంలోని 151(2) అధికరణం ప్రకారం సమర్పించడం జరుగుతుంది.

ప్రారంభ పద్దులు, అనుబంధ పద్దులు, సంకలనం చేసిన పద్దులను నిర్వహించాల్సిన బాధ్యత గల ఖజానాలు, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, శాఖల నుండి అందిన ఆయా పద్దులు, భారతీయ రిజర్వు బ్యాంకు అందజేసిన వివరాల ఆధారంగా ప్రధాన మహాగణకులు (అకౌంట్స్ అండ్ ఎన్టైటిల్‌మెంట్స్) ప్రతీ ఏడాది రాష్ట్రానికి సంబంధించిన ఆర్థిక పద్దులు, వినియోగ పద్దులను తయారు చేస్తారు. ఈ వార్షిక పద్దులను ప్రధాన మహాగణకులు (ఆడిట్) స్వతంత్రంగా ఆడిటు నిర్వహించి సీ ఏ జీ ధ్రువీకరించడం జరుగుతుంది.

రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదికలో రాష్ట్ర ఆర్థిక పద్దులు, వినియోగ పద్దుల నుండి ప్రధాన సమాచారాన్ని తీసుకోవడమైనది. ఇతర మూలాలను క్రింద పేర్కొనడమైంది:

- రాష్ట్ర బడ్జెట్: ఉజ్జాయింపులకు ప్రతిగా ద్రవ్య పారామితులు కేటాయింపుల ప్రాథమ్యాలను మదింపు చేయడంతో పాటుగా బడ్జెట్ అమలు ప్రభావశీలతను, సంబంధిత నియమాలు, నిర్దేశిత పద్ధతుల పాటింపును మూల్యాంకనం చేయడం కోసం;
- ప్రధాన మహాగణకులు (ఆడిట్) కార్యాలయం నిర్వహించిన ఆడిట్ తాలూకు ఫలితాలు;
- ప్రభుత్వ శాఖల అధికారులు, ఖజానాల వద్ద గల ఇతర సమాచారం (అకౌంటింగ్ సమాచారంతో పాటు ఎమ్ ఐ ఎస్); మరియు
- గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ (ఎమ్ ఓ ఎస్ పీ ఐ) నుంచి పొందిన రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి రాష్ట్రానికి సంబంధించిన ఇతర గణాంకాలు.

పద్నాల్గవ, పదిహేనవ ఆర్థిక సంఘాల సిఫార్సులు, కాలానుగుణంగా/వివిధ సమయాల్లో సవరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ద్రవ్య బాధ్యత, బడ్జెటు నిర్వహణ (ఏపీ ఎఫ్ ఆర్ బీ ఎం) చట్టం, మెరుగైన పద్ధతులు, భారత ప్రభుత్వ మార్గదర్శకాలను కూడా పరిగణనలోకి తీసుకుని విశ్లేషణను చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్థిక శాఖతో 2022 సెప్టెంబరులో ఆరంభ సమావేశాన్ని నిర్వహించి, రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల పై నివేదిక తయారీలో అనుసరించే ఆడిట్ విధివిధానాలను వివరించడం జరిగింది. ముసాయిదా ఆడిట్ పరిశీలనలను 2023 జనవరిలో ఆర్థిక శాఖ యొక్క ప్రత్యేక ప్రధాన కార్యదర్శితో చర్చించడమైనది. ప్రభుత్వ సమాధానాలను ఈ నివేదికలో తగు విధంగా పొందుపర్చడం జరిగింది.

## 1.3 ఆడిట్ నివేదిక కూర్పు

ఎస్ ఎఫ్ ఏ ఆర్ ను క్రింది విధంగా ఐదు అధ్యాయాలుగా రూపొందించడం జరిగింది:

| | |
|---|---|
| అధ్యాయం – 1 | **అవలోకనం**<br>నివేదికకు ప్రాతిపదిక, విధానం, మూలాధారమైన సమాచారాన్ని ఈ అధ్యాయం వివరిస్తుంది. ప్రభుత్వ పద్దుల కూర్పు, బడ్జెటు ప్రక్రియలు, కీలకమైన సూచికల స్థూల ద్రవ్య విశ్లేషణ, లోటు/ మిగలుతో రాష్ట్ర ఆర్థిక స్థితిపై ఒక అవలోకనాన్ని అందజేస్తుంది. |
| అధ్యాయం –2 | **రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు**<br>ఇది రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై విస్తృతమైన దృక్పథాన్ని అందిస్తుంది. గత సంవత్సరంతో పోలిస్తే ప్రధాన ద్రవ్య మొత్తాల్లో కీలక మార్పులనూ, 2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో సమగ్ర సరళిని, రాష్ట్ర ఋణ స్వరూపాన్ని, కీలకమైన ప్రజాపద్దుల లావాదేవీలను విశ్లేషిస్తుంది. |

| | |
|---|---|
| అధ్యాయం –3 | **బడ్జెటు నిర్వహణ**<br>రాష్ట్ర వినియోగ పద్దుల ఆధారంగా ఈ అధ్యాయం రూపొందింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపులు, వాటి ప్రాధాన్యతలను సమీక్షిస్తుంది. బడ్జెటు నిర్వహణకు సంబంధించి రాజ్యాంగ నిబంధనలతో పోల్చి వ్యత్యాసాలను నివేదిస్తుంది. |
| అధ్యాయం –4 | **పద్దుల నాణ్యత, ఆర్థికాంశాల నివేదన పద్ధతులు**<br>రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ అధికార సంస్థలు సమర్పించిన పద్దుల నాణ్యతను ఈ అధ్యాయం నివేదిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖాధికారుల ద్వారా నిర్దేశిత ఆర్థిక నియమాలు, నిబంధనలను పాటించని వివిధ అంశాలను కూడా ఇది సమీక్షిస్తుంది. |
| అధ్యాయం –5 | **రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సామాన్య ప్రయోజనాత్మక ఆర్థిక నివేదిక**<br>ఈ అధ్యాయం ప్రభుత్వ కంపెనీలు, చట్టబద్ద కార్పొరేషనులు, రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీల ఖాతాల నుండి వెల్లడైన ఆర్థిక పనితీరును చర్చిస్తుంది. |

## 1.4 ప్రభుత్వ పద్దుల కూర్పు – అవలోకనం

ప్రభుత్వ పద్దులు మూడు భాగాల్లో ఉంటాయి:

### 1. రాష్ట్ర సంచిత నిధి

రాష్ట్ర ప్రభుత్వానికి అందిన అన్ని రాబడులు, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అన్ని ఋణాలు (మార్కెట్ నుంచి తీసుకున్న ఋణాలు, బాండ్లు, కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకున్న ఋణాలు, ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న ఋణాలు, జాతీయ చిన్న మొత్తాల పొదుపు నిధికి జారీ చేసిన ప్రత్యేక హామీ పత్రాలు మొదలైనవి), భారతీయ రిజర్వు బ్యాంకు అందించిన చేబదుళ్లు (వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు), ఇంకా ఋణాల వసూళ్ల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం అందుకున్న అన్ని నగదులు ఈ నిధిలో కలిసి ఉంటాయి. భారత రాజ్యాంగంలో నిర్దేశించిన ప్రయోజనాల కొరకు, నిర్దేశించిన పద్దులలో చట్టానికి అనుగుణంగానే తప్ప ఇతరత్రా ఈ నిధి నుంచి ధనాన్ని వినియోగించరాదు. రాష్ట్ర సంచిత నిధి నుంచి నేరుగా ఖర్చు చేయగలిగే వెసులుబాటు ఉన్న కొన్ని రకాల ఖర్చులు (ఉదాహరణకు రాజ్యాంగబద్ధమైన అధికారుల జీతాలు, ఋణాల తిరిగి చెల్లింపు వంటివి) అనగా 'ఛార్జ్‌డ్ వ్యయం'నకు శాసనసభలో ఓటింగు అవసరం ఉండదు. మిగతా అన్ని ఖర్చులకు ('ఓటెడ్ వ్యయం') శాసనసభ ఓటు అవసరం ఉంటుంది.

### 2. రాష్ట్ర అత్యవసర నిధి

రాష్ట్ర శాసనసభ చట్టం ద్వారా ఏర్పాటైన ఈ నిధి, అడ్వాన్సు రోకాంగా, ముందుగా ఊహించని ఖర్చులకు రాష్ట్ర శాసనసభ ఆమోదం పొందేలోగా సదరు ఖర్చుల కొరకు అడ్వాన్సుల రూపేణా చెల్లించేందుకు వెసులుబాటు కల్పిస్తూ గవర్నరు ఆధీనంలో ఉంటుంది. తరువాత సంబంధిత ప్రధాన పద్దుకు ఖర్చు వ్రాయడం ద్వారా సంచిత నిధి నుంచి ఈ నిధికి తిరిగి భర్తీ చేయడం జరుగుతుంది.

### 3. రాష్ట్ర ప్రజా పద్దు

పైన పేర్కొన్న నిధులే కాకుండా, ప్రభుత్వం ఒక బ్యాంకరుగా లేక ధర్మకర్తగా వ్యవహరిస్తూ, ప్రభుత్వం తరఫున లేదా ప్రభుత్వంచే అందుకున్న ఇతర ప్రజా ధనాన్ని ప్రజా పద్దుకు జమచేయడం జరుగుతుంది. ప్రజా పద్దులో చిన్న మొత్తాల పొదుపు, భవిష్య నిధులు, ధరావతులు (వడ్డీతో కూడినవి, వడ్డీ లేనివి), అడ్వాన్సులు, రిజర్వు నిధులు (వడ్డీతో కూడినవి, వడ్డీ లేనివి), జమలు, అనామతు పద్దులు (పద్దుల్లోకి రాని, ఖరారు చేయాల్సిన వాటి కోసం ఉపయోగించే రెండు తాత్కాలిక పద్దులు) కలిసి ఉంటాయి. ప్రభుత్వం వద్ద ఉన్న నికర నగదు నిల్వను కూడా ప్రజా పద్దులలో చేర్చడం జరుగుతుంది. ప్రజా పద్దులోని లావాదేవీలకు శాసనసభ ఓటింగు అవసరం ఉండదు.

భారత రాజ్యాంగం (202 అధికరణం) ప్రకారం ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రభుత్వ రాబడి, ఖర్చుల అంచనాల వివరాలను రాష్ట్ర శాసనసభ(ల) ముందు ఉంచాలి. ఈ 'వార్షిక ఆర్థిక వివరణ' బడ్జెట్ పత్రంలో ముఖ్యమైనది. దీనితో పాటు, బడ్జెటులో

రెవెన్యూ పద్దు క్రింద ఖర్చును, ఇతర ఖర్చులను విడిగా చూపించాలి.

**రెవెన్యూ రాబడి**లో పన్నుల నుంచి రాబడి, పన్నేతర రాబడి, కేంద్ర పన్నులు/సుంకాలలో వాటా, భారత ప్రభుత్వం నుండి గ్రాంట్లు ఉంటాయి.

**రెవెన్యూ ఖర్చులలో** భౌతిక లేదా ఆర్థికపరమైన ఆస్తులను సమకూర్చని ప్రభుత్వ ఖర్చులన్నీ ఉంటాయి. ఇవి ప్రభుత్వ శాఖల సాధారణ నిర్వహణ కోసం చేసే ఖర్చులు, వివిధ సేవలు, ప్రభుత్వం తీసుకున్న అప్పుల మీద వడ్డీ చెల్లింపులు, వివిధ సంస్థలకు ఇచ్చిన గ్రాంట్లు (వీటిలో కొన్ని గ్రాంట్లు ఆస్తుల కల్పన కోసం ఇచ్చినవి కూడా అయి ఉండవచ్చు) వంటి వాటికి సంబంధించిన ఖర్చులు ఉంటాయి.

**మూలధన రాబడుల్లో** ఈ క్రిందివి ఉంటాయి:

**ఋణ రాబడులు:** మార్కెట్ నుంచి తీసుకున్న ఋణాలు, బాండ్లు, ఆర్థిక సంస్థల నుంచి తీసుకున్న ఋణాలు, చేబదుళ్ల (వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సుల) క్రింద నికర లావాదేవీలు, కేంద్ర ప్రభుత్వం నుండి ఋణాలు, అడ్వాన్సులు వంటివి;

**ఋణేతర రాబడి:** పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా, వసూలైన ఋణాలు, అడ్వాన్సులు;

**మూలధన వ్యయం** అంటే భూ సేకరణ, భవనాలు, యంత్రాలు, పరికరాలు, వాటాల్లో పెట్టుబడి, ప్రభుత్వ రంగ సంస్థలకు, ఇతరులకు ప్రభుత్వం ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సులు వంటి ఖర్చులు ఉంటాయి.

ప్రభుత్వ విధానంలో అకౌంటింగు వర్గీకరణ వ్యవస్థ క్రింద పేర్కొన్న విధంగా అటు క్రియాపరమైనది గానూ, ఇటు ఆర్థికపరమైనది గానూ ఉంటుంది.

| | లావాదేవి లక్షణం | వర్గీకరణ |
|---|---|---|
| **కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ ద్వారా కేంద్రం, రాష్ట్రాల కొరకు పెద్ద పద్దులు, చిన్న పద్దులుగా ప్రామాణీకరించబడిన జాబితాలోని అంశాలు** | విధి- విద్య, ఆరోగ్యం మొదలైనవి/శాఖ | గ్రాంట్ల క్రింద ప్రధాన పద్దు (4-అంకెలు) |
| | ఉపక్రియ | ఉప ప్రధాన పద్దు (2-అంకెలు) |
| | కార్యక్రమం | చిన్న పద్దు (3-అంకెలు) |
| **రాష్ట్రాలకు వెసులుబాటు ఉన్నవి** | పథకం | ఉప పద్దు (2- అంకెలు) |
| | ఉప పథకం | వివరణాత్మక పద్దు (3-అంకెలు) |
| | ఖర్చు తాలూకు ఆర్థికపరమైన స్వభావం/ కార్యకలాపం | ప్రయోజనపు పద్దు - జీతాలు, చిన్న పనులు మొదలైనవి (3-అంకెలు) |

విధుల వర్గీకరణలో రాబడిని, ఖర్చులను ఆర్థికపరమైన వర్గాలుగా విభజించడం, ప్రభుత్వ లావాదేవీలను రెవెన్యూ, మూలధన (ప్రజా ఋణం, లోన్లు, అడ్వాన్సులను కలుపుకొని) విభాగాలు గానూ, పన్నుల రాబడి, ఇతర రాబడి, సహాయక గ్రాంట్ల వంటి సెక్టార్లు గానూ, ఆదాయ వ్యయాల మీద పన్నులు, ద్రవ్య సేవల వంటి ఉపసెక్టార్లు గానూ చూపించడం జరుగుతుంది. అటు ఖర్చుల విషయంలో కూడా, లావాదేవీలను సాధారణ సేవలు, ఆర్థిక సేవలు, సామాజిక సేవలు, సహాయక గ్రాంట్లు, విరాళాలు వంటి సెక్టార్లు గానూ, వాటిని ఈ సెక్టార్ల క్రింద ప్రధాన పద్దుల వారీగా తిరిగి విభజించడం జరుగుతుంది. సంచిత నిధి పరిధిలోని ప్రధాన పద్దులు 'విద్య' ప్రభుత్వ విధులను సూచిస్తే, ప్రధాన పద్దు క్రింద ఉండే చిన్న పద్దులు ఆయా విధులకు సంబంధించిన లక్ష్యాలను అందుకునేందుకు చేపట్టిన 'కార్యక్రమాలను' సూచిస్తాయి. ఒక కార్యక్రమంలో పలు పథకాలు లేదా కార్యకలాపాలు ఉండవచ్చు. వాటిని సాధారణంగా చిన్న పద్దు క్రింద ఉండే 'ఉప పద్దు' సూచిస్తుంది. ఉప పద్దు క్రింద ఉండే 'వివరణాత్మక పద్దు' ప్రధానంగా ఆయా అంశాలపై చేసే ఖర్చుల నియంత్రణ కోసం ఉద్దేశించినది. 'జీతాలు', 'కార్యాలయపు ఖర్చులు', 'సహాయక గ్రాంట్లు' వంటి ఆయా అంశాలలో పథకం లేదా కార్యకలాపానికి సంబంధించి చేసే ఖర్చుల స్వభావాన్ని, ఉద్దేశాన్ని ఇది తెలియజేస్తుంది. ప్రభుత్వ పద్దుల కూర్పును **పటం 1.5** లో ఇవ్వడమైనది.

పటం 1.5: ప్రభుత్వ పద్దుల కూర్పును సూచించే పటం




## 1.5 బడ్జెట్ ప్రక్రియ

భారత రాజ్యాంగంలోని 202 అధికరణం ప్రకారం, బడ్జెట్ ప్రక్రియలో భాగంగా, వార్షిక ఆర్థిక నివేదిక (ఏఎఫ్ఎస్) రూపంలో 2021–22 సంవత్సరానికి అంచనా వేసిన రాష్ట్ర రాబడి, ఖర్చుల వివరాలను గవర్నరు రాష్ట్ర శాసనసభ ముందు ప్రవేశపెట్టేలా చేస్తారు.

అధికరణం 203 ప్రకారం, ఈ ప్రతిపాదనను 40 గ్రాంట్లు/అప్రోప్రియేషన్ల కొరకు డిమాండ్ల రూపంలో మార్చి 2021 లో శాసనసభకు సమర్పించడం జరిగింది. ఈ డిమాండ్లు ఆమోదం పొందిన తర్వాత, అవసరమైన మొత్తాలను సంచిత నిధి నుంచి వినియోగించడం కోసం అధికరణం 204 ప్రకారం శాసనసభ వినిమయ బిల్లును ఆమోదించింది.

**పేరా** 1.2లో ఇంతకు ముందు పేర్కొన్నట్లుగా, ఎస్ఎఫ్ఏఆర్ తయారీలో ఆర్థిక మరియు వినిమయ పద్దులు ముఖ్యమైన సమాచారాన్ని అందిస్తాయి. రాష్ట్రంలో 2021–22 సంవత్సరానికి సంబంధించి వాస్తవంగా పొందిన రాబడులు, అయిన ఖర్చుల ఆధారంగా ఈ పద్దులు తయారవుతాయి. వీటిలో భారతీయ రిజర్వు బ్యాంకు జరిపిన అంతర్–ప్రభుత్వ, ఇతర

సర్దుబాట్లు కూడా ఉంటాయి. రాబడి–వ్యయాలను బడ్జెటులో అంచనా వేసి ఖర్చులకు రాష్ట్ర శాసనసభ ఆమోదాన్ని తెలిపింది. కనుక 2021–22 సంవత్సరపు రాష్ట్ర బడ్జెటును నిశితంగా అధ్యయనం చేసి, వాస్తవంగా వచ్చిన రాబడులను, అయిన ఖర్చులను బడ్జెట్ అంచనాలతో సరిపోల్చి విశ్లేషణ చేయవలసి ఉంటుంది.

## 1.6 ఆర్థిక స్థితిగతుల స్థూల చిత్రం

2020–21 సంవత్సరపు వాస్తవాలతో పోలుస్తూ, 2021–22 సంవత్సరపు బడ్జెట్ అంచనాలు, వాస్తవాలను ఈ క్రింది పట్టిక అందిస్తుంది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల సమాచారాన్ని ***అనుబంధం 1.2*** లో ఇవ్వడం జరిగింది.

**పట్టిక 1.2: రాష్ట్ర ఆర్థిక స్థితిగతుల స్థూల చిత్రం**

**(₹ కోట్లలో)**

| వరుస సంఖ్య | అంశము | 2020-21 | 2021-22 | | జీ.ఎస్.డీ.పీ లో |
|---|---|---|---|---|---|
| | | వాస్తవాలు | బడ్జెట్ అంచనాలు | వాస్తవాలు (బడ్జెట్ అంచనాలతో శాతంలో) | వాస్తవాలు (శాతంలో) |
| 1 | పన్ను రాబడి | 81,869 | 1,12,216 | 1,06,365(94.79) | 8.85 |
| | ఏ . సొంత పన్ను రాబడులు | 57,409 | 85,281 | 70,979 (83.23) | 5.91 |
| | బి. కేంద్ర పన్నులు/ సుంకాలలో వాటా | 24,460 | 26,935 | 35,386 (131.38) | 2.94 |
| 2 | పన్నేతర రాబడులు | 3,395 | 7,050 | 5,017 (71.16) | 0.42 |
| 3 | కేంద్రం నుండి సహాయక గ్రాంట్లు | 31,872 | 57,931 | 39,170 (67.61) | 3.26 |
| 4 | **రెవెన్యూ రాబడులు (1+2+3)** | **1,17,136** | **1,77,197** | **1,50,552 (84.96)** | **12.53** |
| 5 | ఋణాలు – అడ్వాన్సుల వసూళ్ళు | 1,063 | 50 | 2,110 (4,220) | 0.18 |
| 6 | ఇతర రాబడులు | 0 | 0 | (-)1 (---) | 0.00 |
| 7 | తీసుకున్న ఋణాలు, ఇతర చెల్లింపు బాధ్యతలు (ఏ) | 55,171 | 36,148 | 25,013 (69.20) | 2.08 |
| 8 | **మూలధన రాబడులు (5+6+7)** | **56,234** | **36,198** | **27,122 (74.93)** | **2.26** |
| 9 | **మొత్తం రాబడులు (4+8)** | **1,73,370** | **2,13,395** | **1,77,674 (83.26)** | **14.78** |
| 10 | **రెవెన్యూ వ్యయం, ఇందులో –** | **1,52,677** | **1,82,197** | **1,59,163 (87.36)** | **13.24** |
| 11 | వడ్డీ చెల్లింపులు | 20,018 | 22,740 | 22,165 (97.47) | 1.84 |
| 12 | మూలధన వ్యయం, ఇందులో – | 20,690 | 31,198 | 18,511 (59.33) | 1.54 |
| 13 | మూలధన పరివ్యయం | 18,975 | 30,316 | 16,373 (54.01) | 1.36 |
| 14 | ఋణాలు మరియు అడ్వాన్సులు | 1,715 | 882 | 2,138 (242.40) | 0.18 |
| 15 | **అంతర్–రాష్ట్ర సర్దుబాట్లు** | **0** | **0** | **0 (0.00)** | **0.00** |
| 16 | **మొత్తం వ్యయం (10+12+15)** | **1,73,367** | **2,13,395** | **1,77,674 (83.26)** | **14.78** |
| 17 | **రెవెన్యూలోటు (10–4)** | **35,541** | **5,000** | **8,611 (172.22)** | **0.72** |
| 18 | **ద్రవ్యలోటు {16–(4+5+6)}** | **55,168** | **36,148** | **25,013 (69.20)** | **2.08** |
| 19 | **ప్రాథమిక లోటు (18–11)** | **35,150** | **13,408** | **2,848 (21.24)** | **0.24** |

(ఎ) తీసుకున్న ఋణాలు, ఇతర చెల్లింపు బాధ్యతలు:ప్రజా ఋణం నికరం (వసూళ్లు – చెల్లింపులు)+ ఆగంతుక ఖర్చుల నిధి నికరం+ ప్రజా పద్దు నికరం (వసూళ్లు – చెల్లింపులు) + ప్రారంభ, ముగింపు నగదు నిల్వల నికరం; (బి) మూలధన పద్దుపై వ్యయంలో మూలధన వ్యయం, ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సులు, కలిసి ఉంటాయి; గమనిక: 2020–21 సంవత్సరంలో ₹ 2.90 కోట్ల మేర నగదు నిల్వను దిద్దుబాటు చేయడం వలన మొత్తం రాబడులు (క్ర.సం.10) మరియు మొత్తం వ్యయం (క్ర. సం. 17) మధ్య వ్యత్యాసం ఏర్పడినది.

## 1.7 ప్రభుత్వ ఆస్తులు, చెల్లింపు బాధ్యతల స్థూల చిత్రం

ఆర్థికపరమైన ప్రభుత్వ బాధ్యతలను, పెట్టిన ఖర్చు ద్వారా ఏర్పడిన ఆస్తులను ప్రభుత్వ పద్దులలో పొందుపరచడం జరుగుతుంది. ప్రభుత్వం చెల్లింపు బాధ్యతల్లో ముఖ్యంగా అంతర్గత ఋణాలు, భారత ప్రభుత్వం నుంచి తీసుకున్న ఋణాలు, అడ్వాన్సులు, ఇంకా ప్రజా పద్దు రిజర్వు నిధులు ద్వారా రాబడులు వంటివి ఉంటాయి. మరోవైపు ఆస్తుల క్రింద మూలధన పరివ్యయం, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సులు, ఇంకా నగదు నిల్వలు ఉంటాయి. ఆస్తులు, చెల్లింపు బాధ్యతల స్థితిని సంక్షిప్తంగా **పట్టిక** 1.3 లో చూపటం జరిగింది.

**పట్టిక 1.3: సంక్షిప్తంగా రాష్ట్ర ఆస్తులు, చెల్లింపు బాధ్యతల పరిస్థితి**

| చెల్లింపు బాధ్యతలు | | | | | ఆస్తులు | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | 2020-21 (₹ కోట్లలో) | 2021-22 (₹ కోట్లలో) | పెరుగుదల/ తగ్గుదల (శాతం) | | | 2020-21 (₹ కోట్లలో) | 2021-22 (₹ కోట్లలో) | పెరుగుదల/ తగ్గుదల (శాతం) |
| **రాష్ట్ర సంచిత నిధి** | | | | | | | | | |
| ఏ | అంతర్గత ఋణం | 2,56,088 | 2,91,951 | 14.00 | ఏ | స్థూల మూలధన పరివ్యయం | 2,51,869 | 2,68,242 | 6.50 |
| బీ | భారత ప్రభుత్వం నుండి ఋణాలు మరియు అడ్వాన్సులు[1] | 14,171 | 17,672 | 24.71 | బీ | ఋణాలు మరియు అడ్వాన్సులు | 33,421 | 33,449 | 0.08 |
| ఆకస్మిక ఖర్చుల నిధి | | 50 | 49 | -2.00 | | ఆకస్మిక ఖర్చుల నిధి | 0 | 0 | 0.00 |
| **ప్రజా పద్దు** | | | | | | | | | |
| ఏ | చిన్న మొత్తాల పొదుపు, భవిష్య నిధి వంటివి | 23,276 | 26,990 | 15.96 | ఏ | అడ్వాన్సులు | 31 | 31 | 0.00 |
| బీ | డిపాజిట్లు | 53,334 | 36,856 | (-) 30.90 | బీ | జమలు | 619 | 623 | 0.65 |
| సీ | రిజర్వు నిధులు | 13,499 | 15,198 | 12.59 | సీ | అనామతు, ఇతరాలు | 236 | 236 | 0.00 |
| డీ | అనామతు, ఇతరాలు | 2,495 | 1,048 | (-) 58.00 | | | | | |
| | | | | | | నగదు నిల్వ (ప్రత్యేకించిన మొత్తాలలోని పెట్టుబడిని కలుపుకొని) | 10,491 | 12,326 | 17.49 |
| | | | | | | మొత్తం | 2,96,667 | 3,14,907 | 6.15 |
| | | | | | | రెవెన్యూ పద్దులో లోటు | 66,246 | 74,857 | 13.00 |
| **మొత్తం** | | **3,62,913** | **3,89,764** | **7.40** | | **మొత్తం** | **3,62,913** | **3,89,764** | **7.40** |

***మూలం:*** *సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు*

## 1.8 ద్రవ్య నిల్వ: లోటు, మొత్తం అప్పులు అంశాలలో లక్ష్య సాధన

రెవెన్యూ లోటును రూపుమాపడం, ద్రవ్య లోటును తగ్గించడం, మొత్తం బకాయి ఉన్న అప్పులను అమోదిత స్థాయికి తగ్గించడం, ఋణ బాధ్యతల నిర్వహణను మెరుగుపరచడం, మధ్యకాలిక ద్రవ్య విధానం ద్వారా పారదర్శకతను పెంపొందించడం ద్వారా ద్రవ్య నిర్వహణ వివేచనాత్మకంగా జరిగేలా చూడాలన్న ఉద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ద్రవ్య బాధ్యత, బడ్జెటు నిర్వహణ చట్టాన్ని (ఏపీ ఎఫ్ ఆర్ బీ ఎం) ఆమోదించింది. ఈ నేపథ్యంలో, ద్రవ్యపరమైన లక్ష్యాలు, ఋణ స్థాయిలకు సంబంధించి రాష్ట్రానికి పరిమాణాత్మక లక్ష్యాలను ఈ చట్టం నిర్దేశిస్తుంది.

### 1.8.1 ఆంధ్రప్రదేశ్ ఎఫ్ఆర్బిఎం – చట్ట సవరణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ ఆర్ బీ ఎం చట్టాన్ని అక్టోబర్ 2005 లో రూపొందించింది. ఎఫ్ఆర్బిఎం చట్టాన్ని సవరించి, నిర్దేశించిన ద్రవ్య పరామితుల లక్ష్యాలను కాలక్రమేణా సవరించడమైనది. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్ఆర్బిఎం చట్టాన్ని డిసెంబర్ 2021 లో సవరించింది.

ఏపీ ఎఫ్ ఆర్ బీ ఎం చట్టం 2005 లోని సెక్షన్ 9(2)(డీ) ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం వార్షిక ఇంక్రిమెంటల్ రిస్కు వెయిటెడ్ హామీలను ప్రస్తుత ఏడాదికి గాను ముందటి ఏడాదిలో మొత్తం రెవెన్యూ రాబడి (టిఆర్ఆర్)లో 90 శాతానికి తగ్గించాలి.

[1] ఇందులో జీ ఎస్ టీ పరిహారం కొరతకు బదులుగా బ్యాక్ టు బ్యాక్ ఋణంగా పొందిన ₹ 5,583.19 కోట్లు (2020-21: ₹ 2,311 కోట్లు మరియు 2021-22: ₹ 3,272.19 కోట్లు) మొత్తాన్ని కలిగి ఉంది. ఈ మొత్తం రాష్ట్ర వనరులపై తిరిగి చెల్లించ వలసిన బాధ్యత లేకుండా జీ ఎస్ టీ పరిహార నిధిలో సేకరించిన సెస్సు నుండి తిరిగి చెల్లింపబడుతుంది

2021 డిసెంబర్ సవరణ ద్వారా, రాష్ట్ర ప్రభుత్వం 2021-22 నుండి 2025-26 సంవత్సరాలకు సంబంధించిన ఆర్థిక లక్ష్యాలు/అంచనాలను సవరించింది ఇంకా, ప్రస్తుత ఏడాదికి గత ఏడాదిలో గల టిఆర్ఆర్ లో 90 శాతం ఉన్న వార్షిక ఇంక్రిమెంటల్ రిస్క్ వెయిటెడ్ హామీల పరిమితిని 180 శాతానికి పెంచడం జరిగింది.

వార్షిక ఇంక్రిమెంటల్ రిస్క్ వెయిటెడ్ హామీల పరిమితిని రెట్టింపు పెంచడం వల్ల స్వల్ప కాలంలో రాష్ట్ర ప్రభుత్వానికి కొంత ద్రవ్య సౌలభ్యం ఏర్పడవచ్చు. అయితే దీర్ఘకాలంలో, రాష్ట్ర ప్రభుత్వం ఈ పెంచిన పరిమితులను ఉపయోగించుకొని ఋణాలను సేకరిస్తే, అటువంటి ఋణాల తిరిగి చెల్లింపుల వల్ల ఖజానాపై భారం పడవచ్చు.

### 1.8.2 కీలక ద్రవ్య పరామితుల విషయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎఫ్ఆర్బిఎం లక్ష్యాలు

ఏపి ఎఫ్ఆర్బిఎం చట్టం 2021 లోని ప్రధాన ద్రవ్య పరామితుల నియమపాలన **పట్టిక 1.4** లో చూపడమైనది.

**పట్టిక 1.4: ఎఫ్ ఆర్ బీ ఎం చట్టంలోని నిబంధనల పాటింపు**

| ఆర్థిక పరామితులు | సవరించిన ఎఫ్ఆర్బిఎం చట్టంలో అంచనా వేసిన ద్రవ్యపరమైన లక్ష్యాలు | సాధించిన లక్ష్యాలు (₹ కోట్లలో) | | | | |
|---|---|---|---|---|---|---|
| | | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
| రెవెన్యూ లోటు (-) / మిగులు (+) (జీ.ఎస్.డీ.పీ లో శాతం) | జీ ఎస్ డీ పీ లో 2015-16 నుండి 2019-20 వరకు 2.5 శాతం మరియు 2020-21 సంవత్సరానికి 4.5 శాతం; 2021-22 సంవత్సరానికి 3.6 శాతం | -16,152 (-2.05) | -13,899 (-1.59) | -26,441 (-2.74) | -35,541 (-3.50) | -8,611 (-0.72) |
| | | ✓ | ✓ | ✗ | ✓ | ✓ |
| ద్రవ్య లోటు (-)/మిగులు (+) (జీ.ఎస్.డీ.పీ లో శాతం) | జీ.ఎస్.డీ.పీ లో ఐదు శాతం | -32,381 (-4.12) | -35,467 (-4.06) | -39,687 (-4.11) | -55,168 (-5.44) | -25,013 (-2.08) |
| | | ✓ | ✓ | ✓ | ✗ | ✓ |
| మొత్తం బకాయి ఉన్న అప్పులకు, జి.ఎస్.డి.పి కి గల నిష్పత్తి (శాతంలో) | 2015-16 నుండి 2020-21 వరకు జీఎస్ డీపీలో 35 శాతం మరియు 2021-22 సంవత్సరానికి జీఎస్ డీపీలో 35.60 శాతం | 28.46 | 29.47 | 31.24 | 34.35 | 31.00 |
| | | ✓ | ✓ | ✓ | ✗ | ✓ |
| బడ్జెటేతర ఋణాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత మొత్తం బకాయి ఉన్న అప్పులకు, జీఎస్.డీ.పీ కి (శాతంలో) గల నిష్పత్తి | | అందుబాటులో లేదు | అందుబాటులో లేదు | 39.27 | 45.38 | 40.85 |

***మూలం:*** *ఆర్థిక పద్దులు, రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన సమాచారం : ఏపిఎఫ్ఆర్బిఎం చట్టం 2021*

**గమనిక**: రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లింపబడుతుండడం వలన, జీ ఎస్ టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన ₹ 5,583.19 కోట్లు (2020-21: ₹ 2,311 కోట్లు మరియు 2021-22: ₹ 3,272.19 కోట్లు) మొత్తం బకాయిల నుండి మినహాయించబడింది.

జీఎస్టీ అమలు కారణంగా ఉత్పన్నమయ్యే నష్టాన్ని సదరు రాష్ట్రాలకు భర్తీ చేయడం జీఎస్టీ పరిహారం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. 2021-22 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వం ₹ 3,117.39 కోట్ల జీఎస్టీ పరిహారాన్ని సహాయక గ్రాంట్ల రూపంలో (జీఐఏ) భారత ప్రభుత్వం నుండి పొందింది. జీ ఎస్ టీ పరిహార నిధిలో తగినంత నిల్వ లేని కారణంగా, జీఎస్టీ పరిహారంలో లోటుకు బదులుగా ₹ 3,272.19 కోట్లను బ్యాక్-టు-బ్యాక్ లోనుగా జీఎస్టీ పరిహారాన్ని రాష్ట్రానికి విడుదల చేసింది. రాష్ట్ర వనరులపై ఎలాంటి తిరిగి చెల్లించాల్సిన బాధ్యత లేకుండా ఈ ఋణాన్ని పరిహార నిధిలో వసూలు చేయబడిన సెస్సు నుండి చెల్లించే విధంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించింది. 2021-22 ఆర్థిక పద్దులలో చూపిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం యొక్క ₹ 8,611 కోట్లు రెవెన్యూ మరియు ₹ 25,013 కోట్లను ద్రవ్య లోటును రాష్ట్ర వనరులపై ఎలాంటి తిరిగి చెల్లింపు బాధ్యత లేకుండా పొందిన బ్యాక్ టు బ్యాక్ లోను ₹ 3,272.19 కోట్ల జీఎస్టీ పరిహారంతో పాటు పరిగణించాలి. దీని ప్రకారం, జీఎస్టీ పరిహారంలో లోటుకు బదులుగా ఇచ్చిన ₹ 3,272.19 కోట్ల ఋణం వలన 2021-22 సంవత్సరంలో రెవెన్యూ లోటు మరియు ద్రవ్య లోటులు వరుసగా ₹ 5,338.81 కోట్లు మరియు ₹ 21,740.81 కోట్లుగా ఉన్నాయి.

రాష్ట్ర ప్రభుత్వ మధ్యకాలిక ద్రవ్య విధాన వివరణ పత్రం (ఎంటీఎఫ్‌పిఎస్) లో నిర్దేశించబడిన లక్ష్యాలతో ప్రధాన ద్రవ్య పరామితుల పోలికను **పట్టిక 1.5** లో చూపడమైంది.

**పట్టిక 1.5: 2021–22 లో ఎంటీఎఫ్‌పిఎస్ లోని అంచనాలతో వాస్తవ గణాంకాల పోలిక**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | ద్రవ్య అస్థిరతలు | ఎం టీ ఎఫ్ పీ ఎస్ ప్రకారం ప్రతిపాదించిన అంచనా | వాస్తవాలు (2021–22) | వ్యత్యాసం (శాతంలో) |
|---|---|---|---|---|
| 1 | సొంత పన్ను రాబడులు | 73,690 | 70,979 | –3.68 |
| 2 | పన్నేతర రాబడులు | 5,451 | 5,017 | –7.96 |
| 3 | కేంద్ర పన్నుల వాటాలు | 31,499 | 35,386 | 12.34 |
| 4 | భారత ప్రభుత్వం నుండి పొందే సహాయక గ్రాంట్లు | 43,632 | 39,170 | –10.23 |
| 5 | రెవెన్యూ రాబడులు (1+2+3+4) | 1,54,272 | 1,50,552 | –2.41 |
| 6 | రెవెన్యూ వ్యయం | 1,73,818 | 1,59,163 | –8.43 |
| 7 | రెవెన్యూ లోటు (–)/మిగులు (+) (5–6) | –19,546 | –8,611 | –55.94 |
| 8 | ద్రవ్య లోటు (–)/మిగులు (+) | –38,224 | –25,013 | –34.56 |
| 9 | ఋణం జీ ఎస్ డీ పీ నిష్పత్తి (శాతం) | 32.51 | 31.00 | –4.64 |
| 10 | ప్రస్తుత ధరలలో జీ ఎస్ డీ పీ వృద్ధి రేటు (శాతం) | 18.47 | 18.47 | 0.00 |

***మూలం**: 2021–22 కి సంబంధించిన ఆర్థిక పద్దులు, మరియు ఎంటీఎఫ్‌పిఎస్; గమనిక:2021–22కి సంబంధించి సవరించిన అంచనాల ఆధారంగా 2021–22 సంబంధించిన ఎమ్ టీ ఎఫ్ పీ ఎస్ 2022–23 బడ్జెట్ సమావేశాల్లో చట్ట సభల ముందు ప్రవేశపెట్టడం జరిగింది; * రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లింపబడుతుండడం వలన, జీ ఎస్ టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన ₹5,583.19 కోట్లు (2020–21: ₹2,311 కోట్లు మరియు 2021–22: ₹3,272.19 కోట్లు) మొత్తం బకాయిల నుండి మినహాయించబడిన తర్వాత సదరు నిష్పత్తిని లెక్కకట్టడం జరిగింది.*

2021–22 సంవత్సరానికి సంబంధించి సవరించిన బడ్జెట్ అంచనాల ఆధారంగా ఎంటీఎఫ్‌పిఎస్ ను తయారు చేశారు. అందువలన, పై పరామితుల వాస్తవ విలువలు ఎంటీఎఫ్‌పిఎస్ లో చూపించిన అంచనాలకు దగ్గరగా ఉన్నాయి. ఐతే, **పట్టిక 1.2** లో చూపిన విధంగా ద్రవ్య పరామితులకు బడ్జెట్ అంచనాలకు మధ్య భారీ వ్యత్యాసాలు ఉన్నాయి.

*రాష్ట్ర విభజన, కోవిడ్–19 అంతరాయాలు వంటి బహుళ అఘాతాలను రాష్ట్రం ఎదుర్కొందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానమిచ్చింది. కోవిడ్–19 మహమ్మారి కేంద్ర ప్రభుత్వం, ఇతర రాష్ట్రాల లోటు సూచికలను ప్రభావితం చేసింది, దీని ఫలితంగా గత ఐదేళ్ల కాలంలో లోటు సూచికలు ఋణాత్మకంగా ఉండడం జరిగింది.*

*రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ, ఆర్థిక లోటును తగ్గించడానికి ఏపిఎఫ్‌ఆర్‌బిఎం లక్ష్యాలకు అనుగుణంగా ఉంచుటకు స్థిరమైన ప్రయత్నాలు చేశామని సమాధానం ఇచ్చింది. 2021–22లో రెవెన్యూ రాబడులు 28.53 శాతం పెరిగాయని, దీని ఫలితంగా 2021–22 సంవత్సరానికి రెవెన్యూ, ఆర్థిక లోటులు గణనీయంగా మెరుగుపడ్డాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.*

### 1.8.2.1 రాష్ట్ర ప్రభుత్వ ఋణ చెల్లింపు బాధ్యతలు

సవరించబడిన ఏపిఎఫ్‌ఆర్‌బిఎం చట్ట లక్ష్యాల ప్రకారం ఋణ చెల్లింపు బాధ్యతలు, జీఎస్‌డీపీ లో వాటి నిష్పత్తి వివరాలు **పటం 1.6** లో ఇవ్వడమైంది.

**పటం 1.6: ఋణ చెల్లింపు బాధ్యతలు మరియు ఏపీఎఫ్ఆర్‌బీఎం చట్టంలో లక్ష్యాలతో పోలిక**




***మూలం:** ఆర్థిక పద్దులు. **గమనిక:** రాష్ట్ర వనరులపై ఎలాంటి ఋణ బాధ్యతలు లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లింపబడుతుండడం వలన, జీఎస్‌టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన ₹ 5,583.19 కోట్లు (2020-21: ₹ 2,311 కోట్లు మరియు 2021-22: ₹ 3,272.19 కోట్లు) మొత్తం బకాయిల నుండి మినహాయించడం జరిగింది.*

2017-22 మధ్య కాలంలో ప్రభుత్వ ఋణ చెల్లింపు బాధ్యతలు పెరుగుదల ధోరణిని కనబరిచాయి. 2017-18 సంవత్సరంలో ఋణ చెల్లింపు బాధ్యతలు ₹ 2,23,706 కోట్లు ఉండగా 2021-22 నాటికి ₹ 3,72,503 కోట్లకు పెరిగాయి (పెరుగుదల 66.51 శాతం).

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా ఋణం (అంతర్గత ఋణం మరియు భారత ప్రభుత్వం నుండి ఋణాలు మరియు అడ్వాన్సులు కలుపుకొని) 2014 జూన్ 01 నాటికి ₹ 1,66,522 కోట్లుగా ఉన్నాయి. 2014 జూన్ 02 నుండి రాష్ట్ర విభజనానంతరం, జనాభా ప్రాతిపదికన (ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల మధ్య 58.32:41.68 నిష్పత్తిలో) ఋణాన్ని విభజించగా, అవశేష ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మొత్తం ఋణంలో ₹ 97,124 కోట్ల మేర ఋణాన్ని కేటాయించారు. తత్ఫలితంగా 2022 మార్చి నాటికి ప్రజా ఋణం పెరిగిపోయి ₹ 3,04,040 కోట్లకు చేరింది (2014-15 సంవత్సరంతో పోలిస్తే 213 శాతం మేర) పెరిగిందని, **పటం 1.6** నుండి తెలుస్తోంది.

2021-22 సంవత్సరంలో రాష్ట్ర మొత్తం ఋణ బకాయిలు 35.60 శాతం జీఎస్‌డీపీ లక్ష్యం లోపల ఉన్నాయి. ఇందులో బడ్జెటేతర ఋణాలను (₹ 1,18,393.81 కోట్లు) కూడా లెక్కలోకి తీసుకుంటే, మొత్తం రాష్ట్ర ఋణాలు జీఎస్‌డీపీ లో 40.85 శాతంతో ఏపీఎఫ్ఆర్ బీఎం లక్ష్యం కన్నా ఎక్కువగా ఉన్నది.

### రాష్ట్ర ప్రభుత్వం ఋణ చెల్లిపు బాధ్యతలను వాస్తవ స్థితి కంటే తక్కువగా చూపించుట

2022 మార్చి 31తో ముగిసిన సంవత్సరానికి, చెల్లించాల్సిన మొత్తం ఋణ చెల్లింపు బాధ్యతలను జీఎస్‌డీపీ లో 35.60 శాతానికి పరిమితం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. రాష్ట్ర ప్రభుత్వం ఋణాల జీఎస్‌డీపీ లో నిష్పత్తిని అంచనా వేసేటప్పుడు ఇచ్చిన హామీల ఋణ చెల్లింపు బాధ్యతలను మినహాయించడం జరిగింది.

ఎఫ్ఆర్‌బీఎం చట్టం, 2005 ప్రకారం, రాష్ట్ర బడ్జెట్ ల నుండి తీర్చే పీఎస్‌యూలు/ఎస్ పీ వీ ల ఋణాలు కూడా ఋణ చెల్లింపు బాధ్యతలలో కలిసి ఉంటాయి. 2022 మార్చి చివరి నాటికి రాష్ట్ర ప్రభుత్వ పీఎస్‌యూలు/ఎస్ పీ వీ లు తీసుకున్న ఋణాల కారణంగా ఋణ చెల్లింపు బాధ్యతలు ₹ 1,18,393.81 కోట్లు (జీఎస్‌డీపీ లో 9.85 శాతం). రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పద్దులలో ఈ ఋణాలు వెల్లడి కాలేదు.

ఏపీ ఎఫ్ఆర్‌బీఎం నియమాలు, 2006 లోని సెక్షన్ 6(i) ప్రకారం ముఖ్యమైన పనులు, ఒప్పందాలకు సంబంధించిన బకాయిలు, భూ సేకరణ ఛార్జీలకు సంబంధించిన నిబద్ధ చెల్లింపు బాధ్యతలు రాష్ట్ర ప్రభుత్వం పనులు, సరఫరాలు మొదలైన

వాటిపై చెల్లించని బిల్లులకు సంబంధించి బకాయి పడ్డ క్లెయిములు బడ్జెట్‌లో బహిర్గతం చేయాలి. 2021-22 సంవత్సరాంతానికి డిస్కమ్‌లకు (విద్యుత్ బకాయిలు), నీటి పారుదల ప్రాజెక్టులకు, నీటి సరఫరా పథకాలకు పెండింగ్‌లో ఉన్న చెల్లింపులు ₹ 17,804.20 కోట్లు నిబద్ధ చెల్లింపు బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించలేదు (ఈ నివేదికలోని **పేరా 4.3** ని చూడండి).

*ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు మరియు కేంద్ర ప్రభుత్వంతో సమానంగా సూచించిన నిబంధనల ప్రకారం నగదు అకౌంటింగ్ విధానాన్ని అనుసరిస్తున్నామని, దీని కారణంగా చెల్లించాల్సిన బిల్లులు, స్వీకరించదగిన బిల్లులు సాధారణంగా పరిగణించబడవని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. అందువల్ల, డిస్కమ్‌లకు చెల్లించాల్సిన సబ్సిడీలు, కాంట్రాక్టర్/ సప్లయర్స్‌కు చెల్లించాల్సిన బిల్లులు మొదలైన పెండింగ్‌లో ఉన్న బాధ్యతలు ఆర్థిక పద్దులలో వివరణ పట్టిక 6 లో రాష్ట్ర చెల్లింపు బకాయిలుగా చేర్చబడలేదు. అదే విధానం 2022-23 ఆర్థిక సంవత్సరం, అంతకు ముందు కూడా అనుసరించబడింది అని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.*

ఏపీ ఎఫ్ఆర్‌బీఎం నియమాలు[2] (2006 జూన్) ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఫారం డి-9లో ప్రధాన పనులు, కాంట్రాక్టులకు సంబంధించిన చెల్లింపు బాధ్యతలను, భూసేకరణ ఛార్జీలకు సంబంధించి నిబద్ధ చెల్లింపు బాధ్యతలను పనులు, సరఫరాలపై చెల్లించని బిల్లులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పై క్లెయిమ్‌లను బహిర్గతం చేయాలనే యదార్థత కారణంగా ప్రభుత్వం యొక్క సమాధానం ఆమోదయోగ్యం కాదు. ఉపయోగించిన అకౌంటింగ్ పద్ధతి ఆధారంగా ఈ వెల్లడి ఆధారపడి ఉండదు. ఇంకా, ఆర్థిక ఖాతాల అనుబంధం XII ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిబద్ధ బాధ్యతల వివరాలను కూడా బహిర్గతం చేయవలసియుంది.

### 1.8.3 మిగుళ్ళు / లోటు సరళి

2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో రాష్ట్ర మిగులు/లోటుల సరళి, జీఎస్‌డీపీ లో వాటి నిష్పత్తి వివరాలను **పటం 1.7 మరియు 1.8** లలో చూపబడమైంది.

**పటం 1.7: ద్రవ్య పరామితుల సరళి**




**పటం 1.8: జీ ఎస్ డీ పీ తో పోలిస్తే ద్రవ్య పరామితులు**




***మూలం:** ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు;*

---

2 జీఓఎంఎస్ సం.186, ఆర్థిక (బిజి .ఐ) శాఖ 2006 జూన్ 30

2017-22 మధ్య కాలంలో రాష్ట్ర రెవెన్యూ లోటు హెచ్చు తగ్గుల ధోరణిని కనబరిచింది. 2020-21లో ఐదేళ్ల గరిష్ట స్థాయి ₹ 35,541 కోట్లుగా నమోదైంది. 2021-22 సంవత్సరంలో, రెవెన్యూ లోటు 2020-21తో పోలిస్తే 75.77 శాతం తగ్గి ₹ 8,611 కోట్లుగా ఉంది.

గత ఏడాదితో పోల్చితే 2021-22 సంవత్సరంలో రాష్ట్ర ద్రవ్య మరియు ప్రాథమిక లోటులు వరుసగా 54.66 శాతం మరియు 91.89 శాతం తగ్గాయి.

2017-22 మధ్య కాలంలో జీఎస్‌డీపీ లో లోటుల నిష్పత్తి మిశ్రమ ధోరణిని కనబరిచింది, 2021-22లో అత్యల్పంగా, 2020-21లో అత్యధికంగా నమోదయ్యాయి.

**పటం 1.7** లో చూపిన లోటులకి సంబంధించిన ఆడిట్ పరిశీలనలను ఈ క్రింది పేరాలలో వివరించడమైంది.

### *1.8.3.1 రెవెన్యూ లోటు*

రాష్ట్రం తయారు చేసిన అంచనాల ఆధారంగా ఆర్థిక సంఘం, రాష్ట్ర ఆదాయాలు మరియు వ్యయాలను నిర్ధారించింది. వ్యయ అవసరం ఆర్థిక సామర్థ్యంలో రాష్ట్రాల మధ్య ఉన్న వ్యత్యాసాలను, ఖర్చుల అవసరాలను పరిగణనలోకి తీసుకుని పోస్ట్ డేవోల్యూషన్ రెవెన్యూ లోటు గ్రాంటును మంజూరు చేసింది.

పద్నాల్గవ ఆర్థిక సంఘం, పోస్ట్ డెవోల్యూషన్ రెవెన్యూ లోటును నిర్ధారించి, 2015-20 మధ్య కాలానికి ₹ 22,112 కోట్ల రెవెన్యూ లోటు గ్రాంటును మంజూరు చేసింది.

పదిహేనవ ఆర్థిక సంఘం అంచనా వేసిన రెవెన్యూ లోటును తొలగించడానికి 2020-21 సంవత్సరానికి ₹ 5,897 కోట్లు మరియు 2021-26 కాలానికి ₹ 30,497 కోట్ల రెవెన్యూ లోటు గ్రాంట్‌ను మంజూరు చేసింది.

2015-16 నుండి 2021-22 సంవత్సరాలకు రాష్ట్ర ప్రభుత్వం పొందిన పీడీఆర్‌డీజీ మరియు రెవెన్యూ లోటు వివరాలు **పట్టిక 1.6** లో ఇవ్వడమైనది.

**పట్టిక 1.6: 2015-22 మధ్య సంవత్సరాలకు సంబంధించిన రెవెన్యూ లోటు లక్ష్యాలు – వాస్తవ రెవెన్యూ లోటు**

(₹ కోట్లలో)

| సంవత్సరం | స్థూల ఆర్థిక రూపురేఖల వివరణ పత్రంలో వేసిన రెవెన్యూ లోటు అంచనాలు | XIV వ మరియు XV వ ఆర్థిక సంఘం అంచనా వేసిన రెవెన్యూ లోటు | XIV వ మరియు XV వ ఆర్థిక సంఘం సిఫారసుల ప్రకారం అందిన పీడీఆర్ డీజీ | రెవెన్యూ లోటు (వికేంద్రీకరణానంతర గ్రాంట్ అందిన తరువాత) |
|---|---|---|---|---|
| **XIVవ ఆర్థిక సంఘం కాలం** | | | | |
| 2015-16 | 4,140 | 6,609 | 6,609 | 7,302 |
| 2016-17 | 4,598 | 4,930 | 4,930 | 17,231* |
| 2017-18 | 4,018 | 4,430 | 4,430 | 16,152 |
| 2018-19 | 11,654 | 3,644 | 3,644 | 13,899 |
| 2019-20 | 26,647 | 2,499 | 2,499 | 26,441 |
| **XVవ ఆర్థిక సంఘం కాలం** | | | | |
| 2020-21 | 34,927 | 5,897 | 5,897 | 35,541 |
| 2021-22 | 19,546 | 17,257 | 17,257 | 8,611 |

***మూలం**: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు, XIVవ మరియు XVవ ఆర్థిక సంఘం నివేదికలు; స్థూల ఆర్థిక రూపురేఖల వివరణ పత్రం (ఎం ఈ ఎఫ్ ఎస్).*
*2016-17 సంవత్సరాలలో ఉదయ్ పథకాన్ని అమలు పరచడం కొరకు చేసిన ₹ 8,256 కోట్ల వ్యయంతో కలుపుకొని.*

పద్నాల్గవ, పదిహేనవ ఆర్థిక సంఘాల సిఫారసుల ప్రకారం కేంద్ర ప్రభుత్వం నుండి పీడీఆర్‌డీజీ గ్రాంట్లు పొందినప్పటికీ 2015-22 మధ్య కాలంలో రాష్ట్రం రెవెన్యూ లోటును అదుపు చేయలేకపోయింది. రాష్ట్ర ప్రభుత్వం వేసిన అంచనాల ఆధారంగా పదిహేనవ ఆర్థిక సంఘం 2021-22 సంవత్సరానికి పోస్ట్ డేవోల్యూషన్ రెవెన్యూ లోటును

₹ 17,257 కోట్లుగా అంచనా వేసి, మంజూరు చేసింది. 2021-22 సంవత్సరములో రాష్ట్రం ₹ 17,257 కోట్లు పీడీఆర్‌డీజీ గా పొందినప్పటికీ, ₹ 8,611 కోట్ల రెవెన్యూ లోటును కలిగి ఉంది.

మొత్తం రెవెన్యూ రాబడులలో (టిఆర్‌ఆర్)[3] రెవెన్యూ లోటు 2020-21 సంవత్సరంలో ఉన్న 30.34 శాతం నుండి 2021-22 సంవత్సరంలో 5.72 శాతానికి తగ్గింది. అయితే, 2021-22 లో ఈ రెవెన్యూ లోటు రాష్ట్ర ప్రభుత్వం తన బడ్జెటులో అంచనా వేసిన లోటు (₹ 5,000 కోట్లు) కన్నా అధికంగా ఉంది.

2022 మార్చిలో ఖర్చు చేయని నిల్వలు ల్యాప్స్ కావడం, అధిక చెల్లింపుల రికవరీలు మొదలైన వాటి కారణంగా 2021-22 సంవత్సరంలో ₹ 26,379.81 కోట్ల మేర రెవెన్యూ వ్యయం తగ్గింది. గత సంవత్సరంతో పోలిస్తే, 2021-22 సంవత్సరంలో రెవెన్యూ లోటు మొత్తం 75 శాతం తగ్గింది. నిధులు ల్యాప్స్ కావడంపై వివరణాత్మక విశ్లేషణ మరియు ఆడిట్ పరిశీలనలు ఈ నివేదికలోని అధ్యాయం 2లోని పేరా 2.5.2లో చూపడమైనది.

### 1.8.4 ద్రవ్య లోటులోని భాగాలు – దానిని నిధులు సమకూర్చిన తీరు

ద్రవ్యలోటులోని భాగాలు, ద్రవ్యలోటుకు నిధులు సమకూర్చిన తీరును **పట్టిక 1.7** లో చూపడమైనది.

**పట్టిక 1.7: ద్రవ్య లోటులోని భాగాలు, నిధులు సమకూర్చిన తీరు**

(₹ కోట్లలో)

| వివరాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | | |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | రాబడులు | చెల్లింపులు | నికరం |
| **ద్రవ్య లోటులోని అంశాలు (1 నుండి 4)** | (-) 32,381 | (-) 35,467 | (-) 39,687 | (-) 55,168 | 1,52,661 | 1,77,674 | (-) 25,013 |
| 1. రెవెన్యూ లోటు | (-) 16,152 | (-) 13,899 | (-) 26,441 | -35,541 | 1,50,552 | 1,59,163 | (-) 8,611 |
| 2. నికర మూలధన వ్యయం | (-) 13,491 | (-) 19,976 | (-) 12,242 | -18,975 | -1 | 16,373 | (-) 16,374 |
| 3. నికర ఋణాలు, అడ్వాన్సులు | (-) 2,730 | (-) 1,566 | (-) 1,001 | -652 | 2,110 | 2,138 | (-) 28 |
| 4. నికర అంతర్రాష్ట్ర సర్దుబాట్లు | (-) 8 | (-) 26 | (-) 3 | 0 | 0 | 0 | 0 |
| **ద్రవ్య లోటును భర్తీ చేసిన తీరు** | | | | | | | |
| **ఏ. నికర ప్రజా ఋణాలు** | **18,982** | **24,706** | **33,062** | **43,700** | **1,59,610** | **1,20,246** | **39,364** |
| **బీ. నికరప్రజా పద్దు** | **9,973** | **12,628** | **12,929** | **7,268** | **-94,544** | **-82,028** | **(-) 12,515** |
| చిన్న మొత్తాల పొదుపు, పీఎఫ్, వగైరాలు | 1,643 | 2,221 | 1,015 | 6,531 | 7,907 | 4,192 | 3,714 |
| రిజర్వు నిధులు | 728 | 2,181 | 1,957 | 497 | 2,830 | 1,131 | 1,699 |
| డిపాజిట్లు, అడ్వాన్సులు | 4,608 | 10,160 | 8,970 | -1,235 | 1,01,496 | 1,17,975 | (-) 16,478 |
| అనామతు, ఇతరాలు | 337 | (-) 69 | 1,043 | 1,484 | (-) 2,06,788 | (-) 2,05,341 | (-) 1,446 |
| జమలు | 2,657 | (-) 1,865 | (-) 57 | -9 | 11 | 15 | (-) 4 |
| సీ. ఆగంతుక నిధి | 0 | 0 | 0 | 0 | 0 | 1 | (-) 1 |
| **డీ. నగదు నిల్వలలో పెరుగుదల (+)/ తగ్గుదల (-)** | **3,426** | **(-) 1,867** | **(-) 6,304** | **4,200** | **10,491** | **12,326** | **(-) 1,835** |
| **మొత్తం (ఏ నుండి డి)** | **32,381** | **35,467** | **39,687** | **55,168** | **-** | **-** | **25,013** |

***మూలం:*** *సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు. #ఇందులో నాబార్డ్, మార్కెట్ ఋణాలు, ఎల్ఐసీ, జీఐసీ, నాబార్డ్, ఎన్‌సీడీసీ, ఎన్ఎస్ఎస్ఎఫ్ నుండి తీసుకున్న ఋణాలు, వేస్ & మీన్స్ అడ్వాన్సులు ఉంటాయి.*

రెవెన్యూ వ్యయాన్ని చేయడానికి ఋణాల నిధులను వినియోగించడం వలన ఏ విధమైన ఆస్తులు సృష్టించబడకుండా రాబోయే సంవత్సరాలకు ఋణ భారాన్ని సృష్టించినట్లవుతుంది. 2021-22 సంవత్సరంలో, ఋణం తీసుకున్న నిధులలో సగానికి పైగా నిధుల్ని రెవెన్యూ పద్దులలోని లోటును భర్తీ చేయడం, ప్రజా పద్దులోని చెల్లింపు బాధ్యతలను తీర్చడానికి వరుసగా 22 శాతం మరియు 32 శాతం వరకు వినియోగించడం జరిగింది.

[3] 2020-21లో మొత్తం రెవెన్యూ రాబడులలో రెవెన్యూ లోటు = (₹ 35,541 కోట్లు/₹ 1,17,136 కోట్లు)*100 = 30.34 శాతం
2021-22లో మొత్తం రెవెన్యూ రాబడులలో రెవెన్యూ లోటు = (₹ 8,611 కోట్లు /₹ 1,50,552 కోట్లు)*100 = 5.72 శాతం

*సహేతుకం కాని, అశాస్త్రీయమైన రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక లోటును ఎదుర్కొందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ భౌగోళిక ప్రాతిపదికన తెలంగాణకు ఆస్తులను కోల్పోయింది, కానీ జనాభా ప్రాతిపదికన చెల్లింపు బాధ్యతలను పొందింది. బకాయిలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్‌కు వనరులు కూడా లేవని సమాధానం ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కేటగిరీ హోదా, 2014-15 రెవెన్యూ లోటు గ్రాంట్ వంటి విభజన సమయంలో ఇచ్చిన హామీల నెరవేర్చడానికి సంబంధించి భారత ప్రభుత్వంతో నిరంతరాయంగా ప్రయత్నిస్తోంది. కోవిడ్-19 మహమ్మారి విజృంభించడం రాష్ట్రం మీద ఆర్థికపరమైన ఒత్తిడిని మరింత పెంచింది. ఇంకా, పై పరిస్థితి కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఋణంగా తీసుకున్న నిధులలో కొంత భాగాన్ని లోటు ఫైనాన్సింగ్ కోసం, పేరుకుపోయిన ఇతర బాకీలను తీర్చడం కోసం ఉపయోగించబడుతోందని స్పష్టం చేసింది.*

### 1.8.5 తప్పుడు వర్గీకరణలు, ఇతర అంశాల కారణంగా రెవెన్యూ మరియు ద్రవ్య లోటులపై ప్రభావం

రాబడి వ్యయాన్ని మూల ధనం వ్యయంగా తప్పుగా వర్గీకరించడం, బడ్జెటేతర ఆర్థిక కార్యకలాపాలు రాష్ట్ర రెవెన్యూ, ద్రవ్య లోటులను ప్రభావితం చేస్తాయి. 2021-22 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ వ్యయాన్ని మూలధన విభాగం క్రింద తప్పుగా వర్గీకరించడం, వడ్డీ చెల్లింపులకు కేటాయింపు చేయకపోవడం మరియు ఆంధ్రప్రదేశ్ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఏపీడబ్ల్యుఆర్ డీసీ) బ్యాంకుల నుండి పొందిన ఋణాలలో కొంత భాగాన్ని సంచిత నిధిలో జమ చేయడం వలన క్రింద చూపిన విధంగా రెవెన్యూ లోటును ₹ 2,192.05 కోట్ల మేర మరియు ద్రవ్య లోటును ₹ 1,503.25 కోట్ల మేర తక్కువగా చూపడం జరిగింది.

**పట్టిక 1.8: తక్కువగా చూపిన రెవెన్యూ లోటు, మరియు ద్రవ్య లోటు**

**(₹ కోట్లలో)**

| వివరాలు | రెవెన్యూ లోటుపై ప్రభావం (తగ్గించి చూపినవి (+)/ పెంచి చూపినవి (-) | ద్రవ్య లోటుపై ప్రభావం (తగ్గించి చూపినవి (+)/ పెంచి చూపినవి (-) |
|---|---|---|
| రెవెన్యూ వ్యయాన్ని మూలధనంగా వర్గీకరించడం | (+) 688.80 | --- |
| రిజర్వ్ ఫండ్స్ మరియు డిపాజిట్ల క్రింద వడ్డీని కేటాయించకపోవడం | (+) 85.32 | (+) 85.32 |
| ఏపీడబ్ల్యుఆర్ డీసీ సమీకరించబడిన ఋణాల మొత్తాన్ని సంచిత నిధిలో జమ చేయడం | (+) 752.91 | (+) 752.91 |
| ఆరోగ్య రంగం పాస్ త్రూ ఆర్థిక సంఘం గ్రాంట్లు మంజూరు కాకపోవడం | (+) 488.15 | (+) 488.15 |
| ఆర్థిక సంఘం గ్రాంట్ల ద్వారా విడుదల చేయని వాటిపై వడ్డీ కేటాయింపు లేకపోవడం/చెల్లించకపోవడం | (+) 11.33 | (+) 11.33 |
| ఏ పీ రహదారి అభివృద్ధి సంస్థ (ఏపీ ఆర్ డీ సీ)కి రహదారి అభివృద్ధి సెస్ తక్కువగా విడుదలచేయడం | (+) 165.54 | (+) 165.54 |
| **మొత్తం** | **(+) 2,192.05** | **(+) 1,503.25** |

**మూలం:** ఆర్థిక పద్దులు

పైన పేర్కొన్న వాస్తవ స్థితి కంటె తక్కువగా చూపిన వాటిని పరిగణనలోకి తీసుకున్న తర్వాత, రెవెన్యూ లోటు మరియు ద్రవ్య లోటులు వరుసగా ₹ 10,803.04 కోట్లు (₹ 8,610.99 కోట్లు, ₹ 2,192.05 కోట్లు కలిపి) మరియు ₹ 26,515.99 కోట్లు (₹ 25,012.74 కోట్లు, ₹ 1,503.25 కోట్లు కలిపి) గా ఉన్నట్లు జీఎస్‌డీపీ లో రెవెన్యూ లోటు మరియు ద్రవ్య లోటులు కూడా 0.72 శాతం నుండి 0.90 శాతానికి మరియు 2.08 శాతం నుండి 2.21 శాతానికి పెరగడమైంది.

## 1.9 సారాంశం

*2021–22 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్యధికంగా 18.47 శాతం జీఎస్‌డీపీ వృద్ధి రేటును నమోదు చేసింది.*

*ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపిఎఫ్ఆర్‌బిఎం చట్టాన్ని డిశంబరు 2021 లో సవరించింది. 2021–22 నుండి 2025–26 సంవత్సరాలకు గాను ద్రవ్య పరామితుల లక్ష్యాలను/పరిమితులను నిర్దేశిస్తూ జీఎస్‌డీపీ లో మొత్తం బకాయిల లక్ష్యాలను/పరిమితులను లెక్కించడంలో ప్రభుత్వ హామీలు మినహాయించబడినవి. ప్రస్తుత సంవత్సరానికి గాను, గత సంవత్సరంలో మొత్తం రెవెన్యూ రాబడులలో 90 శాతంగా ఉన్న వార్షిక ఇంక్రిమెంటల్ రిస్క్ వెయిటెడ్ హామీల పరిమితిని ద్రవ్య వెసులుబాటును పెంచుకొనుటకు 180 శాతానికి పెంచడమైంది.*

*2017–22 మొత్తం కాల వ్యవధికి గాను రాష్ట్ర ఆర్థిక పరామితులకు సంబంధించిన రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు, ప్రాథమిక లోటులు ఋణాత్మకంగానే ఉన్నాయి.*

*రెవెన్యూ ఖర్చులను మూలధన వ్యయంగా చూపడం, ప్రభుత్వ పద్దులలో ఇతర ఋణాలను లెక్కించకపోవడం వంటి సందర్భాలు ఉన్నాయి. ఫలితంగా, ఈ నివేదికలోనే కాకుండా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై గత కొన్ని సంవత్సరాలకు సంబంధించి సీఏజీ రాష్ట్ర ఆర్థిక ఆడిట్ నివేదికలలో పేర్కొన్న విధంగా, ఈ లోటులు మరింత పెరిగి ఉండేవి.*

*చెల్లించవలసిన ఋణాలు సవరించిన ఏ.పీ.ఎఫ్.ఆర్.బీ.ఎం చట్టంలో నిర్దేశించిన లక్ష్యాలకు లోబడి ఉన్నట్లు చూపినప్పటికీ, బడ్జెటులో చూపని అదనపు ఋణాలను లెక్కలోకి తీసుకున్నట్లైతే అవి లక్ష్యాలకంటే అధికంగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వపు అప్పులు ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉన్నాయి. 2021–22 సంవత్సరంలో తీసుకున్న ఋణాల్లో ఎక్కువ భాగం రెవెన్యూ ఖాతాను భర్తీ చేసేందుకు వినియోగించడం రాష్ట్రంలో ఆస్తుల కల్పనపై ప్రభావాన్ని చూపడం జరిగింది.*

## 2.1 పరిచయం

ఈ అధ్యాయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక పద్దుల ఆధారంగా రాష్ట్ర ఆర్థిక స్థితిగతులకు సంబంధించి స్థూల స్వరూపం, గత సంవత్సరంతో పోలిస్తే కీలకమైన ఆర్థిక సూచికలలో వచ్చిన నిశితమైన మార్పులు, 2017-18 నుండి 2021-22 వరకు గత అయిదేళ్లలోని స్థూలమైన సరళి, అప్పులను తట్టుకునే విషయంలో రాష్ట్రానికి గల సామర్థ్యం, కీలకమైన ప్రజా పద్దుల లావాదేవీలను విశ్లేషించడం జరిగింది.

## 2.2 2020-21తో పోలిస్తే 2021-22 సంవత్సరంలో కీలకమైన ఆర్థిక సూచికలలో వచ్చిన ముఖ్యమైన మార్పులు

అంతకు ముందు సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన కీలకమైన ఆర్థిక సూచికలలో వచ్చిన ముఖ్యమైన మార్పులపై స్థూల దృక్కోణాన్ని ఈ విభాగం అందిస్తుంది. ఈ సూచికలలో ప్రతి ఒక్కటి తదుపరి పేరాల్లో విశ్లేషించబడతాయి.

**పట్టిక 2.1: 2020-21 తో పోలిస్తే 2021-22 లో కీలకమైన ఆర్థిక సూచికలలో మార్పులు**

| | |
|---|---|
| **రెవెన్యూ రాబడులు** | ✓ రాష్ట్ర రెవెన్యూ రాబడి 28.53 శాతం పెరిగింది<br>✓ రాష్ట్ర సొంత పన్నుల రాబడి 23.64 శాతం పెరిగింది<br>✓ సొంత పన్నేతర రాబడి 47.78 శాతం పెరిగింది<br>✓ కేంద్ర పన్నుల్లో, సుంకాలలో రాష్ట్ర వాటా 44.67 శాతం పెరిగింది<br>✓ భారత ప్రభుత్వం నుండి పొందే సహాయక గ్రాంట్లు 22.90 శాతం పెరిగాయి |
| **రెవెన్యూ వ్యయం** | ✓ రెవెన్యూ వ్యయం 4.25 శాతం పెరిగింది<br>✓ సాధారణ సేవలపై రెవెన్యూ వ్యయం 14.56 శాతం పెరిగింది<br>✓ సామాజిక సేవలపై రెవెన్యూ వ్యయం 4.93 శాతం పెరిగింది<br>✓ ఆర్థిక సేవలపై రెవెన్యూ వ్యయం 10.36 శాతం తగ్గింది |
| **మూలధన వ్యయం** | ✓ మూలధన వ్యయం 13.71 శాతం తగ్గింది<br>✓ సాధారణ సేవలపై మూలధన వ్యయం 69.39 శాతం తగ్గింది<br>✓ సామాజిక సేవలపై మూలధన వ్యయం 22.31 శాతం పెరిగింది<br>✓ ఆర్థిక సేవలపై మూలధన వ్యయం 10.26 శాతం పెరిగింది |
| **ఋణాలు మరియు అడ్వాన్సులు** | ✓ ఇచ్చిన ఋణాలు మరియు అడ్వాన్సులు 24.66 శాతం పెరిగింది<br>✓ ఇచ్చిన ఋణాలు మరియు అడ్వాన్సుల వసూలు 98.49 శాతం పెరిగింది |
| **ప్రజా ఋణం** | ✓ తీసుకున్న ప్రజా ఋణం 1.46 శాతం తగ్గింది<br>✓ ప్రజా ఋణాల తిరిగి చెల్లింపు 1.67 శాతం పెరిగింది |
| **ప్రజా పద్దు** | ✓ ప్రజా పద్దు జమలు 134.31 శాతం తగ్గాయి<br>✓ ప్రజా పద్దు నుండి చెల్లింపులు 130.57 శాతం తగ్గాయి |
| **నగదు నిల్వ** | ✓ అంతకు ముందు సంవత్సరంతో పోల్చగా 2021-22 లో నగదు నిల్వ ₹ 1,835 కోట్లు (17.49 శాతం) పెరిగింది |

## 2.3 వనరులు లభ్యత, వినియోగం

2020-21 సంవత్సరపు అంకెలను 2021-22 సంవత్సరంలోని వాటితో పోలుస్తూ రాష్ట్ర నిధుల వనరులు, వాటి వినియోగానికి సంబంధించిన **పట్టిక 2.2** లో చూపడమైనది.

**పట్టిక 2.2: 2020-21 మరియు 2021-22 సంవత్సరాలలో నిధుల వనరులు మరియు వాటి వినియోగం**

**(₹ కోట్లలో)**

| | వివరాలు | 2020-21 | 2021-22 | పెరుగుదల (+)/తగ్గుదల(-) (శాతంలో) |
|---|---|---|---|---|
| వనరులు | భారతీయ రిజర్వు బ్యాంకులో ప్రారంభ నగదు నిల్వ | 14,691 | 10,491 | (-) 28.59 |
| | రెవెన్యూ రాబడి | 1,17,136 | 1,50,552 | 28.53 |
| | మూలధన రాబడి | 0 | (-) 1 | వర్తించదు |
| | ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సుల తిరిగి వసూలు | 1,063 | 2,110 | 98.49 |
| | ప్రజాఋణం రాక (నికరం) | 43,700 | 39,364 | (-) 9.92 |
| | ప్రజాపద్దు రాక (నికరం) | 7,268 | (-) 12,515 | (-) 272.19 |
| | **మొత్తం** | **1,83,858** | **1,90,001** | **3.34** |
| వినియోగం | రెవెన్యూ ఖర్చులు | 1,52,677 | 1,59,163 | 4.25 |
| | మూలధన వ్యయం | 18,975 | 16,373 | (-) 13.71 |
| | ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సులు | 1,715 | 2,138 | 24.66 |
| | రాష్ట్రాల మధ్య సర్దుబాటు | 0 | 0 | 0.00 |
| | ఆగంతుక నిధి | 0 | 1 | వర్తించదు |
| | భారతీయ రిజర్వు బ్యాంకులో ముగింపు నగదు నిల్వ | 10,491 | 12,326 | 17.49 |
| | **మొత్తం** | **1,83,858** | **1,90,001** | **3.34** |

***మూలం**: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

రాష్ట్ర నిధుల వనరులు, వాటి వినియోగానికి సంబంధించిన అంశాలను ***పటం** 2.1* మరియు *2.2* లో శాతంలో చూపించడమైనది.

**పటం 2.1: నిధుల వనరులు**




***మూలం**: 2021-22 ఆర్థిక పద్దులు*

**పటం 2.2: నిధుల వినియోగం**



## 2.4 రాష్ట్ర ఆదాయ వనరులు

2021-22 సంవత్సరంలో రాష్ట్రానికి సంబంధించిన వనరుల కూర్పును ***పటం 2.3*** లో చూపడమైంది.

**పటం 2.3: 2021-22 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ రాబడుల కూర్పు**




***మూలం:*** *2021-22 ఆర్థిక పద్దులు*

2021-22 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరిన ₹ 2,99,757 కోట్ల వనరుల్లో, రెవెన్యూ రాబడులు 50.22 శాతం (₹ 1,50,552 కోట్లు) ఉండగా, మూలధన రాబడులు 53.95 శాతం (₹ 1,61,720 కోట్లు), నికర ప్రజా పద్దు రాబడులు (-) 4.17 శాతం (₹ -12,515 కోట్లు) ఉన్నాయి.

### 2.4.1 రెవెన్యూ రాబడులు

రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రాబడులు ఆర్థిక పద్దులోని 14వ వివరణ పట్టిక లో ఇవ్వబడినవి. రెవెన్యూ రాబడులు (₹ 1,50,552 కోట్లు) గత సంవత్సరపు రాబడులు (₹ 1,17,136 కోట్లు) కంటే ₹ 33,416 కోట్లు మేర పెరిగి (28.53 శాతం) రాష్ట్ర జీ ఎస్ డీ పీ (₹ 12,01,736 కోట్లు) లో 12.53 శాతంగా ఉన్నాయి.

రెవెన్యూ రాబడి సరళి, పెరుగుదల, జీ ఎస్ డీ పీ తో పోలిస్తే రెవెన్యూ మార్పును సూచించే చలన గుణాలను 2017-22 మధ్య ఐదు సంవత్సరాల కాలానికి **పట్టిక 2.3** లో చూపడం జరిగింది. రెవెన్యూ రాబడుల కూర్పు మరియు రాష్ట్ర జీఎస్‌డీపీ లో పోలిస్తే రెవెన్యూ రాబడుల సరళి, సమ్మిశ్రణ ***పటాలు 2.4*** మరియు ***2.5*** లో వరుసగా చూపడమైనది.

**పట్టిక 2.3: రెవెన్యూ రాబడి సరళి**

| కొలమానాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| రెవెన్యూ రాబడులు (ఆర్ ఆర్) (₹ కోట్లలో) | 1,05,062 | 1,14,671 | 1,11,034 | 1,17,136 | 1,50,552 |
| రెవెన్యూ రాబడుల వృద్ధి రేటు (*శాతం*) | 6.14 | 9.15 | -3.17 | 5.50 | 28.53 |
| సొంత పన్నుల రాబడి (₹ కోట్లలో) | 49,486 | 58,031 | 57,601 | 57,409 | 70,979 |
| పన్నేతర రాబడి (₹ కోట్లలో) | 3,814 | 4,396 | 3,315 | 3,395 | 5,017 |
| సొంత రాబడి వృద్ధి రేటు (సొంత పన్నులు, పన్నేతర రాబడి) (*శాతం*) | 7.95 | 17.12 | -2.42 | -0.18 | 24.99 |
| రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (₹ కోట్లలో) (2011-12 ధరల ప్రకారం) | 7,86,135 | 8,73,721 | 9,66,099 | 10,14,374 | 12,01,736 |
| జీ ఎస్ డీ పీ వృద్ధి రేటు (*శాతం*) | 14.86 | 11.14 | 10.57 | 5.00 | 18.47 |
| ఆర్ ఆర్/జీ ఎస్ డీ పీ (*శాతం*) | 13.36 | 13.12 | 11.49 | 11.55 | 12.53 |
| **చలన గుణ నిష్పత్తులు**[4] | | | | | |
| జీ ఎస్ డీ పీ తో పోలిస్తే రెవెన్యూ చలన గుణం | 0.41 | 0.82 | -0.30 | 1.10 | 1.54 |
| జీ ఎస్ డీ పీ తో పోలిస్తే రాష్ట్రం స్వంత రెవెన్యూ రాబడి చలన గుణం | 0.53 | 1.54 | -0.23 | -0.04 | 1.35 |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

**పటం 2.4: జి ఎస్ డి పి లో రెవెన్యూ రాబడుల శాతం యొక్క సరళి**




***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

2018-19 లో మినహాయించి 2017-21 మధ్య కాలంలో రెవెన్యూ రాబడులు స్థిరమైన పెరుగుదలని సూచించాయి. 2020-21 సంవత్సరంతో పోలిస్తే 2021-22 సంవత్సరంలో ఎక్కువ పెరుగుదల నమోదు చేశాయి. అయితే, జీఎస్డీపీ తో పోలిస్తే రాష్ట్ర రెవెన్యూ రాబడులు 2017 -18 నుంచి 2019-20 వరకు తగ్గుదల సరళిని మరియు 2020-21, 2021-22 సంవత్సరాలలో పెరుగుదలనీ నమోదు చేశాయి.

4 మూలాధార ద్రవ్య పరామితిలోని నిర్దిష్ట మార్పునకు సంబంధించి ఏదైనా ద్రవ్య పరామితికి చెందిన స్థితిస్థాపకత లేదా ప్రతిస్పందన స్థాయిని ప్రభావ నిష్పత్తులు సూచిస్తాయి. ఉదాహరణకు, జీఎస్డీపీ తో రెవెన్యూ ప్రభావ నిష్పత్తి 1.85 వద్ద జీఎస్డిపి ఒక శాతం పెరిగితే రెవెన్యూ రాబడులు 1.85 శాతం పెరుగుతాయని సూచిస్తుంది




*మూలం: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

**రాష్ట్ర రెవెన్యూ రాబడులకు సంబంధించి సాధారణ సరళి: ఈ క్రింది విధంగా ఉంది.**

1. 2017-18 నుండి 2021-22 వరకు ఐదు సంవత్సరాల వ్యవధిలో రాష్ట్ర రెవెన్యూ రాబడులు 2017-18 లో ₹ 1,05,062 కోట్ల నుండి ₹ 45,490 కోట్ల మేర (43.30 శాతం) పెరిగి 2021-22 సంవత్సరం నాటికి ₹ 1,50,552 కోట్లకు చేరాయి. పన్ను రాబడులు, కేంద్ర ప్రభుత్వ సహాయక గ్రాంట్లు పెరగడం వలన రెవెన్యూ రాబడులు పెరిగాయి.

2. రాష్ట్ర రెవెన్యూ రాబడుల వృద్ధిలో, సొంత పన్నుల ద్వారా ఆదాయం (ఓ టీ ఆర్) 2017-22 మధ్య కాలంలో 40 శాతం పెరిగి రెవెన్యూ రాబడుల వృద్ధికి దోహదపడినప్పటికీ, రెవెన్యూ రాబడులలో సొంత పన్నుల రెవెన్యూ వాటా 52 శాతం (2019-20) నుండి 47 శాతానికి (2021-22) శాతానికి క్షీణించింది.

3. రెవెన్యూ రాబడులలో 2017-18 నుండి 2018-19 వరకు ధనాత్మక చలన గుణం నమోదైంది. రాష్ట్ర సొంత పన్నుల రాబడిలో తగ్గుదల వల్ల, సొంత పన్నుల రాబడికి 2019-20 మరియు 2020-21 సంవత్సరాలలో ఋణాత్మక చలన గుణం నమోదైంది. జీ ఎస్ డీ పీ తో పోలిస్తే 2021-22 లో సొంత పన్నుల రాబడి చలన గుణ నిష్పత్తి ధనాత్మకంగా ఉన్నది.

గత సంవత్సరంతో పోలిస్తే 2021-22 సంవత్సరంలో వివిధ పద్దులలో హెచ్చు తగ్గులు **పట్టిక 2.4** లో చూపించడమైనది.

**పట్టిక 2.4: 2020-21 పోలిస్తే 2021-22 సంవత్సరంలో రెవెన్యూ రాబడులు**

| ప్రధాన పద్దు | 2020-21 | 2021-22 | పెరుగుదల (+)/ తగ్గుదల (-) (శాతంలో) |
|---|---|---|---|
| | (₹ కోట్లలో) | | |
| 1601 – కేంద్ర ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు | 31,871.91 | 39,169.65 | 22.90 |
| 0006 – రాష్ట్ర వస్తు సేవల పన్ను (ఎస్ జీ ఎస్ టీ) | 18,871.35 | 23,809.43 | 26.17 |
| 0005 – కేంద్ర వస్తు సేవల పన్ను (సీ జీ ఎస్ టీ) | 7,223.87 | 10,452.88 | 44.70 |
| 0039 – రాష్ట్ర అబ్కారీ | 11,575.07 | 14,702.86 | 27.02 |
| 0021 – కార్పొరేషను పన్ను కాకుండా ఆదాయంపై ఇతర పన్నులు | 7,603.75 | 10,665.89 | 40.27 |
| 0037 – కస్టమ్స్ | 1,269.78 | 2,763.52 | 117.64 |
| 0202 – విద్యా, క్రీడలు, కళ మరియు సంస్కృతి | 18.73 | 420.06 | 2,142.71 |
| 0250 – ఇతర సాంఘిక సేవలు | 1.51 | 15.80 | 946.36 |
| 0700 – భారీ నీటి పారుదల | 113.97 | 380.78 | 234.11 |

| ప్రధాన పద్దు | 2020-21 | 2021-22 | పెరుగుదల (+)/ తగ్గుదల (-) (శాతంలో) |
|---|---|---|---|
| | (₹ కోట్లలో) | | |
| **1051 — ఓడరేవులు, లైట్ హౌస్ లు** | 13.07 | 0.00 | -100.00 |
| **0042 – వస్తువులు మరియు ప్రయాణీకులపై పన్నులు** | 25.06 | 0.61 | -97.56 |
| **0029 – భూమి శిస్తు** | 143.38 | 49.97 | -65.15 |

**ఎ)** ప్రధాన పద్దు 1601 — గ్రాంటు-ఇన్-ఎయిడ్ లో 2021-22 సంవత్సరములో రాబడులలో పెరుగుదల ఉంది. దీనికి ప్రధానంగా దోహద పడినది, కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన పోస్ట్ డెవోల్యూషన్ రెవెన్యూ లోటు గ్రాంట్లు (₹ 11,360.07 కోట్లు గత సంవత్సరము కన్నా పెరిగాయి), 2014-15 సంవత్సరానికి రావల్సిన రెవెన్యూ లోటు బకాయి (₹ 1,638 కోట్లు), ఆరోగ్య రంగానికి గ్రాంట్లు (₹ 488.15 కోట్లు) మరియు రాష్ట్ర విపత్తు ఉపశమన నిధి గ్రాంట్లు (₹ 223.80 కోట్లు).

**బి)** విదేశీ మద్యం, స్పిరిట్స్, మాల్ట్ మద్యం అమ్మకాలలో పెరుగుదల సెప్టెంబరు, 2020 నుంచి పెంచిన అదనపు టోకు అబ్కారీ పన్ను వల్ల పెద్ద పద్దు -0039 (ఏఆర్ఇటీ) రేట్లను పైకి సవరించడం కింద స్టేట్ అబ్కారీ క్రింద వసూళ్లు కూడా ₹ 3,011.90 కోట్లు పెరిగాయి.

**సి)** ప్రధాన పద్దు-0006 లో వృద్ధికి ముఖ్య కారణం 2021-22 లో చిన్న పద్దు (చిన్న పద్దు 500 నుండి ఇతర పద్దులకి బదిలీ కావలసినవి) ₹ 7,097.89 కోట్లు.

**డి)** సీజీఎస్టీ (ఎమ్‌హెచ్ 0005) లో రెవెన్యూ రాబడులు పెరగడం, కార్పొరేషన్ పన్నులు కాకుండా ఇతర ఆదాయాలపై పన్నులు మరియు కస్టమ్స్ (ఎమ్ హెచ్ 0037 ) 2021-22 లో గత సంవత్సరముతో పోల్చినప్పుడు వృద్ధి చెందింది. ఈ వృద్ధి పెరిగిన పన్ను వసూళ్ళ వల్ల నమోదైంది.

**ఇ)** గత సంవత్సరముతో పోలిస్తే 2021-22 లో భారీ నీటిపారుదల (ఎమ్ హెచ్ 0700) రాబడులు పెరిగాయి. ఈ రాబడులలో ఎక్కువ భాగం కాంట్రాక్టు పనులు పూర్తి చేయక పోవుట వల్ల బ్యాంక్ హామీ ద్వారా మొత్తాలు.

**ఎఫ్)** పెద్ద పద్దులు ఓడరేవులు, లైట్ హౌస్ లు (1051) మరియు సరుకులు, ప్రయాణీకులపై పన్నులు (0042) ద్వారా రాబడులు 2020-21 సంవత్సరంతో పోలిస్తే 2021-22 సంవత్సరంలో తగ్గాయి. ఓడ రవాణా బకాయిల వసూళ్ళలో తగ్గుదల, స్థానిక ప్రాంతాలలోకి వచ్చే వస్తువులపై పన్నుల తగ్గుదల కారణంగా పై రెండు పద్దుల్లో రాబడులు తగ్గాయి.

**జి)** విద్యుత్ కంపెనీలు 2020-21 సంవత్సరములో తమకు కేటాయించిన స్థలానికి అద్దె ఛార్జీలు చెల్లించగా, అటువంటి అద్దెలు 2021-22 సంవత్సరంలో రానందున పెద్ద పద్దు 0029 లో రాబడుల తగ్గుదల నమోదైంది. 2021-22 సంవత్సరంలో ఈ పద్దు కింద రాబడులు తగ్గాయి.

**ఎక్కువ చేసి చూపించిన రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రాబడులు**

1) పెద్ద, చిన్న పద్దుల జాబితా (ఎల్ఎమ్ఎమ్ హెచ్) ప్రకారం ప్రభుత్వం విడుదల చేసిన నిధులు ఖర్చు కాక/పంపిణీ కాక వివిధ ఏజెన్సీలు/శాఖలు వద్ద మిగిలిపోయిన సందర్భంలో వాటిని తిరిగి ప్రభుత్వానికి వాపసు ఇవ్వాలంటే, వాటిని సంబంధిత పెద్ద పద్దుకు ఖర్చులో తగ్గుదలగా చూపించాలి. వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కూలాలు, జాతులకు స్కాలర్‌షిప్‌ల కోసం విడుదల చేసిన మొత్తంలో ఖర్చుకాని/పంపిణీ చేయని ₹ 15.76 కోట్లు, పెద్ద పద్దు-0250-ఇతర సాంఘిక సేవలలో రాబడిగా సంక్షేమ శాఖ జమ చేసినది. ఫలితంగా రాష్ట్ర సంచిత నిధిలో ఆ మేర రాబడులు ఎక్కువగా చూపారు.

2) సమగ్ర శిక్షా అభియాన్ పథకం ద్వారా ఉపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు చెల్లిస్తుంది. తర్వాత, భారత ప్రభుత్వం నుండి వచ్చిన మొత్తాల్ని ప్రభుత్వ పద్దుల్లో ముందు చెల్లించిన జీతాల ఖర్చు తగ్గుదలగా చూపించాలి. సమగ్ర శిక్షా అభియాన్ పథకం క్రింద భారత ప్రభుత్వం 2021-22 కి గాను ₹ 303.26 కోట్లు ఉపాధ్యాయుల జీతం కోసం విడుదల చేసింది. రాష్ట్ర ప్రాజెక్టు అధికారి, ఆ మొత్తాన్ని పెద్ద పద్దు-2202 లో ముందుగా చెల్లించిన జీతాల తగ్గుదలగా కాకుండా పెద్ద పద్దు-0202

కు రెవెన్యూ రాబడులుగా జమ చేయడం జరిగింది. ఫలితంగా రెవెన్యూ రాబడులు ఆ మేర పెరగడం జరిగింది.

### 2.4.1.1 రాష్ట్ర సొంత వనరులు

అదనపు వనరుల సమీకరణలో రాష్ట్ర ప్రభుత్వం పని తీరును తన సొంత వనరులైన సొంత పన్నులు, పన్నేతర వనరుల ఆధారంగా అంచనా వేయాలి.

### ఎ. సొంత పన్నుల రాబడి

రాష్ట్ర స్వంత పన్ను రాబడుల్లో రాష్ట్ర వస్తు సేవల పన్ను (జీ ఎస్ టీ), రాష్ట్ర ఆబ్కారీ, వాహనాల పై పన్నులు, స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ రుసుములు, భూమి శిస్తు, వస్తువులు, ప్రయాణికులపై పన్నులు వంటివి ఉంటాయి. స్వంత పన్నుల రాబడి 2021-22 సంవత్సరంలో ₹ 70,979 కోట్లు. మొత్తం రాష్ట్ర రెవెన్యూ రాబడుల (₹ 1,50,552 కోట్లు) లో ఇది 47.15 శాతం. సొంత పన్నుల రాబడిలో 2021-22 సంవత్సరంలో రాష్ట్ర వస్తు, సేవల పన్నులు 33.54 శాతం ఉన్నాయి. సొంత పన్నుల రాబడుల వృద్ధి సరళి 2017-22 మధ్య కాలంలో ***పటం 2.6*** లో చూపించడమైనది. 2017-22 మధ్య కాలంలో సొంత పన్నుల రాబడిలోని ప్రధాన పన్నులు, సుంకాల వివరాలు **పట్టిక** 2.5 లో ఇవ్వడమైనది.

**పటం 2.6: 2017-22 మధ్య కాలంలో సొంత రాబడుల వృద్ధి**




***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

**పట్టిక 2.5: రాష్ట్ర సొంత పన్నుల రాబడిలోని అంశాలు**

(₹ కోట్లలో)

| | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 (బీఈ) | 2021-22 (వాస్తవాలు) |
|---|---|---|---|---|---|---|
| రాష్ట్ర వస్తు సేవల పన్ను (ఎస్ జీ ఎస్ టీ) | 10,820 | 20,611 | 20,227 | 18,872 | 31,000 | 23,809 |
| అమ్మకాలు, వర్తకం మొదలైన వాటిపై పన్నులు | 25,335 | 21,914 | 21,410 | 17,800 | 24,500 | 20,808 |
| రాష్ట్ర ఆబ్కారీ | 5,460 | 6,220 | 6,915 | 11,575 | 15,000 | 14,703 |
| వాహనాలపై పన్నులు | 3,039 | 3,341 | 3,279 | 2,966 | 5,000 | 3,433 |
| స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషను రుసుములు | 4,271 | 5,428 | 5,318 | 5,603 | 8,000 | 7,635 |
| భూమి శిస్తు | 107 | 57 | 21 | 143 | 172 | 50 |
| వస్తువులు, ప్రయాణికులపై పన్నులు | 5 | 26 | 36 | 25 | 34 | 1 |
| ఇతర పన్నులు[5] | 449 | 434 | 395 | 425 | 1,575 | 540 |
| **మొత్తం** | **49,486** | **58,031** | **57,601** | **57,409** | **85,281** | **70,979** |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు;*

2017-22 మధ్య కాలంలో రాష్ట్ర వస్తు సేవల పన్నులు, అమ్మకాలు, వర్తకంపై పన్నులు, రాష్ట్ర అబ్కారీ ఆదాయం 84 శాతం వాటాతో రాష్ట్ర సొంత పన్నుల రాబడిలో ప్రధాన వాటాలు కలిగి ఉన్నాయి.

గడిచిన సంవత్సరంతో పోలిస్తే 2021-22 సంవత్సరంలో సొంత పన్నుల రాబడి ₹ 13,570 కోట్ల (23.63 శాతం) మేర పెరిగింది. ఈ పెరుగుదలకు ప్రధాన కారణాలు (ఎ) రాష్ట్ర వస్తు సేవల పన్ను ₹ 4,937 కోట్ల మేర (26.16 శాతం),

5 ఇతర పన్నుల్లో వ్యవసాయ భూమి కాని స్థిరాస్తులపై పన్నులు, విద్యుత్తు మరియు వ్యవసాయ ఆదాయంపై పన్నులు/సుంకాలు ఉన్నాయి

(బి) అమ్మకాలు, వర్తకం మొదలైన వాటిపై పన్నులు ₹ 3,008 కోట్ల మేర (16.86 శాతం), (సి) రాష్ట్ర ఆబ్కారీ శాఖలో ₹ 3,128 కోట్ల మేర (16.90 శాతం) పెరిగింది.

### (i) వస్తు, సేవల పన్ను (జీఎస్‌టీ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వస్తు సేవల పన్ను చట్టాన్ని, రాష్ట్ర ప్రభుత్వం 2017 జూలై 1వ తేదీ నుండి అమలులోకి తెచ్చింది. జీఎస్‌టీ లో నాలుగు అంశాలు కలవు. వాటిలో (i) కేంద్ర ప్రభుత్వ జీఎస్‌టీ రాబడులు (సీజీఎస్‌టీ), (ii) రాష్ట్ర ప్రభుత్వ జీఎస్‌టీ రాబడులు (రాష్ట్ర జీఎస్‌టీ లేదా ఎస్‌జీఎస్‌టీ), (iii) వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి అంతర్రాష్ట్ర సరఫరాపై కేంద్ర ప్రభుత్వం వసూలు చేసే ఏకీకృత వస్తు సేవల పన్ను (ఐజీఎస్‌టీ[6]) మరియు (iv) జీఎస్‌టీ పరిహార సెస్సు[7]. రాష్ట్రం లోపల జరిగే వస్తు సేవల సరఫరాపై (మానవ వినియోగానికి వాడే ఆల్కహాలు, ఐదు నిర్దేశిత పెట్రోలియం ఉత్పత్తులు[8] మినహా) ఎస్‌జీఎస్‌టీ ని విధించడం జరుగుతుంది.

**పట్టిక 2.6: రాష్ట్ర వస్తు, సేవల పన్ను (ఎస్ జీ ఎస్ టీ) లో అంశాలు**

**(₹ కోట్లలో)**

| రాష్ట్ర వస్తు, సేవల పన్ను (ఎస్‌జీఎస్‌టీ) | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| **పన్ను** | 5,035 | 8,187 | 9,482 | 7,965 | 2,921 |
| **ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్** | 4,469 | 8,817 | 9,729 | 7,637 | 9,941 |
| **ఐ జీ ఎస్ టీ కేటాయింపు – పన్ను విభాగం బదిలీ** | 692 | 964 | 1,514 | 1,648 | 2,724 |
| **ఇతరాలు[9]** | 2,008 | 2,643 | (-) 498 | 1,622 | 8,223 |
| **మొత్తం** | **10,820** | **20,611** | **20,227** | **18,872** | **23,809** |

*మూలం: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు;*

**ఎస్ జీ ఎస్ టీ లోని ఇతర రాబడుల పెరుగుదలకు ముఖ్య కారణం చిన్న పద్దులకు రాబడుల బదిలీ (₹ 7,096 కోట్లు) పూర్తికాకపోవడం. ఇది ఇంకా సరిపోల్చవలసి ఉంది.**

**జీఎస్‌టీ పరిహారం**: జీఎస్‌టీ (రాష్ట్రాలకు నష్ట పరిహారం) చట్టం - 2017 ప్రకారం, జీఎస్‌టీ అమలు కారణంగా రాష్ట్రాలు కోల్పోయిన రాబడికి బదులుగా కేంద్ర ప్రభుత్వం ఐదేళ్ల కాలం పాటు నష్ట పరిహారం అందిస్తుంది. భారత సీఏజీ ఆడిట్ చేసిన తుది రాబడుల వివరాలు అందిన తర్వాత ప్రతి ఆర్థిక సంవత్సరానికి చెల్లించవలసిన తుది నష్ట పరిహారాన్ని లెక్కించడం జరుగుతుంది. జీఎస్‌టీలో కలిసిపోయిన పన్నుల రూపంలో మూలాధార సంవత్సరమైన 2015-16 లో వసూలైన రాబడికి అంచనా వేసిన వృద్ధి రేటు (వార్షికంగా 14 శాతం) ను వర్తింపజేసి రాష్ట్రం యొక్క ఏ సంవత్సరపు 'రక్షిత రాబడి'ని అయినా లెక్కించడం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి, మూలాధార సంవత్సరంలో (2015-16) వసూలైన రాబడి ₹ 13,449.62 కోట్లు. 2021-22 సంవత్సరానికి గాను రాష్ట్రానికి సంబంధించిన రక్షిత రాబడి ₹ 29,521.55 కోట్లు[10]గా లెక్కించడమైనది.

ప్రస్తుత సంవత్సరంలో ఎస్‌జీఎస్‌టీ రూపేణా ₹ 23,809.43 కోట్ల ఆదాయం రాష్ట్రానికి సమకూరింది. ఎస్‌జీఎస్‌టీ క్రింద రాష్ట్రంలో వసూలైన రాబడి 2021-22 సంవత్సరపు రక్షిత రాబడి కన్నా తక్కువగా ఉన్నందున భారత ప్రభుత్వం రాష్ట్రానికి

---

6 అంతర్రాష్ట్ర వస్తు సేవల సరఫరాపై కేంద్ర ప్రభుత్వం ఏకీకృత జీఎస్‌టీ (ఐజీఎస్‌టీ) ని విధించి వసూలు చేస్తుంది. ఆ విధంగా వసూలు చేసిన ఐజీఎస్‌టీ ని కేంద్ర ప్రభుత్వం మరియు ఆయా వస్తు, సేవలను వినియోగించిన రాష్ట్రాల మధ్య పంపకం చేయడం జరుగుతుంది

7 జీఎస్‌టీ పరిహార సెస్సు చట్టం ప్రకారం, పూర్వ జీ ఎస్ టీ పన్ను విధానంలో ఆర్జించిన రాబడుల కన్నా రాష్ట్ర జీఎస్‌టీ పన్నుల వాటా తక్కువగా ఉన్నచో, ఆ రాష్ట్రానికి జీఎస్‌టీ పరిహార సెస్సును కేంద్ర ప్రభుత్వం ఐదేళ్లు పాటు చెల్లిస్తుంది

8 పెట్రోలియమ్ ముడి చమురు, హై స్పీడ్ డీజిల్, మోటార్ స్పిరిట్ (పెట్రోలు), సహజ వాయువు మరియు ఏవియేషన్ టర్బైన్ ఇంధనం

9 చిన్న పద్దులలోకి బదిలీ చేయవలసిన వసూళ్లు, ఐజీఎస్‌టీ నుండి ముందస్తు కేటాయింపు, రుసుము, వడ్డీ మరియు జరిమానా

10 ఆధార సంవత్సర రాబడి ₹ 13,449.62 కోట్లను అయిదేళ్లకు 2016-22 ఏటా 14 శాతం చక్రవడ్డీ రేటుతో హెచ్చించగా 2021-22 సంవత్సరానికి (₹ 13,449.62 x $1.14^6$ = ₹ 29,521.55 కోట్లు) అయ్యింది

₹ 3,117.39 కోట్లు మేర జీఎస్టీ నష్ట పరిహారం భారత ప్రభుత్వం అందించింది. ఇది కాకుండా, భారత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు ₹ 3,272.19 కోట్లను 'జీఎస్టీ పరిహారం కొరతకు బదులుగా బ్యాక్-టు-బ్యాక్ లోన్'గా విడుదల చేసింది. ఇది రాష్ట్ర వనరులపై ఎలాంటి తిరిగి చెల్లించాల్సిన బాధ్యత లేకుండా భారత ప్రభుత్వం ద్వారా పొందే జీఎస్టీ పరిహారం సెస్ నుండి చెల్లించబడుతుంది.

### బి. కేంద్ర పన్నులలో రాష్ట్ర వాటా

2021-22 సంవత్సరానికి గానూ 15వ ఆర్థిక సంఘం తన నివేదికలో 14వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన 42 శాతం స్థాయిలోనే కేంద్ర పన్నుల నికర ఆదాయాన్ని రాష్ట్రాలకు (అంటే విభజించదగిన పూల్) పంపిణీ చేయడానికి ఎంచుకుంది. అయితే, పాత జమ్మూ కాశ్మీర్ రాష్ట్రాన్ని లడఖ్, జమ్మూ & కేంద్రపాలిత ప్రాంతాలుగా పునర్వ్యవస్థీకరించడాన్ని పరిగణనలోకి తీసుకుని 15వ ఆర్థిక సంఘం రాష్ట్రాల మొత్తం వాటాను విభజించదగిన పూల్‌లో ఒక శాతం తగ్గించి 41 శాతానికి తగ్గించాలని మిగిలిన ఒక శాతాన్ని పై కేంద్రపాలిత ప్రాంతాలకి కేటాయించాలని సిఫార్సు చేసింది. ఇది జనాభా, ప్రాంతం, అడవులు, జీవావరణం, ఆదాయ అంతర ప్రమాణాలు, జనాభా పనితీరు, రాష్ట్రం యొక్క పన్ను వసూళ్ల తీరు వంటి అనేక ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంది.

కేంద్ర ప్రభుత్వం అంచనా వేసిన పన్ను రాబడి మరియు సమాంతర విభజన సూత్రం నుండి పొందిన వాటాల ఆధారంగా 15వ ఆర్థిక సంఘం ప్రతీ రాష్ట్రం యొక్క వాటాను పూర్ణ సంఖ్యలో నిశ్చయించింది. అన్ని రాష్ట్రాలకూ కలిపి 2021-26 ల్లో ఐదేళ్ళ కాలానికి ₹ 42,24,760 కోట్లుగా 15వ ఆర్థిక సంఘం అంచనా వేసింది. అంచనా వేసిన పన్నుల బదలాయింపు ఆంధ్ర ప్రదేశ్ కు 4.047 శాతాన్ని 15వ ఆర్థిక సంఘం సిఫార్సు చేసింది. ఆ విధంగా 2021-26 ల ఐదేళ్ళ కాలానికి అంచనా వేసిన పన్నుల బదలాయింపు 4.047 శాతంతో ₹ 1,70,976 కోట్లు ఆంధ్రప్రదేశ్ కు కేటాయించబడ్డాయి.

2021-22 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ మొత్తం రాబడిలో 23.50 శాతంగా ఉన్న ₹ 35,386 కోట్ల కేంద్ర ప్రభుత్వ పన్నుల బదలాయింపులు గడిచిన ఏడాదితో (₹ 24,461 కోట్లు) పోల్చితే ₹ 10,925 కోట్లు పెరిగాయి.

2017-22 మధ్య సంవత్సరాలలో కేంద్ర పన్నులలో రాష్ట్ర వాటాగా సంక్రమించిన వివిధ అంశాలను **పట్టిక 2.7** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.7: కేంద్ర పన్నులలో రాష్ట్ర వాటాలోని వివిధ అంశాలు**

(₹ కోట్లలో)

| కేంద్ర పన్నులలో రాష్ట్ర వాటాలోని అంశం | XIVవ ఆర్థిక సంఘం కేటాయింపు కాలం | | | XVవ ఆర్థిక సంఘం కేటాయింపు కాలం | |
|---|---|---|---|---|---|
| | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
| కార్పొరేషన్ పన్ను | 8,880 | 11,401 | 9,630 | 7,413 | 9,437 |
| కస్టమ్స్ | 2,926 | 2,324 | 1,790 | 1,270 | 2,764 |
| ఆదాయపు పన్ను | 7,498 | 8,397 | 7,545 | 7,603 | 10,666 |
| వస్తువులు, సేవలపై ఇతర పన్నులు, సుంకాలు | 327 | 17 | 18 | 19 | 39 |
| సేవా పన్ను | 2,975 | 303 | 0 | 113 | 415 |
| సంపద పన్ను | – | 4 | 0 | 0 | 2 |
| కేంద్ర ఎక్సైజ్ సుంకాలు | 3,059 | 1,544 | 1,245 | 818 | 1,610 |
| సీ జీ ఎస్ టీ | 409 | 8,092 | 8,014 | 7,224 | 10,453 |
| ఐ జీ ఎస్ టీ | 2,927 | 646 | 0 | 0 | 0 |
| ఆదాయం మరియు ఖర్చులపై ఇతర పన్నులు | – | 59 | 0 | 0 | 0 |
| **పూర్తి మొత్తం** | **29,001** | **32,787** | **28,242** | **24,460** | **35,386** |
| రాష్ట్ర రెవెన్యూ రాబడిలోకి కేంద్ర పన్నుల బదలాయింపు శాతం | 27.60 | 28.59 | 25.44 | 20.88 | 23.50 |

*మూలం: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు;*

ప్రధానంగా సీ జీ ఎస్ టీ (₹ 3,229 కోట్లు – 44.57 శాతం మేర), ఆదాయపు పన్ను (₹ 3,063 కోట్లు – 40.29 శాతం మేర) మరియు కార్పొరేషన్ పన్ను (₹ 2,024 కోట్లు – 27.30 శాతం మేర) పెరగడం వలన కేంద్ర పన్ను బదలాయింపులు పెరిగాయి.

### సి. పన్నేతర రాబడులు

పన్నేతర రాబడుల్లో వివిధ ప్రభుత్వ శాఖలు అందించిన సేవలు, చేసిన సరఫరాల ద్వారా సమకూరిన రాబడులు, వడ్డీల ద్వారా వచ్చిన రాబడులు ఉంటాయి. 2021-22 సంవత్సరంలో వచ్చిన ₹ 5,017 కోట్ల పన్నేతర రాబడి ఈ సంవత్సరపు మొత్తం రెవెన్యూ రాబడులలో (₹ 1,50,552 కోట్లు) 3.33 శాతంగా ఉంది. 2021-22 సంవత్సరపు పన్నేతర రాబడిలోని వివిధ అంశాల కూర్పును **పట్టిక 2.8** లో వివరించడమైనది.

**పట్టిక 2.8: పన్నేతర రాబడి కూర్పు**

**(₹ కోట్లలో)**

| రెవెన్యూ పద్దు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | స్పార్క్ లైన్ |
|---|---|---|---|---|---|---|
| **వడ్డీ రాబడులు** | **96** | **50** | **37** | **24** | **20** | |
| **డివిడెండ్లు , లాభాలు** | **1** | **1** | **4** | **0.02** | **6** | |
| **ఇతర పన్నేతర రాబడులు** | **3,717** | **4,345** | **3,274** | **3,371** | **4,991** | |
| ఎ) భారీ నీటిపారుదల | 161 | 94 | 122 | 114 | 381 | |
| బి) అడవులు, వన్యప్రాణులు | 342 | 426 | 36 | 31 | 161 | |
| సి) ఇనుము కాకుండా ఇతర ఖనిజాల తవ్వకం మరియు ఖనిజ పరిశ్రమలు | 2,156 | 2,211 | 1,897 | 2,256 | 2,983 | |
| **Total** | **3,814** | **4,396** | **3,315** | **3,395** | **5,017** | |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

### (i) వడ్డీ రాబడులు

2021-22 సంవత్సరంలో ₹ 79 కోట్ల బడ్జెటు అంచనాల కంటే 75 శాతం తక్కువగా వాస్తవ వడ్డీ రాబడులు ₹ 20 కోట్లు గా ఉన్నాయి. ₹ 20 కోట్లలో ప్రధానంగా ఇతర వడ్డీ రాబడులు (₹ 15 కోట్లు) 75 శాతం మేర ఉన్నాయి.

### (ii) డివిడెండు రాబడులు

2021-22 సంవత్సరంలో అంచనా వేసిన ₹ 9.69 కోట్ల డివిడెండు రాబడులకు గాను, వాస్తవంగా ₹ 5.73 కోట్లు రూపేణా ప్రధాన పద్దు 0050 క్రింద వచ్చింది. ఇది అంచనాల కంటే 41 శాతం తక్కువగా ఉంది.

### (iii) ఇతర పన్నేతర రాబడులు

పన్నేతర రాబడి ప్రధానంగా, ఇనుము మినహా ఇతర ఖనిజాల తవ్వకం, ఖనిజ పరిశ్రమలు (₹ 2,983 కోట్లు – ఖనిజ రాయితీ రుసుము, అద్దెలు, రాయల్టీలు, గనుల శాఖ, వగైరాలు), విద్య, క్రీడలు, కళలు, సంస్కృతి (₹ 420 కోట్లు), భారీ నీటిపారుదల (₹ 381 కోట్లు), వైద్య, ప్రజారోగ్యం (₹ 216 కోట్లు) నుండి వచ్చింది.

## *2.4.1.2 కేంద్ర ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు*

2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన గ్రాంట్ల కూర్పును క్రింది ***పట్టిక 2.9*** లో చూపడం జరిగింది.

**పట్టిక 2.9: భారత ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు**

(₹ కోట్లలో)

| వివరాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| ప్రణాళికేతర గ్రాంట్లు / ఆర్థిక సంఘం గ్రాంట్లు | 6,975 | 5,548 | 5,881 | 11,576 | 20,991 |
| రాష్ట్ర ప్రణాళికా పథకాలకు గ్రాంట్లు★ | 0 | 327 | 1 | 0 | 0 |
| కేంద్ర ప్రణాళికా పథకాలకు గ్రాంట్లు ★ | (-) 200# | 0 | 0 | 0 | 0 |
| కేంద్ర ప్రాయోజిత పథకాలకు గ్రాంట్లు | 15,482 | 12,510 | 13,562 | 14,836 | 12,751 |
| ఇతర బదిలీలు / రాష్ట్రాలకు గ్రాంట్లు | 504 | 1,072 | 2,432 | 5,460 | 5,428 |
| (i) జీఎస్‌టీ అమలు వలన తగ్గిన రాబడికి నష్టపరిహారం | 382 | 0 | 1,841 | 3,528 | 3,117 |
| (ii) ఇతర రాబడులు[11] | 122 | 67 | 20 | 14 | 1,960 |
| (iii) మునుపటి సంవత్సరాల విభజించబడని సమగ్ర వస్తు, సేవల పన్నులో రాష్ట్రాల భాగాన్ని బదిలీ చేయడం | 0 | 0 | 0 | 1,261 | 0 |
| (iv) జాతీయ విపత్తుల ప్రతిస్పందన నిధి | 0 | 1,005 | 571 | 657 | 351 |
| **మొత్తం** | **22,761** | **19,457** | **21,876** | **31,872** | **39,170** |
| గత ఏడాదితో పోలిస్తే పెరుగుదల (+) / తగ్గుదల (-) శాతం | (-) 2.51 | (-) 14.52 | 12.43 | 45.69 | 22.90 |
| రెవెన్యూ రాబడులలో మొత్తం గ్రాంట్ల శాతం | 21.66 | 16.97 | 19.70 | 27.21 | 26.02 |

*__మూలం:__ ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు. # 2016 మార్చి 31 తేదీ ఆర్‌బీఐ సూచన సంఖ్య-2334 ప్రకారం 2015-16 సంవత్సరానికి సంబంధించిన '8658-సస్పెన్స్' పద్దు క్రింద నిల్వ ఉన్న మొత్తాన్ని క్లియర్ చేయడం వలన మైనస్ సంఖ్య. ఈ మొత్తం పోలవరం ప్రాజెక్టు గ్రాంట్లకు సంబంధించి 2015-16 లో భారత ప్రభుత్వం పొరపాటున క్రెడిట్ చేసి మళ్ళీ అదే సంవత్సరంలోనే డెబిట్ కూడా చేసింది. అయితే ఏ జీ (ఎ & ఇ) కార్యాలయం క్రెడిట్ సర్దుబాటు 2015-16 లోనే చేయగా డెబిట్ సర్దుబాటు మాత్రం 2017-18లో ఇచ్చింది. ★రాష్ట్ర మరియు కేంద్ర ప్రణాళికా పథకాల గ్రాంట్లకు బదులు 2017-18 నుండి కేంద్ర ప్రాయోజిత పథకాల క్రింద ఇవ్వడం జరుగుతోంది.*

కేంద్ర ప్రాయోజిత పథకాల కోసం ఇచ్చిన ₹ 12,751 కోట్ల గ్రాంట్లలో ప్రధాన మొత్తాలు:

- మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (₹ 3,199 కోట్లు - గత సంవత్సరంతో పోలిస్తే 23.35 శాతం తగ్గింది).
- సర్దార్ పటేల్ పట్టణ గృహ నిర్మాణ పథకం (₹ 2,218 కోట్లు - గత సంవత్సరంతో పోలిస్తే 16.33 శాతం పెరిగింది).
- పోలవరం ప్రాజెక్టు (₹ 1,898 కోట్లు - గత సంవత్సరంతో పోలిస్తే 15.06 శాతం తగ్గింది).
- జాతీయ ఆరోగ్య మిషన్ (₹ 1,487 కోట్లు - గత సంవత్సరంతో పోలిస్తే 2.22 శాతం పెరిగింది).

### (i) ఆర్థిక సంఘం గ్రాంట్లు

ఆర్థిక సంఘం కేవలం మూడు రకాల సహాయక గ్రాంటులు అనగా, స్థానిక పరిపాలన సంస్థలకు, విపత్తుల నివారణకు మరియు సంక్రమణానంతర రెవెన్యూ లోటులకు మాత్రమే నిధులు విడుదల చేయాలని సిఫార్సు చేసింది. 2020-21 నుండి 2021-22 సంవత్సరాలలో కేటాయించిన నిధులు, రాష్ట్ర ప్రభుత్వం పొందిన నిధులు, వాటి నుండి స్థానిక సంస్థలకు విడుదల **పట్టిక 2.10** లో ఇవ్వడమైనది.

[11] లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిస్ట్ (ఎల్ డబ్ల్యూ ఈ) జిల్లాలకు అదనపు కేంద్ర సహాయం, 2014-15 సంవత్సరానికి సెంట్రల్ సేల్స్ టాక్స్ (సీ ఎస్ టీ) మరియు రెవెన్యూ లోటు గ్రాంటును తొలగించడం వల్ల వచ్చే ఆదాయ నష్టానికి పరిహారం

**పట్టిక 2.10: ఆర్థిక సంఘం గ్రాంట్లు**

(₹ కోట్లలో)

| బదిలీలు | 2020-21 XVవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన మొత్తం | 2021-26 XVవ ఆర్థిక సంఘం సిఫార్సు చేసిన మొత్తం | 2020-21 | | 2021-22 | |
|---|---|---|---|---|---|---|
| | | | వాస్తవంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు | రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు | వాస్తవంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు | రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు |
| **స్థానిక సంస్థలు** | | | | | | |
| (i) పంచాయతీ రాజ్ సంస్థలకు గ్రాంట్లు | 2,625.00 | 10,231.00 | 3,793.00 | 3,080.49[12] | 969.50 | 1,343.53 |
| ii) పట్టణ స్థానిక సంస్థలకు గ్రాంట్లు | 1,264.00 | 5,231.00 | 767.00 | 632.00 | 1157.35 | 1,008.60 |
| మొత్తం స్థానిక సంస్థలు | 3,889.00 | 15,462.00 | 4,560.00 | 3,712.49 | 2,126.85 | 2,352.13 |
| **విపత్తుల నిర్వహణ** | | | | | | |
| రాష్ట్ర విపత్తుల ప్రతిస్పందన నిధి* | 1,491.00 | 6,183.00 | 1,119.00 | 1,491.00 | 1,119.00 | 1,491.00 |
| **రెవెన్యూ లోటు గ్రాంటు** | | | | | | |
| పి డి ఆర్ డి జీ | 5,897.00 | 30,497.00 | 5,897.00 | - | 17,257.00 | - |
| మొత్తం | 11,277.00 | | 11,576.00 | | 20,502.85 | |

***మూలం:*** *ఆర్థిక పద్దులు మరియు XIV మరియు XVవ ఆర్థిక సంఘాల నివేదికలు.* * *రాష్ట్ర ప్రతిస్పందన నిధిలో రాష్ట్ర వాటా కూడా కలిపి చూపడమైనది.*

## 2.4.2 మూలధన రాబడులు

2016-21 మధ్య సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వ మూలధన రాబడుల వృద్ధి, కూర్పులను **పట్టిక 2.11** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.11: క్యాపిటల్ రాబడుల కూర్పు**

(₹ కోట్లలో)

| రాష్ట్ర రాబడుల వనరులు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| **మూలధన రాబడులు (సిఆర్)** | **74,114** | **98,257** | **1,16,783** | **1,63,038** | **1,61,719** |
| **ఋణేతర మూలధన రాబడులు** | **51** | **277** | **4,355** | **1,063** | **2,109** |
| *ఇతర మూలధన రాబడులు* | 0 | 0 | 0 | 0 | (-) 1 |
| *లోన్లు, అడ్వాన్సుల రికవరీ* | 51 | 277 | 4,355 | 1,063 | 2,110 |
| **ప్రభుత్వం తీసుకున్న ఋణాలు*** | **74,063** | **97,980** | **1,12,428** | **1,61,975** | **1,59,610** |
| అంతర్గత ఋణం | 73,117 | 95,990 | 1,10,398 | 1,57,412 | 1,54,714 |
| వృద్ధి రేటు | 23.70 | 31.28 | 15.01 | 42.59 | (-) 1.71 |
| భారత ప్రభుత్వం నుండి తీసుకున్న ఋణాలు, అడ్వాన్సులు | 946 | 1,990 | 2,030 | 4,563 | 4,896 |
| వృద్ధి రేటు | 16.22 | 110.36 | 2.01 | 124.78 | 7.30 |
| మూలధన ఋణ వృద్ధి రేటు | 23.6 | 32.29 | 14.75 | 44.07 | (-) 1.46 |
| ఋణేతర మూలధన రాబడుల వృద్ధి రేటు | -97.49 | 443.14 | 1,472.20 | -75.59 | 98.40 |
| జీ ఎస్ డీ పీ వృద్ధి రేటు | 14.86 | 11.14 | 10.57 | 5.00 | 18.47 |
| మూలధన రాబడుల వృద్ధి రేటు (శాతం) | 19.63 | 32.58 | 18.85 | 39.61 | (-) 0.81 |

***మూలం:*** *సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు.* * *ప్రభుత్వం తీసుకున్న వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం కలుపుకొని.* ***గమనిక:*** *కేంద్ర ప్రభుత్వం నుండి పొందిన ఋణాలు మరియు అడ్వాన్సులలో రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లింపబడుతుండడం వలన, జీ ఎస్ టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన ₹ 5,583.19 కోట్లు (2020-21: ₹ 2,311 కోట్లు మరియు 2021-22: ₹ 3,272.19 కోట్లు) మొత్తం కలసి ఉంది.*

12 మొత్తంలో ₹ 3,793.28 కోట్లు వచ్చాయి గ్రామీణ స్థానిక సంస్థల కోసం ఆర్థిక సంఘం గ్రాంట్లు, కేవలం ₹ 61.48 కోట్లు "సీఎస్ఎస్ మరియు సీఎస్ సహా కేంద్ర సహాయం నగదు రూపంలో చెల్లించిన సహాయక గ్రాంట్లుగా" చూపడమైనది

2021-22 లో మూలధన రాబడులు ₹ 1,61,719 కోట్లు రాష్ట్ర మొత్తం రాబడుల ₹ 2,99,757 కోట్లు లో 53.95 శాతంగా ఉన్నాయి. మొత్తం మూలధన రాబడులలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఋణాలు ₹ 1,59,601 కోట్లు, 98.70 శాతం ఉన్నవి. రాష్ట్ర ప్రభుత్వం బహిరంగ మార్కెటు, ఇతర ఆర్థిక సంస్థల నుండి ₹ 46,443 కోట్ల ఋణాలు తీసుకోగా, కేంద్ర ప్రభుత్వం నుండి ₹ 4,896 కోట్ల ఋణాలు పొందింది. ఈ ఋణాలే కాక, భారతీయ రిజర్వ్ బ్యాంకు నుండి వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, ఓవర్ డ్రాఫ్టుల రూపంలో ₹ 1,06,326 కోట్ల[13] మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకుంది.

### 2.4.3 వనరుల సమీకరణలో రాష్ట్ర పని తీరు

స్వంత పన్నులు, పన్నేతర వనరులతో సహా తన సొంత వనరుల ఆధారంగా వనరుల సమీకరణలో రాష్ట్రం పని తీరును అంచనా వేయడం జరిగింది. 2021-22 సంవత్సరంలో రాష్ట్ర వనరుల సమీకరణ XV ఆర్థిక సంఘం అంచనాలు, బడ్జెటు అంచనాలు మరియు వాస్తవాలు **పట్టిక** 2.12 లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.12: సొంత పన్నులు, పన్నేతర రాబడి అంచనాలు – వాస్తవంగా వసూలు అయినవి**

| | XVవ ఆర్థిక సంఘం అంచనాలు | బడ్జెట్ అంచనాలు | వాస్తవాలు | వాస్తవాలతో పోలిస్తే తేడాలు (శాతంలో) | |
|---|---|---|---|---|---|
| | (₹ కోట్లలో) | | | XVవ ఆర్థిక సంఘం అంచనాలు | బడ్జెట్ అంచనాలు |
| **సొంత పన్నుల రాబడి** | 72,406 | 85,281 | 70,979 | -1.97 | -16.77 |
| **పన్నేతర రాబడి** | 5,539 | 7,050 | 5,017 | -9.42 | -28.84 |

***మూలం:*** *ఆర్థిక పద్దులు, 2020-21 బడ్జెటు అంచనాలు XV ఆర్థిక సంఘం నివేదిక*

పట్టిక 2.12 నుండి 2021-22 సంవత్సరంలో మొత్తం రెవెన్యూ రాబడులు అనగా సొంత పన్నుల రాబడులు మరియు రాష్ట్రంలోని పన్నేతర రాబడులు, బడ్జెట్ అంచనాలు మధ్య వ్యత్యాసం ఉన్నట్లు రూఢీ అవుతోంది.

ఐతే, XVవ ఆర్థిక సంఘం అంచనాలతో వాస్తవ రాబడులను పోల్చినపుడు 2021-22 సంవత్సరంలో పన్నేతర రాబడి తక్కువగా ఉంది.

*గతంలో కూడా ఆర్థిక సంఘాలు చేసే ఆదాయ అంచనాలు ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాయి అని రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది. ఇంకా, 2021-22లో రెవెన్యూ రాబడుల కోసం చేసిన బడ్జెట్ అంచనాలు ఫిబ్రవరి 2021లో ఉన్న ఆర్థిక పరిస్థితి ఆధారంగా అధిక వృద్ధి రేటును ఆశించి రూపొందించబడ్డాయి. అయితే, 2021-22 మొదటి మరియు రెండవ త్రైమాసికంలో తీవ్రమైన రెండవ కోవిడ్-19 వేవ్ రాష్ట్ర ఆదాయ వనరులకు అంతరాయం కలిగించింది. అందువల్ల, ఊహించిన వసూళ్ల నుండి విచలనం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్పందిస్తూ, పైన పేర్కొన్న సమస్యలు ఉన్నప్పటికీ, 2021-22లో పన్ను రాబడిలో రాష్ట్రం 23.64 శాతం వృద్ధి రేటును సాధించింది అని పేర్కొంది.*

## 2.5 వనరుల వినియోగం

ఆర్థిక బాధ్యతల చట్టాల నిబంధనలకు అనుగుణంగా ఖర్చు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉండడంతో పాటు మూలధన రూపంలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి, సామాజిక రంగం కొరకు చేయాల్సిన ఖర్చును పణంగా పెట్టకుండా ప్రస్తుతం కొనసాగుతున్న ద్రవ్య సంస్కరణల పథాన్ని, రాష్ట్ర సుస్థిరత ప్రక్రియను ధృవీకరించుకోవాల్సిన అవసరం ఉంది.

### 2.5.1 ఖర్చులలో పెరుగుదల, కూర్పు

2021-22 లో మొత్తం వ్యయం ₹ 1,77,674 కోట్లు. 2017 నుండి 2022 మధ్య కాలంలో ఖర్చుల సరళి, వాటి కూర్పులను ***పటం** 2.7* మరియు ***పట్టిక** 2.13* లో చూపడమైనది.

13 ప్రత్యేక డ్రాయింగు సౌకర్యం (₹ 10,873.92 కోట్లు), వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు (₹ 48,596.31 కోట్లు), ఓవర్ డ్రాఫ్టు (₹ 46,855.37 కోట్లు)

**పట్టిక 2.13: మొత్తం వ్యయం మరియు వాటి కూర్పు**

| పారామితులు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| | | | | | (₹ కోట్లలో) |
| మొత్తం వ్యయం (టీ ఇ) | 1,37,494 | 1,50,415 | 1,55,076 | 1,73,367 | 1,77,674 |
| రెవెన్యూ ఖర్చులు (ఆర్ ఇ) | 1,21,214 | 1,28,570 | 1,37,475 | 1,52,677 | 1,59,163 |
| మూలధన వ్యయం (సీ ఇ) | 13,491 | 19,976 | 12,242 | 18,975 | 16,373 |
| ఋణాలు, అడ్వాన్సులు | 2,781 | 1,843 | 5,356 | 1,715 | 2,138 |
| అంతర్రాష్ట్ర సర్దుబాటు | 8 | 26 | 3 | 0 | 0 |
| జీ ఎస్ డీ పీ లో శాతంగా | | | | | |
| టీ ఇ/జీ ఎస్ డీ పీ | 17.49 | 17.22 | 16.05 | 17.09 | 14.78 |
| ఆర్ ఇ/జీ ఎస్ డీ పీ | 15.42 | 14.72 | 14.23 | 15.05 | 13.24 |
| సీ ఇ/జీ ఎస్ డీ పీ | 1.72 | 2.29 | 1.27 | 1.87 | 1.36 |
| ఋణాలు మరియు అడ్వాన్సులు/జీ ఎస్ డీ పీ | 0.35 | 0.21 | 0.55 | 0.17 | 0.18 |

**చార్ట్ 2.7: మొత్తం వ్యయం – వ్యయ భాగాలలో వాటాల సరళి**




***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు.*

**పట్టిక 2.13** మరియు ***పటం** 2.7* లలో చూసినట్లైన గత ఐదు సంవత్సరాలు 2017-18 నుండి 2021 -22 లలో రాష్ట్ర వ్యయము ₹ 40,180 కోట్లు పెరిగి ₹ 1,37,494 కోట్ల నుండి ₹ 1,77,674 కోట్లు 29.22 శాతం వృద్ధి అయ్యింది. గత ఐదేళ్ళ 2017-22 లో మొత్తం వ్యయం ₹ 7,94,026 కోట్ల లో రెవెన్యూ వ్యయం 88 శాతం ఉంది.

అలాగే, గత ఐదేళ్ళలో 2017-18 నుండి 2021-22 లలో చూసినట్లైన, మొత్తం మూలధన వ్యయం ₹81,057 కోట్లుగా అస్థిరత్వ సరళిని సూచిస్తోంది. 2018-19 లో గరిష్టంగా ₹19,976 కోట్లు మరియు కనిష్టంగా 2019-20 లలో కేవలం ₹ 12,242 కోట్లుగా మూలధన వ్యయం నమోదైంది. 2017-22ల మధ్య ఐదు సంవత్సరాల కాలంలో పోల్చి చూసినట్లైన మొత్తం వ్యయం ₹ 7,94,026లో మూలధన వ్యయం 10.21 శాతం ఉండటం రాష్ట్ర ప్రభుత్వం మూలధన వ్యయానికి ఇచ్చిన ప్రాధాన్యత కనిష్టంగా ఉందని సూచిస్తుంది.

2017-18 నుండి 2021-22 వరకూ గల ఐదేళ్ళలో రెవెన్యూ వ్యయం పెరుగుదల సరళిని చూపుతోంది. రెవెన్యూ వ్యయంలో ముఖ్యమైనవైన జీత భత్యాలు, పింఛన్లు, వడ్డీ చెల్లింపులు, సహాయక గ్రాంట్లు మొదలగు వాటిల్లో పెరుగుదల వల్ల ₹ 1,21,214 కోట్ల నుండి ₹ 1,59,163 కోట్లకు పెరిగింది.

రెవెన్యూ వ్యయం 2020-21 తో పోల్చినప్పుడు ₹ 1,52,677 నుండి ₹ 1,59,163కు ₹ 6,486 కోట్లు పెరిగి 2021-22 లో 4.25 శాతం వృద్ధి నమోదైంది.

2021-22 లలో మొత్తం ₹ 1,77,674 కోట్లలో వ్యయం రాష్ట్ర క్యాపిటల్ వ్యయం ₹ 16,373 కోట్లతో 9.21 శాతంగా ఉంది. ఐనప్పటికీ 2020-21 తో పోల్చితే క్యాపిటల్ వ్యయం 14 శాతం తగ్గింది అనగా 2021-22 లో ₹ 2,602 కోట్లు.

ఆ విధంగా, రెవెన్యూ వ్యయం అధికమౌతూ తక్కువ క్యాపిటల్ ఏర్పాటు వల్ల రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు పరిశ్రమల అభివృద్ధి మొత్తం గిరాకీ, ఉపాధి అవకాశాల కల్పన, సంపద సృష్టి వంటి వాటిపై దీర్ఘకాల ప్రభావం చూపుతుంది.

కార్యకలాపాల విషయంలో, రాష్ట్రం మొత్తం వ్యయం ₹1,77,674 కోట్లలో సామాన్య సేవలపై వ్యయం (వడ్డీ చెల్లింపులతో సహా) సాంఘిక సేవలు, ఆర్థిక సేవలు మరియు ఇతరాలు కలిపి ఉన్నాయి. 2021-22 లలో వివిధ రంగాల సాపేక్ష వాటాలను **పట్టిక 2.14** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.14: రాష్ట్ర వ్యయంలో వివిధ రంగాల సాపేక్ష వాటాలు**

(*శాతంలో*)

| పారామితులు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| సాధారణ సేవలు | 28.63 | 27.3 | 31.58 | 32.58 | 33.28 |
| సామాజిక సేవలు | 45.13 | 44.64 | 45.24 | 41.15 | 42.65 |
| ఆర్థిక సేవలు | 24.15 | 26.79 | 19.71 | 26.23 | 24.05 |
| ఇతరాలు (స్థానిక సంస్థలకు గ్రాంట్లు, అంతర్రాష్ట్ర సర్దుబాట్లు, ఋణాలు, అడ్వాన్సులు | 2.09 | 1.27 | 3.47 | 0.04 | 0.02 |

*మూలం: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

పట్టిక 2.14 లో వివిధ రంగాలకు జరిగిన కేటాయింపులను చూడగా, 2017-18 నుండి 2021-22 మధ్య ఐదేళ్ళ కాలానికి విద్య, ఆరోగ్యం, సాంఘిక సంక్షేమాలతో కూడిన సామాజిక రంగానికి ప్రధాన కేటాయింపులు జరిగాయి. సామాజిక రంగంలో వివిధ అంశాలలో గమనించిన ప్రధాన రంగాలను పట్టిక 2.15 లో ఇవ్వడం జరిగింది.

**పట్టిక 2.15: సామాజిక సేవల రంగంలో ప్రధానంగా జరిగిన వ్యయం**

(₹కోట్లలో)

| ఖర్చు జరిగిన అంశాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| విద్య, క్రీడలు, కళలు మరియు సంస్కృతి | 20,017 | 19,587 | 26,643 | 24,205 | 25,796 |
| ఎస్సీ, ఎస్టి, మరియు ఇతర బీ సీల సంక్షేమము, సాంఘిక సంక్షేమము మరియు పోషణ | 25,893 | 28,334 | 28,146 | 30,314 | 29,304 |
| ఆరోగ్యము మరియు కుటుంబ సంక్షేమము | 6,389 | 7,400 | 7,538 | 9,511 | 11,271 |

*మూలం: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

2021-22 సంవత్సరంలో రాష్ట్రం మొత్తం వ్యయంలో సంక్షేమ కార్యక్రమాలు 16 శాతం ఉండగా, విద్య, క్రీడలు, కళలు, సంస్కృతి పై ఖర్చు 15 శాతం ఉన్నట్లు పై పట్టిక చూపిస్తుంది.

### 2.5.2 2021-22లో వ్యయంలో తగ్గుదల

రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాలకు, రాష్ట్ర ప్రణాళికా పథకాలకు, ఇతర పనులు/కార్యక్రమాలకు గ్రాంట్లు/ నిధులు కేటాయింపులు చేస్తుంది. కేంద్ర ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) అమలు కొరకు రాష్ట్రం కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గ్రాంటు-ఇన్ ఎయిడ్‌కు తన వాటాను[14] కూడా కలుపుతారు. రాష్ట్ర పథకాలు రాష్ట్ర ప్రభుత్వ నిధుల ద్వారా అమలుజేయడం జరుగుతుంది.

సీఎస్ఎస్, ప్రథమంగా భారత ప్రభుత్వం ప్రతి పథకానికి గ్రాంట్లను రాష్ట్ర సంచిత నిధి పెద్ద పద్దు 1601 (రెవెన్యూ రాబడులు) ద్వారా విడుదల చేస్తుంది. తదుపరి, ఆ పథకం నిబంధనల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను కలిపి ఆ పథకం అమలు చేసే ఏజెన్సీలకు బదిలీ చేస్తుంది. వాటిని వాటి పెద్ద పద్దులు (రెవెన్యూ/మూలధన) క్రింద వ్యయంగా చూపిస్తారు.

సంవత్సరములో కేటాయించిన నిధులను అమలు జరిపే ఏజెన్సీ వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలలో (ఎలాంటి నగదు చెల్లింపు

[14] ప్రతి పథకానికి, ఆ పథక నిబంధనలకు అనుగుణంగా, మాచింగ్ వాటా శాతం వేర్వేరుగా ఉంటుంది

లేకుండా పద్దుల సవరింపుగా) లేక బ్యాంక్ ఖాతా (కొన్ని పథకాల నిబంధనలనుసరించి)కు బదలాయింపు చేస్తారు. సంవత్సరాంతానికి మిగిలిపోయిన నిధులను ప్రభుత్వం ఉపసంహరించుకొని వాటిని వ్యయంలో తగ్గించుకుంటుంది. దానిని నిధులను ల్యాప్సింగ్ అంటారు.

2021-22 సంవత్సరములో రాష్ట్ర ప్రభుత్వం ల్యాప్స్ చేసిన మొత్తం ₹ 26,379.81 కోట్లు (రెవెన్యూ పద్దుల నుండి ₹ 25,256.40 కోట్లు మరియు క్యాపిటల్ పద్దు నుండి ₹ 1,123.41కోట్లు). ల్యాప్స్ చేసిన నిధుల వివరాలు క్రింద ఇవ్వబడినవి:

| | మొత్తం (₹ కోట్లలో) |
|---|---|
| **ఆర్థిక సంఘం గ్రాంట్లు** | 488.15 |
| **కేంద్ర ప్రాయోజిత పథకాలలో కేంద్ర వాటా** | 6,356.01 |
| **కేంద్ర ప్రాయోజిత పథకాలలో రాష్ట్రం వాటా** | 3,540.91 |
| **రాష్ట్ర పథకాలు** | 7,762.17 |
| **ఇతరాలు** | 8,232.57 |

ఈ ల్యాప్స్ చేసిన నిధులపై ఆడిట్ పరిశీలనలు క్రింద వివరింపబడినవి.

### *2.5.2.1 ల్యాప్స్ అయిన ఆర్థిక కమిషన్ గ్రాంట్లు*

ఆరోగ్య రంగంలో ప్రాథమిక ఆరోగ్య సేవలను బలోపేతం చేస్తూ ముఖ్యమైన లోటుపాట్లను సరిదిద్దు కోవడం 2021-26 మధ్య కాలానికి 15వ ఆర్థిక సంఘం అన్ని రాష్ట్రాలకూ ఆరోగ్య రంగ గ్రాంట్లను సిఫార్సు చేసింది. ఆంధ్రప్రదేశ్ కు 2021-22 మధ్య కాలానికి ₹ 2,601 కోట్లు 2021-22 సంవత్సరంకు ₹ 490 కోట్లు సిఫార్సు చేయడం జరిగింది. తదనుగుణంగా భారత ప్రభుత్వం ₹ 488.15 కోట్లు 2021-22 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ కు విడుదల చేసింది.

**భారత ప్రభుత్వ నిబంధనలు**

**ఏ)** రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి కోతలు లేకుండా గ్రాంట్లను అమలు జరిపే ఏజన్సీలకు విడుదలైన పది రోజులలోనే బదలాయించాలి. 10 రోజులు పైబడితే పరిహారంగా మార్కెటు ఋణాల కొరకు ఆ సంవత్సరమునకు చెల్లించే వడ్డీకి సమానంగా చెల్లించాలి.

**బి)** ఆర్థిక సంఘం సిఫారసు మేరకు ఈ గ్రాంట్లను నిర్దేశించిన బ్యాంక్ ఖాతాలో వేసి దానిని పిఎఫ్ఎమ్ఎస్ తో జోడించి పూర్తి కాలానికి పథకం అమలు కొరకు ఏర్పాటు చెయ్యాలి. ఆర్థిక సంఘం విడుదల చేస్తున్న గ్రాంట్లు, బదలాయింపు గ్రాంట్లు కాబట్టి, వీటిపై పూర్తి అధికారం సంబంధిత యుఎల్ బీ /ఆర్ఎల్ బీ లకు మాత్రమే ఉంటుంది.

రాష్ట్ర ప్రభుత్వం 2021 నవంబర్ 12న భారత ప్రభుత్వం నుండి పొందిన గ్రాంట్లను పెద్ద పద్దు 1601 – భారత ప్రభుత్వం నుండి సహాయక గ్రాంట్లు (రెవెన్యూ రాబడులు)గా చూపటం జరిగింది. ఈ గ్రాంట్లను పథకాన్ని అమలు చేసే ఏజెన్సీ యొక్క అధీకృత బ్యాంక్ ఖాతా (పీఎఫ్ఎమ్ఎస్ కు అనుసంధానించిన)కు 2021 నవంబర్ 21 లోగా బదిలీ చేయాలి. లేని పక్షాన భారత ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అపరాధపు వడ్డీ[15] చెల్లించాల్సి ఉంటుంది.

రాష్ట్ర ప్రభుత్వం విడుదలైన నిధులను, అమలు చేసే ఏజన్సీలకు 84 రోజుల ఆలస్యంతో (2021 నవంబరు 22 నుండి 2022 ఫిబ్రవరి 14) 2022 పిబ్రవరి 15న ఎలాంటి అపరాధపు వడ్డీ లేకుండా బదలాయించింది.

అంతేకాకుండా, పరిశీలనలో రాష్ట్ర ప్రభుత్వం ₹ 488.15 కోట్లను 2022 మార్చి 31న ఖాతా నుండి ఉపసంహరించింది. రెవెన్యూ ఖాతాలలో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్థిక సంఘం (ఆరోగ్య రంగపు) గ్రాంట్లను తిరిగి తీసుకోనుట వల్ల మానవాభివృద్ధికి అవశ్యక వ్యవస్థలైన ప్రాథమిక స్థాయి ఆరోగ్య రంగపు సంస్థలు భారత ప్రభుత్వ గ్రాంట్లను కోల్పోవడం జరిగింది. తదుపరి

[15] మార్కెట్ ఋణాలపై సగటు వడ్డీకి సమానమైన రేటు

సంవత్సరం 2022-23 కు ఈ గ్రాంట్లు విడుదల/రీవేలిడేట్ జరగాల్సి ఉంది (డిశంబరు 2022).

దానివల్ల, రాష్ట్ర వ్యయం మరియు లోటును ₹ 499.48 కోట్లు తక్కువ చూపడం జరిగింది (₹ 488.15 కోట్లు గ్రాంట్లు మరియు ₹ 11.33 కోట్లు[16] బదలాయింపు కాని మొత్తం మీద జరిమానా).

### *2.5.2.2 కేంద్ర ప్రాయోజిత పథకాలలో కేంద్రం వాటాను ల్యాప్స్ చేయటం*

భారత ప్రభుత్వం వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలకై విడుదల చేస్తున్న బదలాయింపు గ్రాంట్లను ఆడిట్ తరచుగా విమర్శిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం తరచుగా రెవెన్యూ వ్యయానికి ఖర్చు తగ్గుదలగా తిరిగి తోసుకోవడం జరుగుతోంది. సింగల్ నోడల్ ఏజన్సీకి బదలాయించుకుండా 2021-22 సంవత్సరములో ₹ 6,356.01 కోట్లు తిరిగి తీసుకోవడం జరిగింది. అలా తిరిగి తీసుకున్న పథకాల గ్రాంట్ల (₹ 100 కోట్ల పైబడి)ను ***అనుబంధం 2.1*** లో ఇవ్వడం జరిగింది.

బదిలీ చేయవలసిన కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులలో ల్యాప్స్ అయిన మొత్తాలలో చాలా వరకు రీకన్సిలియేషన్ తర్వాత ఎస్ఎన్ఏ ఖాతాలకు బదిలీ చేయబడిందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది (2023 జనవరి).

### *2.5.2.3 కేంద్ర ప్రాయోజిత పథకాలలో రాష్ట్ర వాటాను ల్యాప్స్ చేయడం*

2021-22 లో, రాష్ట్ర ప్రభుత్వం ₹ 3,540.91 కోట్లు జతచేయవలసిన రాష్ట్ర వాటాను విడుదల చేయకపోవడం వల్ల పథకం సరిగ్గా అమలు జరగలేదు. ₹ 100 కోట్ల పైన చేయని విడుదల కాని పథకాల వివరాలు క్రింద పొందుపరచడం జరిగింది.

**పట్టిక 2.16 రాష్ట్ర వాటాను ల్యాప్స్ చేసిన పథకాలు**

**(₹ కోట్లలో)**

| పథకం పేరు | ల్యాప్స్ అయిన మొత్తం |
|---|---|
| స్వచ్ఛ భారత మిషన్-గ్రామీణ | 573.21 |
| స్మార్ట్ పట్టణాలు | 571.25 |
| వ్యవసాయ యాంత్రీకరణపై ఉప కార్యాచరణ | 344.68 |
| రాష్ట్రీయ కృషీ వికాస్ యోజన (ఆర్కెవివై) | 313.61 |
| జాతీయ ఆరోగ్య మిషన్ ( ఎన్‌హెచ్ఎమ్) | 200.60 |
| ఎన్‌హెచ్ఎమ్ - ఎన్ఆర్‌హెచ్ఎమ్ ఫ్లెక్సీ పూల్ | 121.21 |
| వ్యవసాయ స్వావలంబన కొరకు జాతీయ మిషన్ (ఎన్ఎమ్ఎస్ఏ) | 112.63 |
| స్వచ్ఛ భారత మిషన్ - అన్ని నగర పంచాయితీలు, పురపాలక సంస్థలు/నగర పాలక సంస్థలలో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం | 109.51 |

### *2.5.2.4 రాష్ట్ర పథకాల నుండి నిధుల ఉపసంహరణ*

2021-22 సంవత్సరములో, రాష్ట్ర ప్రభుత్వం పథకాల కొరకు ₹ 7,762.17 కోట్లను విడుదల చేయలేదు. పథకాల వివరాలు, వేటిల్లో పెద్ద మొత్తాలు విడుదల కాలేదో ఈ క్రింది పట్టికలో చూపడం జరిగింది.

[16] మునుపటి సంవత్సరం మార్కెట్ లోన్‌లపై సగటు వడ్డీ రేటు 6.57 శాతంతో 129 రోజులకు (2021 నవంబర్ 22, నుండి 2022 మార్చి 31 వరకు) ₹ 488.15 కోట్లపై లెక్కించబడింది

**పట్టిక 2.17 ల్యాప్స్ కాబడిన రాష్ట్ర పథకాల నిధులు**

(₹ కోట్లలో)

| పథకం పేరు | మొత్తం |
|---|---|
| బియ్యంపై రాయితీ (మానవ వనరుల అభివృద్ధి) | 2,497.50 |
| వై యస్ ఆర్ పింఛను కానుక – వెనుకబడిన తరగతులు | 1215.00 |
| వై యస్ ఆర్ పింఛను కానుక | 622.42 |
| కోవిడ్ – 19 కొరకు | 458.54 |
| కేంద్రీకృత ఔషధాలు మరియు డ్రగ్స్ కొనుగోలు | 390.78 |
| జిల్లా నీటి నిర్వహణ ఏజన్సీలకు – సహాయము | 340.32 |
| ధరల నియంత్రణ నిధి | 300.15 |

### 2.5.3 రెవెన్యూ వ్యయం

ప్రస్తుత స్థాయిలో సేవలను నిర్వహించడం కొరకు, పాత బకాయిలు తీర్చడం కోసం రెవెన్యూ ఖర్చులను చేస్తారు. కాబట్టి, ఈ ఖర్చుల వల్ల రాష్ట్ర మౌలిక సదుపాయాలకు గానీ, సేవల పరిధికి గానీ అదనపు చేరిక ఏమి ఉండదు.

2021-22 సంవత్సరంలో రెవెన్యూ వ్యయం (₹1,59,163 కోట్లు) జీఎస్‌డీపీ లో 15.47 శాతంగా ఉంది. ఇది బడ్జెటులో కేటాయించిన (₹1,82,197 కోట్లు) మొత్తం లోపునే ఉంది. 2020-21 సంవత్సరం (₹1,52,677 కోట్లు) తో పోలిస్తే ఈ సంవత్సరం రెవెన్యూ ఖర్చు 4.25 శాతం పెరిగింది.

**పట్టిక 2.18: రెవెన్యూ ఖర్చు – ప్రాథమిక పరామితులు**

| పరామితులు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| **మొత్తం వ్యయం (టిఈ) (₹ కోట్లలో)** | 1,37,494 | 1,50,415 | 1,55,076 | 1,73,367 | 1,77,674 |
| **రెవెన్యూ ఖర్చు (ఆర్ఈ) (₹ కోట్లలో)** | 1,21,214 | 1,28,570 | 1,37,475 | 1,52,677 | 1,59,163 |
| **రెవెన్యూ ఖర్చు వృద్ధి రేటు (శాతంలో)** | 4.30 | 6.07 | 6.93 | 11.06 | 4.25 |
| **మొత్తం వ్యయంలో రెవెన్యూ ఖర్చు శాతం** | 88.16 | 85.48 | 88.65 | 88.07 | 89.58 |
| **ఆర్ఈ/జీఎస్‌డీపీ (శాతంలో)** | 15.42 | 14.72 | 14.23 | 15.05 | 13.24 |
| **రెవెన్యూ రాబడులలో రెవెన్యూ ఖర్చు శాతం** | 115.37 | 112.12 | 123.81 | 130.34 | 105.72 |
| **రెవెన్యూ ఖర్చు చలన గుణం** | | | | | |
| **జీఎస్‌డీపీ తో (నిష్పత్తి)** | 0.29 | 0.54 | 0.66 | 7.00 | 0.23 |
| **రెవెన్యూ రాబడులతో (నిష్పత్తి)** | 0.70 | 0.66 | -2.19 | 2.01 | 0.15 |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

జీఎస్‌డీపీ ఒక శాతం పెరుగుదలతో పోలిస్తే రెవెన్యూ ఖర్చులు 0.23 శాతం పెరుగుదల జీఎస్‌డీపీ లో రెవెన్యూ ఖర్చుల చలన గుణాన్ని సూచిస్తుంది.

పటం 2.8: రెవెన్యూ ఖర్చుల కూర్పు (శాతంలో)




2021-22 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వ మొత్తం వ్యయం (₹ 1,77,647 కోట్లు)లో ప్రస్తుత అవసరాల కోసం చేసే రెవెన్యూ వ్యయమే (₹ 1,59,163 కోట్లు) 88.07 శాతం ఉంది. ఇక మౌలిక వసతులు, ఆస్తుల కల్పన కోసం ఖర్చు చేయడానికి కేవలం 10.42 శాతం మాత్రమే మిగిలింది. 2021-22 లో 94.58 శాతం రెవెన్యూ వ్యయాన్ని రెవెన్యూ రాబడుల (₹ 1,50,552 కోట్లు) నుండి ఖర్చు చేయడం జరిగింది. ప్రభుత్వ రోజువారీ కార్యకలాపాల కోసం చేసే ఈ రెవెన్యూ ఖర్చులో మిగతా 5.41 శాతాన్ని (₹ 8,611 కోట్లు) మాత్రం ఋణంగా పొందిన నిధుల నుంచి ఖర్చు చేయడం జరిగింది.

2020-21 సంవత్సరంతో పోలిస్తే 2021-22 సంవత్సరంలో వివిధ రెవెన్యూ పద్దులలో హెచ్చు తగ్గులు **పట్టిక 2.19** లో చూపడమైనది.

**పట్టిక 2.19: 2020-21 తో పోలిస్తే 2021-22 లో జరిగిన రెవెన్యూ ఖర్చు**

| పెద్ద పద్దులు | 2020-21 | 2021-22 | వ్యత్యాసం (శాతంలో) | కారణాలు |
|---|---|---|---|---|
| | (₹ కోట్లలో) | | | |
| **2801 – విద్యుత్తు** | 6,017.11 | 10,850.73 | 80.33 | వై ఎస్ ఆర్ తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తు సరఫరా కొరకు ఏపీ ట్రాన్స్‌కో, ఏపీ డిస్కమ్‌లకు పెంచిన ఆర్థిక సహాయము |
| **2052 – సెక్రటేరియట్ సాధారణ సేవలు** | 1,376.46 | 3,598.28 | 161.42 | వ్యయ పెరుగుదల అదనపు రిటైల్ అబ్కారీ పన్నులు (ఏ ఆర్ ఈ టీ) నుండి కన్సాలిటెడ్ నిధి నుండి ఏపి రాష్ట్ర అభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ డీ సీ) పీడీ ఖాతాల నుండి అప్పు తీర్చడం కొరకు రెవెన్యూ ఖాతాల నుండి ఏపీ ఎస్ డి సి వాడటం కోసం పెంచిన రాబడులు |
| **2210 – వైద్య మరియు ప్రజారోగ్యము** | 5,557.96 | 7,306.03 | 31.45 | వ్యయం అధికమవుటకు కారణం ఏపీ వైద్య విధాన పరిషత్, వై ఎస్ ఆర్ ఆరోగ్యశ్రీ వైద్య కేర్ ట్రస్ట్ మరియు వ్యాధుల నివారణ మరియు అదుపు కొరకు వెచ్చించడం వల్ల |
| **2216 – గృహ వసతి** | 1,190.68 | 2,177.41 | 82.87 | వ్యయం అధికమవుటకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పట్టణ) క్రింద ఏపీ టిడ్కో కొరకు హెచ్చు సహాయం అందించుట చేత |
| **2700 – భారీ నీటి పారుదల** | 596.97 | 990.56 | 65.93 | వ్యయం అధికమవుటకు కారణం ఏపి నీటి వనరుల అభివృద్ధి సంస్థ తీసుకొన్న అప్పుల చెల్లింపు కొరకు |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | సహాయం చేయుట చేత |
| 2236 – పోషణ | 1,375.74 | 1,766.09 | 28.37 | వ్యయం అధికము అవుటకు బియ్యం పైన రాయితీల వలన మరియు ప్రజా సరాఫరా వితరణ వ్యవస్థలో భాగంగా గడప వద్దకు సరఫరా చేయుట వలన |
| 3456 – పౌర సరఫరాలు | 85.17 | 219.81 | 158.08 | రాష్ట్ర పౌరసరఫరాల సంస్థకు కార్పొరేషన్ చేసిన ఋణాలను తిరిగి చెల్లించడానికి సహాయం చేయడం వల్ల వ్యయం పెరిగింది. |
| 2852 – పరిశ్రమలు | 193.07 | 307.02 | 59.02 | వ్యయం అధికమగుటకు కారణం పరిశ్రమాభివృద్ది కొరకు పారితోషకాలు |
| 2401 – పంటల నిర్వహణ | 3,949.57 | 1,755.29 | (-) 55.56 | వ్యయం తగ్గుదల మీద ప్రధానమంత్రి కృషి సించాయి యోజన (సీఎంకేఎస్‌వై) లో ఖర్చు మొత్తంగా చేయుట మరియు "వై ఎస్ ఆర్ ఉచిత అప్పులు/వడ్డీ లేని అప్పులు మరియు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం క్రింద తక్కువ కేటాయింపు వలన |
| 2515 – ఇతర గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలు | 8,079.69 | 6,332.85 | (-) 21.62 | వ్యయం తక్కువ అగుటకు గ్రామ పంచాయితీలకు తక్కువ కేటాయింపుల వలన |
| 2505 – గ్రామీణ ఉపాధి | 4,526.09 | 2,927.62 | (-) 35.32 | జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద ఖర్చు తగ్గించడం వల్ల ఖర్చు తగ్గింది |
| 3451 – సచివాలయ ఆర్థిక సేవలు | 1,085.69 | (-) 286.63 | (-) 126.40 | వ్యయం తక్కువ అగుటకు ఖర్చు చేయవలపిన బాకీలు/ఏపిడబ్ల్యూఆర్డిసికి అప్పుల కేటాయింపు |
| 2415 – వ్యవసాయ పరిశోధన మరియు విద్య | 1,646.29 | 610.21 | (-) 62.93 | వ్యయం తక్కువగుటకు "రైతు సాధికార సంస్థ"కు తక్కువ సహాయం అందించడం వలన |
| 2245 – ప్రకృతి వైపరిత్యాలకు అందించే నష్ట పరిహారం | 2,824.12 | 1,850.96 | (-) 34.46 | వ్యయం తక్కువగుటకు కారణం కరువు నష్టపరిహారం కేటాయింపు తగ్గించడం వలన |

### *2.5.3.1 తప్పనిసరి ఖర్చులు*

రెవెన్యూ పద్దు క్రింద ప్రభుత్వం చేసే తప్పనిసరి ఖర్చుల్లో ప్రధానంగా వడ్డీ చెల్లింపులు, జీతాలు, వేతనాలు, పింఛన్లు, ఖర్చులు ఉంటాయి. తప్పనిసరి ఖర్చులు పెరుగుతూ ఉంటే ఇతర ముఖ్య రంగాలైన పరిశ్రమలు, మౌలిక వసతులు, వైద్య, ప్రజారోగ్యం వంటి వాటికి కేటాయింపులలో రాష్ట్ర ప్రభుత్వానికి వెసులుబాటు తగ్గిపోతుంది. ఇతర ముఖ్య రంగాలైన పరిశ్రమలు, మౌలిక వసతులు, వైద్య, ప్రజా 2017-22 మధ్య కాలంలో ఈ అంశాలపై చేసిన ఖర్చుల వివరాలను **పట్టిక 2.20** లో పేర్కొనడమైనది.

**పట్టిక 2.20: తప్పనిసరి ఖర్చుల్లోని అంశాలు**

(₹ కోట్లలో)

| తప్పనిసరి ఖర్చుల్లోని అంశాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| జీతాలు, వేతనాలు | 32,816 | 35,240 | 36,934 | 40,582 | 42,738 |
| పింఛన్లు | 16,236 | 15,291 | 17,385 | 17,470 | 20,327 |
| వడ్డీ చెల్లింపులు | 13,847 | 15,342 | 17,653 | 20,018 | 22,165 |
| **మొత్తం** | **62,899** | **65,873** | **71,972** | **78,070** | **85,230** |
| రెవెన్యూ రాబడులలో వాటా (శాతంలో) | | | | | |
| జీతాలు, వేతనాలు | 31.23 | 30.73 | 33.26 | 34.65 | 28.39 |
| పింఛన్లు | 15.45 | 13.33 | 15.66 | 14.91 | 13.50 |
| వడ్డీ చెల్లింపులు | 13.18 | 13.38 | 15.9 | 17.09 | 14.72 |
| **మొత్తం** | **59.87** | **57.45** | **64.82** | **66.65** | **56.61** |

| తప్పనిసరి ఖర్చుల్లోని అంశాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| రెవెన్యూ ఖర్చులో వాటా (శాతంలో) | | | | | |
| జీతాలు, వేతనాలు | 27.07 | 27.41 | 26.87 | 26.58 | 26.85 |
| పింఛన్లు | 13.39 | 11.89 | 12.65 | 11.44 | 12.77 |
| వడ్డీ చెల్లింపులు | 11.42 | 11.93 | 12.84 | 13.11 | 13.93 |
| **మొత్తం** | **51.89** | **51.24** | **52.35** | **51.13** | **53.54** |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు మరియు ప్రిన్సిపల్ ఏజీ (ఎ & ఈ) కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ యొక్క సమాచారం.*
***గమనిక:*** *సహాయక గ్రాంట్ల నుండి చెల్లించిన జీతాలు, సంబంధిత పనికి చార్జి చేసే సిబ్బంది (వర్క్ చార్జ్‌డ్ ఎస్టాబ్లిష్‌మెంటు) ఖర్చు కూడా ఇందులో ఉన్నాయి.*

**పటం 2.9: రెవెన్యూ ఖర్చులో తప్పనిసరి ఖర్చుల వాటా**




**జీతాలు, వేతనాలు**

ఈ ఏడాది జీతాలు, వేతనాలపై ఖర్చు (₹ 42,738 కోట్లు) గత ఏడాది (₹ 40,582 కోట్లు) కంటే 5.31 శాతం పెరిగింది. 2021-22 లో, జీతాలపై చేసిన ఖర్చు, రెవెన్యూ వ్యయంలో 27 శాతంగా ఉంది.

**వడ్డీ చెల్లింపులు**

2021-22 లో, రెవెన్యూ రాబడులలో (₹ 1,50,552 కోట్లు) పోలిస్తే వడ్డీ చెల్లింపులు ₹ 22,165 కోట్లు (13.50 శాతం) ఉన్నాయి. వడ్డీ చెల్లింపుల ఖర్చుల్లో ప్రధానంగా మార్కెటు ఋణాలపై వడ్డీ (₹ 19,214 కోట్లు), కేంద్ర ప్రభుత్వ జాతీయ చిన్న మొత్తాల పొదుపు నిధి (ఎన్ఎస్ఎస్ఎఫ్)కి జారీ చేసిన ప్రత్యేక సెక్యూరిటీలపై వడ్డీ (₹ 976 కోట్లు)లు ఉన్నాయి. గత సంవత్సరంతో పోలిస్తే 2021-22 లో వడ్డీ చెల్లింపులు ₹ 2,147 కోట్లు పెరిగాయి.

**పింఛన్లు**

రాష్ట్ర ప్రభుత్వ పింఛనుదారులకు పింఛను, ఇతర పదవీ విరమణ ప్రయోజనాల కోసం ఈ ఏడాది చేసిన ఖర్చు ₹ 20,327 కోట్లు కాగా, ఇది రెవెన్యూ రాబడుల్లో 14.72 శాతం ఉంది. ఈ పద్దు క్రింద ప్రధానంగా వార్ధక్య పదవీ విరమణ, ఇతర పదవీ విరమణ భత్యాలు 2020-21 కన్నా ₹ 2,298 కోట్లు పెరిగి (₹ 10,975 కోట్లు) ఉన్నాయి. కుటుంబ పింఛన్లు 2020-21 కన్నా ₹ 1,095 కోట్లు పెరిగి (₹ 4,162 కోట్లు) ఉన్నాయి, గ్రాట్యుటీలు 2020-21 కన్నా ₹ 173 కోట్లు తగ్గి (₹ 1,288 కోట్లు) గా ఉన్నాయి. 2021-22 లో మొత్తం పింఛన్ల వ్యయం ₹ 2,857 కోట్లు పెరిగింది.

### *2.5.3.2 జాతీయ పింఛను వ్యవస్థ*

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు 2004 సెప్టెంబర్ 01 నాడు, ఆ తరువాత నియమించబడిన వారు జాతీయ పింఛను వ్యవస్థలోనికి వస్తారు. ఇది భాగస్వామ్య పింఛను పథకము. ప్రతి ఉద్యోగి మూల వేతనం మరియు కరువు భత్యాల్లో 10 శాతం చందాగా ఇవ్వాలి. ఎన్‌పీఎస్ కొరకు దీనికి జతగా రాష్ట్ర ప్రభుత్వం కూడా తన వాటా ఇస్తుంది. ప్రభుత్వం ఈ మొత్తాలు, వివరాలను ఎన్‌పీఎస్/సీపీఎస్ సభ్యులుగా ఉన్న జాతీయ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్‌డీఎల్) మరియు ఎన్‌పీఎస్ ట్రస్ట్

నియమించిన నిధి నిర్వాహకులకు బదలాయించాల్సి ఉంటుంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన 2014 సంవత్సరం తర్వాత నుండి ఇరు రాష్ట్రాలకూ కేటాయించాల్సిన నిల్వ ఎన్‌పిఎస్ నిధిలో ఉండటం జరిగింది. కొద్ది సంవత్సరాలుగా కేటాయింపులు జరిగిన దరిమిలా చందాలు 2021-22 సంవత్సరాంతానికి ₹ 365.43 కోట్ల నిల్వ మిగిలి ఉన్నది. 2021-22 సంవత్సరంలో ఎటువంటి విభజన జరగలేదు.

ఉద్యోగుల, ప్రభుత్వం యొక్క చందాలు, ఎన్ఎస్‌డిఎల్ కు వాటి బదలాయింపులు **పట్టిక 2.21** లో చూపబడ్డాయి.

**పట్టిక 2.21 : ఎన్‌పిఎస్ డిపాజిట్ ఖాతాలలో వాటాలు మరియు ఎన్ఎస్‌డిఎల్ కు బదలాయింపుల వివరాలు**

**(₹ కోట్లలో)**

| ప్రారంభ నిల్వ (ఎ) | ఉద్యోగుల చందా (బి) | ప్రభుత్వ చందా (సి) | ఎన్ ఎస్ డి ఎల్ బదలాయింపు (డి) | ముగింపు నిల్వ (ఎ+బి+సి-డి) |
|---|---|---|---|---|
| 422.91 | 961.13 | 1,018.46 | 2,052.06 | 350.44 |

***మూలం*** *: ఆర్థిక పద్దులు*

రాష్ట్ర ప్రభుత్వం 2022 మార్చి 31 నాటికి ₹ 715.87 కోట్లు బాకీ మొత్తం (విభజించని నిల్వ ₹ 365.43 కోట్లు) ఎన్ఎస్‌డిఎల్ కు బదలాయించవలసి ఉంది.

### *2.5.3.3 రాయితీలు*

2017-18 నుండి 2021-22 వరకు ప్రభుత్వ శాఖల వారీగా రాయితీల వివరాలను **పట్టిక 2.22** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.22: ప్రభుత్వ శాఖల వారీగా ఇచ్చిన రాయితీలు**

**(₹ కోట్లలో)**

| ప్రభుత్వ శాఖలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| **పౌర సరఫరాలు** | 3,056 | 340 | 396 | 0.23 | 503 |
| **విద్యుత్తు** | 3,000 | 1,250 | 5,248 | 4,370 | 8,504 |
| **వ్యవసాయ ఇతర అనుబంధ కార్యకలాపాలు** | 838 | 408 | 381 | 214 | 4,161 |
| **ఇతరాలు**[17] | 252 | 354 | 318 | 364 | 1,521 |
| **మొత్తం రాయితీ** | **7,146** | **2,352** | **6,343** | **4,948** | **14,689** |
| **మొత్తం రెవెన్యూ వ్యయం (ఆర్ ఇ)** | 1,21,214 | 1,28,570 | 1,37,475 | 1,52,677 | 1,59,163 |
| **రెవెన్యూ వ్యయంలో రాయితీల శాతం** | 5.9 | 1.83 | 4.61 | 3.24 | 9.23 |

***మూలం****: సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు*

పై పట్టికను పరిశీలించగా, రాయితీలపై ఈ ఏడాది చేసిన మొత్తం ఖర్చు ₹ 14,689 కోట్లు. ఇది గత ఏడాది (₹ 4,948 కోట్లు) తో పోలిస్తే ₹ 9,741 కోట్లు (196.86 శాతం) మేర పెరిగింది. రాయితీలలో ప్రధాన భాగాన్ని వైఎస్ఆర్ తొమ్మిది గంటల ఉచిత విద్యుత్తు సరఫరా పథకాన్ని అమలుపరచుటకు విద్యుత్ శాఖకు ₹ 8,006 కోట్లు (54.50 శాతం), వ్యవసాయ శాఖకు ₹ 4,161 కోట్లు (28.32 శాతం) చెల్లించడమైంది. 2021-22 లో రెవెన్యూ వ్యయంలో రాయితీలు 9.23 శాతంగా ఉన్నాయి.

### *2.5.3.4 స్థానిక సంస్థలు మరియు ఇతర సంస్థలకు ఆర్థిక సహాయము*

రాష్ట్ర ప్రభుత్వం 2017 -22 మధ్య కాలంలో స్థానిక సంస్థలకు, ఇతర సంస్థలకు గ్రాంట్ల రూపంలో ఇచ్చిన ఆర్థిక సాయం వివరాలను **పట్టిక 2.23** లో ఇవ్వడమైనది.

[17] పరిశ్రమలు మరియు వాణిజ్యం, మైనారిటీ సంక్షేమం, సమాచార సాంకేతిక పరిజ్ఞానం మరియు కమ్యూనికేషన్, పంచాయతీ రాజ్, సాంఘిక సంక్షేమం, మహిళలు, పిల్లల మరియు వికలాంగుల సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలు

### పట్టిక 2.23: స్థానిక సంస్థలు మరియు ఇతర సంస్థలకు ఆర్థిక సాయం

(₹ కోట్లలో)

| | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| **(A) స్థానిక సంస్థలు** | **11,217** | **12,132** | **14,566** | **16,830** | **17,011** |
| నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాలు | 2,976 | 3,775 | 4,157 | 3,552 | 4,996 |
| జిల్లా పరిషత్తులు, ఇతర పంచాయతీరాజ్ సంస్థలు | 8,241 | 8,357 | 10,409 | 13,278 | 12,015 |
| **(B) ఇతరులు** | **41,874** | **48,663** | **45,349** | **56,837** | **49,071** |
| విద్యాసంస్థలు (ఎయిడెడ్ పాఠశాలలు, ఎయిడెడ్ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, మొదలైనవి) | 9,974 | 9,613 | 10,048 | 10,967 | 10,987 |
| ఆసుపత్రులు, ఇతర ధార్మిక సంస్థలు | 2,556 | 3,411 | 3,224 | 4,293 | 5,894 |
| అభివృద్ధి సంస్థలు | 21 | 6 | 5 | 12 | 6 |
| సహకార సంస్థలు | 564 | 543 | 9,487 | 981 | 11 |
| ఇతర సంస్థలు [18] | 28,759 | 35,090 | 22,585 | 40,854 | 32,173 |
| **మొత్తం ★** | **53,091** | **60,795** | **59,915** | **73,667** | **66,082** |
| **రెవెన్యూ వ్యయంలో ఈ ఆర్థిక సాయం శాతం** | **43.80** | **47.29** | **43.58** | **48.25** | **41.52** |

***మూలం:*** *సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు;* ★ *ఇందులో సహాయక గ్రాంట్ల నుండి చెల్లించిన జీతాలు కూడా ఉన్నాయి.*

2021-22 లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ఇచ్చిన ఆర్థిక సాయం రెవెన్యూ వ్యయంలో 41.52 శాతం ఉంది. ఈ ఏడాది గ్రాంట్లు పొందిన ప్రధాన పథకాలు/ లబ్ధిదారులు (₹ 1,000 కోట్లు ఆపైన) **పట్టిక 2.24** లో ఇవ్వడమైనది.

### పట్టిక 2.24: ప్రధాన పథకాలు/లబ్ధిదారులు (₹1,000 కోట్లు ఆపైన)

(₹ కోట్లలో)

| ప్రధాన పథకాలు/లబ్ధిదారులు | మొత్తం |
|---|---|
| వెనక బడిన తరగతుల వారికి వైఎస్ఆర్ పింఛను కానుక | 6,881.37 |
| జిల్లా ప్రజా పరిషత్ లకు బోధనా గ్రాంట్లు | 6,199.29 |
| వైఎస్ఆర్ పింఛను కానుక | 3,794.63 |
| మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం | 3,246.33 |
| ఏ పీ ఎస్ డీ సీ లిమిటెడ్ కొరకు ఏ ఆర్ ఈ టీ నిధుల కేటాయింపు | 3,220.25 |
| ఆర్థికంగా వెనకబడిన తరగతుల వారికి వైఎస్ఆర్ పింఛను కానుక | 2,927.84 |
| ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పట్టణ) | 2,499.58 |
| సమగ్ర శిక్షా | 1,865.30 |
| డా . వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ | 1,758.94 |
| గ్రామ సచివాలయం | 1,555.85 |
| పంచాయతీ రాజ్ సంస్థలకు ఆర్థిక సంఘం గ్రాంట్లు | 1,343.53 |
| కోవిడ్ 19 ను ఎదుర్కొనుటకు | 1,325.18 |
| ఆంధ్ర ప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలకు సహకారం | 1,215.77 |
| గ్రామ స్వచ్ఛంద సేవకులు /వాలంటీర్లు | 1,144.71 |
| కాపులకు వైఎస్ఆర్ పింఛను కానుక | 1,077.59 |
| పురపాలక సంస్థలకు ఆర్థిక సంఘం గ్రాంట్లు | 1,008.60 |
| ఆంధ్ర ప్రదేశ్ నీటి పారుదల అభివృద్ధి సంస్థ(ఏ పీ డబ్ల్యూ ఆర్ డీ సీ ) కొరకు సహకారం | 1,000.89 |

***మూలం:*** *ఆర్థిక పద్దు 2021-22 మరియు ప్రిన్సిపల్ ఏజీ (ఎ & ఈ) కార్యాలయము, ఆంధ్రప్రదేశ్ సమర్పించిన సమాచారం .*

[18] ఇందులో ఒకసారి గ్రాంటు పొందిన అభివృద్ధి సంస్థలు, స్వయం ప్రతిపత్తి సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు ఉన్నాయి

### రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు (ఎస్ ఎఫ్ సీ)

భారత రాజ్యాంగ అధికరణం 243-I ప్రకారం, స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితిని అంచనా వేయుటకు మరియు ఏ సూత్రాల ప్రకారం రాష్ట్రం చే వసూలు చేయబడిన నికర పన్నులు, డ్యూటీలు, రుసుములు అందులోని భాగము మరియు స్థానిక సంస్థల అన్ని స్థాయిలలో వాటి వాటా ఏ విధంగా కేటాయింపులు చేయాలో, ఆ నిధులు రాష్ట్రము మరియు స్థానిక సంస్థల మధ్య ఎలా పంపిణీ చేయాలో, స్థానిక సంస్థలకు కేటాయించబడిన పన్నులు, శుల్కములు, రుసుములు నిర్ధారించుటకు, రాష్ట్రము యొక్క సంచిత నిధి నుండి కేటాయించాల్సిన సహాయక గ్రాంట్లు, స్థానిక సంస్థల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచుటకు తీసుకోవాల్సిన నిర్ణయాలు,, స్థానిక సంస్థల మెరుగైన ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని గవర్నర్ చే ఆర్థిక సంఘానికి సూచించబడిన వేరే ఏదైనా విషయము కొరకు రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయాలి.

తదనుగుణంగా, పట్టిక 2.25. లో సూచించిన విధముగా మూడు రాష్ట్ర ఆర్థిక సంఘాలు ఏర్పాటు చేయడం జరిగింది.

**పట్టిక 2.25: రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు**

| ఎస్ ఎఫ్ సీ | ఏర్పాటు చేయాల్సిన సమయం | వాస్తవముగా ఏర్పాడు చేయబడినది | జాప్యం | సమర్పించిన తేదీ | కాల వ్యవధి |
|---|---|---|---|---|---|
| **మొదటి** | 31 మార్చి 1994 లోపు | 22 జూన్ 1994 | 03 నెలలు | లభ్యత లేదు | 1997-98 నుండి 1999-2000 |
| **రెండవ** | 1999-2000 | 08 డిసెంబర్ 1998 | - | లభ్యత లేదు | 2000-01 నుండి 2004-05 |
| **మూడవ** | 2004-2005 | 29 డిసెంబర్ 2004 | - | లభ్యత లేదు | 2005-06 నుండి 2009-10 |

2010-11 నుండి 2015-16 మధ్య కాలం కొరకు ఎనిమిది సంవత్సరాల కాలానంతరం 2018 మే లో ఏర్పాటు చేయబడిన నాల్గవ రాష్ట్ర ఆర్థిక సంఘం 2021 సెప్టెంబర్ నాటికి గవర్నర్‌కు నివేదిక సమర్పించలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులు/నివేదికలో సమర్పించిన తేదీల వివరాలు ప్రభుత్వం/విభాగం వద్ద అందుబాటులో లేవు.

### 2.5.4 మూలధన వ్యయం

మూలధన వ్యయం ప్రాథమికంగా రోడ్లు, భవనాలు మొదలైన స్థిర మౌలిక సదుపాయాలను ఏర్పరుచుటకు చేసే ఖర్చు దానిని రాష్ట్ర బడ్జెట్ ద్వారా కానీ మరియు అదనపు బడ్జెట్ వనరులు/బడ్జెటేతర ఋణాల ద్వారా సేకరించడం జరుగుతుంది.

2017 -22 అయిదేళ్ళ కాలంలో మూలధన వ్యయం యొక్క సరళిని ***పటం 2.10*** లో చూపడమైనది.

**పటం 2.10: 2017-18 నుండి 2021-22 వరకు జరిగిన మూలధన వ్యయం యొక్క సరళి**




*మూలం: సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు మరియు బడ్జెటు క్లుప్తంగా*

2021-22 లో మూలధన వ్యయం (₹ 16,373 కోట్లు) రాష్ట్ర మొత్తం వ్యయం (₹ 1,77,674 కోట్లు) లో 9.21 శాతంగా మరియు జీఎస్‌డీపీలో 1.36 శాతంగా ఉంది. బడ్జెట్ అంచనాల (₹ 31,198 కోట్లు) తో పోల్చినపుడు మూలధన వ్యయం బడ్జెట్ కేటాయింపుల్లో 47.51 శాతం మాత్రమే ఉంది. మొత్తం మీద గత ఏడాది తో పోలిస్తే మూల ధన వ్యయంలో తగ్గుదల ₹ 2,602 కోట్లు(13.71 శాతం) గా ఉంది.

₹ 16,373 కోట్ల రాష్ట్ర మూలధన వ్యయంలో, భారత ప్రభుత్వం (కేంద్ర ప్రాయోజిత పథకాలు/కేంద్ర పథకాలు/గ్రాంట్లు) రూపంలో ₹ 4,143.61 కోట్లు (25.31 శాతం) మరియు "మూలధన వ్యయం కొరకు రాష్ట్రాలకు ప్రత్యేక సహకారం" క్రింద ₹ 502 కోట్లు (3.07 శాతం) కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ లేని ఋణాల ద్వారా సమకూర్చబడినది. ఈ ఋణాలు 2021-22 లో మూల ధన వ్యయం కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి అందించబడ్డాయి.

**రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయంగా తప్పుగా వర్గీకరించడం**:

ప్రభుత్వ అకౌంటింగ్ నియమం 30(1) ప్రకారం, ఏదైనా ప్రాముఖ్యమైన మరియు శాశ్వతమైన ఆస్తులు పెంచే ఉద్దేశ్యంతో చేసే ఖర్చును  మూలధన వ్యయంగా పరిగణిస్తారు. తాత్కాలిక ఆస్తుల కల్పనపై వ్యయం, స్థానిక సంస్థలకు  గ్రాంటు రూపంలో (స్థానిక సంస్థలకు చెందిన ఆస్తులను సృష్టించటంలో) అయ్యే వ్యయం సాధరణంగా మూలధన వ్యయంగా పరిగణించబడదు. ఆస్తుల సముపార్జనకు అయ్యే ఖర్చు మూలధన వ్యయంగా పరిగణించడానికి ఆయా ఆస్తుల యాజమాన్యం కూడా ఒక కీలకమైన అంశం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2019-20 నుండి 2023-24 సంవత్సరాలలో "నవరత్నాలు"[19] పథకం క్రింద ₹ 61,000 కోట్ల అంచనాతో అర్హత కలిగిన లబ్దిదారులకు 25 లక్షల పక్కా గృహాలను (పట్టణ అభివృద్ధి సంస్థలతో కలిపి గ్రామీణ ప్రాంతాలలో 14 లక్షల ఇళ్లు మరియు పట్టణ ప్రాంతాలలో 11 లక్షల ఇళ్లు) నిర్మించడానికి ప్రణాళిక వేసింది. ఈ పథకం క్రింద, రాష్ట్ర ప్రభుత్వం స్థలాలను సేకరించి 25 లక్షల లబ్దిదారులకు పంపిణీకి 08 జులై 2020న ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకుగాను, ₹ 38.45 కోట్లు 2021-22 పద్దులలో వైఎస్ఆర్ గృహ వసతి పథకం క్రింద మూలధన వ్యయంగా చూపించింది.

ఆంధ్రప్రదేశ్ 2021-22 సంవత్సరపు సామాజిక ఆర్థిక సర్వే ప్రకారం, ఈ పథకం క్రింద నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తూ గృహిణిల పేరుమీద ఆ స్థలాలను రిజిస్టరు చేయడానికి ప్రణాళిక చేసింది.

స్థలంతో బాటు ఇళ్ళను కూడా లబ్ధిదారు పేరుమీద రిజిస్టరు చేయడం వలన ఆ ఆస్థి రాష్ట్ర ప్రభుత్వానికి కాకుండా లబ్ధిదారుకి చెందుతుంది.  అందువల్ల ఈ పథకం యొక్క ఖర్చును రెవెన్యూ వ్యయంగా చూపాలి.

అంతేకాక, 2021-22 సంవత్సరంలో ₹ 688.80 కోట్ల ఆస్తి రూపకల్పన కాని మైనర్ పనులు మరియు గ్రాంట్లను మూలధన వ్యయంగా తప్పుగా వర్గీకరించడం వలన ఆ మేరకు మూలధన వ్యయం ఎక్కువగా చూపడం జరిగింది.

### *2.5.4.1 మూలధన వ్యయంలో ప్రధాన మార్పులు*

గత సంవత్సరంతో పోలిస్తే 2021-22 లో మూలధన వ్యయం క్రింద వివిధ పద్దులలో గణనీయమైన హెచ్చుతగ్గులను **పట్టిక 2.26** చూపుతుంది.

[19] ఎన్నికల సమయంలో వాగ్దానం చేయబడిన తొమ్మిది సంక్షేమ పథకాలు. ఇది వ్యవసాయం, ఆరోగ్యం, విద్యా, గృహ నిర్మాణం, సంక్షేమం మరియు ఇతర రంగాల వంటి తొమ్మిది అంశాలను కలుపుకుని అమలు పరిచారు.

**పట్టిక 2.26: 2020-21 తో పోల్చిన 2021-22 లోని మూలధన వ్యయం**

| ప్రధాన పద్దులు | 2020-21 | 2021-22 | వ్యత్యాసం | కారణాలు |
|---|---|---|---|---|
| | | (₹ కోట్లలో) | (శాతంలో) | |
| 4700- భారీ నీటిపారుదలపై మూలధన వ్యయం | 3587.48 | 5401.64 | 50.57 | పోలవరం ప్రాజెక్ట్ కొరకు ₹1,747.87 కోట్ల పెరుగుదల |
| 4215-నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యంపై మూలధన వ్యయం | 420.47 | 1,274.78 | 203.18 | జాతీయ గ్రామీణ త్రాగునీటి పథకం కొరకు ₹ 764.44 కోట్ల పెరుగుదల |
| 4210- వైద్యము మరియు ప్రజా ఆరోగ్యము పై మూలధన వ్యయం | 449.85 | 1,033.18 | 129.67 | ఏ పీ వైద్య విధాన పరిషత్ పరిధి లోని ఆసుపత్రుల ఆధునీకరణ, కొత్త వైద్య కళాశాలల ఏర్పాటు, పలాస లో నూతన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు వలన వ్యయం పెరుగుదల. |
| 4425- సహకార సంస్థలపై మూలధన వ్యయం | 25.49 | 340.85 | 1,237.19 | రాష్ట్ర ప్రభుత్వంచే ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్ లో ₹295.00 కోట్ల పెట్టుబడి కారణంగా మూలధన వ్యయం పెరుగుదల |
| 4401-పంటల పెంపకంపై మూలధన వ్యయం | -58.28 | 184.54 | (-) 416.64 | బయట నుండి సహాయం పొందుతున్న ప్రాజెక్టులు, "వై ఎస్ ఆర్ అగ్రి టెస్టింగ్ ప్రయోగశాల" లాంటి గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి నుంచి చేపట్టిన ప్రాజెక్టులు, కె ఎఫ్ డబ్ల్యూ జర్మనీ -జీరో బేసేడ్ సహజవ్యవసాయం మరియు ఆంధ్ర ప్రదేశ్ కరవు నివారణ ప్రాజెక్ట్ ల పైన వ్యయంలో పెరుగుదల. |
| 5475-ఇతర సామాన్య ఆర్థిక సేవల కొరకు మూలధన వ్యయం | 201.11 | 391.22 | 94.53 | పులివెందుల ప్రాంత అభివృద్ధి ఏజన్సీ మరియు ఏ పీ ఫైబర్ గ్రిడ్ ల కొరకు పెరిగిన వ్యయం |
| 5054-రోడ్లు మరియు వంతెనల కొరకు మూలధన వ్యయం | 738.09 | 419.31 | (-) 43.19 | రోడ్లు మరియు వంతెనలు పై ఖర్చు లో తగ్గుదల |
| 4875-ఇతర పరిశ్రమలపై మూలధన వ్యయం | 434.66 | -122.68 | (-) 128.22 | ఖర్చు చేయని నిధుల నిరుపయోగం కారణంగా తగ్గుదల |
| 4515-గ్రామీణ అభివృద్ధిపై మూలధన వ్యయం | 1734.69 | 699.27 | (-) 59.69 | పంచాయితీ రహదారుల వ్యయంలో తగ్గుదల |
| 4070- పరిపాలనా సేవలపై మూలధన వ్యయం | 6304.20 | 1671.09 | (-) 73.49 | వై ఎస్ ఆర్ గృహ వసతి కొరకు భూ సమీకరణ పై వ్యయంలో తగ్గుదల |

## 2.5.5 మూలధన వ్యయం యొక్క నాణ్యత

### *2.5.5.1 ఆస్తులను పెంచి చూపుట*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారుల మౌలిక సదుపాయములు, వ్యవసాయ ప్రాజెక్టుల అభివృద్ధి కొరకు నిధుల సమీకరణకై, రాష్ట్ర ప్రభుత్వం వివిధ ప్రభుత్వ ఆదేశాల (2018 ఆగష్ట్-2021 సెప్టెంబర్) ద్వారా ₹ 3,736.51 కోట్ల విలువైన ఆస్తులను (వంతెనలు, రహదారులు, నీటిపారుదల ప్రాజెక్టులు మొ.) ఆంధ్రప్రదేశ్ రహదారుల అభివృద్ధి సంస్థ, ఆంధ్రప్రదేశ్ నీటి వనరుల అభివృద్ధి సంస్థలకు క్రింద చూపిన పట్టిక ప్రకారం బదిలీ చేసినది. ప్రభుత్వ పద్దు వెలుపల ఉన్న సంస్థకు ఆస్తులు బదిలీ కావటం వలన, అంత మేరకు ప్రభుత్వ పద్దులలో మూలధన వ్యయము యొక్క అనుక్రమిక వ్యయాన్ని తగ్గించవలెను. అయితే, రాష్ట్ర ప్రభుత్వ లెక్కల్లోనూ అంతే కాక పైన తెలిపిన సంస్థలు రెంటిలోనూ చూపించటం వలన రాష్ట్ర ప్రభుత్వ పద్దుల్లో తగ్గించక పోగా, ఆస్తుల విలువ రెండింతలుగా చూపించబడి, అంతమేరకు రాష్ట్ర ప్రభుత్వ పద్దులలో ఆస్తులు ఎక్కువ చేసి చూపించబడినట్లు గుర్తించడమైనది.

**పట్టిక 2.27: బదిలీ అయిన ఆస్తుల విలువ**

| ఆస్తులు బదిలీ అయిన సంస్థ పేరు | ఏ అధికారం పై బదిలీ అయింది | ప్రమేయం ఉన్న మొత్తము (కోట్లలో) |
|---|---|---|
| **ఆంధ్ర ప్రదేశ్ రహదారుల అభివృద్ధి సంస్థ** | జీఓఎంఎస్ నెం. 46, రవాణా, రహదారులు మరియు భవనాలు (రహదారులు)విభాగము, తేదీ 30.09.2021 | 392.50 |
| **ఆంధ్ర ప్రదేశ్ నీటి వనరుల అభివృద్ధి సంస్థ** | జీఎంఎస్ నెం. 86, నీటి వనరులు (ప్రాజెక్ట్-III) విభాగము తేదీ 06-08-2018 మరియు జీఓఎంఎస్ నెం.5 నీటి వనరులు (ప్రాజెక్ట్-III) విభాగము తేదీ 08-01-2019 | 3,344.01 |

*ఏపిఆర్‌డిసి, ఏపిడబ్ల్యూఆర్‌డిసి మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్తుల రిజిస్టర్లు సరిపోల్చడంలో ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. రికన్సిలియేషన్ తర్వాత ఏదైనా ఉంటే డబుల్ అకౌంటింగ్‌ను నివారించడానికి అవసరమైన చర్య తీసుకోబడుతుంది అని రాష్ట్ర ప్రభుత్వం సమాధానమిచ్చింది.*

### *2.5.5.2 పెట్టుబడులు, రాబడులు*

2022 మార్చి 31 నాటికి, రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధమైన కార్పొరేషన్లు (₹ 207.57 కోట్లు), గ్రామీణ బ్యాంకులు (₹ 26.96 కోట్లు), ప్రభుత్వ కంపెనీలు (₹ 8,295.40 కోట్లు), జాయింట్ స్టాక్ కంపెనీలు (₹ 57.70 కోట్లు), సహకార సంస్థల (₹ 2,783.38 కోట్లు) లో మొత్తం ₹ 11,369.08 కోట్లు పెట్టుబడులు పెట్టింది. ఈ మొత్తం పెట్టుబడుల్లో, 2014 జూన్ 02 తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన పెట్టుబడులు ₹ 2,963.94 కోట్లు, ప్రత్యేక నిధుల నుండి ₹ 3.93 కోట్ల పెట్టుబడి మరియు మొత్తం పెట్టుబడులలో 73.90 శాతం, అంటే ₹ 8,401.21 కోట్ల పెట్టుబడులు విభజనానంతరం ఏర్పడిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రెండు రాష్ట్రాల మధ్య పంపకం కావాల్సి ఉన్నది.

ఈ కార్పొరేషన్లు/కంపెనీలలో పెట్టిన పెట్టుబడులపై పొందిన రాబడుల స్థితిని **పట్టిక 2.28** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.28 : పెట్టుబడుల మీద రాబడి**

| పెట్టుబడులు/రాబడి /అప్పులపై వడ్డీ | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| సంవత్సరాంతానికి మొత్తం పెట్టుబడులు (₹కోట్లలో) | 9,472 | 9,501 | 9,501 | 9,534 | 11,369 |
| డివిడెండు రూపంలో రాబడి (₹కోట్లలో) | 1 | 1 | 4 | 0.01 | 5.73 |
| ప్రతిఫలం రేటు (శాతం) | 0.01 | 0.01 | 0.04 | 0.0001 | 0.05 |
| ప్రభుత్వ ఋణాలపై సగటు వడ్డీ రేటు (శాతం) | 6.52 | 6.37 | 6.31 | 6.16 | 6.15 |
| రాబడి రేటు, వడ్డీ రేటుల మధ్య వ్యత్యాసం (శాతం) | (-) 6.51 | (-) 6.36 | (-) 6.27 | (-)6.16 | (-)6.10 |
| ప్రభుత్వ ఋణాలపై వడ్డీకి, పెట్టుబడుల మీద రాబడి మధ్య వ్యత్యాసం (₹కోట్లలో) | 13,846 | 15,341 | 17,649 | 20,018 | 22,159 |

***మూలం:** సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు*

2021-22 లో వివిధ కార్పొరేషన్లు/కంపెనీలలో పెట్టిన ₹ 11,369 కోట్ల పెట్టుబడులపై ప్రభుత్వం ₹ 5.73 కోట్ల రూపాయల ప్రతిఫలాన్ని ఆర్జించింది. 2021-22లో ప్రభుత్వ పెట్టుబడులపై వచ్చిన ప్రతిఫలం అత్యల్పంగా 0.05 శాతం ఉంది. ఇది ప్రభుత్వం తన ఋణాలపై చెల్లించిన సగటు వడ్డీ రేటు 6.15 శాతం కన్నా చాలా తక్కువగా ఉంది, దీని వలన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై భారం పడుతోందని తెలుస్తోంది.

### *2.5.5.3 రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఋణాలు, అడ్వాన్సులు*

సహకార సంఘాలు, కార్పొరేషన్లు, కంపెనీలలో పెట్టిన పెట్టుబడులే కాకుండా విశ్వవిద్యాలయాలు/విద్యాసంస్థలు, పంచాయతీరాజ్ సంస్థలు, పట్టణ స్థానిక సంస్థలు, పట్టణాభివృద్ధి సంస్థలు మొదలైన సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం ఋణాలు, అడ్వాన్సులు కూడా ఇచ్చింది. గడచిన ఐదేళ్లలో వసూలు కావలసిన ఋణాలు, అడ్వాన్సుల వివరాలు **పట్టిక 2.29** లో వివరంగా ఇవ్వబడింది.

**పట్టిక 2.29: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఋణాల వివరాలు**

(₹ కోట్లలో)

| ఇచ్చిన ఋణాల పరిమాణం/వడ్డీ రాబడులు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| ప్రారంభ నిల్వ (₹ కోట్లలో) | 27,472 | 30,202 | 31,768 | 32,769 | 33,421 |
| ఈ సంవత్సరం ఇచ్చిన మొత్తం (₹ కోట్లలో) | 2,781 | 1,843 | 5,356 | 1,715 | 2,138 |
| ఈ సంవత్సరం రికవరీ అయిన మొత్తం (₹ కోట్లలో) | 51 | 277 | 4,355 | 1,063 | 2,110 |
| ముగింపు నిల్వ (₹ కోట్లలో) | 30,202 | 31,768 | 32,769 | 33,421 | 33,449 |
| నికరంగా పెరిగిన మొత్తం (₹ కోట్లలో) | 2,730 | 1,566 | 1,001 | 652 | 28 |
| ఋణాలు, అడ్వాన్సులపై వడ్డీ రాబడులు (₹ కోట్లలో) | 9 | 12 | 13 | 12 | 6 |
| రావలసి ఉన్న ఋణాలు, అడ్వాన్సులలో శాతంగా వడ్డీ రాబడి (ఎ) | 0.03 | 0.04 | 0.04 | 0.04 | 0.02 |
| వడ్డీ చెల్లింపులు (₹ కోట్లలో) | 13,847 | 15,342 | 17,653 | 20,018 | 22,165 |
| రాష్ట్రం చెల్లించవలసి ఉన్న మొత్తం అప్పులు (₹ కోట్లలో) | 2,23,706 | 2,57,510 | 3,01,802 | 3,48,246* | 3,72,503* |
| చెల్లించవలసి ఉన్న అప్పులలో వడ్డీ చెల్లింపుల శాతం (బి) | 6.19 | 5.96 | 5.85 | 5.75 | 5.95 |
| (ఎ) మరియు (బి) మధ్య వ్యత్యాసం (శాతంలో) | (-) 6.16 | (-) 5.92 | (-) 5.81 | (-) 5.71 | (-) 5.93 |

***మూలం**: సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు *2020-21 సంవత్సరంలో ₹ 2,311 కోట్లు మొండి బకాయిలు , 2021-22 సంవత్సరంలో జీ ఎస్ టీ రూపంలో పొందిన పరిహారంగా ₹ 3,272.19 కోట్లు వీటిని పరిహార నిధి నుండి రాష్ట్ర ప్రభుత్వం వనరుల నుండి తిరిగి చెల్లించాల్సిన అవసరంలేని విధంగా ఏర్పాటు.*

2021-22 లో ₹ 2,138 కోట్ల మొత్తాన్ని ఋణాలు, అడ్వాన్సులుగా వివిధ కంపెనీలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన ఋణాలలో మొత్తంలో 2021-22 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ బేవరెజెస్ సంస్థ (₹ 1,000 కోట్లు) కు మరియు ఏపి ట్రాన్స్కో 24x7 అందరికి విద్యుత్ పథకం (₹ 485.16 కోట్లు) లు ప్రధాన ఋణ గ్రహీతలుగా ఉన్నాయి.

ఇప్పటి వరకు వసూలు అయిన ₹ 2,110 కోట్లలో 2021-22 లో ₹ 2,056.38 కోట్లు రెండు సంస్థలు అనగా ఏపి గృహ వసతి సంస్థ (₹ 1,056.39 కోట్లు), ఏపీ బేవరేజస్ సంస్థ లిమిటెడ్ (₹ 1,000 కోట్ల). ఇది రికవరీ అయిన ఋణాలలో 97.46 శాతంగా ఉంది.

2021-22 లో చేసిన అప్పులు పంపిణీ మొత్తం ₹ 2,138 కోట్లలో ఏడు[20] సంస్థలకు, దీర్ఘ కాలిక పాత బకాయిలు (₹ 7,335.41 కోట్లు) ఉన్నప్పటికీ వడ్డీ, వాయిదాల సంఖ్య వంటి నిబంధనలు, షరతులు విధించకుండానే ₹ 1,112.31 కోట్లు ఋణాలను పంపిణీ చేయడం జరిగింది.

వివిధ సంస్థలలో 2022 మార్చి 31 నాటికి ₹ 33,449 కోట్ల మొండి బకాయిలు పేరుకు పోయాయి. బకాయిల్లో బాగా పాతది 2002 సంవత్సరముకు చెందినది.

### *2.5.5.4 అసంపూర్ణ ప్రాజెక్టులలో నిలిచి ఉన్న మూల ధనం*

అసంపూర్ణ ప్రాజెక్టులు/పనులలో చిక్కుకు పోయిన నిధుల వల్ల రాష్ట్రానికి దీర్ఘకాలంగా ఆశించిన ప్రయోజనాలు చేకూరవు. ద్రవ్యోల్బణం, స్థిర షెడ్యూల్డ్ రేట్లు (ఎస్ ఎఫ్ ఆర్) మొదలైన వాటిల్లో మార్పులు, ప్రాజెక్టు వ్యయాల మార్పుకు, తద్వారా మొత్తం ఖర్చు పెరుగుదలకు దారి తీస్తాయి. అత్యధిక నీటిపారుదల పథకాలు, అప్పుకు తెచ్చిన మొత్తాలతో నిర్మిస్తూండడం వల్ల, అప్పులు పెరిగి తద్వారా అదనపు ఆర్థిక భారం పడుతుంది.

[20] నీటి సరఫరా మరియు పారిశుధ్యం (₹ 2,732.98 కోట్లు బకాయిలు), డెయిరీ అభివృద్ధి (₹ 162.08 కోట్లు), సహకారం (₹ 391.06 కోట్లు), పవర్ ప్రాజెక్ట్ (₹ 3,415.71 కోట్లు), పౌర విమానయానం (₹ 564.69 కోట్లు) మరియు ఇతర సాధారణ ఆర్థిక సేవలు (₹ 68.87 కోట్లు) కొరకు ఋణాలు

సంవత్సరాల వారి మరియు శాఖలలో నడుస్తున్న అసంపూర్ణ ప్రాజెక్టుల వివరాలు **పట్టిక** 2.30 మరియు 2.31 లో చూపించడమైనది.

**పట్టిక 2.30 : సంవత్సరాల వారీగా 2022 మార్చి 31 నాటికి పనులు కొనసాగుతూ ఉన్న ప్రాజెక్టుల వివరాలు (₹ కోట్లలో)**

| ప్రాజెక్టు / పని ప్రారంభించిన సంవత్సరం | కొనసాగుతున్న ప్రాజెక్టులు/ పనుల సంఖ్య | అంచనా వ్యయం | అయిన ఖర్చు (2022 మార్చి 31 నాటికి |
|---|---|---|---|
| 2014 –15 వరకు | 22 | 23,206 | 21,424 |
| 2015 –16 | 5 | 2,513 | 1,015 |
| 2016 –17 | 46 | 1,735 | 960 |
| 2017-18 | 45 | 4,265 | 1,634 |
| 2018-19 | 14 | 2,490 | 251 |
| 2019-20 | 4 | 266 | 5 |
| 2020-21 | 1 | 90 | 14 |
| 2021-22 | 1 | 123 | 855 |
| **మొత్తం:** | **138** | **34,687** | **26,158** |

**పట్టిక 2.31 : శాఖల వారీగా 2022 మార్చి 31 నాటికి పనులు కొనసాగుతూ ఉన్న ప్రాజెక్టుల వివరాలు (₹ కోట్లలో)**

| ప్రభుత్వ శాఖ | కొనసాగుతున్న ప్రాజెక్టులు/ పనుల సంఖ్య | అంచనా వ్యయం | అయిన ఖర్చు (2022 మార్చి 31 నాటికి |
|---|---|---|---|
| రోడ్లు | 11 | 177 | 79 |
| వంతెనలు | అందుబాటులో లేవు | | |
| భవనాలు | అందుబాటులో లేవు | | |
| సాగునీటి పారుదల | 40 | 28,259 | 23,349 |
| **నీటిసరాఫరా పథకాలు, ఇతరాలు** | 87 | 6,252 | 2,730 |
| మొత్తం | **138** | **34,687** | **26,158** |

*మూలం: 2021-22 ఆర్థిక పద్దుల్లో అనుబంధం 9*

ఇంకా, రాష్ట్ర ప్రభుత్వం 2021-22 సంవత్సరంలో ఎటువంటి నీటి పారుదల ప్రాజెక్టుల ఆర్థిక ఫలితాలను వెల్లడించలేదు. దానివలన సాగునీటి పారుదల, వరదల నియంత్రణ రంగంలో పెట్టిన ప్రభుత్వ పెట్టుబడుల నుంచి రావలసిన ప్రతిఫలాలకు భరోసా లేదు.

### 2.5.6 వ్యయ ప్రాధాన్యతలు

మానవాభివృద్ధి స్థాయిలను పెంచాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు విద్య, ఆరోగ్యం, మొదలైన కీలక సామాజిక సేవలపై చేసే ఖర్చులు పెంచవలసి ఉంటుంది. రాష్ట్రానికి సంబంధించి ఆయా రంగాలపై, చేసిన ఖర్చులకూ రాష్ట్రం మొత్తం ఖర్చుకూ మధ్య ఉన్న నిష్పత్తులు జాతీయ సగటుల కన్నా బాగా తక్కువగా ఉంటే ఆ రంగాలపై రాష్ట్ర ఆర్థిక ప్రాధాన్యత తక్కువగా ఉన్నట్లు భావించాలి. సాధారణ కేటగిరీ రాష్ట్రాల సగటులతో పోలిస్తే, 2021-22 సంవత్సరంలో అభివృద్ధి వ్యయం, సామాజిక రంగం వ్యయం, మూలధన వ్యయాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక ప్రాధాన్యతను **పటం** 2.11 లో విశ్లేషించడమైనది.

**పటం 2.11 ప్రభుత్వ ఖర్చులో ప్రాధాన్యత (శాతంలో)**




***మూలం:** ఆర్థిక పద్దులు 2021-22 మరియు ఆర్థిక సలహాదారు అందించిన సమాచారం*

ఆడిట్ పరిశీలనలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- సాధారణ కేటగిరి రాష్ట్రాల సగటుతో పోలిస్తే, రాష్ట్ర మొత్తం ఖర్చులో అభివృద్ధి వ్యయం[21], సామాజిక సేవల నిష్పత్తి కొంచెం ఎక్కువగా ఉంది. మొత్తం ఖర్చులో ఆర్థిక సేవల ఖర్చు శాతం సాధారణ కేటగిరీ రాష్ట్రాల సగటు కన్నా తక్కువగా ఉంది.
- సాధారణ కేటగిరీ రాష్ట్రాల సగటుతో పోలిస్తే, రాష్ట్ర మొత్తం ఖర్చులో విద్యపై చేసిన వ్యయం యొక్క నిష్పత్తి తక్కువగానూ, ఆరోగ్య రంగంపై ఎక్కువగానూ ఉన్నది.
- సాధారణ కేటగిరీ రాష్ట్రాల సగటు కన్నా రాష్ట్రంలో క్యాపిటల్ వ్యయం వాటా తక్కువగా ఉంది. దీని వల్ల భౌతిక ఆస్తుల కల్పనపై ప్రభావం పడుతుంది. ఫలితంగా దీర్ఘకాలంలో ఆర్థికాభివృద్ధి ప్రభావితమౌతుంది.

*విద్య, ఆరోగ్యం, విద్యుత్, ఓడరేవులు, రోడ్లు మొదలైన వివిధ రంగాలలో భౌతిక మూలధన ఆస్తుల రూపకల్పనను పెంచడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వడం జరిగింది.*

## 2.6 ప్రజా పద్దు

సంచిత నిధిలో భాగం కాకుండా ఉన్న చిన్న మొత్తాల పొదుపు, భవిష్య నిధులు, రిజర్వు నిధులు, డిపాజిట్లు, అనామతు, జమలు వంటి కొన్ని లావాదేవీలకు సంబంధించిన రాబడులు, చెల్లింపులను రాజ్యాంగంలోని ఆధికరణం 266(2) *క్రింద* రూపొందించిన ప్రజా పద్దులో ఉంచుతారు. రాష్ట్ర శాసన సభలలో దీనిపై ఓటింగ్ ఉండదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పద్దుకు బ్యాంకర్ గా వ్యవహరిస్తుంది. చెల్లింపులు చేయగా మిగిలిన నిల్వ వివిధ ప్రయోజనాలకై ప్రభుత్వానికి అందుబాటులో ఉంటుంది.

### 2.6.1 ప్రజా పద్దులు నికర నిల్వలు

2017-18 నుండి 2021-22 వరకు గల ఐదేళ్లలో మార్చి 31 నాటికి ప్రజా పద్దులో అంశాల వారీగా ఉన్న నికర నిల్వలను పట్టిక 2.32 లో చూపడమైనది.

**పట్టిక 2.32 ప్రజా పద్దు నిల్వలు (ఈ సంవత్సరం మార్చి 31 నాటికి)**

(₹ కోట్లలో)

| విభాగం | ఉప విభాగం | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|---|
| I. చిన్న మొత్తాల పొదుపు, భవిష్య నిధి వగైరా | చిన్న మొత్తాల పొదుపు, భవిష్య నిధి వగైరా. | -13,509 | -15,730 | -16,745 | -23,276 | -26,990 |
| J. రిజర్వు నిధులు | ఏ) వడ్డీతో కూడిన రిజర్వు నిధులు | -32 | -576 | -1,863 | -1,685 | -2,629 |
| | బి) వడ్డీ లేని రిజర్వు నిధులు | -1,455 | -2,107 | -2,065 | -2,002 | -1,988 |
| K. డిపాజిట్లు | ఏ) వడ్డీతో కూడిన డిపాజిట్లు | -7,058 | -7,275 | -7,662 | -708 | -420 |
| | బి) వడ్డీ లేని డిపాజిట్లు | -32,861 | -38,325 | -46,907 | -52,626 | -36,234 |
| | సి) అడ్వాన్సులు | 30 | 31 | 31 | 31 | 31 |
| L. అనామతు, వివిధాలు | ఏ) అనామతు | 46 | 105 | -938 | -2,422 | -976 |
| | బి) ఇతర పద్దులు | 166 | 166 | 5,298 | 912 | 1,939 |
| | సి) ఇతర దేశాల ప్రభుత్వాల వద్ద పద్దులు | 0 | 0 | 0 | 0 | 0 |
| | డి) నానావిధం | 0 | 0 | 0 | 0 | 0 |
| M.జమలు | ఏ) మనీ ఆర్డర్లు, ఇతర జమలు | -1,383 | 500 | 510 | 511 | 516 |

[21] సామాజిక మరియు ఆర్థిక సేవలపై చేసే వ్యయం, అభివృద్ధి వ్యయంలో కూర్చబడి ఉన్నాయి

| విభాగం | ఉప విభాగం | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|---|
| | బి) ప్రభుత్వాల మధ్య సర్దుబాటు పద్దు | 71 | 53 | 100 | 108 | 107 |
| మొత్తం: | | -55,985 | -63,158 | -70,241 | -81,157 | -66,846 |

*గమనిక : (+) అంకెలు డెబిట్ నిల్వను (-) అంకెలు క్రెడిట్ నిల్వను సూచిస్తాయి. మూలం : 2021-22 ఆర్థిక పద్దులు*

### 2.6.1.1 రిజర్వు నిధులు

నిర్దిష్టమైన లేదా నిర్ధారిత ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పద్దు కింద రిజర్వు నిధులను ఏర్పాటు చేస్తారు. ఈ నిధులలోకి కేంద్ర లేదా రాష్ట్ర సంచిత నిధుల నుండి గ్రాంట్లు, చందాల రూపంలో నిధులు వస్తాయి. 2022 మార్చి 31 నాటికి ఈ నిధులలో స్థూలంగా ₹ 15,198.06 కోట్ల మొత్తం సమకూరింది. అందులో ₹10,580.55 కోట్లను కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో పెట్టుబడి పెట్టగా, 2022 మార్చి 31 నాటికి నికరంగా ₹ 4,617.51 కోట్ల నిల్వ ఉంది. 2021-22 సంవత్సరంలో ప్రధానమైన రిజర్వు నిధులలో జరిగిన లావాదేవీలను ఈ కింద వివరించడమైంది.

#### సంచిత ఋణ విమోచన నిధి

ఋణ విమోచన నిధి రాష్ట్ర ఋణాలను తీర్చడానికి 1999-2000లో ఏర్పాటు చేసినది. ఈ మార్గదర్శకాల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా అంతకు ముందు ఆర్థిక సంవత్సరం చివరినాటికి చెల్లించవలసి ఉన్న మొత్తం ఋణబాధ్యతల మీద 0.5 శాతం చొప్పున ఈ నిధికి జమ చెయ్యాలి. 2020-21 నాటికి ఉన్న ₹3,48,246 కోట్ల ఋణబాధ్యతలకు గాను 2021-22 సంవత్సరానికి ₹1,741.23 కోట్లు ఈ నిధికి జమ చేయాలి. అయితే, 2021-22 లో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి మొత్తాన్ని జమ చేయలేదు.

2022 మార్చి 31 నాటికి మొత్తం జమ అయిన నిధి ₹ 9,687.52 కోట్లు దానిలో నుండి ₹ 9,630.89 కోట్లను పెట్టుబడిగా పెట్టుట జరిగినది. (₹8,931.89 కోట్లు 2021 మార్చి 31 నాటికి).

#### హామీల విమోచన నిధి

భారతీయ రిజర్వ్ బ్యాంకు మార్గదర్శకాల ప్రకారం, విభజనాంతరం ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రత్యేక ప్రయోజనార్థం ఏర్పాటైన సంస్థలు మొదలగు సంస్థలు తీసుకున్న, రాష్ట్ర బడ్జెట్ పరిధిలో లేని ఋణాలపై ప్రభుత్వం ఇచ్చిన పూచీకత్తుల విషయంలో తన బాధ్యతలను నెరవేర్చే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హామీల విమోచన నిధిని (గ్యారంటీస్ రిడెంప్షన్ ఫండ్ - జిఆర్ఎఫ్) ఏర్పాటు చేసింది (2018 ఏప్రిల్)[22]. ఋణం తీసుకున్న సంస్థలు తిరిగి చెల్లించకపోతే ఈ హామీలు రాష్ట్ర ప్రభుత్వ ఋణబాధ్యతలుగా మారతాయి. కనుక, హామీలు సాధారణంగా ఆకస్మిక ఋణబాధ్యతల వంటివి. ఈ సవరించిన మార్గదర్శకాల ప్రకారం, ప్రభుత్వం ఇచ్చిన మొత్తం హామీల విలువలో కనీసం 0.5 శాతం చొప్పున ప్రతి ఏటా జమచేస్తూ పూచీకత్తుల విమోచన నిధిని రానున్న ఐదేళ్లలో మూడు శాతానికి, ఆ తర్వాత ఐదు శాతానికి క్రమంగా పెంచాలని సంకల్పించడం జరిగింది.

2021 ఏప్రిల్ 01 నాటికి ప్రభుత్వం ఇచ్చిన మొత్తం హామీల విలువ ₹ 91,330 కోట్లు కాగా, సంవత్సరం చివరి నాటికి నిధిలో ఉన్న నిల్వ ₹ 944.39 కోట్లు. ఈ విధంగా, నిధిలో నిల్వ ఉన్న సొమ్ము మొత్తం పూచీకత్తుల విలువలో 1.03 శాతంగా ఉంది. అయితే, పూచీకత్తుల విమోచన నిధిలోకి 2021-22 లో ఎటువంటి జమలు చేయలేదు.

#### రాష్ట్ర విపత్తు నివారణ నిధి (ఎస్‌డిఎమ్ఎఫ్)

భారత ప్రభుత్వం XV ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి, జాతీయ విపత్తు ప్రతిస్పందన నిధి కింద చేపట్టే విపత్తు నివారణ ప్రాజెక్టుల కోసం రిజర్వ్ ఫండ్స్ (8121-00-130) కింద రాష్ట్ర విపత్తు నివారణ నిధిని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నిధి స్థానిక స్థాయిలో, విపతులను తగ్గించి, పర్యావరనహిత ఆవాసాలను ప్రోత్సహిస్తూ జీవన సమాజ ప్రమేయంతో విధానాలకు ఉపయోగించడం జరిగుతుంది.

[22] జి.ఓ.ఎంఎస్.సంఖ్య 46, ఆర్థిక శాఖ (సిఎం), తేదీ 2018 ఏప్రిల్ 17

భారత ప్రభుత్వం (జిఓఐ) 75 శాతం నిధులను మరియు రాష్ట్ర ప్రభుత్వం 25 శాతం నిధులను ఎస్‌డీఎమ్ఎఫ్ నిధి కొరకు కేటాయిస్తాయి. ఆ ప్రకారంగా, 2021-22 సంవత్సరమునకు భారత ప్రభుత్వం ₹ 223.80 కోట్లను మరియు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా ₹ 74.40 కోట్లను కలిపి ₹ 298.20 కోట్ల మొత్తాన్ని (హెడ్ ఆఫ్ అకౌంట్ 8121-00-130-000) క్రింద కేటాయించాయి. కానీ, 2021-22 ఆర్థిక సంవత్సరములో ఈ నిధి నుండి ఎటువంటి వ్యయం జరగలేదు.

### రాష్ట్ర విపత్తుల ప్రతిస్పందన నిధి

గతంలో ఉన్న విపత్తు సహాయ నిధి స్థానంలో 2010 ఏప్రిల్ 1 నుండి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి ఏర్పాటు చేసింది. ఈ నిధి మార్గదర్శకాల ప్రకారం, భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దిష్ట నిష్పత్తిలో ఈ నిధికి జమ చేయాలి. జమ చేసిన మొత్తాలను ప్రజాపద్దు కింద ఉన్న 'ప్రధాన పద్దు 8121 – సాధారణ మరియు ఇతర రిజర్వు ఫండ్లు' కి బదిలీ చేయాలి. ప్రస్తుత సంవత్సరంలో 2245- ప్రకృతి విపత్తులకు సంబంధించి సహాయం అనే ప్రధాన పద్దు ద్వారా ఖర్చు పెట్టడం జరిగింది.

రిజర్వు బ్యాంకు ఓవర్‌డ్రాఫ్టు నియమావళి ప్రకారం ఓవర్‌డ్రాఫ్టుకు వర్తించే వడ్డీ రేటు ప్రకారం అర్ధ వార్షికంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధులకు వడ్డీ చెల్లించాలి. రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధిలోకి వచ్చిన జమలు, వాటి పెట్టుబడుల మీద వచ్చిన ఆదాయాన్ని కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో, వేలం వేసిన ఖజానా బిల్లులలో మరియు వాణిజ్య బ్యాంకులలో వడ్డీ వచ్చే డిపాజిట్లలో పెట్టుబడులు పెట్టాలి.

విపత్తు భాదితులకు తక్షణ సహాయార్థం అయ్యే ఖర్చును భరించడం కొరకు రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి నుంచి ఖర్చు చేయడం జరిగింది, అంతే కానీ విపత్తు సంసిద్ధత, పునరుద్ధరణ, పునర్నిర్మాణం మరియు ఉపశమనం కోసం రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి నుంచి ఖర్చు చేయకూడదు. ఇటువంటి ఖర్చును సాధారణ బడ్జెట్ పద్దులు/రాష్ట్ర ప్రణాళిక నిధుల నుండి భరించాలి.

రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ₹ 298.40 కోట్లు, కేంద్ర ప్రభుత్వం తన వాటాగా ఇచ్చిన ₹ 895.20 కోట్లను 2021-22 సంవత్సరముకు విడుదల చేసింది. మొత్తం నిల్వ ₹ 1,545.03 కోట్లలో కేంద్ర విపత్తుల ప్రతిస్పందన నిధి ద్వారా విడుదలైన (₹ 351.43 కోట్లు) కూడా కలిసి ఉన్నాయి. ఆర్థిక పద్దులు ప్రకారం 2022 మార్చి 31 సంవత్సరాంతానికి ₹ 883.17 కోట్లు విపత్తుల సహాయానికి[23] ఖర్చు చేయగా ₹ 960.06 కోట్ల నిల్వ మిగిలి ఉన్నది.

రాష్ట్ర విపత్తుల సహాయ నిధి నుంచి ఖర్చైన వివరాలు **పట్టిక 2.33** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.33 రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి నుండి వసూలు చేసిన ఖర్చువివరాలు**

**(₹ కోట్లలో)**

| ప్రధాన పద్దు | చిన్న పద్దు | 2020-21 లో జరిగిన ఖర్చు | 2021- 22 లో జరిగిన ఖర్చు |
|---|---|---|---|
| **2245-ప్రకృతి వైపరీత్యములు సంభవించినపుడు సహాయము 01-కరువు** | 101- ఉచిత సహాయము | 1,375 | 0.52 |
| | 102-తాగు నీటి సహాయము | 101 | 0.55 |
| | 104- పశుగ్రాసము సరఫరా | 4 | 6.02 |
| | 282 – ప్రజారోగ్యము | 147 | 74.57 |
| | ఉప మొత్తము | 1,627 | 81.66 |
| **2245-ప్రకృతి వైపరీత్యములు సంభవించినపుడు సహాయము 02- వరదలు, తుఫానులు మొదలగునవి** | 101- ఉచిత సహాయము | 1,055 | 672.65 |
| | 114- వ్యవసాయ పరికరాల కొనుగోలు నిమిత్తం వ్యవసాయదారులకు సహాయం | 0 | 0 |
| | 282- ప్రజారోగ్యము | 219 | 212.94 |

[23] కరువు ప్రభావిత ప్రాంతాల్లో ఉచిత ఉపశమనం, దెబ్బతిన్న రోడ్లు మరియు వంతెనల మరమ్మతులు మరియు పునరుద్ధరణ, వ్యవసాయ ఇన్‌పుట్‌ల కొనుగోలు కోసం రైతులకు సహాయం మొదలైనవి

| ప్రధాన పద్దు | చిన్న పద్దు | 2020-21 లో జరిగిన ఖర్చు | 2021- 22 లో జరిగిన ఖర్చు |
|---|---|---|---|
| | 911- అధిక చెల్లింపుల తగ్గింపు – వసూళ్లు | 0 | -57.20 |
| | ఉపమొత్తము | 1,274 | 828.39 |
| **2245-ప్రకృతి వైపరీత్యములు సంభవించినపుడు సహాయము 80- సాధారణము** | 001- నిర్దేశ మరియు నిర్వహణలు | 2 | 2.07 |
| | 102- ప్రకృతి విపత్తర నిర్వహణకు, విపత్తుకు అవకాశం ఉన్న ప్రదేశాలలో కంటింజెన్సీ ప్రణాళికలు | 6 | 6.03 |
| | 911- అధిక చెల్లింపుల తగ్గింపు – వసూళ్లు | 0 | 0 |
| | ఉపమొత్తము | 9 | 8.10 |
| | **సంపూర్ణ మొత్తము** | **2,909** | **918.15** |
| **2245-05- రాష్ట్ర విపత్తు ప్రతి స్పందన నిధి** | 901- రాష్ట్ర విపత్తు ప్రతి స్పందన నిధి నుండి ఖర్చు చేసిన మొత్తాన్ని తగ్గింపు | 2,243 | 883.17 |

**మూలం:** 2021-22 ఆర్థిక పద్దులు

2021-22 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ₹ 1,843.23 కోట్లు ఎస్ డీ ఆర్ ఎఫ్ కొరకు (₹ 1,193.60 కోట్లు ) ఎస్ డి ఎం ఎఫ్ ( ₹ 298.20కోట్లు ) మరియు ఎస్ డీ ఆర్ ఎఫ్ (₹ 351.43 కోట్లు ) భారత ప్రభుత్వం నుండి పొందింది.

2019-20 రాష్ట్ర ప్రభుత్వం ₹ 1,100 కోట్లు వ్యవసాయ శాఖ సంచాలకుల వారి వ్యక్తిగత ఖాతాలోకి వ్యయ నిమిత్తం పెద్ద పద్దు 2245-విపత్తు ఉపశమన, పునరావాస కార్యక్రమాల కొరకు రైతులకు ఖరీఫ్ ఇన్ పుట్ సబ్సిడీ కొరకు బదిలీ చేయడం జరిగింది.

తదుపరి, రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఆ నిధులను కోవిడ్ మహమ్మారికి సంబంధించిన వ్యయం రానున్న సంవత్సరములో వినియోగించుట కొరకు అని సమాధానమివ్వడం జరిగింది. అది అప్రోప్రియేషన్ చట్టం ప్రకారం ఉల్లంఘన అవుతుంది.

ఇంకా, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి మార్గదర్శకాల[24] ప్రకారం కేటాయించిన ఆ నిధిని "తక్షణ సహాయం" కొరకు వ్యయం చేసేందుకు వెసులుబాటు ఉంటుంది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అత్యవసర సహాయానికి ఖర్చు చేయకుండా ఆ నిధులను ఎస్ డిఆర్ఎఫ్ నుండి వ్యక్తిగత ఖాతాకు బదిలీ చేసింది. ఆ సొమ్ము ఇప్పటికీ వ్యక్తిగత ఖాతాలలో నిరూపయోగంగా ఉన్నది (2022 సెప్టెంబర్).

రాష్ట్ర ప్రభుత్వం కరువులో నష్టపోయిన రైతులకు తక్షణ సహాయానికై కేటాయించిన రాష్ట్ర విపత్తు నివారణ నిధులను వ్యక్తిగత ఖాతాకు బదిలీ చేసి ఆ నిధులను రెండు సంవత్సరాలుగా ఖర్చు చేయకపోవడం సహేతుకమైన చర్య కాదు. ఎస్ డీఆర్ఎఫ్ మార్గదర్శకాలు విధి విధానాలు ఉల్లంఘనపై దర్యాప్తు చేసి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవలసియుంది.

*గౌరవనీయ సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఈ నిధులను ఎస్డిఆర్ఎఫ్ కి బదిలీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తన సమాధానంలో (2023 జనవరి) పేర్కొంది.*

## 2.7 ఋణ నిర్వహణ

అవసరమైన నిధులను సమీకరించడం, నష్టభయానికి, మూల్యానికి సంబంధించిన లక్ష్యాలను సాధించడం, చట్టం ద్వారా లేదా ఇతర ఏ వార్షిక బడ్జెటు పత్రాల ద్వారానైనా అప్పుల నిర్వహణ కొరకు నిర్దేశించుకున్న ఏ ఇతర సార్వభౌమాధికార లక్ష్యాలను చేరుకోవడం కొరకు ప్రభుత్వ ఋణాల నిర్వహణ నిమిత్తం ఒక వ్యూహాన్ని నిర్ణయించుకుని, దాన్ని అమలు చేసే ప్రక్రియే అప్పుల నిర్వహణ లేదా ఋణ నిర్వహణ.

2020-21 సంవత్సరాంతానికి రాష్ట్ర ప్రభుత్వ మొత్తం అప్పులు ₹ 3,72,503 కోట్లు[25]గా ఉంది. 2017-22 కాలంలో

[24] ఓ ఎం నం. 33-5/2015-ఎన్ డీ ఎం -I, విపత్తు నిర్వహణ తేదీ 2015 జూలై 30

[25] 2020-21లో ₹ 2,311 కోట్లు మరియు రాష్ట్ర వనరులపై ఎలాంటి తిరిగి చెల్లించాల్సిన బాధ్యత లేకుండా పరిహారం ఫండ్‌లో సేకరించిన సెస్ నుండి సేవ

చెల్లించవలసిన ఋణాలు మరియు జీఎస్‌డీపీ లో ఋణాల నిష్పత్తుల సరళి ***పటం 2.12*** లో చూపడమైనది.




***మూలం:*** *ఆయా సంవత్సరపు ఆర్థిక పద్దులు;* ***గమనిక:*** *రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లింపబడుతుండడం వలన, జీఎస్‌టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణం గా స్వీకరించిన ₹ 5,583 కోట్ల మొత్తం బకాయిల నుండి మినహాయించబడింది.*

### 2.7.1 ఋణ నిర్వహణ

రాష్ట్ర ప్రభుత్వం మొత్తం అప్పుల్లో, రాష్ట్ర అంతర్గత ఋణం (మార్కెట్ ఋణాలు, ఆర్‌బీఐ నుంచి చేబదుళ్లు అంటే వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సులు, జాతీయ చిన్న మొత్తాల పొదుపు నిధికి జారీ చేసిన ప్రత్యేక సెక్యూరిటీలు, ఆర్థిక సంస్థల నుంచి ఋణాలు మొదలైనవి), కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకున్న ఋణాలు, అడ్వాన్సులు మరియు ప్రజాపద్దుకు సంబంధించిన చెల్లింపు బాధ్యతలు ఉంటాయి.

2017-22 మధ్య ఐదేళ్ళ కాలానికి సంబంధించి తీసుకున్న అప్పులు, చెల్లించిన అప్పులు, అప్పులు – జీ ఎస్ డీ పీ నిష్పత్తి, రాష్ట్రానికి వాస్తవంగా అందుబాటులో ఉన్న అప్పు పరిమాణం వంటి వివరాలు **పట్టిక 2.34** మరియు ***చార్ట్ 2.13*** లో ఉన్నాయి.

**పట్టిక 2.34 : అంశాల వారీ ఋణ సరళి**

| | | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|---|
| **ఋణ బకాయిలు (₹ కోట్లలో) (ఎ)+(బి)** | | 2,23,706 | 2,57,510 | 3,01,802 | 3,48,246* | 3,72,503* |
| **ప్రజా ఋణం (₹ కోట్లలో) (ఎ)** | అంతర్గత ఋణం | 1,59,813 | 1,83,274 | 2,15,617 | 2,56,088 | 2,91,951 |
| | కేంద్రం నుంచి తీసుకున్న ఋణాలు | 8,978 | 10,223 | 10,942 | 11,860 | 12,089 |
| **ప్రజా పద్దులో చెల్లించవలసిన బకాయిలు (₹కోట్లలో) (బి)** | | 54,915 | 64,013 | 75,243 | 80,298 | 68,463 |
| **బడ్జేటేతర ఋణాలు (ఓబిబి)** | | అందుబాటులో లేవు | అందుబాటులో లేవు | 77,586 | 1,12,115 | 1,18,393 |
| **ఋణ బకాయిల వృద్ధి సరళి (శాతంలో)** | | 11.12 | 15.11 | 17.20 | 15.39 | 6.97 |
| **రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ)** | | 7,86,135 | 8,73,721 | 9,66,099 | 10,14,374 | 12,01,736 |
| **ఋణము/జీఎస్‌డీపీ (శాతంలో)** | | 28.46 | 29.47 | 31.24 | 34.33 | 31.00 |
| **ఓబిబితో సహా ఋణము/జీఎస్ డీపీ (శాతంలో)** | | అందుబాటులో లేవు | అందుబాటులో లేవు | 39.27 | 45.38 | 40.85 |
| **మొత్తం తీసుకున్న ఋణాలు (₹ కోట్లలో) (ఎ)** | | 1,33,687 | 1,36,084 | 1,57,859 | 2,13,050 | 1,65,877 |

చేయబడి, జీఎస్ టీ పరిహారానికి బదులుగా బ్యాక్-టు-బ్యాక్ లోన్‌గా స్వీకరించబడిన, 2021-22 లోని ₹ 3,272.19 కోట్లు బకాయి ఋణం మినహాయించబడింది

| | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| **మొత్తం ఋణ చెల్లింపులు (₹ కోట్లలో) (బి)** | 1,08,853 | 97,940 | 1,13,197 | 1,64,296 | 1,38,347 |
| **ఋణాల నికర లభ్యత (₹ కోట్లలో) (ఎ-బి)** | 24,834 | 38,144 | 44,662 | 48,754 | 27,530 |
| **ఋణ చెల్లింపులు/తీసుకున్న ఋణాలు (శాతంలో)** | 81.42 | 71.97 | 71.71 | 77.12 | 83.40 |

***మూలం**:: సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు **గమనిక:** 2020-21 లో ₹ 2,311 కోట్లు మరియు 2021-22 లో ₹ 3,272.19 కోట్ల ఋణం మినహాయించి, జీఎస్టీ పరిహారానికి బదులుగా బ్యాక్-టు-బ్యాక్ లోన్ గా స్వీకరించబడింది, ఎందుకంటే తిరిగి చెల్లించాల్సిన బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి ఇది సేవ చేయబడుతోంది. రాష్ట్ర వనరులపై ఎస్ ఏ : అందుబాటులో లేదు.*

2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో సంవత్సరాంతానికి చెల్లించవలసిన బకాయిలు 66.51 శాతం (₹1,48,797 కోట్లు) పెరిగింది.

అంశాల వారి ఋణ విభాగాలు ***పటం 2.13*** లో చూపించడమైనది.

**పటం 2.13: 2021-22 ఆర్థిక సంవత్సరంలో ఋణ బకాయిల విభజన (₹ కోట్లలో)**




***మూలం**: 2021-22 ఆర్థిక పద్దులు; **గమనిక:** రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు భాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి సేవలందించవలసి ఉన్నందున, జీఎస్ టీ పరిహారానికి బదులుగా బ్యాక్-టు-బ్యాక్ లోన్ కోసం స్వీకరించబడిన ₹5,583.19 కోట్ల మొత్తాన్ని బకాయి ఋణం మినహాయించింది.*

### *2.7.1.1 అంతర్గత ఋణం*

అంతర్గత ఋణాలలో ప్రధానంగా రాష్ట్ర అభివృద్ధి ఋణాలను జారీ చేయడం ద్వారా పొందిన మార్కెట్ ఋణాలు, ఆర్థిక సంస్థలు ద్వారా పొందిన ఋణాలు మరియు ఎన్ఎస్ఎస్ఎఫ్ కు జారీ చేసిన ప్రత్యేక సెక్యూరిటీలు ఉన్నాయి. రాష్ట్రం చెల్లించవలసిన మొత్తం ఋణాలలో అంతర్గత ఋణాలు 78 శాతం ఉన్నాయి.

2017-22 మధ్య కాలంలో తీసుకున్న మరియు తిరిగి చెల్లించిన అంతర్గత ఋణాల వివరాలు ***పటం 2.14*** లో చూపడమైనది.

పటం 2.14: తీసుకున్న, తిరిగి చెల్లించిన అంతర్గత ఋణం




***మూలం:*** *ఆయా సంవత్సరపు ఆర్థిక పద్దులు*

2022 మార్చి 31 నాటికి, బకాయిలుగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఋణాలలో (₹ 2,91,951 కోట్లు) ప్రధాన భాగం (90.91 శాతం) 5.00 నుండి 13.99 శాతం వడ్డీ రేట్లతో తీసుకున్న విపణి ఋణాలు (₹ 2,65,421కోట్లు) ఉన్నాయి. అంతర్గత ఋణాల మీద రాష్ట్ర ప్రభుత్వం ₹ 20,617.35 కోట్ల వడ్డీ చెల్లించింది. 2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో అంతర్గత ఋణాలు 77.54 శాతం మేర పెరిగాయి.

### *2.7.1.2 భారత ప్రభుత్వం నుండి పొందిన ఋణాలు*

2022 మార్చి 31 నాటికి భారత ప్రభుత్వం నుండి పొందిన ఋణాలు (₹ 17,672 కోట్లు) మొత్తం బకాయిలలో 4.67 శాతం ఉన్నాయి. 2021-22 సంవత్సరంలో భారత ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వం ₹ 4,895.71 కోట్లు ఋణాలు పొంది ₹ 310.86 కోట్లు వడ్డీ రూపేణ చెల్లించింది. వీటిపై వడ్డీ రేట్లు 7.00 నుండి 13.99 శాతం మధ్య ఉన్నాయి.

మొత్తం తీసుకున్న ఋణాలలో, భారత ప్రభుత్వం ఆర్థిక మంత్రిత్వ శాఖ[26] సమన్వయంతో ప్రత్యేక గవాక్ష పద్ధతి క్రింద జీఎస్టీ అమలుతో ఉత్పన్నమయ్యే లోటును పూడ్చుటకు ₹5,583.19 కోట్లు (₹ 2,311 కోట్లు 2020-21 సంవత్సరానికి, ₹ 3,272 కోట్లు 2021-22 సంవత్సరానికి) అందించింది. భారత ప్రభుత్వం ఋణ రాబడుల క్రింద రాష్ట్రానికి జీఎస్టీ పరిహారం కొరకు బ్యాక్-టు-బ్యాక్ ఋణాల రూపంలో అందించిన ₹ 5,583.19 కోట్లు ఆర్థిక సంఘం నిర్దేశించిన ఎటువంటి నిబంధనలు క్రింద రాష్ట్ర ఋణముగా పరిగణించకూడదని నిర్ణయించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం "మూలధన వ్యయం కొరకు రాష్ట్రాలకు ప్రత్యేక సహాయం క్రింద అందించే ఋణాల" రూపంలో ₹ 501.79 కోట్లు సేకరించింది.

## 2.7.2 తలసరి ఋణ బాధ్యత

2017-22 వ్యవధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తలసరి ఋణ బాధ్యతలు క్రింద చూపిన విధముగా ఉన్నాయి.

పట్టిక 2.35: తలసరి ఋణ బాధ్యత

| క్రమ సంఖ్య | వివరాలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|---|
| 1 | మొత్తం బకాయిలు/అప్పులు (₹ కోట్లలో) | 2,23,706 | 2,57,510 | 3,01,802 | 3,48,246 | 3,72,503 |
| 2 | బడ్జెటేతర ఋణాలు(ఓబిబి) (₹ కోట్లలో) | అందుబాటులో లేవు | అందుబాటు లో లేవు | 77,586 | 1,12,115 | 1,18,393 |
| 3 | జనాభా (₹ కోట్లలో) | 5.10 | 5.13 | 5.16 | 5.19 | 5.29 |

[26] భారత ప్రభుత్వ లేఖ సం. 40(1). పి ఎఫ్-ఎస్/2021-22 తేదీ 2021 డిసెంబర్ 10

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 4 | తలసరి ఋణ బాధ్యత (₹ కోట్లలో) | 43,829 | 50,157 | 58,441 | 67,485 | 70,416 |
| 5=(1+2)/3 | ఓబిబి కూడా పరిగణించిన తర్వాత తలసరి ఋణ బాధ్యత (₹ కోట్లలో) | అందుబాటులో లేవు | అందుబాటు లో లేవు | 73,525 | 88,702 | 92,797 |

*మూలం: సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు. ఆర్థిక సలహాదారు నుండి డేటా మరియు బడ్జెటేతర ఋణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అందించిన సమాచారం; గమనిక: 2020-21 లో బాకీ ఉన్న ఋణం2,311 కోట్లు మరియు 2021-22 లో 3,272.19 కోట్ల మొత్తాన్ని బ్యాక్ -టు-బ్యాక్ లోన్ కు మినహాయించింది. రాష్ట్ర వనరులపై ఎలాంటి తిరిగి చెల్లించాల్సిన బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి జీఎస్ టీ పరిహారానికి బదులు*

పై పట్టిక లో చూపిన విధముగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తలసరి ఋణ బాధ్యత గత అయిదేళ్లలో 61 శాతం మేర పెరిగాయి. బడ్జెటేతర ఋణాలను కూడా పరిగణనలోకి తీసుకుంటే 2021-22 లో ఆంధ్రప్రదేశ్ ప్రజల తలసరి ఋణ బాధ్యత ఎక్కువగా ఉంది.

### 2.7.3 ఋణాల చెల్లింపుల సమయసూచిక

ఋణాల చెల్లింపులు లేక భవిష్యత్తు సంవత్సరాలలో ఋణాలను తీర్చడానికి రాష్ట్ర ప్రభుత్వ నిబద్ధతను ఋణాల చెల్లింపుల సమయసూచిక తెలియజేస్తుంది. రానున్న సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం తీర్చాల్సి ఉన్న ఋణాల సమయసూచిక ***పటం 2.15*** మరియు **పట్టిక** 2.36 లో చూపడమైనది.

**పట్టిక 2.36: రాష్ట్ర ఋణాల చెల్లింపుల సమయసూచిక**

| చెల్లింపుల సమయం (సంవత్సరాలు) | చెల్లించవలసిన మొత్తం (₹ కోట్లలో) | ప్రజా ఋణం శాతంలో |
|---|---|---|
| 0 – 1 | 14,500.54 | 4.77 |
| 2 – 3 | 39,825.03 | 13.10 |
| 4 – 5 | 42,493.39 | 13.97 |
| 6 – 7 | 32,998.04 | 10.85 |
| 8 సంవత్సరాలు మరియు ఆపైన | 1,63,258.55 | 53.69 |
| ఇతరులు[27] | 11,017.63 | 3.62 |
| **మొత్తం** | **3,04,093.18** | |

**పటం 2.15: ఋణాల చెల్లింపు సమయసూచిక**




*మూలం: 2021-22 సంవత్సరపు ఆర్థిక పద్దులు*

2022 మార్చి 31 నాటికి రాష్ట్ర ఋణాల చెల్లింపుల సమయసూచికను పరిశీలిస్తే రాబోయే ఏడు సంవత్సరాలలో రాష్ట్రం 42.69 శాతానికి పైగా (₹ 1,29,817 కోట్లు) ఋణాలను తీర్చాల్సి ఉంటుందన్న విషయం తెలుస్తుంది. ఈ ఋణ భారాన్ని

27 ఈ మొత్తానికి చెల్లింపు షెడ్యూల్ అకౌంటెంట్ జనరల్ (ఎ&ఈ) చేత నిర్వహించబడటం లేదు మరియు క్రెడిట్స్ లేకుండా ప్రధాన పద్దు 6003 క్రింద చెల్లింపులు లెక్కించబడటం వలన సయోధ్య సమస్యలు తలెత్తాయి. రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లింపబడుతుండడం వలన, జీఎస్ టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన ₹ 2,311 కోట్లు కూడా ఉన్నాయి

అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు రెవెన్యూ వనరులను సమకూర్చుకొనేలా చూడడంతో పాటు, ఒక వివేచనాత్మక ఋణ వ్యూహాన్ని రూపొందించుకోవాల్సి ఉంటుంది. ఈ ఋణ బాధ్యతను నిర్వర్తించడానికి ఒక నిర్దిష్ట ప్రణాళిక లేకపోతే అభివృద్ధి కార్యకలాపాల కోసం మిగిలే వనరులు మరింత తగ్గిపోయే అవకాశముంది. రాష్ట్రం యొక్క ఋణ భరణ సామర్థ్యం అంశాలను తరువాయి పేరాలలో చర్చించడం జరిగింది.

## 2.7.4 ఋణ భరణ సామర్థ్యం విశ్లేషణ

ప్రస్తుతమూ, భవిష్యత్తులోనూ తనకు ఉన్న అప్పులను చెల్లించే విషయమై రాష్ట్రానికి ఉన్న సామర్థ్యాన్ని అప్పులను చెల్లించే సామర్థ్యంగా నిర్వచించవచ్చు. అందుచేత, ప్రస్తుతం ఉన్న లేదా కట్టుబడి ఉన్న బాధ్యతలను తీర్చడం కోసం తగిన స్థాయిలో ద్రవ్యరూప ఆస్తులు ఉన్నదీ లేనిదీ కూడా అప్పులను భరించే సామర్థ్యం సూచిస్తుంది. అదేవిధంగా, అదనంగా తీసుకునే ఋణాల మూల్యానికి, అటువంటి ఋణాల నుంచి అందే ప్రతిఫలానికి మధ్య సమతుల్యతను నిర్వహించే సామర్థ్యాన్ని కూడా ఇది సూచిస్తుంది.

జీఎస్‌డీపీ లో ఋణాల నిష్పత్తి, ద్రవ్య లోటు, వడ్డీ భారం (రెవెన్యూ రాబడులలో వడ్డీ చెల్లింపుల నిష్పత్తి తో కొలుస్తారు) మరియు రాష్ట్ర ప్రభుత్వ ఋణాల చెల్లింపుల సమయసూచిక వంటి అంశాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఋణ భరణ సామర్థ్యాన్ని ఈ విభాగంలో విశ్లేషించడం జరిగింది.

2017-18 నుండి 2021-22 మధ్య అయిదేళ్ళ కాలంలో ఋణ భరణ సామర్థ్యానికి సంబంధించిన అంశాలను **పట్టిక 2.37** లో చూపించడం జరిగింది.

**పట్టిక 2.37 : ఋణ భరణ సామర్థ్యం సూచికల సరళి**

| అప్పులను భరించే సామర్థ్యపు సూచికలు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| చెల్లించాల్సి ఉన్న ప్రజాఋణం★ (₹కోట్లలో) | 2,23,706 | 2,57,510 | 3,01,802 | 3,48,246 | 3,72,503 |
| చెల్లించాల్సి ఉన్న ప్రజాఋణం పెరుగుదల రేటు (*శాతంలో*) | 11.12 | 15.11 | 17.20 | 15.39 | 6.97 |
| జీ ఎస్ డీ పీ (₹కోట్లలో) | 7,86,135 | 8,73,721 | 9,66,099 | 10,14,374 | 12,01,736 |
| జీ ఎస్ డీ పీ పెరుగుదల రేటు (*శాతంలో*) | 14.86 | 11.14 | 10.57 | 5.00 | 18.47 |
| ప్రజాఋణం/ జీ ఎస్ డీ పీ (*శాతంలో*) | 28.46 | 29.47 | 31.24 | 34.33 | 31.00 |
| చెల్లించాల్సి ఉన్న ప్రజాఋణం మీద సగటు వడ్డీ రేటు (*శాతంలో*) | 6.52 | 6.37 | 6.31 | 6.16 | 6.15 |
| రెవెన్యూ రాబడితో పోలిస్తే చెల్లింపుల *శాతం* | 13.18 | 13.38 | 15.90 | 17.09 | 14.72 |
| తీసుకున్న ప్రజాఋణంతో పోలిస్తే చెల్లించిన ప్రజాఋణం *శాతం* | 81.42 | 71.97 | 71.71 | 77.12 | 83.40 |
| రాష్ట్రానికి నికరంగా అందుబాటులో ఉన్న ప్రజాఋణం# (₹ కోట్లలో) | 10,987 | 22,802 | 27,009 | 28,736 | 5,364 |
| తీసుకున్న ప్రజాఋణంతో పోలిస్తే నికరంగా అందుబాటులో ఉన్న ప్రజాఋణం *శాతం* | 8.22 | 16.76 | 17.11 | 13.49 | 1.97 |

***మూలం**: ఆయా సంవత్సరపు ఆర్థిక పద్దులు*

*★ 6003 – అంతర్గత ఋణం, 6004–కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకున్న ఋణాలు, అడ్వాన్సులలో ఇంకా తీర్చాల్సి ఉన్న నిల్వల మొత్తాన్ని చెల్లించాల్సి ఉన్న ప్రజాఋణంగా పరిగణించడం జరిగింది; #తీసుకున్న ప్రజాఋణంలో ప్రజాఋణం తిరిగి చెల్లింపులు, ప్రజాఋణం మీద వడ్డీ చెల్లింపులు పోగా ఇంకా అధికంగా మిగిలి ఉన్న మొత్తాన్ని నికరంగా అందుబాటులో ఉన్న ప్రజాఋణంగా లెక్కిస్తారు;*

***గమనిక:** రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లింపబడుతుండడం వలన, జిఎస్‌టి పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణం గా స్వీకరించిన ₹2,311 కోట్ల మొత్తం బకాయిల నుండి మినహాయించబడింది*

### *2.7.4.1 ఋణం, వడ్డీ తిరిగి చెల్లింపు*

2021-22 సంవత్సరం నుండి రానున్న 10 సంవత్సరాలలో ప్రజా ఋణ విమోచన నిమిత్తం (అసలు, వడ్డీ) చేయవలసిన నగదు చెల్లింపులు యొక్క అంచనా క్రింద చూపడం జరిగింది. 31 మార్చి 2022 నాటికి పెద్ద పద్దు 6003, పెద్ద పద్దు 6004 ల క్రింద చూపిన సొమ్ము ప్రజా ఋణం నిమిత్తంగా చెల్లించవలసిన ఋణాలను తెలియజేస్తాయి. ఈ రుణాల

సేకరణ సమయంలో వడ్డీ రేటు/ఋణ మంజూరు సంస్థలు మిగిలిన రుణాలపై నిశయించిన వడ్డీ రేటుల ఆధారంగా సదరు రుణాల పై వడ్డీనీ లెక్కించడమైనది.

**పట్టిక 2.38 ఋణం, వడ్డీలు తిరిగి చెల్లింపు**

(₹ కోట్లలో)

| సంవత్సరము | ఋణం తిరిగి చెల్లింపులు | చెల్లించవలసిన వడ్డీ | మొత్తము |
|---|---|---|---|
| పెద్ద పద్దు 6003 తిరిగి చెల్లించిన అసలుతో పాటుగా వడ్డీ మొత్తం | | | |
| 2021-22 | 12,513.60 | 20,504.12 | 33,017.72 |
| 2022-23 | 13,985.53 | 21,219.33 | 35,204.86 |
| 2023-24 | 15,613.56 | 20,026.97 | 35,640.53 |
| 2024-25 | 23,854.57 | 18,393.58 | 42,248.15 |
| 2025-26 | 22,416.73 | 16,744.76 | 39,161.50 |
| 2026-27 | 20,010.09 | 15,085.82 | 35,095.90 |
| 2027-28 | 15,336.32 | 13,728.62 | 29,064.93 |
| 2028-29 | 17,642.44 | 12,467.94 | 30,110.39 |
| 2029-30 | 14,806.81 | 11,299.20 | 26,106.01 |
| 2030-31 | 20,470.55 | 10,226.94 | 30,697.49 |
| **మొత్తం (పెద్ద పద్దు 6003)** | **1,76,650.20** | **1,59,697.28** | **3,36,347.48** |
| పెద్ద పద్దు 6004 తిరిగి చెల్లించిన అసలుతో పాటుగా వడ్డీ మొత్తం | | | |
| 2021-22 | 514.86 | 118.84 | 633.70 |
| 2022-23 | 514.84 | 40.27 | 555.12 |
| 2023-24 | 252.33 | 20.58 | 272.91 |
| 2024-25 | 104.56 | 9.49 | 114.05 |
| 2025-26 | 42.33 | 3.89 | 46.22 |
| 2026-27 | 24.25 | 2.23 | 26.48 |
| 2027-28 | 13.72 | 1.26 | 14.98 |
| 2028-29 | 5.56 | 0.50 | 6.06 |
| 2029-30 | 2.90 | 0.26 | 3.16 |
| 2030-31 | 0.45 | 0.04 | 0.49 |
| తిరిగి వెనుకకు లోన్లు | 9,923.99 | # | 9,923.99 |
| **మొత్తం (పెద్ద పద్దు 6004)** | **11,399.79** | **197.36** | **11,597.16** |
| **మొత్తం** | **1,88,049.99** | **1,59,864.64** | **3,47,944.64** |

**మూలం:** పీఏజీ (ఏ&ఈ) ద్వారా అందించబడిన సమాచారం: #బ్యాక్-టు-బ్యాక్ లోన్ లకు సంబంధించి వడ్డీ వివరాలతో పాటు ఋణాల చెల్లింపులు ఆర్థిక శాఖ ద్వారా నిర్వహించబడతాయి మరియు తదనంతరం, ఈ కార్యాలయంలో సర్దుబాట్లు చేయబడతాయి.

ఋణాల వడ్డీల తిరిగి చెల్లింపుల సరళి పటం 2.16 లో చూపడం జరిగింది.

**పటం 2.16: ఎమ్ హెచ్ 6003 మరియు ఎమ్ హెచ్ 6004 కింద ఋణాలు, వడ్డీల తిరిగి చెల్లింపుల సరళి**




పై పటాన్ని చూస్తే, ప్రజా ఋణము యొక్క తిరిగి చెల్లించే బాధ్యత 2024-25 సంవత్సరములో పతాక స్థాయికి చేరి ఆ సంవత్సరంలో ₹ 42,362.20 కోట్లు చెల్లించాల్సి వస్తుంది. ఈ ఋణ బాధ్యతల సరళి 2026-27 నుండి (2028-29 మినహాయించి) క్రమంగా తగ్గుదల నమోదు చేసినప్పటికీ ఆదాయాలను పెంపొందించుకోకుండా, ప్రతి సంవత్సరం ప్రస్తుత ఖర్చుల నిమిత్తం బహిరంగ మార్కెట్ ఋణాలపై, పెద్ద పద్దు 6004 లో బ్యాక్-టు-బ్యాక్ ఋణాలపై ఆధారపడటం వల్ల ఋణ బాధ్యత సరళి స్థిరంగా ఉండక మళ్లీ పెరిగే అవకాశం లేకపోలేదు.

### *2.7.4.2 ఋణ నిధుల వినియోగ సరళి*

తీసుకున్న ఋణాల వినియోగ సరళి **పట్టిక 2.39** మరియు ***పటం 2.17*** లో చూపించడమైనది.

**పట్టిక 2.39: తీసుకున్న ఋణ నిధుల వినియోగ సరళి**

(₹ కోట్లలో)

| సంవత్సరము | | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|---|
| **మొత్తము ఋణాలు** | 2 | **1,33,687** | **1,36,084** | **1,57,859** | **2,13,050** | **1,65,877** |
| **పాత ఋణాలు తిరిగి చెల్లించుట (అసలు)(శాతం)** | 3 | 1,08,853 (81.42) | 97,940 (71.97) | 1,13,197 (71.71) | 1,64,296 (77.12) | 1,38,347 (83.40) |
| **నికర క్యాపిటల్ వ్యయం (శాతం)** | 4 | 13,491 (10.09) | 19,976 (14.68) | 12,242 (7.76) | 18,975 (8.91) | 16,373 (9.87) |
| **నికర లోన్లు మరియు అడ్వాన్సులు** | 5 | 2,730 | 1,566 | 1,001 | 652 | 28 |
| **నికర ఋణ లభ్యతలో రెవెన్యూ ఖర్చులకు వినియోగించిన మొత్తం** | 6=2-3-4-5 | 8,613 | 16,602 | 31,419 | 29,127 | 11,129 |

**పటం 2.17: తీసుకున్న ఋణ నిధుల వినియోగ సరళి**




***మూలం:** సంబంధిత సంవత్సరాల ఆర్థిక పద్దులు*

2017–22 మధ్య కాలంలో, తీసుకున్న ఋణాలలో ఎక్కువ భాగం ఋణాల చెల్లింపు, రెవెన్యూ పద్దులలో లోటును భర్తీ చేయడానికి వినియోగించడం వలన రాష్ట్రం సేకరించిన ఋణాల ఉత్పాదక సామర్థ్యం తగ్గుతుంది.

బడ్జెటేతర ఋణాలను కూడా పరిగణిస్తే రాష్ట్ర ఋణ చెల్లింపుల భారం విస్ఫోటక పథంలో పయనిస్తూ భవిష్యత్ సంవత్సరాలలో ఋణ భరణ సామర్థ్యం ఉండే అవకాశం ఉండదు.




**ఎ)** 2020–21 సంవత్సరాంతానికి మొత్తం బకాయిలు జీ ఎస్ డీ పీ లో 35.60 శాతానికి మించకూడదని ఏపీ ఎఫ్ఆర్‌బీఎం చట్టం నిర్దేశించింది. జీ ఎస్ డీ పీ లో మొత్తం ఋణ బకాయిల నిష్పత్తి 2022 మార్చి 31 నాటికి 31.00 శాతంతో లక్ష్యంలోపే ఉన్నది. కానీ వాస్తవంగా ఎఫ్ఆర్.బీఎం నిర్దేశనలో మినహాయించిన ప్రభుత్వ గ్యారంటీల ద్వారా తీసుకుంటున్న ఋణాలే ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది.

**బి)** జీ ఎస్ డీ పీ లో ఋణ నిష్పత్తి 2017–18 నుండి 2021–22 సంవత్సరాల ఐదేళ్ళ కాలంలో పెరుగుదల సరళిని నమోదు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కార్పోరేషన్లు/పిఎస్ యూలు/ఎస్ పీవీ ల ద్వారా తెచ్చిన ఋణాలను ఆశ్రయించినట్లు ఆడిట్ గమనించింది. చాలా సందర్భాలలో ఇలా తెచ్చిన ఋణాలను రాష్ట్ర బడ్జెట్ ద్వారా కానీ, ఎస్క్రో చేసిన రెవెన్యూ రాబడులతో కానీ తిరిగి చెల్లిస్తున్నారు. బడ్జెటేతర ఋణాలలో వివాదాంశాలను పేరా 2.7.5, 2.7.5.1 లలో చర్చించడం జరిగింది. బడ్జెటేతర ఋణాలను (జీ ఎస్ డీ పీ లో 9.85 శాతం), ఇతర నిబద్ధ బాధ్యతలను కూడా లెక్కలోకి జీ ఎస్ డీ పీ లో ఋణ నిష్పత్తి 42.33 శాతంగా ఉంది. 2021–22 సంవత్సరంకు నిర్దేశించిన లక్ష్యాన్ని 6.73 శాతంతో అతిక్రమించింది.

**సి)** రెవెన్యూ రాబడుల్లో వడ్డీ చెల్లింపుల నిష్పత్తి 2017-18 నుండి 2021-22 మధ్య పెరుగుదల సరళిని సూచిస్తూ: పెరిగిన రెవెన్యూ రాబడుల వల్ల 2021-22 సంవత్సరంలో స్వల్పంగా తగ్గడం జరిగింది. అప్పుగా సేకరించిన మొత్తాల్లో కొంత భాగాన్ని వడ్డీ చెల్లింపులకై ఉపయోగించడం వల్ల, ఆ మేరకు అభివృద్ధికై ఉద్దేశించిన మొత్తాల్లో కోత పడింది.

డి) అప్పు తెచ్చిన మొత్తాల్లో 2017-18 నుండి 2021-22 వరకూ, దాదాపుగా 65 నుండి 83 శాతం ఋణాల చెల్లింపులకై ఉపయోగించడం అనేది మూలధన ఆస్థుల సృష్టికై కాకుండా ప్రధానంగా ఋణ బాధ్యతల విమోచనకై ఋణాలపైనే రాష్ట్రం ఆధారపడటం పెరిగినట్టు సూచిస్తోంది. సేకరించిన ఋణాలను, క్యాపిటల్/సిరాస్థుల సృష్టికై వినియోగించి రాబడి వనరులను పెంపోదించుకోడానికి కాకుండా, ఋణాల చెల్లింపులకై వినియోగించడం వల్ల ప్రభుత్వ ఖజానా పై భారం పెరిగి, ప్రభుత్వ ఋణం భరించలేనిదిగా మారి, రాష్ట్రం అప్పుల వలయంలో చిక్కుకునే అవకాశాన్ని కొట్టి పారేయలేము.

సాధారణంగా, తీసుకున్న ఋణాలు మూలధన సృష్టికి, అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించాలి. ప్రస్తుత అవసరాలకు చెల్లించవలసిన ఋణాలు మీద వడ్డీ చెల్లింపుల కోసం ఋణాలను పొందడం ఆర్థిక అస్థిరతకు దారితీస్తుంది. ఋణాలను తీసుకోవడంతో పాటు రాష్ట్ర విధానాలను/పనులను అమలుపరచుటకు ఎఫ్ ఆర్ బీఎం చట్ట పరిధి వెలుపల బహిరంగ మార్కెట్ నుండి బడ్జెటేతర ఋణాల రూపంలో నిధులను సమీకరించుటకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్లు/పీఎస్ యూలను/ప్రత్యేక ప్రయోజన వాహనాలను నెలకొల్పుతోంది. ఇది రాష్ట్ర ప్రభుత్వంపై వడ్డీ భారాన్ని మరింత పెంచుతోంది.

*సహేతుకం కానీ, అశాస్త్రీయమైన రాష్ట్ర విభజన కారణంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్మాణాత్మక లోటును ఎదుర్కొందని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఆంధ్రప్రదేశ్ భౌగోళిక ప్రాతిపదికన తెలంగాణకు ఆస్తులను కోల్పోయింది, కానీ జనాభా ప్రాతిపదికన చెల్లింపు బాధ్యతలను పొందింది. బకాయిలను తీర్చడానికి ఆంధ్రప్రదేశ్‌కు వనరులు కూడా లేవని సమాధానం ఇచ్చారు. ప్రత్యేక కేటగిరీ హోదా, 2014-15 రెవెన్యూ లోటు గ్రాంట్ వంటి విభజన సమయంలో ఇచ్చిన హామీల అమలుకోసమై రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వంతో నిరంతరాయంగా ప్రయత్నిస్తోంది. కోవిడ్-19 మహమ్మారి విజృంభించడం రాష్ట్రం మీద ఆర్థిక ఒత్తిడిని మరింత పెంచింది. ఇంకా, పై దృష్టాంతంలో రాష్ట్ర ప్రభుత్వం రుణంగా తీసుకున్న నిధులలో కొంత భాగాన్ని లోటు ఫైనాన్సింగ్ కోసం, ఇతర పేరుకుపోయిన బాధ్యతలను తీర్చడం కోసం ఉపయోగించబడుతుందని స్పష్టంగా తెలుస్తుంది.*

## 2.7.5 బడ్జెటేతర ఋణాలు

ఎఫ్ ఆర్ బీ ఎం చట్టం, రెవెన్యూ, ఆర్థిక లోటులను తగ్గించే విధంగా ఋణాల నిర్వహణ విధానాన్ని తెలియజేస్తుంది. తెచ్చిన ఋణాలు స్వయం పరిసమాప్తి అంటే ఋణాల వినియోగంపై వచ్చే రాబడులు ఆయా ఋణాల తిరిగి చెల్లింపునకై ఉపయోగపడేలా వాటిని వినియోగించాలని వివేచనతో కూడిన ఋణ నియమాలు సూచిస్తున్నాయి. అందుచేత అప్పులపై వ్యయాన్ని, ఆదాయ పెంపుదలను దృష్టిలో ఉంచుకుని తెచ్చిన ఋణాల పై వినియోగంకై విధివిధానాలు నిర్ణయించుకోవలసిన ముఖ్య అవసరం ఉంది.

బడ్జెటేతర ఋణాలు లేదా బడ్జెట్ కు ఆవల ఆర్థిక సమీకరణ అంటే సాధారణంగా ఒక నిర్దిష్టమైన సంవత్సరంలో కానీ, సంవత్సరాలలోకానీ, గ్రాంట్/అప్రోప్రియేషన్ ను కోరే బడ్జెట్ లో చూపించకుండానే ఖర్చు చేయడం కోసం ప్రభుత్వం ఉపయోగించే ఆర్థిక వనరులు. అందుచేత ఇవి శాసనసభ నియంత్రణలో ఉండవు. ప్రభుత్వానికి చెందిన లేదా ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు లేదా వాణిజ్యపరంగా పనిచేసే ప్రభుత్వ శాఖల ద్వారాగానీ మార్కెట్ నుండి ఋణాల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక వనరులను సేకరించడం జరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకులు, హడ్కో లాంటి ఇతర వాణిజ్య సంస్థల నుండి ఋణాలు సేకరిస్తే వాటి చెల్లింపులకు (చాలా సందర్భాలలో) రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించడానికి వీలు లేని, బేషరతు హామీనిస్తుంది. అందుచేత ఈ ఋణ బాధ్యతలు ప్రభుత్వ ఋణ బాధ్యతలై ఉంటాయి. ఈ బడ్జెటేతర ఋణాల తిరిగి చెల్లింపు (అ) తరచుగా బడ్జెట్ నుంచి చేసే వడ్డీ చెల్లింపులు, (ఆ) రాష్ట్ర ప్రభుత్వం ఆయా ప్రభుత్వ సంస్థలకిచ్చే సహాయం/గ్రాంట్లు/అప్పులు ద్వారా జరుగుతుంది. ఈ మధ్య కాలంలో, రెండు ప్రభుత్వ రంగ సంస్థలు బ్యాంకుల నుండి ఋణాలు సేకరించి, రాష్ట్ర ప్రభుత్వ రాబడుల ఎస్క్రో చేయడం ద్వారా తిరిగి చెల్లింపులు చేసిన విధానాన్ని పేరా 2.7.5.1 లో

చర్చించడం జరిగింది.

ఈ బడ్జెటేతర ఋణాల తిరిగి చెల్లింపులకై 2021–22 సంవత్సరంలో ₹ 11,331.83 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2022 మార్చి 31 సంవత్సరాంతానికి చెల్లించాల్సిన బడ్జెటేతర ఋణ బకాయిలు ₹ 1,18,393.31 కోట్లు ఉన్నాయి. వాటి వివరాలను పట్టిక 2.40 లో ఇవ్వడం జరిగింది.

### పట్టిక 2.40: మార్చి 2022 నాటికి బడ్జెటేతర ఋణాలు

(₹కోట్లలో)

| క్రమ సంఖ్య | సంస్థలు | మార్చి 2022 నాటికి సంస్థలు పొందిన ఋణం | మార్చి 2022 నాటికి ప్రభుత్వం ద్వారా పొంది హామీలపై ఋణం | తిరిగి చెల్లింపులు మరియు అప్పుల కొరకు 2021–22 సంవత్సరంలో ప్రభుత్వం అందించిన ఋణం | మార్చి 2022 వరకు బదిలీలు పొందిన ఋణం |
|---|---|---|---|---|---|
| రాష్ట్ర ప్రభుత్వ హామీలో పొందిన ఋణం మరియు బడ్జెట్‌లో గ్రాంట్–ఇన్–ఎయిడ్ / ఋణాలు ద్వారా తిరిగి చెల్లింపులు చేసిన రాష్ట్ర ప్రభుత్వ వివరాలు. | | | | | |
| 1 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ | 36.07 | 308.30 | 0.00 | 36.07 |
| 2 | రైతు సాధికార సంస్థ | 895.84 | 2,000.00 | 119.00 | 895.84 |
| 3 | మార్క్ ఫెడ్ | 1,778.34 | 5,500.00 | 0.00 | 1,778.34 |
| 4 | ఏపీ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ | 652.64 | 1,000.00 | 0.00 | 652.64 |
| 5 | ఏపీ పౌర సరాఫరాల సంస్థ | 31,026.08 | 37,000.00 | 140.00 | 31,026.08 |
| 6 | ఏపీ ట్రాన్స్ కో | 5.20 | 350.00 | 43.31 | 0.00 |
| 7 | ఏపీ డిస్కమ్స్ | 7,489.5 | 11,120.00 | 408.23 | 7,489.85 |
| 8 | ఏపీ జెన్‌కో | 1,788.02 | 5,437.43 | 0.00 | 1,788.02 |
| 9 | ఏపీ విద్యుత్తు అభివృద్ధి సంస్థ | 610.00 | 1,000.00 | 0.00 | 610.00 |
| 10 | ఏపీ విద్యుత్తు ఆర్థిక సంస్థ | 18,115.07 | 15,741.33 | 219.03 | 18,115.07 |
| 11 | ఏపీ బెవరేజస్ సంస్థ | 0.00 | 1,400.00 | 1,000.00 | 0.00 |
| 12 | ఏపీ రాష్ట్ర గృహ వసతి సంస్థ | 3,881.55 | 4,133.21 | 0.00 | 3,881.55 |
| 13 | భోగాపురం విమానాశ్రయం | 769.86 | 854.00 | 171.85 | 769.86 |
| 14 | ఓర్వకల్లు దగదర్తి విమానాశ్రయం | 166.66 | 200.00 | 0.00 | 166.66 |
| 15 | ఏపీ ఫైబర్ నెట్ | 206.92 | 300.00 | 65.00 | 206.92 |
| 16 | ఏపీ రాష్ట్ర ఆర్థిక సంస్థ | 197.20 | 1,199.00 | 0.00 | 197.20 |
| 17 | చక్కెర డైరెక్టర్ మరియు చెరకు కమీషనర్ | 30.37 | 555.45 | 0.00 | 30.37 |
| 18 | ఏపీ పరిశ్రమల మౌలిక సదుపాయాల సంస్థ | 1,961.84 | 2,000.00 | 79.80 | 1,961.84 |
| 19 | నెల్లూరు పురపాలక సంస్థ | 493.72 | 995.00 | 151.37 | 493.72 |
| 20 | తిరుపతి పురపాలక సంస్థ | 22.35 | 100.00 | 0.00 | 22.35 |
| 21 | ఏపీ పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ | 5,278.36 | 13,267.51 | 664.16 | 5,278.36 |
| 22 | విజయవాడ నగరపాలక సంస్థ | 85.67 | 100.00 | 0.00 | 85.67 |
| 23 | ఏపీ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ | 363.81 | 632.97 | 0.00 | 363.81 |
| 24 | ఏపీ రాజధాని ప్రాంత అభివృద్ది సంస్థ | 3,783.00 | 7,060.00 | 531.08 | 3,738.00 |
| 25 | ఏపీ త్రాగు నీటి సంస్థ | 640.00 | 5,330.00 | 0.00 | 640.00 |
| 26 | ఏపీ షెడ్యూల్డ్ కులాల ఆర్థిక సంస్థ | 336.47 | 533.85 | 0.00 | 336.47 |
| 27 | ఏపీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ | 1,991.17 | 2,500.00 | 2,947.90 | 1,991.17 |
| 28 | ఏపీ నీటి వనరుల అభివృద్ధి సంస్థ | 8,579.13 | 19,677.00 | 1,029.12 | 8,579.13 |
| 29 | ఏపీ రహదారుల అభివృద్ధి సంస్థ | 4,055.62 | 4,158.53 | 120.04 | 4,055.62 |
| రాష్ట్ర సంచిత నిధి భవిష్యత్తు రాబడులను పెంచి చూపడం ద్వారా పొందిన ఋణాలు | | | | | |
| 29 ఎ | ఏపీ రహదారుల అభివృద్ధి సంస్థ | 699.20 | 2,000.00 | 421.68 | 699.20 |

| క్రమ సంఖ్య | సంస్థలు | మార్చి 2022 నాటికి సంస్థలు పొందిన ఋణం | మార్చి 2022 నాటికి ప్రభుత్వం ద్వారా పొందిన హామీలపై ఋణం | తిరిగి చెల్లింపులు మరియు అప్పుల కొరకు 2021–22 సంవత్సరంలో ప్రభుత్వం అందించిన ఋణం | మార్చి 2022 వరకు బదిలీలు పొందిన ఋణం |
|---|---|---|---|---|---|
| **రాష్ట్ర ప్రభుత్వ హామీలో పొందిన ఋణం మరియు బడ్జెట్‌లో గ్రాంట్–ఇన్–ఎయిడ్ / ఋణాలు ద్వారా తిరిగి చెల్లింపులు చేసిన రాష్ట్ర ప్రభుత్వ వివరాలు.** | | | | | |
| 30 | ఏపీ రాష్ట్ర అభివృద్ధి సంస్థ | 22,504.00 | 25,000.00 | 3,220.25 | 22,504.00 |
| **మొత్తం :** | | **1,18,393.81** | **1,71,453.60** | **11,331.83** | **1,18,393.81** |

***మూలం :*** *2021–22 సంవత్సరంలో రాష్ట్రాల సీపీఎస్‌యూ లు వోచర్ (చెల్లింపు రశీదులు)సమాచారం మేరకు ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అందించిన సమాచరం మేరకు (2021–22) సంవత్సరం. జీఓఏపీ (జనవరి 2023) ద్వారా అందించబడిన సమాచారం.*

రాష్ట్ర ప్రభుత్వం బడ్జెటేతర ఋణాలను బడ్జెట్ పత్రాలలో వెల్లడించలేదు. బడ్జెటేతర ఋణాలను పరిగణనలోకి తీసుకొంటె 2022 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన మొత్తం ఋణాలు ₹ 4,90,897 కోట్లు (₹ 3,72,503[28] కోట్లు మరియు ₹ 1,18,394 కోట్లు). ఇవి జీఎస్‌డీపీ లో 40.85 శాతంగా ఉన్నాయి.

ఈ బడ్జెటేతర ఋణాలను 2019–20 మరియు 2020–21 సంవత్సరాలు ఆర్థిక నివేదికల్లో (ఎస్ఎఫ్ఆర్) వరుసగా ₹ 26,097 కోట్లు, ₹86,260 కోట్లుగా తెలపడం జరిగింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం 30 కార్పొరేషన్ల ఋణ వివరాలను 2019–20, 2020–21 సంవత్సరాలకు వరుసగా ₹77,585.73 కోట్లు, ₹1,12,114.90 కోట్లుగా సమర్పించింది (వివరాలు అనుబంధం 2.2 లో). ఈ 30 కార్పొరేషన్లలో గత సంవత్సరంతో పోలిస్తే (రాష్ట్ర ప్రభుత్వ వివరాల ప్రకారం ₹ 1,12,114.90 కోట్లు). రాష్ట్ర బడ్జెటేతర ఋణాల నికర పెరుగుదల ₹6,278.91 కోట్లుగా ఉన్నది.

రాష్ట్ర ప్రభుత్వ బడ్జెటేతర ఋణాల వలన రాష్ట్ర నికర ఋణాల గరిష్ట పరిమితి (ఎన్‌బీసీ) ని అధిగమించే ప్రమాదముంది. సదరు ఋణాలు సాధారణంగా రెవెన్యూ మరియు ద్రవ్య లోటును ప్రభావితం చేసి ఏపీఎఫ్ఆర్‌బీఎం చట్టం (సమయానుసారంగా సవరించబడిన) నిర్దేశించిన లక్ష్యాలను దాటివేసే ప్రమాదం ఉంది, ఇంటర్ జనరేషనల్ ఈక్విటీ పై ప్రభావం చూపుతోంది. బడ్జెట్లో వెల్లడించని ఈ ఋణబాధ్యతల వలన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అపారదర్శకంగా ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వ వ్యయాలకు నిధుల సమీకరణకు రాష్ట్ర శాసన సభ అనుమతిలేకుండా బడ్జెటేతర మార్గాన్ని ఎక్కువగా ఆశ్రయిస్తే, రాష్ట్ర ఋణ బాధ్యతలు కొంత కాలానికి గణనీయంగా పెరిగి, రాష్ట్రంలో స్థిరాస్థుల సృష్టి/మౌలిక వసతుల అభివృద్ధికై కేటాయింపులు చేసే సామర్థ్యం రాష్ట్ర ప్రభుత్వానికి తగ్గుతుంది.

*2021లో సవరించిన ఏపి ఎఫ్ఆర్‌బిఎం చట్టం ప్రకారం, ప్రభుత్వ హామీలు మినహాయించి ఉన్న బకాయిలు జిఎస్‌డిపిలో 35.60 శాతం లోపల ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఇంకా, 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం, రాష్ట్రాలకు ఋణ–జిఎస్‌డిపి లక్ష్యం 32.60 శాతం. రాష్ట్ర బకాయిలను 31 శాతానికి పరిమితం చేశామని, ఎఫ్ఆర్‌బిఎం చట్టానికి లోబడి ఉన్నామని రాష్ట్రం సమాధానం ఇచ్చింది.*

*ఏపిఎఫ్ఆర్‌బిఎం చట్టంలోని నిబంధనల లోబడి రాష్ట్ర ప్రభుత్వం యొక్క బకాయిలు వెల్లడి చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ప్రభుత్వ హామీలు మరియు వాటి బకాయిల వివరాలు, ఆర్థిక విధాన ప్రకటన యొక్క ఫారం D4,D5 ద్వారా బడ్జెట్ పత్రాలతో పాటు ఆర్థిక విధాన ముసాయిదా ప్రకటనగా శాసనసభలో క్రమం తప్పకుండా ప్రవేశపెడుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం సమాధామిచ్చింది.*

ఏపిఎఫ్ఆర్‌బిఎం చట్టంలోని సెక్షన్ 2(l) ప్రకారం మొత్తం బకాయిలు "రాష్ట్ర సంచిత నిధిలోని బకాయిలు మరియు రాష్ట్ర పబ్లిక్ అకౌంట్ కింద బకాయిలు, ప్రభుత్వ రంగ సంస్థలు, స్పెషల్ పర్పస్ వెహికల్స్, ఇతర సమాన సాధనాల ద్వారా తీసుకున్న ఋణాలు, రాష్ట్ర బడ్జెట్‌ల నుండి అసలు మరియు/లేదా వడ్డీని అందించే హామీలతో సహా" అని స్పష్టంగా నిర్వచించినందున రాష్ట్ర ప్రభుత్వం యొక్క సమాధానం ఆమోదయోగ్యం కాదు. అంతేకాకుండా, నికర ఋణ గరిష్ఠ పరిమితి

[28] రాష్ట్ర వనరులపై ఎలాంటి చెల్లింపు బాధ్యత లేకుండా పరిహార నిధిలో సేకరించిన సెస్ నుండి చెల్లింపబడుతుండడం వలన, జీఎస్ టీ పరిహారానికి బదులుగా చెల్లించాల్సిన బ్యాక్ టు బ్యాక్ ఋణంగా స్వీకరించిన ₹ 2,311 కోట్లు కూడా ఉన్నాయి

బడ్జెటేతర ఋణాలను కూడా కలిగి ఉండాలని, సదరు బడ్జెటేతర ఋణాలు రాజ్యాంగంలోని ఆర్టికల్ 293(3) ప్రకారం రాష్ట్ర ఋణాలుగా పరిగణించబడుతుందని కేంద్ర ప్రభుత్వం[29] తెలియజేసింది. కాబట్టి, ఏపిఎఫ్ఆర్బిఎం చట్టం నిర్దేశించిన లక్ష్యాల కంటే 9.85 శాతం ఎక్కువగా ఉన్న ఆఫ్ బడ్జెట్ ఋణాలను చేర్చడం ద్వారా ఋణ-జీఎస్డిపి నిష్పత్తిని లెక్కించాలి.

### *2.7.5.1 ఎస్క్రో చేసిన రాష్ట్ర సంచిత నిధి ద్వారా పొందిన ఋణాలు*

#### *ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సంస్థ*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి సంస్థ (ఏపీఎస్డీసీఎల్), ఆంధ్రప్రదేశ్ లో సామాజిక, ఆర్థిక అభివృద్ధి ప్రాజెక్టులు, కార్యకలాపాలకు ప్రణాళిక, నిధుల సమీకరణ, ఆర్థిక సహకారం చేసే విధితో రాష్ట్ర ప్రభుత్వంచే స్థాపించబడింది. మద్యంపై అదనపు రిటైల్ ఎక్సైజ్ పన్ను (ఏఆర్ఇటీ) విధింపు ద్వారా ఇప్పటికే ఉన్న, కొత్త ఆదాయ మార్గలతో కూడిన అవసరమైన వనరులను గుర్తించి ఈ ఆదాయాలను ఏపీఎస్ డీసీకి విధిగా కేటాయించి ఋణాలను పొందే ఏపిఎస్డిపి ప్రయోజనం కోసం ఎస్క్రోలో డిపాజిట్ చేయాలి. కార్పోరేషన్ సేకరించే ఋణాల జమ కోసం ఒక వ్యక్తిగత డిపాజిట్ ఖాతా నిర్వహించబడుతోంది. తెచ్చిన ఋణాలను రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలకై వినియోగిస్తున్నారు. ఆ విధంగా, తెచ్చిన ఋణాలను ప్రస్తుత ఖర్చుకే వినియోగిస్తున్నారు. ఋణాలు తిరిగి చెల్లింపునకు బడ్జెట్లో రెవెన్యూ ఖర్చు పద్దులో (హెచ్ ఓ ఏ: 2052-00-090-11-31) కేటాయింపు చేసి దాని ద్వారా ఏఆర్ఇటీ రాబడులను వ్యక్తిగత డిపాజిట్ ఖాతాకు మళ్ళీస్తున్నారు.

#### **ఆంధ్రప్రదేశ్ రహదారుల ఆభివృద్ధి సంస్థ**

ఆంధ్రప్రదేశ్ రహదారుల అభివృద్ధి సంస్థ రహదారుల అభివృద్ధి, నిర్వహణ కొరకు రాష్ట్ర ప్రభుత్వ హామీతో ఋణాలను సేకరిస్తుంది. ఋణ బకాయిలు, క్రొత్త ఋణాల చెల్లింపులకు, పాడైన రహదారుల మరమ్మత్తు, నిర్వహణ కోసం విధించిన పెట్రోల్, హైస్పీడ్ డీజిల్ పై ఒక రూపాయి రహదారి అభివృద్ధి సెస్ ద్వారా వసులైన రాబడులను ఏపీఆర్డీసీ బదలాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను[30] జారీ చేసింది. ఋణ బాధ్యతల తిరిగి చెల్లింపులకై బడ్జెట్ లో రెవెన్యూ ఖర్చు పద్దులో (హెచ్ ఓ ఏ: 3054-04-105-00-35) కేటాయింపు ద్వారా వసూలు చేసిన రహదారి అభివృద్ధి సెస్సును ఏపీఆర్డీసీ ఎస్క్రో ఖాతాకు క్రెడిట్ చేయడం జరుగుతుంది.

ఈ రెండు కార్పోరేషన్లకు కలిపి 2022 మార్చి 31 నాటికి ₹ 23,303.20 కోట్లు[31] ఋణ బకాయిలు ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ రాబడులను ఈ కార్పోరేషన్ల ఎస్క్రో ఖాతాల్లోకి మళ్ళించి ఋణ బకాయిలను చెల్లిస్తోంది.

పై రెండు కార్పోరేషన్లు ఏ విధమైన సంపద ఉత్పత్తి కార్యక్రమాల్లో లేకుండా ఆర్థిక సాయం, ఋణ చెల్లింపు బాధ్యతల్ని భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం పై ఆధారపడి ఉన్నాయని చెప్పడం యుక్తమై యున్నది. ఏఆర్ బీఈటీ వసూళ్ళు/రహదారి సెస్ రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ రాబడుల్లో భాగమైనప్పటికీ, ప్రధానంగా వీటిని ఏపీఎస్ డీసీ, ఏపీఆర్డీసీ ల అప్పులు తీర్చడానికి వినియోగించడం జరుగుతోంది. అందువల్ల ఈ కార్పోరేషన్ల ఋణ బకాయిల బాధ్యతలు, కొత్త ఋణాలు ప్రభుత్వ రెవెన్యూ రాబడులకు ప్రత్యేక్ష ఖర్చుగా, అలాగే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యక్ష ఋణ బాధ్యతలుగా ఉంటాయి.

## 2.8 హామీలు – ఆకస్మిక చెల్లింపు బాధ్యతలు

ప్రభుత్వం ఇచ్చిన హామీపై ఋణాలు తీసుకున్న ఋణగ్రహీతలు వాటిని తిరిగి చెల్లించకపోతే ఈ హామీలు (గ్యారంటీలు) ప్రభుత్వ సంచిత నిధిపై ఆకస్మిక చెల్లింపు బాధ్యతలుగా మారతాయి. 2017-18 నుండి 2021-22 మధ్య సంవత్సరాలలో మొత్తం ఉన్న హామీల సరళి ***పటం 2.18*** లో చూపడమైంది.

[29] కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక శాఖ లేక సంఖ్య 40(2) పిఎఫ్-ఎస్/2022-23, 2022 మార్చి 31

[30] జీ ఓ ఏఆర్ టీ. 120 ఆర్థిక(ఎఫ్ ఎం యూ-టీ ఏఆర్ & బీ)శాఖ తేదీ 25 జనవరి 2021

[31] 2022 మార్చి 31 నాటికి బకాయి ఉన్న ఋణాలు. ఏపీ ఎస్ డీసీ: ₹ 22,504 కోట్లు, మరియు ఏపీ ఏఆర్ డీసీ: ₹ 699.2 కోట్లు

**పటం 2.18: పూచీకత్తుల మొత్తం**




***మూలం**: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

ఏటేటా పెరిగే ప్రభుత్వ హామీల మొత్తాన్ని ముందటి ఏడాది రెవెన్యూ రాబడులలో 180 శాతానికి మించకుండా పరిమితం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తన ఎఫ్ఆర్బిఎమ్ చట్టంలో పేర్కొంది.

ప్రస్తుత సంవత్సరం ముగిసేనాటికి ఇచ్చి ఉన్న హామీలు (₹ 1,18,003 కోట్లు) గత ఏడాది రెవెన్యూ రాబడి (₹ 1,17,136 కోట్ల) లో 100.74 శాతంగా, అంటే నిర్దేశిత పరిమితికి లోబడే ఉన్నాయి.

**పట్టిక 2.41: హామీల పరిమితులు, వాస్తవ స్థితి**

(₹ కోట్లలో )

| పూచీకత్తులు | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| **వడ్డీతో సహా ఇచ్చి ఉన్న హామీల విలువ విషయంలో పరిమితి (ముందటి ఏడాది రెవెన్యూ రాబడులలో 90 శాతం) మరియు 2021-22 కి సంబంధించి మునుపటి సంవత్సరం రాబడి రశీదులకు 180 శాతం వర్తిస్తుంది.** | 89,086 | 94,556 | 1,03,204 | 99,931 | 2,10,845 |
| **వాస్తవంగా ఉన్న హామీల విలువ** | 35,964 | 49,442 | 67,171 | 91,330 | 1,18,003 |

***మూలం**: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

2019-20 నుండి ప్రధానంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి సంస్థకు ఇచ్చిన ₹ 22,731.25 కోట్లు, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సమన్వయ సంఘాలతో కలిపి విద్యుత్ పంపిణీ సంస్థలకు ఇచ్చిన ₹ 4,804.49 కోట్లు వల్ల మొత్తం హామీలు ₹ 26,673 కోట్ల మేర పెరిగాయి.

ఋణం మొత్తంలో అసలు భాగానికి మాత్రమే హామీలు వర్తించాలని, దానిపై చెల్లించే వడ్డీకి కాదని ప్రభుత్వం 2003లో జారీ చేసిన ఉత్తర్వులలో[32] నిర్దేశించింది. ఒకవేళ వడ్డీ సొమ్ముకి కూడా హామీ ఇవ్వాలంటే అందుకు గల కారణాలను ఋణాన్ని పొందే సంస్థ సవివరంగా తెలపాల్సి ఉంటుంది. పిమ్మట ప్రభుత్వం వాటిని పరిశీలించాలి. ఐతే, ఒక[33] సంస్థకు సంబంధించిన ₹ 227.20 కోట్ల ఋణంపై వడ్డీ భాగానికి కూడా ప్రభుత్వం హామీ సమర్పించింది. దీనికి గల కారణాలు రికార్డులలో లభించలేదు. వడ్డీ భాగానికి పూచీకత్తు సమర్పించడానికి గల కారణాలను ఆడిట్‌కు సమర్పించలేదు.

పూచీకత్తు రుసుము (గ్యారంటీ కమీషను) రూపంలో ఏడాదికి 0.5 శాతం చొప్పున గానీ లేదా మొత్తం పూచీకత్తు కాలానికి ఏకీకృతంగా రెండు శాతం గానీ చార్జి చేయాలి. రాష్ట్ర ప్రభుత్వానికి కనీస మొత్తం ₹ 1,922.80 కోట్ల గ్యారంటీ కమీషను రావలసి ఉండగా, 2021-22 సంవత్సరంలో ₹ 39.05 కోట్లు[34] మాత్రమే వచ్చింది.

[32] జిఓ ఎంఎస్ .446, తేదీ 2003 సెప్టెంబరు 29

[33] చక్కెర డైరక్టర్ మరియు చెరకు కమీషనరు

[34] ఏ పి ఎస్ హెచ్ సిఎల్ ₹ 39.05 కోట్లు చెల్లించింది మరియు వివిధ సంస్థల నుండి ₹ 26,084 కోట్లు స్వీకరించబడింది

## 2.9 నగదు నిల్వల నిర్వహణ

ఆర్‌బీఐలో ఉన్న ఒప్పందం ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బీఐ వద్ద కనీసం ₹ 1.94 కోట్ల రోజువారీ నగదు నిల్వను ఉంచవలసి ఉంటుంది. అంగీకరించిన కనీస నిల్వ కన్నా ఏ రోజునైనా నగదు నిల్వ తగ్గితే ఆ కొరతను (వేస్ అండ్ మీన్స్) అడ్వాన్సులు (డబ్ల్యూఎమ్ఏ)/స్పెషల్ డ్రాయింగ్ ఫెసిలిటీ-ఎస్‌డీఎఫ్ ఓవర్ డ్రాఫ్టు (ఓడీ)ల ద్వారా ఎప్పటికప్పుడు అధిగమించడం జరుగుతుంది.

ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ నగదు నిల్వలు, వాటి పెట్టుబడుల వివరాలను **పట్టిక 2.42** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.42: నగదు నిల్వలు, వాటి పెట్టుబడి**

(₹ కోట్లలో)

| | ప్రారంభ నిల్వ (01/04/2021 నాటికి) | ముగింపు నిల్వ (31/03/2022 నాటికి) |
|---|---|---|
| (ఎ) సాధారణ నగదు నిల్వ | | |
| ట్రెజరీలలోని నగదు | -- | -- |
| భారతీయ రిజర్వు బ్యాంకు వద్ద ఉన్న డిపాజిట్లు | (-) 70.04 | (-) 31.72 |
| ఇతర బ్యాంకుల వద్ద ఉన్న డిపాజిట్లు | 1.34 | 1.34 |
| తుది పద్దుల్లోకి సర్దుబాటు కావలసి ఉన్న జమలు-స్థానికం | -- | -- |
| **మొత్తం** | (-) 68.70 | (-) 30.38 |
| నగదు నిల్వల పెట్టుబడి పద్దులో ఉంచిన పెట్టుబడులు | 745.82 | 1,773.12 |
| **మొత్తం (ఎ)** | **677.12** | **1,742.74** |
| (బి) ఇతర నగదు నిల్వలు, పెట్టుబడులు | | |
| శాఖాధికారులు, అనగా ప్రజాపనుల శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ల వద్ద ఉన్న నగదు | 1.03 | 1.03 |
| కంటింజెంటు వ్యయం కోసం శాఖాధికారుల వద్ద ఉన్న శాశ్వత అడ్వాన్సులు | 1.64 | 1.64 |
| ప్రత్యేకంగా పక్కకు పెట్టిన నిధుల నుండి చేసిన పెట్టుబడులు | 9,811.53 | 10,580.54 |
| **మొత్తం (బి)** | **9,814.20** | **10,583.21** |
| **మొత్తం (ఎ)+ (బి)** | **10,491.32** | **12,325.95** |

***మూలం:*** *ఆయా సంవత్సరపు ఆర్థిక పద్దులు.*

2021-22 లో 365 రోజులకు గాను 43 రోజులలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బిఐ వద్ద రోజువారీ కనీస నగదు నిల్వ ₹1.94 కోట్లను ఉంచగలిగింది.

వివిధ ప్రయోజనాల కోసం, ఆర్‌బిఐ వద్ద రోజువారీ కనీస నగదు నిల్వను (₹1.94 కోట్లు) నిర్వహించడం కోసం 2021-22 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం 322 సందర్భాలలో భారతీయ రిజర్వు బ్యాంకు నుండి ₹1,06,325.66 కోట్ల మేర డబ్ల్యూఎమ్ఎ, ఎస్‌డీఎఫ్, ఓవర్‌డ్రాఫ్టులను వినియోగించుకుంది. అందులో ₹1,06,325.66 కోట్ల మొత్తాన్ని ₹111.72 కోట్ల వడ్డీతో కలిపి తిరిగి చెల్లించింది. పైన పేర్కొన్న విషయాల దృష్ట్యా, తరచుగా డబ్ల్యూఎమ్ఎ/ఎస్‌డీఎఫ్/ఓడిలను వినియోగించే ఆగత్యాన్ని నివారించడంతో పాటు, వాటి ద్వారా ఏర్పడు వడ్డీ వ్యయాన్ని తగ్గించే విధంగా తమ నగదు నిర్వహణ వ్యవస్థను పటిష్టం చేసే అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించాలి.

2021-22 సంవత్సరం నాటికి నగదు నిల్వ ₹ 12,325.95 కోట్లు. ఇది 2020-21 సంవత్సరంలో ఉన్న నిల్వ ₹10,491.32 కోట్లతో పోలిస్తే ₹ 1,834.63 కోట్లు పెరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం మిగులు నగదు నిల్వలను స్వల్ప, దీర్ఘ కాలిక కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో, ట్రెజరీ బిల్లులలో పెట్టుబడి పెడుతుంది. ఈ పెట్టుబడుల నుండి వచ్చిన రాబడులు 0049 పద్దు — వడ్డీ రాబడులు క్రింద జమ చేయబడుతుంది. రాష్ట్ర

ప్రభుత్వం 2021-22 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ సెక్యూరిటీలలో, ట్రెజరీ బిల్లులలో పెట్టిన పెట్టుబడుల ద్వారా ₹ (–)1.17 కోట్ల వడ్డీని పొందింది.

ప్రత్యేకంగా కేటాయించిన (ఇయర్ మార్క్డ్) నిధులలో పెట్టుబడి పెట్టిన ₹ 10,580.55 కోట్ల నిధులలో ₹ 9,630.90 కోట్లు రాష్ట్ర సంచిత నిధిలో మరియు ₹ 944.50 కోట్లు పూచీకత్తు విరమణ నిధిలో పెట్టుబడి పెట్టడం జరిగింది.

### 2.9.3 నగదు నిల్వ పెట్టుబడుల పద్దు

2017-22 మధ్య కాలంలో నగదు నిల్వ పెట్టుబడుల పద్దు యొక్క వివరాలు **పట్టిక 2.43** లో ఇవ్వడమైనది.

**పట్టిక 2.43: నగదు నిల్వ పెట్టుబడుల పద్దు (ప్రధాన పద్దు-8673)**

(₹ కోట్లలో )

| సంవత్సరం | ప్రారంభ నిల్వ | ముగింపు నిల్వ | పెరుగుదల (+) / తగ్గుదల (–) | ఆర్జించిన వడ్డీ |
|---|---|---|---|---|
| **2017-18** | 3,697.92 | 0 | (-) 3,697.92 | 45.29 |
| **2018-19** | 0 | 0 | 0 | 15.30 |
| **2019-20** | 0 | 5,132.71 | 5,132.71 | 21.65 |
| **2020-21** | 5,132.71 | 745.82 | (-) 4,386.89 | 3.61 |
| **2021-22** | 745.82 | 1,773.11 | 1,027.22 | (-) 1.17 |

2021-22 సంవత్సరంలో రాష్ట్రంలో రోజు వారీ నగదు నిల్వను ***పటం 2.19*** లో చూపించడమైనది.

**పటం 2.19: 2021-22 సంవత్సరంలో నగదు నిల్వలు**




**పటం 2.20: 2021-22 లో నెలవారీగా నగదు నిల్వ పెట్టుబడి ఖాతా, మార్కెట్ ఋణాల వైనం**




***మూలం:*** *మహాగణకాధికారి (అకౌంట్స్ అండ్ ఎన్టైటిల్మెంట్స్) అందించిన సమాచారం*

పై చార్టులు చూపిన విధంగా ఋణాత్మక నగదు నిల్వలు కారణంగా ***పటం 2.20*** లో చూపిన విధముగా రాష్ట్ర ప్రభుత్వం

బహిరంగ ఋణాలకు వెళ్లిందని అర్థమౌతున్నది. రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరంలో వివిధ సందర్భాలలో ₹ 2,000 కోట్లు (2021 ఆగష్టు) నుండి ₹ 6,000 కోట్లు (2021 జూన్, సెప్టెంబర్) లోన్లు, వేస్&మీన్స్ లు తీసుకున్నది.

## 2.10 ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఆస్తులు, ఋణభాధ్యతల పంపకం

ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014 ప్రకారం, ఆనాటి వరకు అయిన మొత్తం మూలధన వ్యయం, ఋణాలు-అడ్వాన్సులు, ప్రజాఋణం, ప్రజాపద్దులో ఉన్న మొత్తాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల మధ్య పంపకం కావాలి. 2022 మార్చి 31 నాటికి పంపకం జరిగిన, ఇంకా పంపకం కాని నిల్వల వివరాలను ***అనుబంధం 2.3*** లో ఇవ్వడమైనది.

- రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ జరిగి ఐదేళ్లు పూర్తైనా, క్యాపిటల్ పద్దుల క్రింద ఉన్న ₹ 1,51,349.67 కోట్లు, ఋణాలు-అడ్వాన్సుల పద్దుల క్రింద ఉన్న ₹ 28,099.69 కోట్లు, డిపాజిట్లు, అడ్వాన్సుల క్రింద ₹ 4,474.04 కోట్లు, అనామతు మరియు నానా విధాల పద్దు క్రింద ఉన్న ₹ 238 కోట్లు, జమల పద్దు క్రింద ఉన్న ₹ 310.24 కోట్ల పంపకం ఇంకా జరగాల్సి ఉంది. మూలధన పద్దుల్లో పంపకం కాని పెద్ద మొత్తాలు భారీ నీటిపారుదల (₹ 87,707.44 కోట్లు), రోడ్లు-వంతెనల (₹ 17,182.87 కోట్లు) కు సంబంధించినవి. పంపకం కాని ఋణాలు-అడ్వాన్సుల పద్దుల్లో పెద్ద మొత్తం గృహ నిర్మాణం ఋణాలకు (₹ 13,182.17 కోట్లు) సంబంధించినది.

ఈ విధంగా ఆర్థిక పద్దులలో చూపించిన రాష్ట్ర ఆస్తులు మరియు ఋణ బాధ్యతలు ప్రభావితమవుతాయి.

*రాష్ట్ర ప్రభుత్వం ఋణాలు & అడ్వాన్సుల మరియు ఆస్తుల త్వరితగతిన విభజన చేయుటకు వివిధ వేదికలలో క్రమం తప్పకుండా ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు పేర్కొంది. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ఈఏపీ ప్రాజెక్టుల ఋణ బాధ్యతలను తిరిగి చెల్లించడానికి రాష్ట్రం అధిక వడ్డీ రేటుకు మరింత ఋణం తీసుకోవలసి వస్తోందని కూడా పేర్కొంది.*

ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఉమ్మడి రాష్ట్ర ఋణాన్ని జనాభా ప్రాతిపదికన మాత్రమే విభజించడం గమనార్హం.

## 2.11 సారాంశం

*గత సంవత్సరంతో పోలిస్తే 2021-22 సంవత్సరంలో, ప్రధానంగా భారత ప్రభుత్వం ద్వారా బదలాయింపులు 22.90 శాతం పెరగడం వలన రెవెన్యూ రాబడులలో 28.53 శాతం మేర పెరుగుదలను సాధించింది.*

*రెవెన్యూ వ్యయంలో తగ్గుదలగా చూపించవలసిన మొత్తాన్ని రెవెన్యూ రాబడిగా వర్గీకరించడం వలన రాష్ట్ర ప్రభుత్వ రాబడులు ₹ 319.02 కోట్ల మేర పెంచి చూపడం జరిగింది.*

*జీఎస్టీ అమలు కారణంగా ఉత్పన్నమయ్యే నష్టాన్ని భర్తీ చేయడం కొరకు జీఎస్టీ పరిహారం క్రింద రాష్ట్ర ప్రభుత్వానికి ₹ 6,389 కోట్లు అందాయి. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పరిహారాన్ని పాక్షికంగా గ్రాంట్ల రూపంలో (₹ 3,117 కోట్లు) మరియు పాక్షికంగా (₹ 3,272 కోట్లు) బ్యాక్-టు-బ్యాక్ ఋణం రూపంలో అందించింది. ఈ ఋణాన్ని రాష్ట్ర వనరులపై ఎలాంటి తిరిగి చెల్లించాల్సిన బాధ్యత లేకుండా జీఎస్టీ పరిహారం నిధిలో వసూలు చేయబడిన సెస్సు నుండి చెల్లించే విధముగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అందించింది.*

*2021-22 సంవత్సరంలో రెవెన్యూ ఖర్చులు 4.25 శాతం మేర పెరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం 2021-22 సంవత్సరంలో ₹ 26,380 కోట్ల ఖర్చు చేయని మొత్తాన్ని రాష్ట్ర సంచిత నిధికి ల్యాప్స్ చేయడం గత సంవత్సరంతో పోలిస్తే రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గుదలకు దారితీసింది. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేయని నిధులను ల్యాప్స్ చేయడంతో పాటు ఆర్థిక సంఘం సిఫార్సు ద్వారా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఆరోగ్య రంగ నిధులను (₹ 488.15 కోట్ల మేర) కూడా ల్యాప్స్ చేసింది. సదరు నిధులను ల్యాప్స్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వ చర్య కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉండడంతో పాటు రెవెన్యూ వ్యయాన్ని, రెవెన్యూ లోటును తగ్గించి చూపడానికి దారితీసింది. అంతే కాక, రాష్ట్ర సంచిత నిధిపై వడ్డీ భారాన్ని (₹ 11.33 కోట్ల నిధులను బదిలీ చేయకపోవడం వలన) మోపింది.*

వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పాస్ త్రూ గ్రాంట్లను సదరు పథకాల సింగల్ నోడల్ ఖాతాలకు బదిలీ చేయాలనే కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు విరుద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం ₹ 6,356 కోట్ల మేర వినియోగించని కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను రాష్ట్ర సంచిత నిధికి ల్యాప్స్ చేసింది.

రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రహదారి అభివృద్ధి సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ జల వనరుల అభివృద్ధి సంస్థలకు బదిలీ చేసిన ఆస్తులను ప్రభుత్వ పద్దు నుండి తగ్గించి చూపకపోవడం వలన రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు పెంచి చూపడం జరిగింది.

సాధారణ రాష్ట్రాల సగటుతో (మొత్తం వ్యయంలో 14.41 శాతం) పోలిస్తే రాష్ట్ర ప్రభుత్వ మూలధన వ్యయం వాటా (మొత్తం వ్యయంలో 9.21 శాతం) తక్కువగా ఉంది. ఇది రాష్ట్రంలో భౌతిక ఆస్తుల కల్పనను ప్రభావితం చేస్తూ దీర్ఘ కాలంలో ఆర్థికాభివృద్ధిపై ప్రభావం చూపుతుంది.

2019-20 సంవత్సరంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ నిధికి సంబంధించిన మొత్తం వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలకు సహేతుకం కానీ పద్ధతిలో మళ్లించి అనుమతులకు అనుగుణంగా కరువు సహాయానికి ఖర్చు చేయకుండా నిరుపయోగంగా ఉంచుట, ఎస్‌డీఆర్ఎఫ్ నియమాలకు విరుద్ధం.

గత సంవత్సరంతో పోలిస్తే చెల్లించవలసిన ఋణాలు 6.97 శాతం (₹ 24,257 కోట్లు) పెరిగింది. రాష్ట్ర ప్రభుత్వానికి బడ్జెటేతర ఋణాల రూపేణా ₹ 1,18,394 కోట్ల బకాయిలు, 2021-22 సంవత్సరాంతానికి గాను డిస్కంలకు చెల్లించవలసిన బకాయిలు (విద్యుత్ బకాయిలకు), నీటి పారుదల ప్రాజెక్టులకు మరియు నీటి సరఫరా పథకాలకు చెల్లించవలసిన చెల్లింపులకు సంబంధించిన తప్పనిసరి బకాయిలు ₹ 17,804.20 కోట్ల మేర ఉన్నవి. ఇవి బడ్జెట్ పత్రాలలో భాగంగా చూపలేదు. ఇది ప్రభుత్వ ఆర్థిక నిర్వహణను, శాసనసభ పర్యవేక్షణ పాత్రను నిర్వీర్యం చేయడమే కాకుండా, కీలకమైన ప్రభుత్వ మౌలిక సదుపాయాల కల్పన పథకాలకు నిధుల కల్పన మీద శాసనసభ నియంత్రణ దాటిపోయే విధంగా ప్రభావము చూపుతుంది.

## 2.12 సిఫార్సులు

1. రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ ఖర్చుల కోసం ఋణాల మీద ఆధార పడకుండా, తన వివిధ సామాజిక – ఆర్థిక అభివృద్ధి పథకాల నిధుల కోసం అదనపు రెవెన్యూ వనరులను సమకూర్చుకొనేందుకు ముమ్మర ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉంది.

2. ఆస్తుల కల్పన కోసం, ఆర్థికాభివృద్ధి త్వరితం చేయడం కోసం మూలధన వ్యయాన్ని గణనీయంగా పెంచాల్సిన అవసరం ఉంది. ప్రాజెక్టుల అమలును నిశితంగా పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఆశించిన ప్రయోజనాలను పొందడం కోసం నీటి పారుదల పథకాలను త్వరితగతిన పూర్తి చేయాలి.

3. రాష్ట్ర ప్రభుత్వం హామీలు ఇచ్చే ముందు సంస్థల యొక్క ఋణాలు తీర్చే సామర్థ్యాన్ని లెక్కించాలి. హామీలు ఇచ్చిన సంస్థల ఆడిట్ నిర్వహించిన ఖాతాలను సమర్పించిన సంస్థల హామీలను/అప్పులను అంచనా వేయవలెను.

4. ఎఫ్.ఆర్.బీ.ఎం ప్రమాణాల పాటింపును, నిధుల నిర్వహణలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని ధృవీకరించడం కోసం ప్రభుత్వ పథకాల అమలుకై ప్రత్యేక ప్రయోజన వాహక సంస్థలు/ప్రభుత్వ రంగ సంస్థలు/స్వయం ప్రతిపత్తి గల సంస్థల ద్వారా తీసుకున్న ఋణాల రూపంలోని బడ్జెటేతర ఋణాలను రాష్ట్ర ప్రభుత్వం సరియైన రీతిలో వెల్లడించాల్సిన అవసరం ఉంది.

## 3.1 పరిచయం

విధానస్థాయిలో తీసుకున్న నిర్ణయాలను, నిధుల వృథాగానీ, మళ్లింపు గానీ లేకుండా పాలనాపరమైన స్థాయిలో విజయవంతంగా అమలు అయ్యేట్లు నిర్ధారించుకునేందుకు ప్రభావవంతమైన ఆర్థిక నిర్వహణ ఉపకరిస్తుంది. ఈ అధ్యాయంలో రాష్ట్ర ప్రభుత్వ కేటాయింపు ప్రాధాన్యతలను సమీక్షించి, బడ్జెటు రూపకల్పనలో పారదర్శకత మీద, దానిని అమలు చేయడంలో ప్రభావశీలత మీద వ్యాఖ్యానించడం జరిగింది.

## 3.2 బడ్జెటు తయారీ ప్రక్రియ

వార్షిక బడ్జెటు తయారీ అంటే ప్రభుత్వ వనరులను సమర్థంగా ఉపయోగించుకునేందుకు ఒక మార్గసూచీని అందించే ప్రక్రియ. ఆర్థిక శాఖ, బడ్జెట్ అంచనాల తయారీకి సమగ్ర సూచనలు జారీ చేయడంతో బడ్జెటు తయారీ ప్రక్రియ మొదలవుతుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్ విషయంలో బాటమ్–అప్ విధానాన్ని అనుసరిస్తుంది. బడ్జెట్ తయారీలో రాష్ట్రం అనుసరించే విధానం స్థూలంగా ఈ క్రింది విధంగా ఉంది:

- ప్రస్తుతం ఉన్న పన్నులు, సుంకాలు, రుసుములు మొదలైన వాటి ఆధారంగా రాబడులకు సంబంధించిన బడ్జెట్ అంచనాలు తయారు చేస్తారు. ప్రస్తుత సంవత్సరంలో వసూలు చేసే అవకాశం ఉన్న బకాయిలను కూడా అంచనా వేస్తారు.
- ఖర్చులకు సంబంధించిన అంచనాలలో పరిపాలనా వ్యయం (కార్యాలయ ఖర్చులు, వాహన అద్దె ఛార్జీలు మొదలైనవి), కేంద్ర సహాయ రాష్ట్ర ప్రణాళిక పథకాలు (సి.ఎ.ఎస్.పి), నాబార్డ్, రాష్ట్ర పథకాలు, పనుల వ్యయాలతో పాటు పథకాల వ్యయం ఉంటుంది.
- అంచనాలు తయారు చేసే అధికారులు ప్రస్తుత సంవత్సరానికి బడ్జెట్ అంచనాలకు, సవరించిన అంచనాలకు మధ్య ప్రధాన వ్యత్యాసాలకు గల కారణాలను సమర్పిస్తారు. రాబోయే సంవత్సరానికి రాబడి, ఖర్చులు రెండింటి క్రింద బడ్జెటు అంచనాలు సమర్పిస్తారు.
- సచివాలయంలోని పరిపాలనా విభాగాలు తమ నియంత్రణలో ఉన్న శాఖల అంచనాలను క్షుణ్ణంగా పరిశీలించి, రాష్ట్ర శాసనసభకు సమర్పించడానికి ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు పంపడం జరుగుతుంది.

రాష్ట్ర ప్రభుత్వం తన వార్షిక బడ్జెట్ మరియు గ్రాంట్స్/అప్రోప్రియేషన్‌ల కోసం డిమాండ్‌లను సమర్పించడం ద్వారా రాష్ట్ర సంచిత నిధి నుండి ఖర్చు కోసం శాసన ఆమోదాన్ని పొందుతుంది. సాధారణంగా, విధాన నిర్ణయాలను అమలు చేయడానికి, ఉద్దేశించిన ప్రయోజనాల కోసం ప్రజా నిధులను ఖర్చు చేయడానికి శాఖాధికారి బాధ్యత వహించేలా ప్రతి శాఖకు ఒక గ్రాంట్ కోసం ఒక డిమాండ్ ఉంటుంది.

అనుబంధ లేదా అదనపు గ్రాంట్/అప్రోప్రియేషన్ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ మొత్తానికి మించి ఎక్కువ ఖర్చు చేయడానికి అందించడం జరుగుతుంది. ఇంకా, రాష్ట్ర ప్రభుత్వం పొదుపు ఊహించిన వివిధ అప్రాప్రియేషన్ యూనిట్ల నుండి ఆ సంవత్సరంలో అదే విభాగం[35] క్రింద అదనపు వ్యయం (గ్రాంట్[36]/ అప్రోప్రియేషన్ లోపు) అంచనా వేసిన యూనిట్లకు నిధులను తిరిగి కేటాయించడం/మళ్ళీ కేటాయించడం జరుగుతుంది.

---

35 మూలధన, రెవెన్యూ లేదా ఋణాలు

36 గ్రాంట్ అంటే గ్రాంట్ కోసం డిమాండ్‌కు సంబంధించి శాసనసభ ఓటు చేసిన మొత్తం

రాష్ట్ర ప్రభుత్వ బడ్జెటు తయారీ ప్రక్రియను ఈ క్రింది పటంలో చూపడమైనది.




2021–22 సంవత్సరానికి గాను, రాష్ట్ర శాసనసభ అనుబంధ పద్దులతో సహా ఆమోదించిన బడ్జెట్, వ్యయం, మిగులు మొత్తాలను **పటం 3.1** లో చూపడమైనది.

పటం 3.1: 2021–22 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్ మరియు వ్యయాల సారాంశం




***మూలం:** బడ్జెట్ నియమావళిలో నిర్దేశించిన ప్రక్రియ, వినిమయ పద్దుల ఆధారంగా.* ***గమనిక:** అనుబంధ కేటాయింపులలో ₹ 1,06,205.59 కోట్ల వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్ ల తిరిగి చెల్లింపులున్నాయి.*

## 3.3 ఆర్థిక జవాబుదారీతనం, బడ్జెట్ సమీక్ష

ఆర్థిక బిల్లు, వార్షిక ఆర్థిక నివేదిక (బడ్జెట్) మరియు గ్రాంట్ల కోసం డిమాండ్లు వరుసగా భారత రాజ్యాంగంలోని అధికరణాలు 199, 202 మరియు 203 ప్రకారం తప్పనిసరి చేయడం జరిగింది.

భారత రాజ్యాంగంలోని అధికరణం 199 మనీ బిల్లులకు సంబంధించినది. భారత రాజ్యాంగంలోని అధికరణం 202 ప్రకారం, గవర్నర్ ప్రతీ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర రాబడులు, వ్యయాల అంచనాలకు సంబంధించి ఒక వివరణాత్మక పట్టిక అయిన "వార్షిక ఆర్థిక నివేదిక" ను రాష్ట్ర శాసన సభ లేక సభలు ముందుంచేల ఏర్పాటు చేయడం జరుగుతుంది. రాజ్యాంగంలోని అధికరణం 150 క్రింద పద్దుల వర్గీకరణ ప్రకారం వార్షిక ఆర్థిక నివేదికలోని ఆదాయాల, చెల్లింపుల అంచనాలు, గ్రాంట్ల డిమాండ్‌లో ఖర్చులు చూపడం జరుగుతుంది.

భారత రాజ్యాంగంలోని అధికరణాలు 203 మరియు 204 ప్రకారం, శాసనసభ గ్రాంట్లు మంజూరు చేసిన వెంటనే, రాష్ట్ర సంచిత నిధి నుండి

అ) శాసనసభ మంజూరు చేసిన గ్రాంట్లు;

ఆ) రాష్ట్ర సంచిత నిధికి ఛార్జ్ చేయబడిన వ్యయం, అయితే గతంలో సభ లేదా సభల ముందు ఉంచిన నివేదికలో చూపిన మొత్తానికి మించనివి వంటి అన్నీ ఖర్చుల నిమిత్తం ఒక బిల్లును ప్రవేశ పెడతారు. రాష్ట్ర సంచిత నిధికి ఛార్జ్ చేసిన వ్యయం రాష్ట్ర శాసనసభ ఓటుకు లోబడి ఉండదు.

రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేయడానికి శాసన అనుమతి అనేది ఒక ముఖ్యమైన అంశం. వినిమయ బిల్లు అనేది ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం తన ఖర్చులను భరించేందుకు భారత సంచిత నిధి నుండి నిధులను వినియోగించుకోవడానికి అనుమతించే ద్రవ్య వినిమయ బిల్లు. రాజ్యాంగంలోని అధికరణం 204 ప్రకారం, శాసనసభ ఆమోదం పొందిన తర్వాత మాత్రమే ప్రభుత్వం సంచిత నిధి నుండి నగదును వినియోగించగలదు.

రాజ్యాంగంలోని అధికరణం 205 ప్రకారం అనుబంధ ఖర్చుల నివేదిక, శాసనసభ ఆమోదం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ఈ క్రింది ఖర్చుల కోసం అప్రోప్రియేషన్‌ను కలిగి ఉంటుంది.

(i) శాసనసభ ఆమోదం పొందేలోపు ప్రభుత్వ మంజూరీ ఉన్న వ్యయం చేయడానికి ఆగంతుక నిధి నుండి అడ్వాన్సులు తీసుకున్నందున దానికి తిరిగి చెల్లింపు;

(ii) ప్రస్తుత సంవత్సరం బడ్జెట్ అంచనాలలో ఇప్పటికే పొందుపరచిన అంశాలకు అవసరమైన అదనపు కేటాయింపు,

(iii) శాసనసభ నిర్దిష్ట ఆమోదం అవసరమయ్యే 'నూతన వ్యయం',

(iv) కేటాయింపులు అవసరమైన ఖాతాలో సర్దుబాటు.

శాసనసభ ఆమోదం పొందిన తర్వాత, అనుబంధ ఖర్చుల నివేదిక అనుబంధ గ్రాంట్ అవుతుంది.

అనుబంధ గ్రాంట్‌తో పాటు, గ్రాంట్‌లోనే నిధులను పునః కేటాయింపులకు కూడా రీ-అప్రోప్రియేషన్‌ను ఉపయోగించవచ్చు.

రీ-అప్రోప్రియేషన్ అనేది గ్రాంట్ లేదా ఛార్జ్‌డ్ వినిమయం యొక్క అదే విభాగంలోనే (రెవెన్యూ-ఓటెడ్, రెవెన్యూ-ఛార్జ్‌డ్, మూలధన-ఓటెడ్, మూలధన-ఛార్జ్‌డ్) ఒక వినిమయ యూనిట్‌లోని మిగులును నుండి మరొక యూనిట్ క్రింద అదనపు వ్యయాన్ని చేయడానికి అధీకృత అధికారి ద్వారా బదిలీ చేయడం.

*అనుబంధ అంచనాల కోసం ప్రతిపాదనలను సమర్పించేటప్పుడు, శాఖలకు అందుబాటులో ఉన్న నిబంధనల కంటే ఎక్కువగా కోరిన అదనపు మొత్తం వాస్తవానికి అవసరమని నిర్ధారించడానికి అన్ని ఫైనాన్స్ (ఫైనాన్స్ మేనేజ్‌మెంట్ యూనిట్లు) విభాగాలకు ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తన సమాధానంలో తెలియజేసింది. వాస్తవ వ్యయాన్ని పరిశీలించి సరైన అంచనా వేయాలని ఆదేశించినట్టు రాష్ట్ర ప్రభుత్వం సమాధానమిచ్చింది.*

### 3.3.1 అవుట్ కం బడ్జెటు

2005-06 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం అవుట్ కం బడ్జెటును ప్రవేశపెట్టినప్పటి నుంచి, పలు రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరి వ్యయ్యాన్ని లక్ష్యసాధనలతో, ఫలితాలతో కలిపి చూసే విధానాన్ని అనుసరించాయి. ఖర్చు అయ్యే స్థాయిలో అవుట్ కం బడ్జెటును తయారు చేసి దానిని ప్రభుత్వంలో సంబంధిత స్థాయిలో పరిగణనలోకి తీసుకోవాలని పదమూడో ఆర్థిక సంఘం సూచించింది. రాష్ట్ర ప్రభుత్వాలు నేరుగా చేసిన ఖర్చుకు సంబంధించి కూడా అవుట్ కం బడ్జెటును తయారు చేయవచ్చని ఆర్థిక సంఘం సూచించింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరివ్యయానికి సంబంధించి ఆశించిన లక్ష్యాలను సూచిస్తూ ప్రతి సంవత్సరం అవుట్ కం బడ్జెటును రూపొందిస్తుంది. ఐతే, 2021-22 సంవత్సరం బడ్జెట్ ప్రవేశపెట్టే సమయంలో గత ఏడాది బడ్జెట్‌లో తెలిపిన ఏ ఒక్క నిర్వహణ పరామితుల సాధనకు సంబంధించిన వివరాలను సమర్పించలేదు.

## 3.4 వినిమయ పద్దులు

భారత రాజ్యాంగంలోని అధికరణాలు 204, 205ల క్రింద ఆమోదించిన వినిమయ చట్టంలో ఆమోదం పొందిన మొత్తాలలో పోలుస్తూ రూపొందే వినిమయ పద్దులు ప్రతి ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ ఖర్చుల వివరాలను తెలియజేస్తాయి. ఈ పద్దులలో బడ్జెటు తొలి కేటాయింపులు, అనుబంధ గ్రాంట్లు, తిరిగి అప్పగించినవి, రీ-అప్రోప్రియేషన్లను విడివిడిగా చూపడం జరుగుతుంది. నిర్దిష్టమైన వివిధ సేవలకు సంబంధించి వాస్తవంగా అయిన మూలధన, రెవెన్యూ ఖర్చులను, అలాగే వినియోగ చట్టం ద్వారా బడ్జెట్‌లో వాటికి సంబంధించి ఆమోదం పొందిన ఛార్జ్‌డ్, ఓటెడ్ అంశాలను కూడా ఈ పద్దులు సూచిస్తాయి. ఆ విధంగా, వినిమయ పద్దులు నిధుల వినియోగాన్ని, ఆర్థిక వనరుల నిర్వహణను, బడ్జెటరీ కేటాయింపుల పర్యవేక్షణలను ప్రతిబింబిస్తాయి. అందుచేత ఈ వినియోగ పద్దులు ఆర్థిక పద్దులతో పరస్పర సంబంధం కలిగి ఉంటాయి.

### 3.4.1 అప్రోప్రియేషన్ల తనిఖీ

వివిధ గ్రాంట్ల క్రింద వాస్తవంగా చేసిన ఖర్చు వినిమయ చట్టం క్రింద ఇచ్చిన ఆమోదాలకు లోబడే ఉన్నదా, రాజ్యాంగంలోని

నిబంధనలు ప్రకారం ఆయా మొత్తాలను ఖర్చు చేయాల్సిన అంశాలకే ఖర్చు చేశారా అనే విషయాలను నిర్ధారించుకునేందుకు భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వినియోగ పద్దుల తనిఖీని నిర్వహిస్తారు. చట్టాలు, సంబంధిత నియమాలు, నిబంధనలు మరియు ఆదేశాలకు అనుగుణంగానే ఖర్చు ఉన్నదా అన్న అంశాన్ని కూడా నిర్ధారించుకోవడం జరుగుతుంది.

2021–22 సంవత్సరంలో అసలు మరియు అనుబంధ బడ్జెట్‌లు, ఖర్చులు మరియు మిగుళ్ళతో కలిపి రాష్ట్ర శాసనసభ ఆమోదించిన మొత్తం క్రింద చూపడమైనది.

### 3.4.2 2021–22 లో మొత్తం కేటాయింపులు, వాస్తవ ఖర్చుల సారాంశం

2021–22 లో 40 డిమాండ్లకు (96 గ్రాంట్లు/అప్రోప్రియేషన్లు) గాను, వాస్తవ ఖర్చు వివరాలు సంక్షిప్తంగా **పట్టిక 3.1** లో ఇవ్వడమైంది.

**పట్టిక 3.1: 2021 –22 సంవత్సరానికి చేసిన కేటాయింపులు – వాస్తవ ఖర్చు**

(₹ కోట్లలో)

| విభాగం | ఖర్చు స్వభావం | తొలి గ్రాంటు/ అప్రోప్రియేషన్ | అనుబంధ గ్రాంటు/ అప్రోప్రియేషన్ | మొత్తం కేటాయింపు | వాస్తవంగా అయిన ఖర్చు | మిగులు (–)/ అదనం (+) | సంవత్సరంలో సరెండరు చేసిన మొత్తం నిధులు | 2022 మార్చిలో సరెండరు చేసిన నిధుల శాతం |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1 | 2 | 3 | 4 = (2+3) | 5 | 6 = (5–4) | | |
| ఓటు చేసినది | రెవెన్యూ | 1,63,868.50 | 24,813.76 | 1,88,682.26 | 1,56,136.65 | (–) 32,545.61 | 28,621.33 | 100 |
| | మూలధన | 31,484.91 | 4,614.16 | 36,099.07 | 17,476.03 | (–) 18,623.04 | 18,411.71 | 99.07 |
| | అప్పులు, అడ్వాన్సులు | 881.51 | 613.76 | 1,495.27 | 2,138.05 | (+) 642.78 | 459.30 | 100 |
| మొత్తం ఓటు చేసినవి | | 1,96,234.92 | 30,041.68 | 2,26,276.60 | 1,75,750.73 | (–) 50,525.87 | 47,492.24 | 99.64 |
| ఛార్జి చేసినది | రెవెన్యూ | 22,884.12 | 1,399.45 | 24,283.58 | 22,309.08 | (–) 1,974.50 | 13.62 | 100 |
| | మూలధన | 35.51 | 142.75 | 178.25 | 146.15 | (–) 32.10 | 32.11 | 100 |
| | ప్రభుత్వ ఋణ తిరిగి చెల్లింపు | 15,502.85 | 1,06,204.59 | 1,21,707.44 | 1,20,246.07 | (–) 1,461.37 | 1,392.94 | 0 |
| మొత్తం ఛార్జి చేసినవి | | 38,422.48 | 1,07,746.79 | 1,46,169.27 | 1,42,701.30 | (–) 3,467.97 | 1,438.67 | 3.18 |
| పూర్తి మొత్తం | | 2,34,657.40 | 1,37,788.47 | 3,72,445.87 | 3,18,452.03 | (–) 53,993.84 | 48,930.91 | 96.80 |

*మూలం: 2021–22 సంవత్సరపు వినిమయ పద్దులు.* **గమనిక:** *అనుబంధ కేటాయింపులలో ₹ 1,06,205.59 కోట్ల వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సుల తిరిగి చెల్లింపులు కూడా ఉన్నాయి.*

పై **పట్టిక** 3.1 నుండి తెలుస్తునట్లుగా, 2021–22 సంవత్సరపు మొత్తం బడ్జెట్ ₹ 3,72,445.87 కోట్లు కాగా ఆ సంవత్సరపు వాస్తవ స్థూల వ్యయం ₹ 3,18,452.03 కోట్లుగా ఉంది. దీని ఫలితంగా ₹ 54,636.62 కోట్ల మొత్తం స్థూల మిగులు నమోదైంది. 2021–22 లో అన్నీ గ్రాంట్లలో స్థూల అదనం ₹ 642.78 కోట్ల ఫలితంగా ₹ 53,993.84 కోట్ల నికర మిగులు అవుతుంది.

అయితే, ఓటు చేయబడిన అప్పులు మరియు అడ్వాన్సుల అంశం మినహా, దాదాపు ప్రతి ఇతర వ్యయ పద్దులో మిగుళ్ళు ఉన్నాయి. అప్పులు మరియు అడ్వాన్స్‌లు కాకుండా అన్ని హెడ్‌లలోని మొత్తం మిగుళ్లు, ₹ 3,70,950.60 కోట్ల కేటాయింపుతో పోల్చితే ₹ 54,636.62 కోట్లుతో 14.73 శాతంగా ఉన్నవి.

ప్రభుత్వ ఋణ చెల్లింపుల్లో 2021–22 లో తీసుకున్న ₹1,06,325.66 కోట్ల వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సుల తిరిగి చెల్లింపు ఉంది.

రాష్ట్ర ప్రభుత్వం 2021–22 లో ఎటువంటి బడ్జెట్ కేటాయింపులు లేకుండా ₹ 2,812.79 కోట్లు ఖర్చు చేసింది. దీనికి సంబందించిన వివరాలు **పట్టిక 3.4** లో ఇవ్వడమైనది.

వివిధ ద్రవ్య సూచీల లక్ష్యాలను సాధించడంలో సమర్థమైన పన్నుల / ఇతర రాబడుల నిర్వహణ, ప్రభుత్వ వ్యయం కీలక పాత్ర పోషిస్తాయి. వాస్తవికంగా లేని ప్రతిపాదనల ఆధారంగా బడ్జెట్ కేటాయింపులు, పేలవమైన వ్యయ పర్యవేక్షణ వ్యవస్థ, పథకాలను అమలు పరచే సామర్థ్యంలో బలహీనత/బలహీనమైన అంతర్గత నియంత్రణలు వివిధ అభివృద్ధికారక అంశాలకు అవసరమైన దానికంటే తక్కువ కేటాయింపులు చేసేందుకు దారితీస్తాయి. కొన్ని శాఖలలో అధికంగా మిగుళ్లు ఏర్పడడం మూలంగా నిధుల అవసరమున్న ఇతర శాఖలు వాటికి దూరమౌతున్నాయి.

### 3.4.3 2021-22 లో మొత్తం కేటాయింపులు, వాస్తవ చెల్లింపులు మరియు మిగులు నిధుల సంగ్రహం

బడ్జెట్ కేటాయింపు, చెల్లింపు మరియు మిగులు/అదనపు వ్యయానికి సంబంధించి ఓటెడ్/ఛార్జ్డు అంశాల వారీగా సంక్షిప్త రూపం క్రింద **పట్టిక 3.2** లో ఇవ్వడమైనది.

**పట్టిక 3.2: 2021-22 ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపు, చెల్లింపు మరియు మిగులు/అదనపు వ్యయం**

**(₹ కోట్లలో)**

| మొత్తం బడ్జెట్ కేటాయింపు | | చెల్లింపులు | | మిగులు (-) / అధిక వ్యయం (+) | |
|---|---|---|---|---|---|
| ఓటెడ్ | ఛార్జ్డు | ఓటెడ్ | ఛార్జ్డు | ఓటెడ్ | ఛార్జ్డు |
| 2,26,276.60 | 1,46,169.27 | 1,75,750.73 | 1,42,701.30 | (-)50,525.87 | (-)3,467.97 |

***మూలం**: 2021-22 సంవత్సరపు వినిమయ పద్దులు*

### 3.4.4 ఛార్జ్డు మరియు ఓటెడ్ చెల్లింపులు

మిగులు/అదనపు వ్యయానికి సంబంధించి ఓటెడ్/ఛార్జ్డు అంశాల వారీగా గత ఐదు సంవత్సరాల వివరాలు **పట్టిక 3.3** లో ఇవ్వడమైనది.

**పట్టిక 3.3: గత ఐదు సంవత్సరాల కాలంలో చెల్లింపు మరియు మిగులు/అదనపు వ్యయాల వివరాలు**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | చెల్లింపులు | | మిగులు (-) /అధిక వ్యయం (+) | |
|---|---|---|---|---|
| | ఓటెడ్ | ఛార్జ్డు | ఓటెడ్ | ఛార్జ్డు |
| **2017-18** | 1,34,239.65 | 69,008.25 | (-) 33,512.20 | 46,054.63 |
| **2018-19** | 1,42,964.84 | 88,697.50 | (-) 73,951.20 | 62,566.03 |
| **2019-20** | 1,51,423.04 | 97,213.02 | (-) 66,725.06 | 67,082.27 |
| **2020-21** | 1,65,857.11 | 1,38,416.87 | (-) 56,003.14 | 1,04,760.28 |
| **2021-22** | 1,75,750.73 | 1,42,701.30 | (-) 50,525.87 | (-) 3,467.97 |

***మూలం**: ఆయా సంవత్సరాల వినిమయ పద్దులు.*

పై పట్టిక 3.3 ప్రకారం ఓటెడ్ విభాగంలో మిగుళ్ళు పునరావృతమవుతున్నాయని ఋజువవుతున్నది. ఐదేళ్ల కాలంలో 2021-22 సంవత్సరంలో మొదటిసారిగా ఛార్జ్డు విభాగంలో మిగులు ఉంది.

*అదనపు లేదా అనుబంధ గ్రాంట్ల కోసం ప్రతిపాదించవద్దని అన్ని శాఖలకు నిరంతరం మార్గనిర్దేశం చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. సిఎఫ్ఎంఎస్ సాఫ్ట్‌వేర్ యొక్క బడ్జెట్ మాడ్యూల్‌లో అవసరమైన ధృవీకరణలను చేర్చడం ద్వారా అటువంటి సందర్భాలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఆర్థిక శాఖ కూడా యోచిస్తోందని పేర్కొంది.*

## 3.5 బడ్జెటులో కేటాయించిన నిధుల వినియోగం

2017-18 సంవత్సరం నుంచి 2021-22 వరకు గల ఐదు సంవత్సరాల కాలానికి రాష్ట్ర ప్రభుత్వం యొక్క బడ్జెట్ నిధుల వినియోగం ***పటం 3.2*** లో ఇవ్వడమైనది.

పటం 3.2: 2017-18 నుండి 2021-22 వరకు బడ్జెట్ నిధుల వినియోగం




*మూలం: ఆయా సంవత్సరాల వినిమయ పద్దులు*

పటం 3.2 ద్వారా తెలుస్తున్నట్లుగా, బడ్జెట్ కేటాయింపు వినియోగం 2017-18 నుండి 2021-22 వరకు ఐదేళ్ల కాలంలో హెచ్చుతగ్గుల ధోరణిని చూపించింది. 2017-18, 2019-20 మరియు 2020-21 సంవత్సరాలకు సంబంధించి బడ్జెట్ కేటాయింపుల కన్నా నిధుల వినియోగం అధికంగా ఉండగా, 2018-19, 2021-22 సంవత్సరాలలో బడ్జెట్ వినియోగం తగ్గింది. పైన చూపిన గణాంకాలను పేరా 3.4.2 లో ఇచ్చిన విశ్లేషణతో పాటు చదవాల్సి ఉంటుంది.

2017-18, 2019-20 మరియు 2020-21 సంవత్సరాల్లో వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌ల (డబ్ల్యూ ఎం ఏ) తిరిగి చెల్లింపుల క్రింద బడ్జెట్ కేటాయింపులు అధికంగా జరిగాయి. దీని ఫలితంగా ఆ సంవత్సరాల్లో మొత్తం మీద అదనపు వ్యయం జరిగింది. 2018-19 మరియు 2021-22 సంవత్సరాలలో, రాష్ట్ర ప్రభుత్వం డబ్ల్యూ ఎం ఏ తిరిగి చెల్లించడానికి అనుబంధ కేటాయింపు సదుపాయాన్ని అందించింది, దీని ఫలితంగా ఆ సంవత్సరాల్లో అదనపు వ్యయం తగ్గింది.

## 3.6 బడ్జెటులోని వ్యత్యాసానికి అసంపూర్తి వివరణ/వివరణ ఇవ్వకపోవడం/పాక్షిక వివరణ ఇవ్వడం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ పి.ఏ.సి., 2013 జనవరిలో ఆమోదించిన ఈ కింది ప్రమాణాలనే వినిమయ పద్దుల మీద వ్యాఖ్యల కోసం పరిగణించడమైంది.

ప్రజా పద్దుల సంఘం (పి.ఏ.సి) నిర్దేశించిన పరిమితులు దాటి ఉప-పద్దు స్థాయిలో ఉన్న అధిక వ్యయం లేదా మిగుళ్ల మీద వ్యాఖ్యలను వినిమయ పద్దుల్లో చేర్చడం జరుగుతుంది.

| | |
|---|---|
| **మిగుళ్లు** | (ఎ) ఒకగ్రాంటు/అప్రోప్రియేషను క్రింద మొత్తంగా ఉన్న మిగులు మొత్తం కేటాయింపులో 5 శాతం కన్నా తక్కువగా ఉంటే ఏమీ వ్యాఖ్యానించాల్సిన అవసరం లేదు. అయితే, గ్రాంటు/అప్రోప్రియేషనుకు మొత్తం కేటాయింపు ₹ 500 కోట్లు అంత కన్నా ఎక్కువగా ఉన్న సందర్భాలలో, ఆ గ్రాంటు క్రింది ఉప పద్దులలో వేటిలో అయితే కేటాయింపులో 10 శాతం లేదా ₹ 100 లక్షలు ఈ రెండింటిలో అధికమైన దానిని మించి మిగులు/ అధిక వ్యయం ఉందో వాటిపై వ్యాఖ్యలను పొందుపరచాల్సి ఉంటుంది.<br>(బి) ఒకగ్రాంటు/అప్రోప్రియేషను క్రింద మొత్తంగా ఉన్న మిగులు, మొత్తం కేటాయింపులో అయిదు శాతం కన్నా ఎక్కువగా ఉన్నట్లైతే, ఆ గ్రాంటు క్రింది ఉపపద్దులలో వేటిలో అయితే కేటాయింపులో 10 శాతం లేదా ₹ 50 లక్షలు ఈ రెండింటిలో అధికమైన దానిని మించి మిగులు/అధిక వ్యయం ఉందో వాటిపై వ్యాఖ్యలను పొందుపరచాల్సి ఉంటుంది. |
| **అదనపు వ్యయం** | (ఎ) ఏదైనా ఒక గ్రాంటు/అప్రోప్రియేషను క్రింద ఒక్క రూపాయి అదనపు వ్యయం అయినా దానికి శాసనసభ క్రమబద్ధీకరణ అవసరం ఉంటుంది<br>(బి) విడిగా ఒక ఉపపద్దు క్రింద అధిక వ్యయం ₹ 25 లక్షలు, అంత కన్నా ఎక్కువ ఉన్నప్పుడు మాత్రమే ఆ ఉపపద్దు అధిక వ్యయం మీద వ్యాఖ్యలను పొందుపర్చడం జరుగుతుంది.<br>(సి) విడిగా ఒక ఉప పద్దు క్రింద మిగులు (అదనపు వ్యయం గ్రాంటు క్రింద), కేటాయింపులో 10 శాతం లేదా ₹ 50 లక్షలు ఈ రెండింటిలో అధికమైన దానిని మించి మిగులు ఉందో ఆ ఉపపద్దులో మిగులు మీద వ్యాఖ్యలను పొందుపరచాల్సి ఉంటుంది. |

ప్రధాన మహాగణకులు (ఏ & ఈ) ముసాయిదా వినిమయ పద్దులను శాఖలకు అందజేసి, ఉప పద్దు స్థాయిలో ఏర్పడిన అదనపు వ్యయం/మిగుళ్లకు కారణాలను/వివరణలను కోరడం జరిగింది. 2021-22 సంవత్సరానికి సంబంధించిన వినిమయ పద్దులను తనిఖీ చేసి అంతర్లీనంగా ఉన్న లెక్కల సమాచారాన్ని విశ్లేషించగా, బడ్జెట్ కేటాయింపులకు, ఖర్చుకు మధ్య ఉన్న తేడా విషయంలో నియంత్రణాధికారులు 92 శాతం కేసుల్లో వివరణలు అందజేయలేదని వెల్లడైంది. మొత్తం 96 గ్రాంట్లు/ అప్రోప్రియేషన్లకు గాను, 68 గ్రాంట్లు/అప్రోప్రియేషన్లకు సంబంధించి ప్రభుత్వ శాఖలకు చెందిన నియంత్రణాధికారులు వివరణలను సమర్పించలేదు. పద్దులలో ఉన్న మొత్తం ఉప పద్దుల సంఖ్య, కేటాయింపులతో పోలిస్తే ఖర్చులో తేడాలకు వివరణలు అవసరమైన ఉప పద్దుల సంఖ్య, తేడాలకు వివరణలు అందిన ఉప పద్దుల సంఖ్యలను ***పటం 3.3*** లో చూపడమైనది.

**పటం 3.3: బడ్జెటుతో పోలిస్తే తేడాలకు వివరణలు అందని ఉప పద్దులు**




***మూలం:*** *2021-22 సంవత్సరానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వినిమయ పద్దులు*

బడ్జెట్ కేటాయింపులు మరియు వాటి వినియోగానికి మధ్య తేడాలకు వివరణ లేకపోవడం, రాష్ట్ర బడ్జెట్‌పై శాసనసభ యొక్క పరిమితమైన నియంత్రణను సూచిస్తుంది.

*సంబంధిత శాఖల నుంచి అవసరమైన రిమార్కులను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది.*

## 3.7 బడ్జెటు, అకౌంటింగు ప్రక్రియ సమగ్రతపై వాఖ్యలు

### 3.7.1 చట్టపరమైన అధికారం లేకుండానే చేసిన ఖర్చులు

రాజ్యాంగంలోని అధికరణం 204 లోని నిబంధనలకు అనుగుణంగా ఆమోదించబడిన వినిమయ చట్టాన్ని అనుసరించి తప్ప ఇతరత్రా రాష్ట్ర సంచిత నిధి నుంచి ధనాన్ని తీసుకోరాదు. పునర్వినియమం, అనుబంధ గ్రాంట్ లేదా అప్రోప్రియేషన్ లేదా రాష్ట్ర ఆగంతుక నిధి నుండి అడ్వాన్స్ ద్వారా అదనపు నిధులను పొంది నిధులను కేటాయింపు చేసిన తర్వాత మినహా కొత్త పథకం/సేవపై ఖర్చులు చేయరాదు.

రాజ్యాంగంలోని అధికరణం 205(1)(ఏ) ప్రకారం, 'నూతన సేవ' అంటే నూతన కార్యకలాపం లేదా కొత్త తరహా పెట్టుబడితో పాటు కలుపుకొని, ఇంతకు ముందెప్పుడు రాష్ట్ర శాసన సభ దృష్టికి తీసుకురానటువంటి, నూతన విధాన నిర్ణయం వల్ల వచ్చే ఖర్చు. 'న్యూ ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ సర్వీస్' అంటే ఇప్పటికే ఉన్న కార్యకలాపం ముఖ్యమైన విస్తరణ వలన వచ్చు పెద్ద వ్యయం.

ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ మాన్యువల్ 2011 లోని పేరా 17.3.1, 17.6.1(సి) ప్రకారం, సాధారణంగా, నిధుల కేటాయింపు లేకుండా పునర్వినియమం ద్వారా అయినా, ఎట్టి పథకం/సేవపై ఖర్చు చేయకూడదు.

2021–22 సంవత్సరంలో బడ్జెట్ కేటాయింపులు లేకుండానే 19 కేసుల్లో (ఒక్కో కేసులో ₹ ఒక కోటి, అంతకు మించి) ₹ 2,812.79 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. గ్రాంట్ల వారీగా, బడ్జెట్ కేటాయింపులు (అసలు లేదా అనుబంధ కేటాయింపు) లేకుండానే ₹ ఒక కోటి, అంతకు మించి ఖర్చు జరిగిన కేసుల వివరాలు **పట్టిక 3.4** లో ఇవ్వడమైంది.

**పట్టిక 3.4: బడ్జెట్ కేటాయింపు ₹ కోటి లేదా అంతకంటే ఎక్కువ ఖర్చు చేసిన సందర్భాలు**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | గ్రాంటు సంఖ్య మరియు గ్రాంటు పేరు | కేసుల సంఖ్య | వ్యయం |
|---|---|---|---|
| 1 | IV – సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు | 1 | 5.50 |
| 2 | V – రెవెన్యూ నమోదు మరియు రిలీఫ్ | 2 | 1,006.11 |
| 3 | VIII – రవాణా పరిపాలన | 1 | 5.80 |
| 4 | IX – ఆర్థిక పరిపాలన, ప్రణాళిక, సర్వేలు మరియు గణాంకాలు | 6 | 1,523.05 |
| 5 | XI — రహదారులు, భవనములు మరియు ఓడ రేవులు | 1 | 18.11 |
| 6 | XII – పాఠశాల విద్య | 1 | 2.63 |
| 7 | XIV – నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణ | 1 | 7.03 |
| 8 | XVII – పురపాలన మరియు పట్టణాభివృద్ధి | 2 | 177.50 |
| 9 | XXVII – వ్యవసాయం | 1 | 3.55 |
| 10 | XXXIII – భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల | 1 | 29.23 |
| 11 | XXXIV – చిన్న తరహా నీటి పారుదల | 1 | 28.83 |
| 12 | XXXV – ఇంధనం | 1 | 5.45 |
| **మొత్తం** | | **19** | **2,812.79** |

*మూలం: 2021-22 సంవత్సరపు వినిమయ పద్దులు, 2021-22 సంవత్సరానికి పిఏజీ (ఏ & ఈ) ఏపీ కార్యాలయం సంకలనం చేసిన గ్రాంట్ తనిఖీ రిజిష్టర్లు.*

*గత సంవత్సరంతో పోలిస్తే, చట్ట బద్ధంకాని ఖర్చులలో తగ్గుదల ఉందని రాష్ట్ర ప్రభుత్వం తన సమాధానంలో పేర్కొంది. ఆడిట్ పరిశీలనను పరిగణనలోకి తీసుకుంటూ, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.*

2020–21లో ఎటువంటి బడ్జెట్ కేటాయింపులు లేకుండా ₹ 741.66 కోట్లు (వేస్ మరియు మీన్స్ అడ్వాన్సులు మినహా) వెచ్చించబడినందున, రాష్ట్ర ప్రభుత్వం యొక్క సమాధానం ఆమోదయోగ్యం కాదు. 2021–22లో, అంతకు ముందు సంవత్సరంతో పోల్చితే బడ్జెటు లేని ఖర్చు ₹ 2,071.13 కోట్లు పెరిగింది.

### 3.7.2 రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయంగా తప్పుగా వర్గీకరించడం

రాబడులు, వ్యయాలను తప్పుగా వర్గీకరించడం అనేది ఆర్థిక నివేదికల సమగ్రత మీద ఎంతో ప్రభావాన్ని చూపుతుంది. రాజ్యాంగంలోని అధికరణం 202 ప్రకారం, ప్రతి ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర ఉభయ సభల ముందు ఆ సంవత్సరానికి "వార్షిక ఆర్థిక నివేదిక" (లేదా "బడ్జెట్") గా పిలిచే రాష్ట్ర అంచనా రాబడులు మరియు ఖర్చుల ప్రకటనను ఉంచాలి. ఖర్చుల అంచనాలు 'ఛార్జ్ చేయబడినవి' (రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం శాసనసభ ఓటుకు సమర్పించబడని ఖర్చులు) మరియు 'ఓటు వేయబడిన' ఖర్చుల అంశాల క్రింద విడిగా వర్గీకరించబడ్డాయి. వార్షిక ఆర్థిక నివేదిక రెవెన్యూ ఖర్చు నుండి ఇతర ఖర్చును విడిగా చూపిస్తుంది.

రాష్ట్ర ఆర్థిక నియమావళిలో కేటాయింపులకు సంబంధించి ప్రాథమిక యూనిట్ల వర్గీకరణ చేయడమైంది. మూలధన ఆస్తుల సేకరణకు, ఇతర మూలధన వ్యయానికి నిర్దేశితమైన వివరణాత్మక పద్దులు అందులో ఉన్నాయి. వ్యయ ఉద్దేశ్యం మూలధన స్వభావం కలిగి ఉన్నట్లైతే దానిని సంబంధిత మూలధన పెద్ద పద్దుకు చెందిన వివరణాత్మక పద్దు క్రిందే వర్గీకరించాలి. ఐతే, రెవెన్యూ స్వభావానికి చెందిన మొత్తం ₹ 688.80 కోట్ల (చిన్న తరహా పనులు – ₹ 686.26 కోట్లు మరియు గ్రాంట్స్–ఇన్–

ఎయిడ్ – ₹ 2.54 కోట్లు) కు సంబంధించిన కేసులలో వాటిని మూలధన వివరణాత్మక పద్దుల క్రింద తప్పుగా వర్గీకరించడం జరిగింది.

రెవెన్యూ స్వభావం గల వ్యయాన్ని మూలధన వ్యయంగా వర్గీకరించడం వలన రెవెన్యూ వ్యయం/రెవెన్యూ లోటు తక్కువచేసి చూపడం జరిగింది.

రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయంగా (ప్రతీ సందర్భంలో ₹ ఒక కోటి అంతకంటే ఎక్కువ) తప్పుగా వర్గీకరించిన కేసుల వివరాలను గ్రాంట్ల వారీగా **పట్టిక 3.5** లో వివరించడమైంది.

**పట్టిక 3.5: 2021-22 సంవత్సరంలో రెవెన్యూ వ్యయాన్ని మూలధన వ్యయం (ప్రతీ సందర్భంలో ₹ ఒక కోటి అంతకన్నా ఎక్కువ) గా పరిగణించి వర్గీకరించిన కేసుల వివరాలు గ్రాంట్ల వారీగా**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | గ్రాంటు సంఖ్య మరియు గ్రాంటు పేరు | వ్యయం |
|---|---|---|
| 1 | **XI – రహదారులు భవనములు మరియు ఓడ రేవులు** | |
| | ఎ. 5054-04-337-06-18-270 | 2.00 |
| 2 | **XVII – పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి** | |
| | ఎ. 4217-60-051-03-10-310 | 2.05 |
| 3 | **XXXIII – భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల** | |
| | ఎ. 4700-01-120-11-27-270 | 391.15 |
| | బి. 4700-01-133-11-26-270 | 14.80 |
| | సి. 4700-01-135-11-26-270 | 48.86 |
| | డి. 4700-01-137-11-26-270 | 161.04 |
| | ఇ. 4700-01-147-11-28-270 | 8.34 |
| | ఎఫ్. 4700-01-157-11-27-270 | 19.43 |
| | జి. 4700-01-158-11-26-270 | 14.72 |
| | హెచ్. 4700-01-161-11-26-270 | 3.90 |
| | ఐ. 4700-01-181-11-27-270 | 4.01 |
| | జె. 4701-03-173-11-26-270 | 4.50 |
| 4 | **XXXIV – చిన్న తరహా నీటి పారుదల** | |
| | ఎ. 4702-00-101-11-12-270 | 9.89 |
| | బి. 4702-00-101-11-15-270 | 1.12 |

***మూలం:*** *పీఏజీ (ఏ &ఈ) ఆంధ్రప్రదేశ్ కార్యాలయం సంకలనం చేసిన 2021-22 సంవత్సరపు వినిమయ పద్దులు మరియు గ్రాంట్ ఆడిట్ రిజిస్టర్స్*

పట్టిక 3.5లో చూపినట్లుగా రెవెన్యూ వ్యయాన్ని, మూలధన వ్యయంగా తప్పుగా వర్గీకరించిన కేసులు మొత్తం కలిపి ₹ 670.93 కోట్లు, గ్రాంటు XXXIII – భారీ, మధ్య తరహా నీటి పారుదల నందు చోటు చేసుకున్నాయి.

రెవెన్యూ వ్యయాన్ని, మూలధన వ్యయంగా గత ఏడాది (₹ 147.98 కోట్లు ) కన్నా ₹ 540.82 కోట్లు మేర అధికంగా తప్పుగా వర్గీకరించడం జరిగింది.

## 3.8 అనుబంధ బడ్జెటు – విలువ

రాజ్యాంగంలోని అధికరణం 205 ప్రకారం, వినిమయ చట్టం ద్వారా కల్పించబడిన సంవత్సరానికి సంబంధించిన అనుబంధ లేదా అదనపు గ్రాంట్ లేదా అప్రోప్రియేషన్‌ను ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో (i) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ఖర్చు పెట్టాల్సిన నూతన పథకాలపై వ్యయం; (ii) చాలని కేటాయింపులు; (iii) నూతన వ్యయం కానీ సాంకేతికంగా "నూతన

పథకాలపై కానీ వ్యయం" కానివి మరియు (iv) తొలగించిన కేటాయింపుల కోసం చేయవచ్చు కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం గడువు ముగిసిన తర్వాత చేయరాదు.

అటువంటి అదనపు వ్యయం తప్పనిసరి అని గుర్తించినప్పుడు మరియు రీ-అప్రోప్రియేషన్ ద్వారా అదనపు మొత్తాన్ని పొందడానికి గ్రాంట్‌లోని పొదుపులను ప్రభావితం చేసే అవకాశం లేనప్పుడు, సంబంధిత శాఖలోని కార్యదర్శి అనుబంధ లేదా అదనపు గ్రాంట్ లేదా అప్రోప్రియేషన్ కోసం ఆర్థిక శాఖకు ప్రతిపాదిస్తారు. ముందుగా ఊహించని అనుబంధ లేదా అదనపు గ్రాంట్ లేదా అప్రోప్రియేషన్ ద్వారా కేటాయిపు కోసం ఎదురుచూడలేని అర్హత ఉన్న కేసులలో, రాజ్యాంగం మరియు సంబంధిత నిబంధనల ప్రకారం ఆగంతుక నిధి నుండి అడ్వాన్స్‌లు మంజూరు చేయవచ్చు. అలా మంజూరు చేయబడిన అడ్వాన్స్‌లను అనుబంధ గ్రాంట్ లేదా అప్రోప్రియేషన్ ద్వారా క్రమబద్ధీకరించి ఆకస్మిక నిధికి తిరిగి చెల్లించాలి.

### 3.8.1 అవాస్తవిక బడ్జెట్ అంచనాల కారణంగా అదనపు అనుబంధ గ్రాంటు

ఆంధ్రప్రదేశ్ బడ్జెటు మాన్యువల్ లోని పేరా 13.7.1 ప్రకారం, సాధారణంగా ప్రస్తుత సంవత్సరంలో ఉన్న లేదా బడ్జెట్ సంవత్సరంలో ఊహించని ఏవైనా అసాధారణ పరిస్థితులను అనుమతించిన తర్వాత, ప్రస్తుత సంవత్సరం సవరించిన అంచనాలను తదుపరి సంవత్సరం బడ్జెట్ అంచనాలు అనుసరించాలి.

2021-22 సంవత్సరంలో, ₹ 2,34,657.40 కోట్ల వాస్తవ కేటాయింపులకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం ₹ 1,37,788.47 కోట్ల అనుబంధ కేటాయింపులను చేసింది. అనుబంధ కేటాయింపులలో ₹ 1,06,205.59 కోట్లు (మొత్తం సప్లిమెంటరీ ప్రొవిజన్‌లో 77 శాతం) మొత్తం వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌ల (డబ్ల్యూఎంఏ) చెల్లింపుల కోసం కేటాయించడం జరిగింది.

డబ్ల్యూఎంఏ అనేది రాబడులు, వ్యయాల మధ్య తాత్కాలిక అసమతుల్యతను తీర్చడానికి ఒక సదుపాయం, రాబడులలో అంతరాన్ని తీర్చడానికి రాష్ట్రానికి సహాయపడుతుందని భావించడమైనది. ప్రస్తుత సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వం 139 రోజుల పాటు డబ్ల్యుఎమ్ఏను ఆశ్రయించింది, 164 రోజుల పాటు ఓవర్‌డ్రాఫ్ట్ సదుపాయాన్ని వినియోగించింది. ఇది పేలవమైన నగదు నిర్వహణ సామర్థ్యాన్ని అలాగే రాబడులు, వ్యయాల యొక్క అవాస్తవ అంచనాను సూచిస్తుంది.

2017-18 నుండి 2021-22 సంవత్సరాలలో వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌ల తిరిగి చెల్లింపునకు కేటాయించిన అసలు మరియు అనుబంధ అంచనాలు, వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌ల తిరిగి చెల్లింపుల వివరాలు **పట్టిక 3.6** లో ఇవ్వడమైనది.

**పట్టిక 3.6: వేస్ అండ్ మీన్స్ అడ్వాన్స్‌ల అంచనాలు మరియు తిరిగి చెల్లింపుల వివరాలు**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | డబ్ల్యూఎంఏ తిరిగి చెల్లింపులు (పెరుగుదల శాతం) | మొత్తం కేటాయింపు | | | డబల్యూఎంఏ చెల్లింపునకు కేటాయించిన మొత్తం | |
|---|---|---|---|---|---|---|
| | | అసలు | అనుబంధ కేటాయింపు | అసలులో అనుబంధ కేటాయింపు శాతం | అసలు | అనుబంధ కేటాయింపు |
| **2017-18** | 45,630.29 (56.51) | 1,65,769.71 | 24,935.76 | 15.04 | 1,500 | 0 |
| **2018-19** | 59,729.01 (30.90) | 1,93,924.00 | 49,123.51 | 25.33 | 1,500 | 0 |
| **2019-20** | 60,740.83 (1.69) | 2,32,287.00 | 15,991.85 | 6.88 | 0 | 0 |
| **2020-21** | 1,04,539.24 (72.11) | 2,28,734.15 | 26,782.39 | 11.71 | 0 | 0 |
| **2021-22** | 1,06,325.66 (1.71) | 2,34,657.40 | 1,37,788.47 | 58.72 | 0 | 1,06,204.59 |

***గమనిక :** కుండలీకరణాల్లోని గణాంకాలు మునుపటి సంవత్సరం కంటే పెరుగుదలను చూపుతున్నాయి*

2017-18 నుండి 2021-22 మధ్య కాలంలో డబ్ల్యూఎంఏ తిరిగి చెల్లింపులో పెరుగుదల ఉంది. దీని ప్రకారం, సంవత్సరాలుగా ఉపయోగించుకున్న డబ్ల్యూఎంఏ యొక్క సరళి ఆధారంగా అనుబంధ అంచనాలలో కాకుండా వాస్తవ అంచనాలలోనే డబ్ల్యూఎంఏ చెల్లింపులకు నిధులను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి ఉండవలసియుంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం 2019-20 నుండి 2021-22 వరకు డబ్ల్యూఎంఏ చెల్లింపునకు అసలు అంచనాలలో ఎటువంటి

కేటాయింపులను చేయలేదు. తెలిసిన వ్యయాలు కూడా తదుపరి అనుబంధ కేటాయింపులలో పొందుపరచుటకు ప్రధాన బడ్జెట్‌లో అణచివేయడం జరిగింది. అనుబంధ బడ్జెట్ సాధారణంగా ఊహించని ఖర్చులు లేదా ప్రజా ప్రయోజనం కోసం చేపట్టిన పథకాల కోసం అయి ఉండాలి.

రాష్ట్ర శాఖలు వాస్తవిక అంచనాలను రూపొందించలేదని ఎక్కువ మొత్తంలో ఉన్న అనుబంధ కేటాయింపులు సూచిస్తునాయి. ఇంకా, ఆర్థిక సంవత్సరంలో ప్రధాన బడ్జెట్‌తో పాటు డబ్ల్యూఎంఏ వంటి తెలిసిన వ్యయం కోసం కూడా అనుబంధ కేటాయింపుల ప్రక్రియ బడ్జెట్ కేటాయింపుల మాన్యతను తగ్గిస్తుంది.

### 3.8.2 వినియోగించని అనుబంధ కేటాయింపు

వినియోగించకుండా మిగిలిపోయిన అనుబంధ కేటాయింపులకు సంబంధించిన గ్రాంట్ల వివరాలు **పట్టిక** 3.7 లో ఇవ్వడమైంది, అటువంటి అనుబంధ కేటాయింపులు వినియోగించని సందర్భాలు వివరాలు **అనుబంధం** 3.1 లో ఇవ్వడమైంది.

**పట్టిక 3.7: వినియోగించని అనుబంధ కేటాయింపులకు (₹ ఒక కోటి అంతకు మించి) సంబంధించిన గ్రాంట్ల వివరాలు**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | గ్రాంటు స్వభావం | కేసుల సంఖ్య | తొలి బడ్జెట్ | అనుబంధ బడ్జెట్ | మొత్తం గ్రాంటు | వ్యయం | వినియోగించని అనుబంధ గ్రాంటు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | రెవెన్యూ (వోటెడ్) | 34 | 1,38,926.40 | 17,932.50 | 1,56,858.90 | 1,21,388.00 | 12,755.64 |
| 2 | రెవెన్యూ (ఛార్జ్ డు) | 2 | 22,770.19 | 1,398.40 | 24,168.59 | 22,197.53 | 1,398.40 |
| 3 | మూలధన (వోటెడ్) | 23 | 27,109.69 | 4,614.08 | 31,723.77 | 14,422.25 | 2,730.98 |
| 4 | మూలధన (ఛార్జ్ డు) | 1 | 32.05 | 142.75 | 174.80 | 145.07 | 29.73 |
| 5 | ఋణాలు (వోటెడ్) | 3 | 486.47 | 613.76 | 1,100.23 | 767.92 | 282.41 |
| 6 | ప్రజా ఋణం ఛార్జ్ డు ( పీ డీ సీ) | 1 | 15,502.85 | 1,06,204.60 | 1,21,707.45 | 1,20,246.10 | 1,461.37 |
| **మొత్తం** | | **64** | **2,04,827.65** | **1,30,906.09** | **3,35,733.74** | **2,79,166.87** | **18,658.53** |

***మూలం:*** *2021-22 సంవత్సరపు వినిమయ పద్దులు*

మొత్తం ₹ 1,30,906.09 కోట్ల అనుబంధ కేటాయింపునకు గాను, ₹ 18,658.53 కోట్లను (14.25 శాతం) వినియోగించలేదని తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం, ఈ కేటాయించిన నిధులను సరైన రీతిలో వినియోగించలేకపోవడానికి గల కారణాలను పరిశీలించి తగిన దిద్దుబాటు చర్యలు తీసుకోవలసి ఉంది.

*అదనపు అనుబంధ గ్రాంట్లు ప్రతిపాదించవద్దని ఆర్థిక శాఖ అన్ని శాఖలకు నిరంతరం మార్గదర్శకం ఇస్తునట్లు ఆర్థిక శాఖ పేర్కొంది.*

### 3.8.3 అనవసరంగా చేసిన / సరిపోని అనుబంధ గ్రాంట్లు

₹ ఒక కోటి అంతకు మించి అనవసరంగా చేసిన/సరిపోని అనుబంధ కేటాయింపుల వివరాలను ***పటం 3.4*** లో వివరించడమైంది.

**పటం 3.4: అనవసరమైన/సరిపోని అనుబంధ కేటాయింపులు**




***మూలం**: 2021–22 సంవత్సరపు వినిమయ పద్దులు*

అనవసరంగా చేసిన/సరిపోని అనుబంధ కేటాయింపుల వివరాలను వరుసగా ***అనుబంధం 3.2*** మరియు ***అనుబంధం 3.3*** లో చూపడమైనది.

అంతే కాకుండా, మొత్తం కేటాయింపు ( ₹ 30,612.27 కోట్లు) అవసరాలకు (₹ 33,990.58 కోట్లు) అనుగుణంగా లేదు కనుక అదనంగా ఇచ్చిన ₹ 6,880.74 కోట్ల అనుబంధ గ్రాంటు చాలినంతగా లేదని తెలుస్తోంది.

*వాస్తవిక గణాంకాలను అంచనా వేసేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం తెలపడమైనది.*

## 3.9 పునః కేటాయింపులు

పునఃకేటాయింపులు అంటే అదే గ్రాంటులో అదే విభాగం (అనగా మూలధన, రెవెన్యూ లేదా లోన్లు) క్రింద మిగుల్లను ఒక పథకం/యూనిట్ నుండి మరొక దానికి బదిలీ చేయడం కోసం ఉద్దేశించినవి.

2021–22 సంవత్సరానికి సంబంధించి పునః కేటాయింపుల వివరాలను ***పటం 3.5*** లో చూపడమైంది.

**పటం 3.5: బడ్జెట్ మొత్తంలో పునః కేటాయింపులు**




***మూలం**: 2021–22 సంవత్సరపు వినిమయ పద్దులు, పీఏజీ (ఏ &ఈ) ఆంధ్రప్రదేశ్ కార్యాలయం 2021–22 సంవత్సరానికి సంకలనం చేసిన గ్రాంట్ ఆడిట్ రిజిస్టర్స్*

### 3.9.1 అనవసరంగా/అదనపు/ సరిపోని విధంగా చేసిన పునః కేటాయింపులు

అనవసరంగా/అధికంగా/సరిపోని విధంగా చేసిన పునః కేటాయింపులు వివరాలను వరుసగా ***అనుబంధం 3.4, అనుబంధం 3.5*** మరియు ***అనుబంధం 3.6*** లలో చూపడమైనది.

అధికంగా లేదా అనవసరంగా చేసిన పునః కేటాయింపుల వివరాలను గ్రాంట్ల వారీగా **పట్టిక 3.8** లో వివరించడమైంది.

**పట్టిక 3.8: అనవసరంగా లేదా అధికంగా చేసిన పునః కేటాయింపుల కేసులు**

(₹ కోట్లలో)

| గ్రాంటు సంఖ్య మరియు గ్రాంటు పేరు | కేసుల సంఖ్య | తొలి బడ్జెట్ | అనుబంధ బడ్జెట్ | పునః కేటాయింపు | నికర కేటాయింపు | వ్యయం | అనవసరమైన / అదనపు పునః కేటాయింపులు |
|---|---|---|---|---|---|---|---|
| II – గవర్నరు మరియు మంత్రి మండలి | 1 | 31.09 | 0.00 | 2.58 | 33.67 | 21.83 | 2.58 |
| IX – ఆర్థిక పాలన, ప్రణాళిక, సర్వేలు, మరియు గణాంకాలు | 5 | 1,260.09 | 101.36 | 475.59 | 1,837.04 | 1,206.98 | 438.87 |
| XII – పాఠశాల విద్య | 3 | 113.01 | 4.35 | 20.83 | 138.19 | 126.88 | 7.13 |
| XVI – వైద్య మరియు ఆరోగ్యం | 1 | 0.00 | 14.29 | 110.30 | 124.59 | 0.00 | 110.30 |
| XXVII – వ్యవసాయం | 1 | 43.13 | 0.00 | 1.75 | 44.88 | 14.75 | 1.75 |
| XXXIII – భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల | 2 | 170.83 | 1.92 | 4.58 | 177.33 | 166.53 | 4.58 |
| **మొత్తం** | **13** | **1,618.15** | **121.92** | **615.63** | **2,355.70** | **1,536.97** | **565.21** |

***మూలం:*** *2021-22 సంవత్సరపు వినిమయ పద్దులు, పీఏజీ (ఏ &ఈ) ఆంధ్రప్రదేశ్ కార్యాలయం 2021-22 సంవత్సరానికి సంకలనం చేసిన గ్రాంట్ తనిఖీ రిజిస్టర్లు.*

పట్టిక 3.8 నుండి, 13 కేసులలో, ₹ 565.21 కోట్ల పునః కేటాయింపులు అనవసరంగా/అదనంగా చేసినట్టు తెలుస్తోంది. ఇంకా, నాలుగు కేసులలో ఖర్చు (₹ 7,012.95 కోట్లు) కు తగ్గ నికర కేటాయింపు (₹ 3,433.53 కోట్లు) లేనందున, ₹ 2,912.84 కోట్ల పునః కేటాయింపు (₹ ఒక కోటి కి మించి) సరిపోలేదు (**అనుబంధం 3.6**).

*రీ-అప్రోప్రియేషన్ ఉత్తర్వులను జారీ చేసేటప్పుడు అదనపు వ్యయం, మిగులుకు గల కారణాలను స్పష్టంగా మరియు పూర్తిగా పొందుపరచడానికి అన్ని శాఖాధికారులకు, ఆర్థిక నిర్వహణ యూనిట్లకు మార్గదర్శకాలను జారీ చేసిందని ఆర్థిక శాఖ బదులిచ్చింది. అంతేకాకుండా, 2022-23 ఆర్థిక సంవత్సరంలో కూడా అదే సూచనలను పునరుద్ఘాటించామని సహేతుక కారణాలను ఇవ్వకపోతే ఎటువంటి పునః కేటాయింపు ఉత్తర్వులను రూపొందించకూడదని సిఎఫ్ఎంఎస్ లోని బడ్జెట్ మాడ్యూల్‌లో అవసరమైన ధృవీకరణలు అభివృద్ధి చేయదమైనది అని కూడా శాఖ పేర్కొంది.*

### 3.9.2 మిగుళ్ళ కన్నా అధిక మొత్తాన్ని సరెండరు చేయడం

ఆరు గ్రాంట్లలో, ₹ 3,797.91 కోట్ల మిగుళ్ళకు గాను, ₹ 3,916.68 కోట్ల మొత్తం సరెండరు చేయడమైనది. ఫలితంగా **పట్టిక 3.9** లో వివరించినట్లు ₹ 118.77 కోట్ల అదనంగా సరెండరు చేయడమైనది (ప్రతి సందర్భంలో ₹ ఒక కోటి లేదా అంతకు మించి).

**పట్టిక 3.9: 2021-22 సంవత్సరంలో మిగుళ్ళ కన్నా ఎక్కువ మొత్తాన్ని సరెండరు చేయడం**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | గ్రాంటు/అప్రోప్రియేషన్ సంఖ్య, పేరు | మొత్తం గ్రాంటు/ అప్రోప్రియేషన్ | మిగుళ్ళు | సరెండరు చేసిన మొత్తము | అదనంగా సరెండరు చేసిన మొత్తము |
|---|---|---|---|---|---|
| రెవెన్యూ – ఓటు చేసినది | | | | | |
| 1 | I – రాష్ట్ర శాసనసభ | 108.33 | 7.37 | 7.97 | 0.60 |
| 2 | IV – సాధారణ పరిపాలన మరియు ఎన్నికలు | 834.01 | 74.14 | 84.02 | 9.88 |
| 3 | X -హోమ్ పరిపాలన | 7,264.43 | 521.25 | 522.34 | 1.09 |
| 4 | XXXIII – భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల | 1,628.30 | 91.29 | 96.38 | 5.09 |
| 5 | XXXV – ఇంధనం | 14,006.56 | 3,103.16 | 3,205.14 | 101.98 |

| రెవెన్యూ ఛార్జ్ చేసినది | | | | | |
|---|---|---|---|---|---|
| 6 | I – రాష్ట్ర శాసనసభ | 2.74 | 0.70 | 0.83 | 0.13 |
| | **మొత్తం** | **23,844.37** | **3,797.91** | **3,916.68** | **118.77** |

***మూలం:** 2021-22 సంవత్సర వినిమయ పద్దులు*

*భవిష్యత్తులో ఇలాంటి సందర్భాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.*

### 3.9.3 ముందుగా ఊహించిన మిగుళ్ళను అప్పగించకపోవడం

బడ్జెటు మాన్యువల్ లోని పేరా 17.2.2 ప్రకారం, డిస్బర్సింగ్ లేదా నియంత్రణాధికారులు తమ ఆధీనంలో ఉన్న గ్రాంట్లలో ఏర్పడే మిగుళ్లను ఇతర పద్దులలో ఊహించని అదనపు ఖర్చుల కోసం గాని సాధారణంగా వచ్చే ఏడాది అంచనాలలో పొందుపరిచే నూతనంగా చేయు ఖర్చుల కోసం గాని వారి వద్ద రిజర్వులో ఉంచరాదు. అట్టి మిగుళ్ల మొత్తాలను వెంటనే ఆర్థిక శాఖకు సంబంధిత పరిపాలన శాఖ ద్వారా పొదుపులు ఎలా ఏర్పడ్డాయో పూర్తి వివరణతో సహా అప్పగించవలసి ఉంటుంది. గ్రాంట్లు మరియు అప్రోప్రియేషన్లలో మిగుళ్లు, వాటిని అప్పగించడంపై చేపట్టిన సమీక్షలో 30 కేసులలో మొత్తం ₹ 38,955.27 కోట్ల మిగుళ్ళకు గాను ₹ 29,221.75 కోట్లు మాత్రమే సరెండరు చేశారని, ₹ 9,733.52 కోట్ల మిగులు నిల్వలు సరెండరు చేయలేదని వెల్లడైంది. సరెండరు చేయని మిగుళ్ళ వివరాలను గ్రాంట్ల స్వభావ వివరాలను **పట్టిక 3.10** లో వివరించడమైంది.

**పట్టిక 3.10: మిగుళ్ళను సరెండరు చేయని గ్రాంట్లు/అప్రోప్రియేషన్ల సంఖ్య**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | గ్రాంటు స్వభావం | కేసుల సంఖ్య | మొత్తం గ్రాంటు/ అప్రోప్రియేషన్ | మిగుళ్లు | సరెండరు చేసిన మిగుళ్ళు | సరెండరు చేయని మిగుళ్ళు |
|---|---|---|---|---|---|---|
| 1 | రెవెన్యూ (ఓటెడ్) | 22 | 1,25,015.59 | 28,899.60 | 21,460.56 | 7,439.04 |
| 2 | మూలధన (ఓటెడ్) | 3 | 12,572.95 | 6,518.34 | 6,306.99 | 211.35 |
| 3 | అప్పులు (చార్జెడ్) | 2 | 295.04 | 106.50 | 57.20 | 49.30 |
| 4 | రెవెన్యూ (చార్జెడ్) | 2 | 24,154.84 | 1,969.46 | 4.06 | 1,965.40 |
| 5 | పి డి సి | 1 | 1,21,707.44 | 1,461.37 | 1,392.94 | 68.43 |
| | **మొత్తం** | **30** | **2,83,745.86** | **38,955.27** | **29,221.75** | **9,733.52** |

***మూలం:** 2021-22 సంవత్సర వినిమయ పద్దులు*

మొత్తం 30 కేసులలో, 23 కేసులలో (ఒక కోటి కంటే ఎక్కువ) ₹ 9,730.15 కోట్లు తిరిగి సరెండరు చేయని మిగుళ్ళు ఉన్నాయి. వాటి వివరాలు **అనుబంధం 3.7** లో ఇవ్వడమైనది.

*ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు వేచి ఉండకుండా, మిగుళ్లు ఉంటే వెంటనే నివేదించాలని అన్ని శాఖలకు అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.*

## 3.10 గ్రాంట్లు/అప్రోప్రియేషన్లలో పెద్ద మొత్తంలో పునరావృతమౌతున్న మిగుళ్లు

2021-22 సంవత్సరంలో భారీగా మిగుళ్లు ఉన్నాయి, ఈ సంవత్సరానికి సంబంధించి 96 గ్రాంట్లు/అప్రోప్రియేషన్లకు గాను 40 గ్రాంట్లు/అప్రోప్రియేషన్లలో బడ్జెట్ కేటాయింపులో 50 శాతం లేదా అంతకన్నా తక్కువ వినియోగించడమైనది. మిగుళ్ళ ఆధారంగా వర్గీకరించిన గ్రాంట్లు/అప్రోప్రియేషన్ల సంఖ్య విస్తరణ ఈ క్రింది విధంగా ఉంది.

**పటం 3.6: బడ్జెట్ కేటాయింపుల వినియోగం**




***మూలం**: 2021-22 సంవత్సర వినిమయ పద్దులు*

మొత్తం 96 గ్రాంట్లు/అప్రోప్రియేషన్లకు గాను 71 గ్రాంట్లు/అప్రోప్రియేషన్లలో బడ్జెట్ కేటాయింపులో 10 శాతం కన్నా ఎక్కువ మిగుళ్లు ఏర్పడ్డాయని పటం 3.6 నుండి తెలుస్తోంది. మూడు గ్రాంట్లు/అప్రోప్రియేషన్లకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులు లేకున్నా వ్యయం జరిగింది.

బడ్జెట్ కేటాయింపులలో 50 శాతం లేదా అంతకంటే తక్కువ మాత్రమే ఖర్చు చేసిన 40 గ్రాంట్లు/అప్రోప్రియేషన్లలో గత ఐదు సంవత్సరాల (2017-18 నుండి 2021-22)లోని కనీసం నాలుగేళ్లలో, 23 గ్రాంట్లలో ఈ విధమైన తక్కువ వినియోగం నమోదైంది. ఇది వ్యవస్థాగత లోపాన్ని సూచిస్తోంది. కావున ప్రభుత్వం దీనికి సంబంధించి ఒక సమీక్షను జరిపి సత్వరమే దిద్దుబాటు చర్యలను చేపట్టవలసి ఉంది. ఈ 40 గ్రాంట్లకు సంబంధించి గత ఐదు సంవత్సరాల కాలం 2017-18 నుండి 2021-22 వరకు బడ్జెట్ కేటాయింపుల వినియోగాన్ని **పట్టిక 3.11** లో ఇవ్వడమైనది.

**పట్టిక 3.11: బడ్జెట్ కేటాయింపులో 50 శాతం లేదా అంతకన్నా తక్కువగా ఉపయోగించిన గ్రాంట్లు / అప్రోప్రియేషన్లు**

| గ్రాంట్ల వివరాలు | | | | బడ్జెట్ కేటాయింపు వినియోగం (శాతంలో) | | | | | (₹ కోట్లలో) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | గ్రాంట్ సంఖ్య | | విభాగము | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | సంవత్సరాల సంఖ్య | బడ్జెట్ 2021-22 | 2021-22లో అయిన ఖర్చు |
| **1** | III | న్యాయ పాలన | సివి | 38.90 | 28.82 | 37.67 | 15.26 | 24.97 | 5 | 52.00 | 12.98 |
| **2** | VII | వాణిజ్య పన్నుల పాలన | సివి | 2.10 | 5.18 | 1.08 | 7.71 | 0.00 | 5 | 3.00 | 0.00 |
| **3** | VIII | రవాణా పాలన | సివి | 36.91 | 2.58 | 13.50 | 31.93 | 4.96 | 5 | 139.66 | 6.92 |
| **4** | XI | రోడ్లు, భవనాలు మరియు ఓడ రేవులు | ఆర్ సి | 15.69 | 0.00 | 17.34 | 11.09 | 18.70 | 5 | 5.00 | 0.94 |
| **5** | XI | రోడ్లు, భవనాలు మరియు ఓడ రేవులు | సివి | 25.05 | 24.89 | 33.78 | 37.86 | 31.63 | 5 | 2623.17 | 829.58 |
| **6** | XVI | వైద్యం, ఆరోగ్యం | ఆర్‌సి | 0.00 | 0.00 | 47.37 | 0.00 | 10.55 | 5 | 0.11 | 0.01 |
| **7** | XVI | వైద్యం, ఆరోగ్యం | సివి | 36.21 | 30.10 | 7.65 | 21.17 | 42.72 | 5 | 2687.11 | 1147.90 |
| **8** | XXIV | మైనారిటీ సంక్షేమం | సివి | 0.00 | 1.77 | 6.94 | 0.00 | 7.29 | 5 | 16.47 | 1.20 |
| **9** | XXV | స్త్రీ, శిశు, దివ్యాంగుల సంక్షేమం | సివి | 41.85 | 22.52 | 10.76 | 7.12 | 4.05 | 5 | 537.69 | 21.79 |
| **10** | XXXVIII | పౌర సరఫరాల పాలన | సివి | 0.00 | 0.00 | 50.00 | 0.00 | 13.98 | 5 | 2.30 | 0.32 |
| **11** | XI | రోడ్లు, భవనాలు మరియు ఓడ రేవులు | సిసి | 3.85 | 50.68 | 44.36 | 0.00 | 40.81 | 4 | 2.50 | 1.02 |

| గ్రాంట్ల వివరాలు | | | | బడ్జెట్ కేటాయింపు వినియోగం (శాతంలో) | | | | | (₹ కోట్లలో) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | గ్రాంట్ సంఖ్య | | విభాగము | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 | సంవత్సరాల సంఖ్య | బడ్జెట్ 2021-22 | 2021-22లో అయిన ఖర్చు |
| 12 | XIV | నైపుణ్యాభివృద్ధి శిక్షణ | సివి | 88.40 | 13.54 | 28.17 | 22.44 | 44.23 | 4 | 163.40 | 72.27 |
| 13 | XV | క్రీడలు మరియు యువజన సేవలు | సివి | 29.77 | 18.88 | 47.62 | 93.34 | 27.67 | 4 | 60.88 | 16.85 |
| 14 | XVII | పుర పాలన మరియు పట్టణాభివృద్ధి | సివి | 25.25 | 62.36 | 31.93 | 21.88 | 35.38 | 4 | 1464.50 | 518.20 |
| 15 | XIX | సమాచార, పౌర సంబంధాలు | సివి | 99.67 | 0.00 | 0.00 | 32.46 | 26.78 | 4 | 1.00 | 0.27 |
| 16 | XXVII | వ్యవసాయం | సివి | 70.35 | 46.87 | 22.02 | 11.59 | 47.73 | 4 | 427.91 | 204.25 |
| 17 | XXVIII | పశు సంవర్ధక మరియు మత్స్య | సివి | 59.74 | 43.46 | 14.94 | 21.44 | 14.26 | 4 | 235.19 | 33.53 |
| 18 | XXXII | గ్రామీణాభివృద్ధి | సివి | 99.22 | 25.00 | 0.00 | 0.00 | 0.00 | 4 | 50.00 | 0.00 |
| 19 | XXXIII | భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల | ఆర్ సి | 100.00 | 33.33 | 0.00 | 0.00 | 0.00 | 4 | 0.06 | 0.00 |
| 20 | XXXIII | భారీ మరియు మధ్య తరహా నీటి పారుదల | సివి | 42.83 | 51.73 | 32.69 | 35.61 | 48.78 | 4 | 12278.95 | 5989.46 |
| 21 | XXXIV | చిన్న తరహా నీటి పారుదల | సిసి | 76.23 | 0.00 | 22.45 | 0.00 | 6.25 | 4 | 0.96 | 0.06 |
| 22 | XXXVI | పరిశ్రమలు మరియు వాణిజ్యం | సివి | 23.48 | 40.52 | 32.98 | 556.68 | 12.22 | 4 | 1541.37 | 188.34 |
| 23 | XXXVIII | పౌర సరఫరాల పాలన | ఆర్ వి | 93.68 | 19.00 | 11.24 | 2.26 | 21.36 | 4 | 3698.30 | 789.92 |
| 24 | IV | సాధారణ పాలన మరియు ఎన్నికలు | సివి | 84.62 | 39.60 | 26.98 | 52.02 | 13.45 | 3 | 11.08 | 1.49 |
| 25 | IX | ఆర్థిక పాలన, ప్రణాళికా సర్వేలు మరియు గణాంకాలు | యల్ వి | 47.95 | 161.70 | 7.90 | 494.66 | 24.27 | 3 | 65.03 | 15.78 |
| 26 | X | హోమ్ పాలన | సివి | 59.03 | 21.61 | 59.62 | 27.29 | 47.07 | 3 | 590.69 | 278.05 |
| 27 | XIII | ఉన్నత విద్య | సివి | 65.19 | 27.01 | 60.27 | 16.40 | 47.23 | 3 | 407.67 | 192.54 |
| 28 | XX | శ్రామిక మరియు ఉపాధి | ఆర్ సి | 89.54 | 81.69 | 45.61 | 37.12 | 43.20 | 3 | 711.94 | 307.56 |
| 29 | XXI | సాంఘిక సంక్షేమం | సివి | 51.57 | 21.15 | 31.89 | 57.75 | 22.23 | 3 | 291.70 | 64.83 |
| 30 | XXII | గిరిజన సంక్షేమం | సివి | 64.79 | 40.88 | 47.87 | 68.78 | 40.40 | 3 | 149.77 | 60.50 |
| 31 | XXIX | అటవీ, సైన్స్ సాంకేతిక మరియు పర్యావరణం | సివి | 93.10 | 42.85 | 70.54 | 25.95 | 34.73 | 3 | 64.77 | 22.50 |
| 32 | XXX | సహకారం | యల్ వి | 0.00 | 0.00 | 57.88 | 100.00 | 35.16 | 3 | 92.38 | 32.48 |
| 33 | XXXIV | చిన్న తరహా నీటి పారుదల | సివి | 48.18 | 80.98 | 83.25 | 47.45 | 42.60 | 3 | 766.68 | 326.60 |
| 34 | XXXVI | పరిశ్రమలు మరియు వాణిజ్యం | ఆర్ వి | 78.21 | 21.51 | 32.92 | 67.05 | 43.67 | 3 | 2226.70 | 972.38 |
| 35 | XXXIX | సమాచారం సాంకేతిక మరియు కమ్యూనికేషన్ | ఆర్ వి | 76.71 | 41.67 | 23.64 | 79.78 | 48.39 | 3 | 189.02 | 91.48 |
| 36 | V | రెవెన్యూ రిజిస్ట్రేషన్ మరియు రిలీఫ్ | సివి | 52.14 | 38.15 | 67.07 | 91.48 | 21.67 | 2 | 1666.31 | 361.08 |
| 37 | XXIII | వెనుకబడిన తరగతుల సంక్షేమం | సివి | 71.78 | 19.03 | 51.16 | 50.09 | 17.18 | 2 | 147.40 | 25.32 |
| 38 | XXVIII | పశు సంవర్ధక మరియు మత్స్య | యల్ వి | 100.00 | 100.00 | 0.00 | 61.99 | 30.21 | 2 | 100.00 | 30.21 |
| 39 | XXXIX | సమాచారం సాంకేతిక మరియు | సివి | 103.05 | 61.58 | 0.00 | 65.48 | 23.05 | 2 | 66.61 | 15.36 |

| గ్రాంట్ల వివరాలు | | | | బడ్జెట్ కేటాయింపు వినియోగం (శాతంలో) | | | | | (₹ కోట్లలో) | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| క్రమ సంఖ్య | గ్రాంట్ సంఖ్య | | విభాగము | 2017–18 | 2018–19 | 2019–20 | 2020–21 | 2021–22 | సంవత్సరాల సంఖ్య | బడ్జెట్ 2021–22 | 2021–22లో అయిన ఖర్చు |
| | | కమ్యూనికేషన్ | | | | | | | | | |
| 40 | XXVI | దేవాదాయ పాలన | ఆర్ వి | 95.84 | 87.17 | 86.28 | 71.55 | 26.83 | 1 | 412.47 | 110.67 |

***మూలం:*** *సంబంధిత సంవత్సరాల వినిమయ పద్దులు;* (సివీ: క్యాపిటల్–ఓటు చేసినది, ఆర్‌వీ: రెవెన్యూ–ఓటు చేసినది, ఎల్‌వీ: లోను–ఓటు చేసినది, ఆర్‌సీ: రెవెన్యూ –చార్జి చేసినది; సీసీ: క్యాపిటల్ చార్జి చేసినది)

2021–22 ఏడాదిలో నాలుగు మూలధన గ్రాంట్లు అనగా భారీ, మధ్య తరహా నీటి పారుదల (XXXIII), వ్యవసాయం (XXVII), గ్రామీణాభివృద్ధి (XXXII), రోడ్లు మరియు భవనాలు (XI) గ్రాంట్లలో తక్కువ బడ్జెట్ వినియోగించడం వలన రాష్ట్రంలో మౌలిక సౌకర్యాల కల్పనపై ప్రభావం పడింది. ఈ గ్రాంట్ల క్రింద మిగుళ్ళు మరియు సరెండర్ల శాతం వ్యాప్తి 52 మొదలుకొని 100 శాతం వరకు ఉంటుంది.

మూలధన వ్యయం మొత్తం డిమాండ్, ఉపాధి మొదలైన వాటి కల్పన ద్వారా రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల, ప్రత్యేకించి పైన పేర్కొన్న కీలక రంగాలలో మూలధన గ్రాంట్ల తక్కువ వినియోగం గురించి రాష్ట్ర ప్రభుత్వం సమీక్షించవలసి ఉంటుంది.

అదేవిధంగా, 2021–22 సంవత్సరంలో రెవెన్యూ విభాగంలో ప్రాథమికంగా వైద్య & ఆరోగ్యం (XVI) (89 శాతం), పౌర సరఫరాల నిర్వహణ (XXXVII) (79 శాతం) మరియు శ్రామిక & ఉపాధి (XX) (57 శాతం) క్రింద మిగుళ్ళు నమోదైనవి.

గ్రామీణ ప్రాంతాలలో మానావభివృద్ధికి, గ్రామీణ జనాభా అభ్యున్నతికి, జీవన ప్రామాణానికి, గ్రామీణ ప్రాంతాల్లో జీవన నాణ్యతకు సంబంధించిన పథకాల అమలు పురోగతిని మందగింపచేయవచ్చు.

## 3.11 అధిక వ్యయం, వ్యయ క్రమబద్ధీకరణ

భారత రాజ్యాంగంలోని 204(3)వ అధికరణం ప్రకారం ఈ అధికారణంలోని నిబంధనలకు అనుగుణంగా ఆమోదించిన వినిమయ చట్టం ద్వారా చేసిన కేటాయింపులు మినహా, రాష్ట్ర సంచిత నిధి నుండి ఏ విధమైన సొమ్మునూ తీయకూడదు. భారత రాజ్యాంగంలోని 205వ అధికరణం ప్రకారం, ఏదైనా గ్రాంటు/అప్రోప్రియేషనుకు మించి చేసిన అదనపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర శాసనసభ ద్వారా క్రమబద్ధీకరింపజేసుకోవడం తప్పనిసరి.

### 3.11.1 ప్రస్తుత సంవత్సరంలో అదనపు వ్యయం

2021–22 ఏడాదిలో నాలుగు గ్రాంట్లు, ఒక అప్రోప్రియేషన్లో బడ్జెట్ కేటాయింపుకు మించి ₹ 4,551.82 కోట్ల అదనపు వ్యయం ***అనుబంధం 3.8*** లో చూపినట్లుగా జరిగింది.

### 3.11.2 గడిచిన ఆర్థిక సంవత్సరాల్లో క్రమబద్ధీకరించాల్సిన అదనపు వ్యయాలు

భారత రాజ్యాంగంలోని 205వ అధికరణం ప్రకారం, ఏదైనా గ్రాంటు/అప్రోప్రియేషనుకు మించి చేసిన అదనపు వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర శాసనసభ ద్వారా క్రమబద్ధీకరించడం తప్పనిసరి. ప్రజాపద్దుల కమిటీ (పీఏసీ) వినిమయ పద్దులను చర్చించిన మీదట ఈ అదనపు వ్యయాన్ని క్రమబద్ధీకరించవలసి ఉంటుంది. దీనికోసం, సంబంధిత విభాగాలు ఆర్థిక శాఖ ద్వారా ఈ అదనపు వ్యయాలపై పీఏసీకి వివరణాత్మక నివేదికలు సమర్పించవలసి ఉంటుంది.

**పట్టిక 3.12** లో చూపినట్లుగా, 2004–05 నుండి 2020–21 మధ్య సంవత్సరాలలో కేటాయింపులకు మించి చేసిన ₹ 3,51,002.61 కోట్ల అదనపు వ్యయాన్ని ఇంకా క్రమబద్ధీకరించాల్సి ఉంది. ఈ వివరాలను గ్రాంట్ల వారీగా ***అనుబంధం 3.9***లో ఇవ్వడమైనది.

**పట్టిక 3.12: గత సంవత్సరాలకి సంబంధించి క్రమబద్ధీకరించాల్సిన అదనపు వ్యయం వివరాలు**

| సంవత్సరం | సంఖ్య | | కేటాయింపుల కన్నా అధిక వ్యయం (₹ కోట్లలో) |
|---|---|---|---|
| | గ్రాంట్లు | అప్రోప్రియేషన్లు | |
| 2004-05 | 5 | 1 | 14.83 |
| 2005-06 | 10 | 3 | 585.82 |
| 2006-07 | 7 | 1 | 198.72 |
| 2007-08 | 7 | 3 | 201.30 |
| 2008-09 | 11 | 3 | 709.24 |
| 2009-10 | 10 | 2 | 109.74 |
| 2010-11 | 11 | 5 | 867.54 |
| 2011-12 | 5 | 2 | 188.59 |
| 2012-13 | 5 | 1 | 275.63 |
| 2013-14 | 4 | 1 | 530.12 |
| 2014-15 | 26 | 2 | 13,134.68 |
| 2015-16 | 15 | 2 | 36,856.98 |
| 2016-17 | 4 | 1 | 1,686.83 |
| 2017-18 | 3 | 2 | 47,144.53 |
| 2018-19 | 2 | 2 | 64,005.68 |
| 2019-20 | 5 | 4 | 73,983.26 |
| 2020-21 | 5 | 3 | 1,10,509.12 |
| **మొత్తం** | **130** | **35** | **3,51,002.61** |

***మూలం**: ఆయా సంవత్సరాలకు చెందిన వినిమయ పద్దులు*

రాష్ట్ర విభజన తర్వాత, 2014-15 నుండి 2020-21 సంవత్సరాలకు సంబంధించిన ₹ 3,47,321.08 కోట్ల అదనపు వ్యయాన్ని ఇంకా క్రమబద్ధీకరించవలసి ఉన్నది. ***అనుబంధం 3.10*** వివరించినట్లుగా 2014-15 నుండి 2020-21 సంవత్సరాలకు సంబంధించి, క్రమబద్ధీకరించాల్సి ఉన్న అదనపు వ్యయం ₹ 3,47,321.08 కోట్లకు గాను, ₹ 51,678.49 కోట్లకు మాత్రమే సంబంధిత పరిపాలనా విభాగాలు/ ఆర్థిక శాఖ వివరణాత్మక నివేదికలను (ఈఎన్‌లు) ఆడిట్ కు సమర్పించాయి.

భారత రాజ్యాంగంలోని అధికరణం 205 క్రింద, ప్రజా పద్దుల సంఘం, 2014-15 మరియు 2015-16 సంవత్సరాలకు సంబంధించి వరుసగా ₹ 272.91 కోట్లు, ₹ 55.98 కోట్ల అధిక వ్యయాన్ని పాక్షికంగా క్రమబద్ధీకరించే విధంగా చర్చించి సిఫార్సు చేయడం జరిగింది.

*అదనపు వ్యయాన్ని క్రమబద్ధీకరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.*

## 3.12 ఎంచుకున్న గ్రాంట్ల సమీక్ష

2021-22లో, బడ్జెట్ ప్రక్రియలు, నిధుల వినియోగం, వ్యయాల నియంత్రణ యంత్రాంగాలు మరియు ఈ గ్రాంట్లలో పథకాలు/ కార్యక్రమాల అమలు నిబంధనలకు అనుగుణంగా ఉన్నట్లు నిర్ధారించడానికి సవివర తనిఖీ కోసం (i) వైద్యం, ఆరోగ్యం (గ్రాంట్ నెం.16) మరియు (ii) వ్యవసాయం (గ్రాంట్ నెం.27) అనే రెండు గ్రాంట్లు ఎంపిక చేయడం జరిగింది. ఈ గ్రాంట్‌లపై తనిఖీ ఫలితాలను క్రింద చర్చించడమైనది:

### 3.12.1 బడ్జెట్, వ్యయ సరళి

2021-22 సంవత్సరానికి బడ్జెట్ కేటాయింపులు, వాస్తవ వ్యయం మరియు మిగుళ్ళు/అదనపు వ్యయ వివరాలు **పట్టిక 3.13** లో చూపడమైనది.

**పట్టిక 3.13: 2021-22లో 'వైద్య ఆరోగ్యం, వ్యవసాయం' గ్రాంట్ల క్రింద బడ్జెట్‌తో పోల్చినపుడు వ్యయం**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | రెవెన్యూ | | | మూలధన వ్యయం | | |
|---|---|---|---|---|---|---|
| | బడ్జెటు | వ్యయం | పొదుపులు (-)/మిగుళ్ళు (+) | బడ్జెటు | వ్యయం | పొదుపులు (-)/మిగుళ్ళు (+) |
| వైద్య, ఆరోగ్యం | | | | | | |
| **2021-22** | 13,392.30 | 10,427.14 | (-) 2,965.16 | 2,687.11 | 1,147.90 | (-) 1,539.21 |
| వ్యవసాయం | | | | | | |
| **2021-22** | 11,057.70 | 7,449.36 | (-) 3,608.34 | 427.91 | 204.25 | (-) 223.66 |

**మూలం:** 2021-22 కు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వినిమయ పద్దులు; బడ్జెట్ {తొలి (+) అనుబంధం} ఈ: వ్యయం

2021-22 సంవత్సరంలో మొత్తం బడ్జెట్ కేటాయింపులు సరెండరు చేయడం, బడ్జెట్ కేటాయింపులో 50 శాతం కంటే తక్కువ మొత్తం ఖర్చు చేయడం వంటివి జరిగాయని పైన పేర్కొన్న గ్రాంట్ల క్రింద గల పథకాలు/కార్యక్రమాల మచ్చుకు చేసిన తనిఖీలో వెల్లడైంది. ఆ వివరాలు తదుపరి పేరాలలో చర్చించడం జరిగింది.

## 3.12.2 వైద్య, ఆరోగ్యం

### (i) మొత్తం కేటాయింపులు అప్పగించడం

**అనుబంధం 3.11**లో చూపబడిన 24 పథకాలకు సంబంధించి, 2021-22 సంవత్సరంలో ₹ 721.13 కోట్ల మొత్తం బడ్జెట్ కేటాయింపులు సరెండరు చేయడం/పునః కేటాయించడం జరిగింది. అయితే, రీ-అప్రోప్రియేషన్ ఉత్తర్వులలో రాష్ట్ర ప్రభుత్వం అట్టి సరెండర్లకు/పునః కేటాయింపులకు నిర్దిష్ట కారణాలను సమర్పించలేదని గమనించడమైనది.

### (ii) బడ్జెట్ కేటాయింపులో 50 శాతం కంటే తక్కువ ఖర్చు

2021-22 సంవత్సరంలో, **అనుబంధం 3.12**లో చూపిన 19 పథకాలలో 50 శాతం మొత్తం కంటే ఎక్కువ మిగుళ్ళు గుర్తించడం జరిగింది. ఈ పథకాలకు సంబంధించి, బడ్జెట్ కేటాయింపులో 50 శాతం కంటే ఎక్కువ నిర్దిష్ట కారణాలు లేకుండా పునః కేటాయింపులు/సరెండరు చేయడం జరిగింది. పై పథకాలకు ₹ 3,755.16 కోట్ల కేటాయించగా కేవలం ₹ 1,018.76 కోట్లు మాత్రమే వెచ్చించడం జరిగింది. ₹ 2,736.40 కోట్లు మిగులు ఉంది. ఈ పథకాలలో మిగుళ్ళ శాతం 55 నుండి 98 శాతం వరకు ఉంది.

### (iii) పథకాల అమలులో నిధులు తక్కువగా వినియోగించడం/వినియోగించకపోవడం

క్రింది పథకాలకు (పట్టిక 3.14) సంబంధించి, 2021-22 సంవత్సరంలో శాఖ అందుకున్న నిధులను తక్కువగా వినియోగించుకోవడం వల్ల పథకాల అమలుపై ప్రభావితం పడింది.

**పట్టిక 3.14: పథకాలకు తక్కువ వినియోగం**

**(₹ కోట్లలో)**

| పథకం పేరు - నిధుల విడుదల ఉద్దేశ్యం | కేటాయించిన బడ్జెట్ | ఖర్చు | ఖర్చు పెట్టని మొత్తం | కారణాలు |
|---|---|---|---|---|
| **జాతీయ ఆరోగ్య మిషన్ (ఆయుష్) – ఆయుష్ వైద్యశాలలకు అవసరమైన అత్యవసర మందులు & ఔషధాల సేకరణ మరియు వైద్య సేవ, విద్యను బలోపేతం చేయడం** | 73.62 | 0 | 73.62 (100 %) | ప్రాజెక్ట్ నిర్వహణ యూనిటును ఏర్పరచకపోవడం |
| **జాతీయ ఆరోగ్య మిషన్ (ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్) – కోవిడ్-19 కట్టడి, నియంత్రణ మరియు నివారణ** | 27.50 | 0 | 27.50 (100%) | శాఖ సమర్పించలేదు |
| **ప్రధాన మంత్రి మాతృ వందన యోజన** | 556.22 | 473.59 | 82.63 (14.86) | శాఖ సమర్పించలేదు |

### (iv) కేంద్ర ప్రాయోజిత పథకం నిధులను సింగిల్ నోడల్ ఖాతాకు బదిలీ చేయకపోవడం

కేంద్ర ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) కొరకు నిధుల విడుదల, పర్యవేక్షణ మరియు వాటి వినియోగానికి సంబంధించి సవరించిన విధానాన్ని నిర్దేశిస్తూ భారత ప్రభుత్వం ఉత్తర్వులు[37] జారీ చేయడం జరిగింది (2021 మార్చి). ఆ ఉత్తర్వులు 2021 జూలై 01 నుండి అమలులోకి వచ్చాయి.

సవరించిన విధానం ప్రకారం, సీఎస్ఎస్ (భారత ప్రభుత్వ వాటా మరియు సరిపోగా రాష్ట్ర ప్రభుత్వ వాటా)కి సంబంధించిన నిధులను బ్యాంక్ ఖాతా అయిన సింగిల్ నోడల్ ఖాతా (ఎస్ఎన్ఏ) లో జమ చేయాలి. నిధులు, వాటిపై వచ్చే వడ్డీ వినియోగాన్ని సులభతరం చేయడానికి ఎస్ఎన్ఏ ను ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (పిఎఫ్ఎమ్ఎస్) తో మ్యాప్ చేయడం జరుగుతుంది. అలాగే భారత ప్రభుత్వ సంబంధిత మంత్రిత్వ శాఖలు ఈ బ్యాంక్ ఖాతా ద్వారా పంపే నిధులపై వచ్చే వడ్డీని పొందుతాయి.

జాతీయ తృతీయ ఆరోగ్య సంరక్షణ పథకాన్ని అమలు చేయడం కోసం, 2021-22 సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం ₹ 250 కోట్ల మొత్తం పొందడం జరిగింది. వచ్చిన నిధుల నుండి ఎలాంటి ఖర్చు చేయలేదని ఆడిట్ గమనించడమైనది. అయితే, ఖర్చు చేయని ₹ 250 కోట్లను సింగిల్ నోడల్ ఖాతాకు బదిలీ చేయలేదు.

### (v) ఆరోగ్య రంగాన్ని మెరుగుపరచటానికి ఆర్థిక సంఘం విడుదల చేసిన నిధులు మురిగిపోవడం

2021 నవంబర్ లో, రాష్ట్ర ప్రభుత్వం పదిహేనవ ఆర్థిక సంఘ సిఫార్సుల మేరకు రాష్ట్రంలో ఆరోగ్య రంగాన్ని మెరుగుపరచడం కోసం (సెక్టార్ నిర్దిష్ట గ్రాంట్లుగా) భారత ప్రభుత్వం నుండి ₹ 488.15 కోట్ల మొత్తాన్ని అందుకోవడం జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం 2022 ఫిబ్రవరిలో ఈ నిధులను వైద్య మరియు ఆరోగ్య శాఖకు బదిలీ చేసింది. కార్యక్రమ అమలు శాఖకు నిధుల బదిలీలో జాప్యం కారణంగా, 2021-22 సంవత్సరంలో ఉద్దేశిత ప్రయోజనం కోసం ఈ నిధులు వినియోగించబడలేదు. రాష్ట్ర ప్రభుత్వం 2022 మార్చి లో ఈ నిధులను సంవత్సరాంతపు కార్యకలాపంగా రాష్ట్ర సంచిత నిధికి లాప్స్ చేసినట్లు కూడా గమనించడం జరిగింది. వివరణాత్మక **పేరా 2.5.2.1** లో ఇవ్వడమైనది.

సెక్టార్ నిర్దిష్ట గ్రాంట్లు/పాస్ త్రూ గ్రాంట్‌లను మురిగిపోయేట్లు చేయడంవలన ఆరోగ్య సేవలను అందించడంపై ప్రతికూల ప్రభావం పడవచ్చు/పథకాల ఉద్దేశిత లక్ష్యాలను సాధించకపోవచ్చును.

### (vi) ముందుగానే గమనించిన మిగుళ్లను సరేండరు చేయకపోవడం

బడ్జెట్ మాన్యువల్‌లోని పేరా 17.2.2 ప్రకారం, నియంత్రిత అధికారులు తమ నియంత్రణలో ఉన్న బడ్జెట్‌లో ముందుగానే గమనించిన మిగుళ్లను వాటి అవసరం లేదని తెలిసిన వెంటనే ఆర్థిక శాఖకు తిరిగి సరేండరు చేయవలసి ఉంటుంది.

ఆర్థిక సంవత్సరం చివరి పనిదినం అనగా 2022 మార్చి 31న ₹ 3,776.69 కోట్ల మొత్తాన్ని తిరిగి అప్పగించినట్లు గమనించడమైనది. ఆర్థిక సంవత్సరపు చివరి రోజున భారీ నిధులను తిరిగి అప్పగించడం బడ్జెట్ మాన్యువల్ ఉల్లంఘన అవుతుంది. అంతేగాక, ఇది బడ్జెట్ అంచనాలను తప్పుగా అంచనా వేయడాన్ని సూచిస్తుంది.

## 3.12.3 వ్యవసాయం

### (i) మొత్తం కేటాయింపులను సరేండరు చేయడం

***అనుబంధం 3.13*** లో సూచించిన 16 పథకాలకు సంబంధించి, 2021-22 సంవత్సరంలో ₹ 1,152.59 కోట్ల మొత్తం బడ్జెట్ కేటాయింపులను సరేండరు చేయడం/పునః కేటాయించడం జరిగింది. అయితే, పునఃకేటాయింపులు ఉత్తర్వులను బట్టి చూస్తే, రాష్ట్ర ప్రభుత్వం మొత్తం బడ్జెట్ కేటాయింపులను సరేండరు చేయడానికి/పునః కేటాయింపులకు నిర్దిష్ట కారణాలను అందించలేదు.

[37] భారత ప్రభుత్వం, ఆర్థిక మంత్రిత్వశాఖ, ఓ.ఎమ్. నెం. ఎఫ్. నెం. 1(13) పి ఎఫ్ ఎమ్ ఎస్/ఎఫ్ సి జీ/2020 తేదీ 2021 మార్చి 23

### (ii) బడ్జెట్ కేటాయింపులో 50 శాతం కంటే తక్కువ ఖర్చు

2021-22 సంవత్సరంలో, **అనుబంధం 3.14** లో చూపిన 23 పథకాలలో 50 శాతం కంటే ఎక్కువ మిగుళ్ళు ఏర్పడ్డాయి. పై పథకాల కోసం, ₹ 2,664.72 కోట్ల బడ్జెట్ కేటాయింపుకు గాను కేవలం ₹ 684.87 కోట్లను మాత్రమే వెచ్చించడం జరిగింది మరియు ₹ 1,979.85 కోట్లు మిగుళ్ళు ఏర్పడ్డాయి. మిగుళ్ళ శాతం 50 నుండి 99 శాతం వరకు ఉంది. ఈ పథకాలకు చేసిన బడ్జెట్ కేటాయింపును సరైన కారణాలు లేకుండా తిరిగి కేటాయించడం/సరేండరు చేయడం జరిగిందని కూడా గమనించడమైనది. ఇది పథకం అమలు పురోగతికి ఆటంకం కలిగించవచ్చు.

### (iii) 2022 మార్చి 31లోపు ముందుగా గమనించిన మిగుళ్ళను తిరిగి అప్పగించకపోవడం

బడ్జెట్ మాన్యువల్‌లోని పేరా 17.2.2 ప్రకారం, నియంత్రణ అధికారులు తమ నియంత్రణలో ఉన్న బడ్జెట్‌లో ఊహించిన మొత్తం మిగుళ్ళను వాటి అవసరం లేదని తెలిసిన వెంటనే ఆర్థిక శాఖకు సరేండరు చేయవలసి ఉంటుంది.

2021-22 సంవత్సరంలో 2022 మార్చి 31న అంటే సంవత్సరపు ఆఖరు పని దినాన ₹ 2,015.87 కోట్ల మొత్తాన్ని సరేండరు చేశారని గమనించడమైనది.

ఆర్థిక సంవత్సరపు ఆఖరి రోజున భారీగా నిధులను సరేండరు చేయడం బడ్జెట్ మాన్యువల్‌ను ఉల్లంఘించడం అవుతుంది. ఇది బడ్జెట్ అంచనాలను తప్పుగా అంచనావేయడాన్ని సూచిస్తోంది.

## 3.13 సారాంశం

*పటిష్టమైన బడ్జెట్ నిర్వహణకు, రాబడులు, ఖర్చులకు సంబంధించి ముందస్తు ప్రణాళిక, ఖచ్చితమైన అంచనాలు ఆవశ్యకమౌతాయి. ప్రస్తుత సంవత్సరంలో కేటాయింపుల కంటే అధికంగా ఖర్చు చేసిన లేదా పెద్ద మొత్తంలో నిధులు మిగిలిపోయిన సందర్భాలు ఉన్నాయి. ఇది ఖర్చుల పర్యవేక్షణ, నియంత్రణలో లోపాలను సూచిస్తుంది. నియంత్రణాధికారులలో ఎక్కువ మంది కేటాయింపులకు, ఖర్చులకు మధ్య వ్యత్యాసాలకు గల కారణాలను ప్రధాన మహా గణకుల (ఎ&ఈ) వారికి వివరించడం లేదు. ఇది ప్రభుత్వంలోని జవాబుదారీతనానికి సంబంధించిన యంత్రాంగంపై ప్రభావాన్ని చూపుతుంది. ప్రజాధన వినియోగంపై విధానపరమైన నియంత్రణను బలహీనపరుస్తుంది.*

*రాష్ట్ర ప్రభుత్వం 2004-05 నుండి 2020-21 సంవత్సరాలకు సంబంధించిన ₹ 3,51,002.61 కోట్ల ఖర్చును క్రమబద్ధీకరించుకోవలసి ఉన్నది. ప్రభుత్వం తన వనరులను వాస్తవంగా అంచనా వేసుకొని, వివేచనాత్మకంగా ఖర్చులను నిర్వహించుకోవాల్సిన అవసరముంది. అదనపు నిధులు ఆవశ్యకమని భావించిన సందర్భాలలో వాటికి శాసనసభ నుండి ముందస్తు ఆమోదాన్ని పొందేలా చూసుకోవాలి.*

## 3.14 సిఫార్సులు

1. *చేయవలసిన ఖర్చులకు చట్టసభల ఆమోదానికి సంబంధించిన రాజ్యాంగపరమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించేలా రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించుకోవలసియుంది.*
2. *శాఖలకు వాస్తవంగా ఉన్న అవసరాలు, చేసిన కేటాయింపులను ఆయా శాఖలు వినియోగించుకొనే సామర్థ్యం ఆధారంగా వాస్తవికమైన బడ్జెట్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించుకోవాల్సిన అవసరముంది. పునరావృతమౌతున్న మిగుళ్లకు సంబంధించి ఆయా శాఖలను ముందస్తుగా హెచ్చరించాలి. అలాగే కేటాయింపుల వినియోగ సామర్థ్యాలకు అనుగుణంగా ఆయా శాఖల బడ్జెట్‌లను సమీక్షించి మార్పులు చేయాలి.*
3. *కేటాయింపులలో మిగుళ్లను తగ్గించుకొనేలా, గ్రాంటు/అప్రోప్రియేషన్ లలో పెద్దమొత్తంలో మిగుళ్లు ఏర్పడకుండా నియంత్రించేలా, ముందుగా ఊహించిన మిగుళ్లను గుర్తించి నిర్ధారిత సమయంలోగా సరేండరు చేసేలా చూడడం కోసం, బడ్జెట్‌ను సరిగ్గా అమలు చేసి పర్యవేక్షించడానికి ప్రభుత్వం తగిన నియంత్రణా యంత్రాంగాన్ని ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరముంది.*

4. *కేటాయింపులు, ఖర్చులకు మధ్య గల వ్యత్యాసానికి గల కారణాలను వివరించడంలో వారి బాధ్యత పట్ల నియంత్రణాధికారులకు అవగాహనను కల్పించాలి. ఇది బడ్జెట్‌ను సరిగా విశ్లేషించడానికి, వినిమయ పద్దులను అర్థవంతంగా రూపొందించడానికి దోహదపడుతుంది.*

## 4.1 పరిచయం

విశ్వసనీయమైన ఆర్థిక నివేదన వ్యవస్థ మరియు నియమాలు మరియు విధానాలకు అనుగుణంగా ఉండటం సుపరిపాలనకు గణనీయంగా దోహదం చేస్తుంది. ఇవి సంబంధిత, నమ్మకమైన, సమయానుసారమైన ఆర్థిక నివేదనను కూడా నిర్ధారిస్తాయి. తద్వారా వ్యూహాత్మక ప్రణాళిక, తగిన నిర్ణయం తీసుకోవడంతో సహా ప్రాథమిక పర్యవేక్షణ బాధ్యతలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వానికి సహాయపడతాయి. ఈ అధ్యాయం ప్రస్తుత సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ వివిధ ఆర్థిక నియమాలు, విధానాలు మరియు ఆదేశాల నియమపాలన పరిస్థితిని సమీక్షిస్తుంది.

## 4.2 రాష్ట్ర సంచిత నిధికి వెలుపల ఉన్న నిధులు

భారత రాజ్యాంగంలోని అధికరణం 267 నిబంధనలకు లోబడి, అధికరణం 266 (1) ప్రకారం, ఒక రాష్ట్ర ప్రభుత్వానికి అందే అన్ని ఆదాయాలు, ట్రెజరీ బిల్లులు, ఋణాలు లేదా వేస్ & మీన్స్ అడ్వాన్స్‌ల ద్వారా ఆ ప్రభుత్వం సేకరించిన అన్ని ఋణాలు, ఋణాల చెల్లింపులో ఆ ప్రభుత్వం అందుకున్న మొత్తం డబ్బు కలిపి "రాష్ట్ర సంచిత నిధి" పేరుతో ఒక ఏకీకృత నిధిని ఏర్పరుస్తుంది. అధికరణం 266 (2) ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లేదా రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వీకరించబడిన అన్ని ఇతర ప్రజా సొమ్ములు సందర్భానుసారంగా రాష్ట్ర ప్రజా ఖాతాకు జమ చేయబడతాయి.

### 4.2.1 భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్

భవన, ఇతర నిర్మాణ కార్మికుల ప్రయోజనం కోసం భద్రత, ఆరోగ్య మరియు సంక్షేమ చర్యలను అందించే లక్ష్యంతో భారత ప్రభుత్వం భవన, ఇతర నిర్మాణ కార్మికుల (ఉపాధి మరియు సేవా నిబంధనల నియంత్రణ) చట్టం, 1996ను రూపొందించింది. భవన, ఇతర నిర్మాణ కార్మికుల చట్టం నిర్దేశించినట్లు కార్మికులు పని చేసే చోట స్థితిగతులను మెరుగుపరచడం, ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో, నిర్మాణ వ్యయంలో ఒక శాతం చొప్పున సెస్ వసూలు చేయడానికి భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం, 1996 (సెస్ చట్టం) ను కూడా భారత ప్రభుత్వం రూపొందించింది. భారత ప్రభుత్వం పై చట్టాల క్రింద సంబంధిత నియమాలను కూడా రూపొందించింది. ఈ చట్టం, భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటును మరియు ఈ చట్టం క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకోవడానికి అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు నియమాలను రూపొందించడాన్ని తప్పనిసరి చేసింది.

దీని ప్రకారం, ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల (ఉపాధి, సేవా నిబంధనల నియంత్రణ) నియమాలు, 1999 రూపొందించడం జరిగింది. 2007 ఏప్రిల్ 30 న ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును (బోర్డు) కూడా ఏర్పాటు చేయడం జరిగింది. లేబర్ సెస్ డిపాజిట్ల నిమిత్తం ప్రభుత్వం జమ చేసిన మొత్తాన్ని వినియోగం, నిర్వహణకు బోర్డు బాధ్యత వహిస్తుంది.

బోర్డు ఒక స్వయంప్రతిపత్తిగల సంస్థ కావున, మొత్తం సెస్సు వివరాలు ప్రభుత్వ ఆర్థిక పద్దులలో చూపించబడవు. అయితే, నీటి పారుదల, ప్రజా పనుల శాఖలు నిర్వహించిన పనులకు సంబందించిన బిల్లుల నుండి వసూలు చేసిన లేబర్ సెస్సును సంబంధిత పే మరియు అకౌంట్ అధికారులు లేబరు బోర్డు పబ్లిక్ డిపాజిట్ ఖాతాలోకి జమ చేయడం జరుగుతుంది. బ్యాంక్ ఖాతాలోకి లేబర్ సెస్సును జమ చేయమని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు[38] కూడా జారీ చేయడమైనది (2007 ఏప్రిల్, 2009 డిసెంబర్).

2018-19 వరకు లేబర్ సెస్సును 8342-00-120-00-09-000 ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు డిపాజిట్ పద్దులో చూపించడం జరిగింది. ఈ ఖాతాలో ₹ 13.97 కోట్ల మొత్తం ఉంది. డిపాజిట్ ఖాతాకు అదనంగా 2019-20 సంవత్సరం నుండి లేబర్ సెస్ లావాదేవీలను నిర్వహించడానికి కొత్త హెచ్ఓఏ 8443-00-116-

---

[38] కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాలు (ల్యాబ్ II) శాఖ, జి.ఓ.ఎంఎస్.సం. 111, 15 డిశంబరు 2009, కార్మిక, ఉపాధి, శిక్షణ మరియు కర్మాగారాలు (ల్యాబ్ II) శాఖ, జి.ఓ.ఎంఎస్.సం. 42, 30 ఏప్రిల్ 2007తో కలిపి.

01-09-001 భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు డిపాజిట్లును తెరవడం జరిగింది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం పాత డిపాజిట్ ఖాతాలో ఖర్చుకాకుండా ఉన్న ₹ 13.97 కోట్లు మొత్తాన్ని కొత్తగా తెరిచిన డిపాజిట్ ఖాతాకు బదిలీ చేయలేదు. డిపాజిట్ ఖాతాలను ఒకే అడ్మినిస్ట్రేటర్ నిర్వహించడం మరియు లావాదేవీల స్వభావం ఒకేలా ఉన్నందున, రెండు డిపాజిట్ ఖాతాలకు బదులుగా ఒకే డిపాజిట్ ఖాతా నిర్వహించడం వలన రాష్ట్ర ప్రభుత్వ పద్దులపై సముచిత అభిప్రాయాన్ని అందించడంతో పాటు లావాదేవీల సమన్వయాన్ని సులభతరం చేస్తుంది.

కొత్తగా తెరిచిన డిపాజిట్ ఖాతా (హెచ్ఓఏ: 8443-00-116-01-09-001) లో ₹ 358.08 కోట్లు ప్రారంభ నిల్వ (2021 ఏప్రిల్ 01 నాటికి) ఉన్నట్లు ఆడిట్ గమనించడమైనది. 2021-22 సంవత్సరంలో ₹ 108.96 కోట్ల లేబర్ సెస్ వసూలు చేయగా ₹ 1.27 కోట్ల మొత్తం బదిలీ/ఖర్చు చేయడం జరిగింది. 2022 మార్చి 31 నాటికి ఖాతాలో ₹ 465.77 కోట్లు మిగిలి ఉంది.

ఆ విధంగా, పైన పేర్కొన్న రెండు డిపాజిట్ ఖాతాలలో 2022 మార్చి 31 నాటికి అందుబాటులో ఉన్న మొత్తం ₹ 479.74 కోట్లు (8443-00-116-01-09-001 క్రింద ₹465.77 కోట్లు, 8342-00-120-00-09-000 క్రింద ₹ 13.97 కోట్లు). బ్యాంక్ ఖాతాకు బదిలీ చేయకుండా డిపాజిట్ ఖాతాలలో లేబర్ సెస్సు వసూళ్లను ఉంచడం వల్ల 2022 మార్చి 31 నాటికి రాష్ట్ర ప్రభుత్వ ఋణ భారం ₹ 479.74 కోట్ల మేర పెరిగింది.

2017-22 మధ్య కాలంలో వసూలు చేసిన లేబర్ సెస్సు వివరాలు **పట్టిక 4.1** లో ఇవ్వడమైనది.

**పట్టిక 4.1: 2017-22 మధ్య కాలంలో వసూలు చేసిన లేబరు సెస్సు**

(₹ కోట్లలో)

| సంవత్సరం | రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసిన సెస్ మొత్తం (ఆర్థిక పద్దుల ప్రకారం) | బోర్డు నేరుగా వసూలు చేసిన లేబరు సెస్సు | మొత్తం వసూలు చేసిన సెస్సు |
|---|---|---|---|
| 2017-18 | 30.65 | 259.69 | 290.34 |
| 2018-19 | 155.28 | 317.71 | 472.99 |
| 2019-20 | 62.49 | 342.99 | 405.48 |
| 2020-21 | 72.98 | 294.82 | 367.8 |
| 2021-22 | 108.96 | 359.69 | 468.65 |
| మొత్తం | **430.36** | **1,574.90** | **2,005.26** |

2017-18 నుండి 2021-22 వరకు గల ఐదు సంవత్సరాల కాలంలో నిర్మాణ కార్మికుల కోసం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలపై బోర్డు చేసిన ఖర్చుల వివరాలు **పట్టిక 4.2** లో ఇవ్వడమైనది.

**పట్టిక 4.2: 2017-22 మధ్య కాలంలో ఏపీబీఓసీడబ్ల్యూడబ్ల్యూ బోర్డు చేసిన ఖర్చు**

(₹ కోట్లలో)

| సంవత్సరం | సంక్షేమ కార్యక్రమాలు[39] | నిర్వహణా ఖర్చులు | ప్రచారం | లోన్లు మరియు అడ్వాన్సులు | మొత్తం |
|---|---|---|---|---|---|
| **2017-18** | 78.89 | 5.33 | 15.83 | 259.29 | 359.34 |
| **2018-19** | 70.04 | 6.47 | 52.40 | 209.63 | 338.54 |
| **2019-20** | 20.53 | 3.71 | 0.08 | 208.30 | 232.62 |
| **2020-21** | 0.63 | 6.99 | 0.48 | 804.84 | 812.94 |
| **2021-22** | 4.91 | 6.29 | 0.01 | 280.87 | 292.08 |
| మొత్తం | **175.00** | **28.79** | **68.80** | **1,762.93** | **2,035.52** |

[39] పెళ్ళి కానుక, ప్రసూతి కానుక, ప్రాణాంతక ప్రమాద ఉపశమనం, వైకల్య ఉపశమనం, సహజ మరణ ఉపశమనం, ఆసుపత్రి చేరిక ఉపశమనం, అంత్యక్రియల ఖర్చులు, నమోదు కాని కార్మికులకు ఉపశమనం, కార్మికులకు వృత్తి శిక్షణ, అటల్ పింఛను యోజన, బీడీ కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు మొదలైనవి

### 4.2.2 రాష్ట్ర పరిహార వనీకరణ నిధి

పరిహార వనీకరణ నిధి చట్టం, 2016, పరిహార వనీకరణ నిధి నియమాలు, 2018 ప్రకారం "రాష్ట్ర పరిహార వనీకరణ నిధి నిర్వహణ, ప్రణాళికా సంస్థ" అదే ఒక రాష్ట్ర స్థాయి అధీకృత సంస్థను ఏర్పాటు చేయాలి. ఈ సంస్థ వచ్చిన సొమ్మును నిర్వహిస్తూ, పరిహార వనీకరణ కార్యక్రమాలకు సొమ్ములు వినియోగించ వలసియుంది.

**అకౌంటింగ్ ఏర్పాట్లు**

పరిహార వనీకరణ కార్యక్రమాల కొరకు వినియోగ ఏజెన్సీల నుండి వచ్చిన మొత్తాన్ని పెద్ద పద్దు అయిన 8336-103 (సివిల్ డిపాజిట్లు) లో వడ్డీ నిచ్చు డిపాజిట్ల క్రింద ఉన్న "రాష్ట్ర పరిహార వనీకరణ డిపాజిట్లు"లో జమ చేయవలసి ఉంటుంది. చట్టంలోని నిబంధనల ప్రకారం, ఇందులో వసూలయిన 90 శాతం నిధులను పెద్ద పద్దు 8121-129 లో ఉన్న "రాష్ట్ర పరిహార వనీకరణ నిధి"(ఎస్ సీఏఎఫ్) లోకి, మిగిలిన 10 శాతం నిధులను జాతీయ నిధి అనగా పెద్ద పద్దు 8336-102 క్రింద ఉన్న జాతీయ పరిహార వనీకరణ డిపాజిట్లలోకి బదిలీ చేయాల్సి ఉంది. "రాష్ట్ర పరిహార వనీకరణ డిపాజిట్లు", "రాష్ట్ర పరిహార వనీకరణ నిధి"లో ఉన్న నిల్వలపై వర్తించు వడ్డీ రేటును సంవత్సరానుగుణంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తుంది. ఈ చట్టం క్రింద నిర్దేశించిన వివిధ కార్యక్రమాలపై ఖర్చును ప్రధాన పద్దు 2406 ద్వారా చేయవలసి ఉంటుంది.

**రాష్ట్ర పరిహార వనీకరణ నిధి స్థితి**

రాష్ట్ర ప్రభుత్వం, పరిహార వనీకరణ చట్టం, 2016 ప్రకారం, ప్రజా పద్దుల విభాగం (ప్రభుత్వ పద్దుల విభాగము III) లో పెద్ద పద్దు 8121- సాధారణ, ఇతర రిజర్వు నిధులు – చిన్న పద్దు 129 రాష్ట్ర పరిహార వనీకరణ నిధి క్రింద రాష్ట్ర పరిహార వనీకరణ నిధిని ఏర్పాటు చేసింది. 2021-22 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం పరిహార వనీకరణ కార్యక్రమాల కొరకు ఎటువంటి మొత్తాలను పొందలేదు కనుక ఈ నిధికి ఎటువంటి మొత్తాన్ని బదిలీ చేయలేదు. 2021-22 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ₹ 1,633.30 కోట్ల మిగులు నిల్వ పై వడ్డీ నిమిత్తము ఎలాంటి మొత్తాన్ని జమ చేయలేదని గమనించడమైనది.

## 4.3 ఆర్థిక సంవత్సరంలో చెల్లించవలసిన బకాయిలు

రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన మొత్తాలు, అసంపూర్తిగాయున్న మూలధన పనుల జాబితాతో పాటు 2022 మార్చి చివరి వరకు చెల్లించవలసిన మొత్తాల వివరాలు ఆర్థిక పద్దులలో అనుబంధం – IXలో చూపించడం జరుగుతుంది. 2022 మార్చి చివరి నాటికి వివిధ పనులు మరియు ప్రాజెక్టుల క్రింద ₹ 17,804.20 కోట్ల మొత్తం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసి ఉందని గమనించడమైనది. వివరాలు **పట్టిక 4.3** లో చూపడమైనది:

**పట్టిక 4.3: 2022 మార్చి నాటికి చెల్లించవలసిన మొత్తాలు**

| క్రమ సంఖ్య | వివరాలు | పనులు/ప్రాజెక్టులు/సంస్థల సంఖ్య | చెల్లించవలసిన మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|---|
| 1 | నీటి సరఫరా పథకాలు | 37 | 136.35 |
| 2 | విద్యుత్ రంగం[40] | 03 | 17,168.76 |
| 3 | నీటిపారుదల | 09 | 499.09 |
| **మొత్తం** | | **37** | **17,804.20** |

***మూలం*** : *ఆర్థిక పద్దులు మరియు 2021-22 సంవత్సరానికి వివిధ సంస్థలు, పీఎస్‌యూల ఖాతాల నుండి సమాకూర్చిన సమాచారం.*

## 4.4 వివిధ అమలు సంస్థలకు నేరుగా నిధులు బదలాయించడం

వివిధ పథకాలు, కార్యక్రమాల అమలు కోసం భారత ప్రభుత్వం గణనీయమైన మొత్తంలో నిధులను నేరుగా రాష్ట్ర స్థాయిలో అమలు చేసే సంస్థలకు/ప్రభుత్వేతర సంస్థలకు బదిలీ చేస్తుంది. ఈ బదిలీల వివరాలు ఆర్థిక పద్దులలోని సంపుటి II, అనుబంధం VI లో చూపించడం జరుగుతుంది. ఈ నిధులను రాష్ట్ర బడ్జెట్/రాష్ట్ర ఖజానా వ్యవస్థ మార్గం ద్వారా బదిలీ

[40] ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ – ₹ 8,788.55 కోట్లు; ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ – ₹ 3,008.57 కోట్లు; ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ – ₹ 5,371.64 కోట్లు

చేయని కారణంగా ఈ నిధుల ప్రవాహం లేదా సంబంధిత ఖర్చులు ఆర్థిక పద్దులలో నమోదు కాదు.

2021-22 సంవత్సరంలో, భారత ప్రభుత్వం ₹ 13,790.91 కోట్లను వివిధ కేంద్ర పథకాలు/కార్యక్రమాలకు సంబంధించి రాష్ట్ర బడ్జెట్ ద్వారా కాకుండా నేరుగా రాష్ట్ర స్థాయిలో అమలు చేసే సంస్థలు/ప్రభుత్వేతర సంస్థలకు బదిలీ చేసింది.

2017-22 మధ్య కాలంలో అమలు చేస్తున్న సంస్థలకు నేరుగా బదిలీ చేసిన నిధుల వివరాలు ***పటం 4.1*** లో ఇవ్వడమైనది.




ప్రధానంగా ఆహార సబ్సిడీ (₹ 898.66 కోట్లు), జల్ జీవన్ మిషన్ (₹ 791.06 కోట్లు), పశువుల ఆరోగ్యం, వ్యాధి నియంత్రణ (₹ 92.48 కోట్లు), రాష్ట్రీయ గోకుల్ మిషన్ (₹ 62.41 కోట్లు) క్రింద ప్రత్యక్ష బదిలీలు పెరిగాయి.

.

***మూలం :*** *ఆర్థిక పద్దులు 2021-22*

2021-22 సంవత్సరంలో వివిధ అభివృద్ధి పథకాల అమలుకు భారత ప్రభుత్వం నుండి నేరుగా ₹ 100 కోట్లకు పైగా నిధులను పొందిన సంస్థల వివరాలు **పట్టిక 4.4** లో చూపడమైనది.

**పట్టిక 4.4: 2021-22 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నుండి నేరుగా నిధులు పొందిన సంస్థలు (₹ 100 కోట్లకు పైగా)**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | కేంద్ర ప్రభుత్వ పథకాలు | అమలు చేసే సంస్థలు | 2021-22 లో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు |
|---|---|---|---|
| 1 | ఆహార సబ్సిడీ | రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ | 9,323.38 |
| 2 | ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) | రియల్ టైమ్ గవర్నెన్స్ శాఖ, ఆంధ్రప్రదేశ్ | 2,934.08 |
| 3 | జల్ జీవన్ మిషన్ (జెజెఎమ్)/జాతీయ గ్రామీణ త్రాగు నీటి మిషన్ | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటి మరియు పారిశుధ్య మిషన్ | 791.06 |
| 4 | అంతర్రాష్ట్ర ఆహార ధాన్యాల రవాణా కోసం రాష్ట్ర ఏజెన్సీలకు సహాయం మరియు ఎన్ఎఫ్ఎస్ఏ క్రింద ఎఫ్‌పిఎస్ డీలర్ మార్జిన్ | రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ, ఆంధ్రప్రదేశ్ | 122.37 |

***మూలం :*** *ఆర్థిక పద్దులు 2021-22*

## 4.5 సంక్షిప్త కంటింజెంట్ (ఏసీ) బిల్లులు

నిర్దిష్ట ప్రయోజనాల కోసం ఆకస్మిక ఖర్చులను భరించే నిమిత్తం సంక్షిప్త కంటింజెంట్ (ఏసీ) బిల్లుల ద్వారా ముందస్తుగా డబ్బును పొందేందుకు ఆర్థిక నియమాలు[41] అనుమతిస్తాయి. ఏసీ బిల్లుల ద్వారా తీసుకున్న అడ్వాన్సులన్నింటినీ 90 రోజుల్లోగా సంబంధిత ఓచర్లతో సహా వివరణాత్మక ధ్రువీకరించిన కంటింజెంట్ (డీసీసీ బిల్లులు) బిల్లులను సమర్పించడం ద్వారా సర్దుబాటు చేయాల్సి ఉంటుందని ఖజానా నియమాలు[42], ప్రభుత్వ ఉత్తర్వులు[43] నిర్దేశిస్తున్నాయి.

2021-22 సంవత్సరంలో 622 ఏసీ బిల్లుల ద్వారా ₹ 285.48 కోట్లు డ్రా చేయగా, ఒక్క 2022 మార్చి లోనే 203 ఏసీ బిల్లుల ద్వారా ₹ 49.13 కోట్లు (32.64 శాతం) డ్రా చేయడం జరిగింది. 2022 మార్చి 31 నాటికి, మొత్తం 1,515 ఏసీ బిల్లులకు సంబంధించి ₹ 1,531.35 కోట్లకు డీసీ బిల్లులు అందలేదు. డీసీ బిల్లులను సమర్పించని కారణంగా 2022 మార్చి 31 నాటికి సర్దుబాటు చేయని ఏసీ బిల్లుల వివరాలు **పట్టిక 4.5** లో చూపడమైంది.

[41] ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళి సంపుటి I లోని అధికరణం 102, 108 మరియు అనుబంధం 8

[42] ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళి సంపుటి I లోని టి ఆర్ 16 క్రింద ఉన్న ఎస్ ఆర్ 18(డి)

[43] ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్యలు 391, తేది 22-03-2002; 507, తేది 10-04-2002

పట్టిక 4.5: డీసీ బిల్లులను సమర్పించడంలో బకాయిలు

| సంవత్సరం | సర్దుబాటు కాని ఏసీ బిల్లుల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|
| 2017–18 వరకు | 340 | 145.93 |
| 2018–19 | 286 | 668.21 |
| 2019–20 | 294 | 132.32 |
| 2020–21 | 232 | 378.03 |
| 2021–22 | 363 | 206.86 |
| మొత్తం | 1,515 | 1,531.35 |

సంవత్సరం చివరిలో ఏసీ బిల్లులు ద్వారా చేసిన ఖర్చు పేలవమైన ప్రభుత్వ వ్యయ నిర్వహణను సూచిస్తుంది. అలానే, ఇది ప్రధానంగా బడ్జెట్ కేటాయింపులను పూర్తిగా వినియోగించడానికి ఏసీ బిల్లుల ద్వారా ఖర్చు చేసినట్లు అగుపడవచ్చు. దీర్ఘకాలం పాటు అడ్వాన్సులను సర్దుబాటు చేయకపోవడం వలన దుర్వినియోగం అయ్యే ప్రమాదముంది. అందువల్ల డీసీ బిల్లులు సమర్పించేటట్లు సంబంధిత డీసీసీలు నిశితంగా పర్యవేక్షించడం అవసరం. ఇంకా, డీసీసీ బిల్లులు రాని మేరకు, ఆర్థిక పద్దులలో చూపిన ఖర్చు సరైనదని లేదా అదే అంతిమమని నిర్ధారించలేము.

*ఈ మధ్య కాలంలో బకాయి ఉన్న ఏసీ బిల్లులను తగ్గించేందుకు ప్రత్యేక కృషి చేశామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఆడిట్‌లో పేర్కొన్న 1,515 ఏసీ బిల్లుల్లో ఇప్పటికే 1,447 ఏసీ బిల్లులు క్లియర్ అయ్యాయి, 2023 జనవరి నాటికి 68 బిల్లులు మాత్రమే మిగిలి ఉన్నాయి. మిగిలిన 68 బిల్లులను క్లియర్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని కూడా సమాధానమివ్వడం జరిగింది.*

## 4.6 వినియోగ ధృవపత్రాలు

ప్రభుత్వం నిర్దిష్ట ప్రయోజనాల కోసం పలు సంస్థలకు గ్రాంట్లను ఇస్తుంది. నిర్దిష్టమైన ప్రయోజనాల కోసం గ్రాంట్లను ఇచ్చినప్పుడు, సంబంధిత ప్రభుత్వ శాఖాధికారులు గ్రాంట్లను పొందిన సంస్థల నుంచి వినియోగ ధృవపత్రాలను తెప్పించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమాలు[44] నిర్దేశిస్తున్నాయి. వచ్చిన వినియోగ ధృవపత్రాలను పరిశీలించిన తరువాత వాటిని ప్రధాన మహాగణకులు (ఏ&ఈ) కి సమర్పించాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల ఉద్దేశించిన ప్రయోజనాల కోసమే నిధులను వినియోగించినట్లు ధ్రువీకరించుకోగలిగే వీలుంటుంది. వినియోగ ధృవపత్రాలను సమర్పించకపోవడం లేదా సమర్పణలో జాప్యం చేయడం వల్ల వినియోగం మీద నియంత్రణను బలహీనపరచడమే కాకుండా నిధులు దుర్వినియోగం, దారి మళ్లింపులకు ఆస్కారం ఉంది.

**పట్టిక 4.6** మరియు **4.7 లో** చూపినట్లుగా కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు, రాష్ట్రం వివిధ సంస్థలకు ఇచ్చిన గ్రాంట్లు మరియు కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రంలోని వివిధ సంస్థలకు వెళ్ళే పాస్–త్రూ గ్రాంట్లకు సంబంధించిన వినియోగ ధృవపత్రాలను ప్రధాన మహాగణకులు (ఏ&ఈ) కి రాష్ట్ర ప్రభుత్వం సమర్పించలేదు. అంతేకాక, కేంద్ర ప్రభుత్వం అందించే పాస్– త్రూ గ్రాంట్ల ఒరవడిని పర్యవేక్షించే విధానం రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేదు.

### 4.6.1 కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి అందిన సహాయక గ్రాంట్లు

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు కోసం భారత ప్రభుత్వం సహాయక గ్రాంట్ల ద్వారా నిధులు సమకూరుస్తుంది. అదేవిధంగా, ఆర్థిక సంఘం గ్రాంట్లు కూడా భారత ప్రభుత్వం ద్వారా విడుదల చేయబడుతున్నాయి, ఇవి పాస్–త్రూ గ్రాంట్ల స్వభావం కలిగి ఉంటాయి. 2017–22 మధ్య కాలంలో భారత ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వం అందుకున్న సహాయక గ్రాంట్ల (జీఐఏ) వివరాలు **పట్టిక 4.6** లో ఇవ్వడమైనది.

[44] జీఓఎమ్ఎస్ నెం. 507, ఆర్థిక (టీఎఫ్ఆర్)శాఖ తేది 10 ఏప్రిల్ 2002

**పట్టిక 4.6: రాష్ట్ర ప్రభుత్వానికి అందిన గ్రాంట్ల వివరాలు**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| రాష్ట్రం పొందిన గ్రాంట్లు | 22,761 | 19,457 | 21,876 | 31,872 | 39,170 |
| రాష్ట్ర రెవెన్యూ రాబడులలో గ్రాంట్ల శాతం | 21.66 | 16.97 | 19.70 | 27.21 | 26.02 |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

### 4.6.2 రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సహాయక గ్రాంట్లు

రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలు/కార్యక్రమాలను అమలు చేయడం కోసం వివిధ సంస్థలు/శాఖలకు రాష్ట్ర ప్రభుత్వం సహాయక గ్రాంట్లను విడుదల చేస్తోంది. 2017-22 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన సహాయక గ్రాంట్ల వివరాలు **పట్టిక 4.7** లో ఇవ్వడమైనది.

**పట్టిక 4.7: రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంస్థలకు ఇచ్చిన గ్రాంట్ల వివరాలు**

**(₹ కోట్లలో)**

| సంవత్సరం | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|
| రాష్ట్రం ఇచ్చిన గ్రాంట్లు | 53,091 | 60,795 | 59,915 | 73,667 | 66,082 |
| రాష్ట్ర రెవెన్యూ వ్యయంలో గ్రాంట్ల శాతం | 43.80 | 47.25 | 43.58 | 48.25 | 41.52 |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

రాష్ట్ర ప్రభుత్వం 2017-18 నుండి 2020-21 సంవత్సరాలకు పై గ్రాంట్లకు సంబంధించి ప్రధాన మహాగణకులు (ఏ&ఈ) కి యూసీ లను సమర్పించలేదు, 2021-22 సంవత్సరానికి గానూ ₹ 9,837.15 కోట్ల మొత్తానికి (2021-22 రాష్ట్ర ఆర్థిక పద్దుల ప్రకారం) యూసీలను సమర్పించడం జరిగింది. పథకాల అమలు కోసం శాఖాదికారులకు భారీ నిధులను అందించడం జరుగుతుంది గనుక సంవత్సరాలు తరబడి సహాయక గ్రాంట్లను ఎలా ఖర్చు చేశారనే దానిపై శాఖాధికారులు సమాధానం/సమాచారం అందించకపోవడం ఆందోళన కలిగించే అంశం. అలాగే సహాయక గ్రాంట్ల ద్వారా నిధులు సమకూర్చిన పథకాలకు సంబంధించి ఉద్దేశించిన లక్ష్యాలు నెరవేరాయనే భరోసా లేదు. అయిదేళ్ళ క్రితం అందించిన నిధులకు సంబంధించి చేసిన వ్యయంపై జవాబుదారీతనం లేకపోవడం వలన నిధుల దుర్వినియోగం జరిగే ప్రమాదం ఉంది.

ప్రతి సంవత్సరం సీఏజీ ఆడిట్ నివేదికలలో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చినప్పటికీ ఈ విషయంలో ఎటువంటి పురోగతి లేదు. భారీ నిధుల ప్రేమేయం వలన, గ్రాంట్ల వినియోగం, యూసీల సమర్పణ పర్యవేక్షణకు తగిన యంత్రాంగం అవసరం.

*పీడీ ఖాతాల్లో తయారు చేసిన బిల్లుల యూసీల కొరకు సబ్ ట్రెజరీ అధికారులను కోరుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.*

## 4.7 వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలు

### 4.7.1 వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల స్వరూపం

వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలను రెండు రకాలుగా ఏర్పాటు చేయవచ్చు:

- ప్రత్యేక శాసనాల ద్వారా కలిగినటువంటి బాధ్యతలను నెరవేర్చడానికి ప్రభుత్వపు చట్టబద్దమైన నిబంధనల క్రింద లేదా రాష్ట్ర సంచిత నిధి నుండి నిధులను బదలాయించి ఏర్పాటు చేయవచ్చు.
- వివిధ ప్రాజెక్టులు, పథకాల అమలుకు సంబంధించిన బాధ్యతలను నిర్వర్తించడానికి సంచిత నిధి నుండి నిధులను బదలాయించి నిర్దిష్ట ప్రభుత్వ అధికారుల పేరు మీద కూడా వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలను ఏర్పాటు చేయవచ్చు.

### 4.7.2 వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల నిర్వహణ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక నియమావళి ప్రకారం, ఒక పథకానికి సంబంధించి చేయవలసిన ఖర్చు కోసం సంచిత నిధి నుండి

బదలాయించిన నిధులను ప్రభుత్వ అధికారులు వినియోగించుకొనే ఉద్దేశ్యంతో ఈ వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలను ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక నియమావళిలోని అధికరణం 271 (iii)(4)[45] ప్రకారం, ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి ఉన్న వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలను, సంచిత నిధి[46]లోని సంబంధిత పద్దుకు మిగులుకు ఋణాత్మక ఖర్చు వ్రాయడం ద్వారా మూసివేయాలి. సదరు ఖాతాల అవసరం ఉంటే తరువాతి సంవత్సరం వాటిని వాడుకలో ఉన్న పద్ధతి ప్రకారం[47] తిరిగి ఏర్పాటు చేసుకోవచ్చు.

వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలను తెరవడానికీ, వాటి నిర్వహణకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను[48] జారీ చేసింది (2019 ఆగష్టు). క్షేత్ర స్థాయిలో పథకాలు సాఫీగా అమలుపరచే సౌలభ్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలు వాస్తవ బ్యాంక్ ఖాతాలవంటివేనని ఈ ఆదేశాలలో పేర్కొనడమైంది. నిర్దేశిత అవసరాల కోసం వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలకు సంచిత నిధిలోని సంబంధిత సేవా పద్దులకు ఖర్చుగా (డెబిట్) వ్రాసి వ్యక్తిగత డిపాజిట్ల ప్రధాన పద్దు '8443-106-వ్యక్తిగత డిపాజిట్లు'కు జమ (క్రెడిట్) చేయడం ద్వారా నిధులను బదిలీ చేస్తారు. ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి ఈ ఖాతాలలో నిధులు ఏమైనా మిగిలి ఉంటే, సంబంధిత సేవా పద్దులకు ఋణాత్మక ఖర్చును (మైనస్ డెబిట్) వ్రాయడం ద్వారా, వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలకు ఖర్చును (డెబిట్) వ్రాసి వాటిని ల్యాప్స్ చేయాలి. ఈ ఆదేశాల ప్రకారం, ఆర్థిక శాఖ (ఆర్థిక శాఖలోని నగదు-ఋణ నిర్వహణ విభాగం) వ్యక్తిగత డిపాజిట్ ఖాతాను ప్రారంభించేందుకు అనుమతినివ్వాలి. దాని నకలును మహాగణకులు (ఏ&ఈ) కార్యాలయానికి పంపాలి.

### 4.7.3 వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల స్థితి

#### *4.7.3.1 ఆర్థిక పద్దులు ప్రకారం వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల స్థితి*

ఆర్థిక పద్దుల ప్రకారం, 2021-22 సంవత్సరంలో నిర్వహించిన పీడీ ఖాతాల వివరాలు **పట్టిక 4.8** లో ఇవ్వడమైంది.

**పట్టిక 4.8: 2021-22 సంవత్సరంలోని నిర్వహించిన పీడీ ఖాతాల వివరాలు**

**(₹ కోట్లలో)**

| 2021 ఏప్రిల్ 1 నాటికి ప్రారంభ నిల్వ | 2021-22 లో పీడీ ఖాతాలకు బదిలీ చేసిన మొత్తం | 2021-22 లో పీడీ ఖాతాల నుంచి తీసిన మొత్తం | 31 మార్చి 2022 నాటికి ముగింపు నిల్వ |
|---|---|---|---|
| 25,796.75 | 65,534.10 | 77,863.91 | 13,466.94 |

**మూలం**: *2021-22 సంవత్సరపు ఆర్థిక పద్దులు; గమనిక: ఆర్థిక పద్దులలో నిర్వహాకుల వారీగా వివరాలు లభ్యం కాలేదు*

### 4.7.4 పీఎస్‌యులు/కార్పొరేషన్ల ఋణాలను రాష్ట్ర ప్రజా పద్దుల్లో జమ చేయడం

వడ్డీ, ఇతర ఖర్చులతో సహా ఋణాన్ని తిరిగి చెల్లించడానికి ప్రభుత్వ హామీతో ఏపీడబ్ల్యుఆర్‌డీసీ 2020-21 సంవత్సరంలో గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ (ఆర్‌ఈసీ) లిమిటెడ్ నుండి ₹ 903 కోట్ల మొత్తాన్ని ఋణంగా తీసుకుంది. ఈ ఋణం మొత్తం కార్పొరేషన్ పీడీ ఖాతాలో[49] జమ చేయడమైంది. ఆ తర్వాత ఆ మొత్తాన్ని 2021 జూలై 29 న మరో పీడీ[50] ఖాతాకి బదిలీ చేయడం జరిగింది. ₹ 903 కోట్ల ఋణం మొత్తంలో, ప్రాజెక్ట్ కోసం ఏపీడబ్ల్యుఆర్‌డీసీ ₹ 150.08 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం పీడీ ఖాతా నుండి మిగిలిన ₹ 752.91 కోట్ల మొత్తాన్ని రాష్ట్ర సంచిత నిధికి జమ చేసింది.

---

45 మెమో సంఖ్య 1596/అకౌంట్స్/5వై-4, తేదీ 1959 డిసెంబరు 31

46 ప్రత్యేక శాసనాల ద్వారా కలిగినటువంటి బాధ్యతలను నెరవేర్చడానికి చట్టం ద్వారా లేదా చట్ట ప్రభావం ఉన్న నియమాల ద్వారా ఏర్పాటు చేసిన వ్యక్తిగత ఖాతాలు మినహా

47 వాణిజ్య లేదా అట్టి స్వభావమున్న పథకాలకు చెందిన ఖాతాలను, ఒక ఆర్థిక సంవత్సరం కంటే ఎక్కువ కాలానికి పథకాలను సంబంధించిన లావాదేవాలు విస్తరించి ఉన్న సందర్భాలలోనూ వ్యక్తిగత ఖాతాలను ఆర్థిక సంవత్సరం ముగిసే సమయంలో మూసివేయవలసిన అవసరం లేదు. అటువంటి డిపాజిట్ ఖాతాలను వాటి అవసరం లేదు. అటువంటి డిపాజిట్ ఖాతాలను వాటి అవసరం తీరిన తరువాత తప్పనిసరిగా మూసివేయాలి

48 జీ ఓ ఎమ్ ఎస్ సంఖ్య 99 ఆర్థిక (నగదు మరియు ఋణ నిర్వహణ) శాఖ, తేదీ 2019 ఆగష్టు 14

49 8443-00-106-02-20-002-001 వీఎన్ (డీడీఓ కోడ్ 27031226002, ఎమ్ డీ, ఏపీ డబ్ల్యూ ఆర్ డీసీ)

50 8443-00-106-02-20-002-012 వీఎన్ (గోదావరి-పెన్నా అనుసంధానం ఇప్పుడు వై ఎస్ ఆర్ పల్నాడు కరువు నివారణ మిషన్)

ప్రభుత్వ ఖాతాలోకి కార్పొరేషన్ పొందిన ఋణాలను ఈ విధంగా జమ చేయడం వలన అనధికార రాబడులను (రాష్ట్ర శాసన సభ దృష్టిలో లేని రాబడులు) సృష్టించింది. అలాగే, రాష్ట్రం యొక్క వ్యయం, లోటును తక్కువచేసి చూపడమైనది.

## 4.8 ఓమ్నిబస్ చిన్న పద్దు 800 వినియోగం

పద్దులలో పెద్ద పద్దు క్రింద తగిన చిన్న పద్దు అంటూ లేని సందర్భాలలో మాత్రమే ఇతర రాబడులు, ఇతర ఖర్చులకు సంబంధించిన ఓమ్నిబస్ చిన్న పద్దు 800 ను ఉపయోగించాలి. ఇటువంటి సందర్భాలు తరచూ వచ్చినపుడు, ప్రధాన మహాగణకులు (ఏ&ఈ) తో చర్చించుకుని, ఆమోదం పొంది కొత్త చిన్న పద్దులు తెరవడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. చిన్న పద్దు-800 క్రింద రాబడులు, ఖర్చులు జమ చేస్తే, లావాదేవీల పారదర్శకతను ప్రభావితం చేయడమేకాక, పద్దులను అపారదర్శకంగా చేస్తుంది.

2021-22 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వం చిన్న పద్దు 800 క్రింద రెవెన్యూ మరియు మూలధన విభాగాలలో 39 ప్రధాన పద్దులలో ₹ 14,692.73 కోట్లు ఖర్చు చేయడమైనది. ఇది మొత్తం వ్యయంలో 8.37 శాతం ఉంది. 2017-22 మధ్య చేసిన మొత్తం వ్యయంలో చిన్న పద్దు 800-ఇతర ఖర్చులు క్రింద నమోదు చేసిన వ్యయం, వాటి శాతం **పటము 4.2** లో చూపడమైనది.

**పటము 4.2: ఓమ్నిబస్ చిన్న పద్దు 800 క్రింద వ్యయం**




*మూలం: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

2017-22 మధ్య కాలంలో చిన్న పద్దు 800-ఇతర ఖర్చులు క్రింద వ్యయం 2017-18 సంవత్సరంలో 12.24 శాతం నుండి 2021-22 లో 8.37 శాతంతో, 2017-18 లో అత్యధికంగా మరియు 2018-19 లో అత్యల్పంగా ఉండి మిశ్రమ సరళితో ఉన్నది.

ఇచ్చిన ప్రధాన పద్దులో చిన్న పద్దు 800—'ఇతర ఖర్చులు' క్రింద వర్గీకరించబడిన గణనీయమైన నిష్పత్తిలో ఉన్న ఖర్చుకు సంబంధించిన సందర్భాలు (90 శాతం మరియు అంతకంటే ఎక్కువ) **పట్టిక 4.9** లో ఇవ్వడమైనది.

**పట్టిక 4.9: 2021-22 సంవత్సరంలో చిన్న పద్దు 800-ఇతర వ్యయం క్రింద చూపించిన ప్రధానమైన వ్యయం**

(₹ కోట్లలో)

| ప్రధాన పద్దు | చిన్న పద్దు 800 క్రింద వ్యయం | పెద్ద పద్దు క్రింద మొత్తం వ్యయం | మొత్తం పెద్ద పద్దు వ్యయంలో చిన్న పద్దు శాతం |
|---|---|---|---|
| **2875 – ఇతర పరిశ్రమలు** | 79.80 | 60.29[51] | 132.36 |
| **5053 – పౌర విమానయానంపై మూలధన పరివ్యయం** | 35.36 | 35.19[52] | 100.48 |
| **5452 — పర్యాటకంపై మూలధన పరివ్యయం** | 77.01 | 77.01 | 100.00 |
| **2801 – విద్యుత్** | 9768.03 | 10850.73 | 90.02 |

*మూలం: ఆర్థిక పద్దులు 2021-22*

[51] అధిక చెల్లింపుల కారణంగా చేసిన మినహాయింపుల వలన చిన్న పద్దు క్రింద అయిన ఖర్చు పెద్ద పద్దు క్రింద చూపించిన ఖర్చు కంటే ఎక్కువగా ఉంది

[52] అధిక చెల్లింపుల కారణంగా చేసిన మినహాయింపుల వలన చిన్న పద్దు క్రింద అయిన ఖర్చు పెద్ద పద్దు క్రింద చూపించిన ఖర్చు కంటే ఎక్కువగా ఉంది

2021–22 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం 42 ప్రధాన పద్దులలో ₹ 1,050.21 కోట్ల రాబడులను చిన్న పద్దు 800–ఇతర రాబడుల క్రింద నమోదు చేసింది. ఇది మొత్తం రాబడులలో 0.69 శాతం. రాబడుల విషయంలో, చిన్న పద్దు 800 వినియోగం, వ్యయంతో పోలిస్తే తక్కువ. రాబడులను గణనీయ నిష్పత్తిలో చిన్న పద్దు 800 – 'ఇతర రాబడులు' క్రింద నమోదు చేసిన ఏడు పెద్ద పద్దుల (100 శాతం) వివరాలు **పట్టిక 4.10** లో ఇవ్వడమైనది.

**పట్టిక 4.10: 2021–22 చిన్న పద్దు 800– ఇతర రాబడులు క్రింద చూపించిన ప్రధానమైన రాబడులు**

(₹ లక్షలలో)

| పెద్ద పద్దు | చిన్న పద్దు 800 క్రింద రాబడులు | పద్దు పెద్ద క్రింద మొత్తం రాబడులు | పెద్ద పద్దు క్రింద మొత్తం రాబడులలో శాతం |
|---|---|---|---|
| 1456–పౌర సరఫరాలు | 6.04 | 6.00 | 100.67 |
| 0701–మధ్య తరహా నీటిపారుదల | 4.35 | 4.35 | 100.11 |
| 1054–రోడ్లు & వంతెనలు | 35.22 | 35.29 | 99.81 |
| 0425–సహకారం | 36.99 | 37.37 | 98.97 |
| 0702–చిన్న నీటిపారుదల | 1.47 | 1.52 | 96.63 |
| 0049–వడ్డీ రాబడులు | 18.86 | 20.46 | 92.18 |
| 0215–నీటి సరఫరా మరియు పారిశుధ్యం | 6.33 | 6.98 | 90.69 |

*మూలం: ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

### 4.8.1 నిర్దిష్ట చిన్న పద్దులు అందుబాటులో ఉన్నప్పటికీ చిన్న పద్దు 800 వినియోగం

**పట్టిక 4.11** లో వివరించిన కేసులలో నిర్దిష్ట చిన్న పద్దులు అందుబాటులో ఉన్నప్పటికీ సర్వ అంశాల చిన్న పద్దు – 800 నిర్వహించడం జరిగింది.

**పట్టిక 4.11: నిర్దిష్ట చిన్న పద్దులు అందుబాటులో ఉన్నప్పటికీ/తెరవమని ఆదేశం ఉన్నప్పటికీ సర్వ అంశాల చిన్న పద్దు 800 ని ఉపయోగించడం**

| చిన్న పద్దు 800 క్రింద వర్గీకరణ | ఉపయోగించిన ఉప పద్దు వివరణ | ఉపయోగించవలసిన సంబంధిత నిర్దిష్ట చిన్న పద్దు | సంబంధిత నిర్దిష్ట చిన్న పద్దు వివరణ | మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|---|---|
| **రాబడులు** | | | | |
| 0700-01-800-02 | ఇతర అవసరాలకు నీటి విక్రయం | 0700-01-103 | ఇతర అవసరాలకు నీటి విక్రయం | 18.42 |
| 0202-04-800-01 | పురావస్తు శాఖ రాబడులు | 0202-04-101 | ఆర్కైవ్స్, పురావస్తు ప్రదర్శన శాలలు | 0.15 |
| **ఖర్చులు** | | | | |
| 2875-60-800-11-17 | ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ | 2875-60-190 | ప్రభుత్వ రంగ మరియు ఇతర సంస్థలకు సహాయం | 79.80 |
| 2210-80-800-11-06 | డ్రగ్స్ మరియు మెడిసిన్ కేంద్రీకృత కొనుగోలు | 2210-01-104 | మెడికల్ స్టోర్స్ డిపోలు | 1.17 |
| 2801-05-800 | వైఎస్ఆర్ తొమ్మిది గంటల ఉచిత విద్యుత్ సరఫరా | 2801-05 | 2801-05 క్రింద: ప్రతి పథకం ప్రత్యేక చిన్నపద్దు కలిగి ఉండాలి | 6,970.90 |
| 2801-80/05-800 – 04/05/06/11/16 | ఏపీ ట్రాన్స్కో, ఏపి డిస్కమ్‌లు, ఏపీ విద్యుత్ ఆర్థిక సంస్థకు సహాయం | 2801-80-101 | విద్యుత్ బోర్డులకు సహాయం | 2,794.10 |

చిన్నపద్దు 800 క్రింద పెద్ద మొత్తాలను వర్గీకరించడం ఆర్థిక నివేదనలో పారదర్శకతను ప్రభావితం చేస్తుంది, ఎందుకంటే ఇది ప్రభుత్వ వివిధ కార్యకలాపాలపై విడివిడిగా ఉన్న సమాచారాన్ని ప్రత్యేకంగా ఖాతాలలో చూపించదు. అలాగే, కేటాయింపు ప్రాధాన్యతలు మరియు ఖర్చుల నాణ్యతకు సంబంధించిన సరైన విశ్లేషణను వక్రీకరిస్తుంది.

*రాష్ట్ర ప్రభుత్వం తన సమాధానంలో, ఓమ్నిబస్ చిన్న పద్దు 800 వినియోగాన్ని స్థిరంగా నిరోధిస్తోందని అకౌంటెంట్ జనరల్*

*యొక్క పరిశీలనలను దృష్టిలో ఉంచుకుని దానిని వినియోగాన్ని తగ్గిస్తున్నట్లు పేర్కొంది.*

## 4.9 అనామతు, జమల నిల్వలు

ఏదైనా కారణం వలన లావాదేవీలను వాటి అసలు పద్దులో నమోదు చేయటం వీలుకాని సందర్భాలలో ముందుగా ఈ అనామతు పద్దుల్లో నమోదు చేస్తారు. అంతిమంగా వీటిని అసలు పద్దులోకి తీసుకున్నప్పుడు మైనస్ డెబిట్ ద్వారా గానీ మైనస్ క్రెడిట్ ద్వారా గానీ సర్దుబాటు చేస్తారు. అనామతు పద్దులలోని మొత్తాలు సర్దుబాటు కాకుండా ఉండిపోతే వాటి నిల్వలు పేరుకుపోయి, ఆ మేరకు ప్రభుత్వ ఆదాయ వ్యయాలను తగ్గించి చూపబడతాయి.

జమల పద్దులలో సర్దుబాటు చేసేందుకు చేపట్టే అన్ని లావాదేవీలు ఉంటాయి. ఈ పద్దుల క్రింద డెబిట్లను లేదా క్రెడిట్లను అంతిమంగా పద్దులు ఒకే సర్కిల్‌లో గానీ వేరే సర్కిల్‌లో గానీ సంబంధిత క్రెడిట్లు లేదా డెబిట్ల ద్వారా సర్దుబాటు అవుతాయి.

ఆర్థిక పద్దులు అనామతు మరియు జమలలో నికర నిల్వలను చూపిస్తాయి. డెబిట్ మరియు క్రెడిట్ నిల్వలను సమగ్రంగా కూడడంతో ఈ పద్దులలో ఉన్న నిల్వలను లెక్కించగలము. గడిచిన మూడు సంవత్సరాలలో ముఖ్యమైన అనామతు మరియు జమల క్రింద ఉన్న నిల్వల స్థితిని **పట్టిక** 4.12 లో చూపడమైనది.

**పట్టిక 4.12: అనామతు మరియు జమల పద్దులలో నిల్వలు**

(₹ కోట్లలో)

| చిన్న పద్దు | 2019-20 | | 2020-21 | | 2021-22 | |
|---|---|---|---|---|---|---|
| పెద్ద పద్దు 8658 – అనామతు | డెబిట్ | క్రెడిట్ | డెబిట్ | క్రెడిట్ | డెబిట్ | క్రెడిట్ |
| 101– పి.ఏ.ఓ అనామతు | 91.64 | 4.66 | 103.18 | 23.85 | 87.15 | 52.82 |
| నికర నిల్వ | డెబిట్. 86.98 | | డెబిట్ 79.33 | | డెబిట్ 34.33 | |
| 102 — అనామతు ఖాతా సివిల్ | 101.95 | 257.72 | 436.71 | 1,862.94 | 797.36 | 339.39 |
| నికర నిల్వ | క్రెడిట్ 155.57 | | క్రెడిట్ 1,426.23 | | డెబిట్ 457.97 | |
| 107 – నగదు సర్దుబాటు అనామతు పద్దు | 0 | 0.45 | 0 | 0.45 | 0 | 0.45 |
| నికర నిల్వ | క్రెడిట్ 0.45 | | క్రెడిట్ 0.45 | | క్రెడిట్ 0.45 | |
| 109 — రిజర్వు బ్యాంకు అనామతు – ప్రధాన కార్యాలయము | 13.71 | 7.92 | 14.20 | 8.50 | 14.19 | 8.50 |
| నికర నిల్వ | డెబిట్ 5.78 | | డెబిట్ 5.70 | | డెబిట్ 5.69 | |
| 110 — రిజర్వు బ్యాంకు అనామతు– సీఏఓ. | 216.97 | 83.03 | 148.54 | 71.18 | 178.94 | 71.38 |
| నికర నిల్వ | డెబిట్ 133.93 | | క్రెడిట్ 77.36 | | డెబిట్ 107.56 | |
| 112 — మూలం వద్ద మినహాయించిన పన్ను (టి.డి.ఎస్) అనామతు | 886.67 | 1,907.21 | 886.67 | 2,044.16 | 0 | 1,452.69 |
| నికర నిల్వ | క్రెడిట్ 1,020.54 | | క్రెడిట్ 1,157.50 | | క్రెడిట్ 1,452.69 | |
| 123 — ఏ.ఐ.ఎస్. అధికారుల సామూహిక బీమా పథకం | 0 | 0.48 | 0 | 0.48 | 0 | 0.42 |
| నికర నిల్వ | క్రెడిట్ 0.48 | | క్రెడిట్ 0.48 | | క్రెడిట్ 0.42 | |
| 139 — జిఎస్ టీ–మూలం వద్ద మినహాయించిన పన్ను అనామతు | ఎన్ఎ | ఎన్ఎ | ఎన్ఎ | ఎన్ఎ | 0 | 152.14 |
| నికర నిల్వ | ఎన్ఎ | | ఎన్ఎ | | క్రెడిట్ 152.14 | |
| పెద్ద పద్దు 8782–నగదు జమలు | | | | | | |
| 102 — పి.డబ్ల్యూ జమలు | 973.10 | 284.34 | 76,007.40 | 75,318.10 | 76,007.40 | 75,313.17 |
| నికర నిల్వ | డెబిట్ 688.76 | | డెబిట్ 689.30 | | డెబిట్ 694.23 | |
| 103 — అటవీ జమలు | 439.12 | 617.44 | 439.12 | 617.42 | 439.16 | 617.43 |
| నికర నిల్వ | క్రెడిట్ 178.32 | | క్రెడిట్ 178.27 | | క్రెడిట్ 178.27 | |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు*

### 4.9.1 పే & అకౌంట్స్ కార్యాలయం అనామతు

వివిధ ప్రభుత్వాల మధ్య జరిగిన లావాదేవీలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పీఏఓ, కేంద్రపాలిత ప్రాంతాల ప్రత్యేక గణకాధికారులు, అకౌంటెంట్స్ జనరల్ ల పద్దు పుస్తకాలలో ఏదైనా పీఏఓతో నిర్వహించిన లావాదేవీలను తాత్కాలికంగా నమోదు చేయడానికి ఈ చిన్న పద్దును ఉపయోగిస్తారు. లావాదేవీలను పరిష్కరించుకోవలసిన ఉన్న ప్రతి గణకాధికారి కోసం ఈ చిన్నపద్దు క్రింద విడిగా ఉప పద్దులను తెరుస్తారు. భారత రిజర్వ్ బ్యాంకు ద్వారా కేంద్ర మంత్రిత్వ శాఖలు/ఇతర కేంద్ర పాలిత ప్రాంతాల నుండి రాష్ట్రానికి వచ్చే మొత్తాల సర్దుబాటు కోసం ఈ చిన్న పద్దును నిర్వహిస్తారు. ఈ పద్దు క్రింద ఉన్న డెబిట్ నిల్వలు సదరు పీఏఓ ఇతరుల తరపున చేసిన చెల్లింపులు ఇంకా వసూలు కావలసి ఉందనీ, క్రెడిట్ నిల్వలు చెల్లించవలసిన మొత్తాలనూ సూచిస్తాయి.

ఈ పద్దు క్రింద 2021 మార్చి 31 నాటికి, ₹ 87.15 కోట్ల డెబిట్ నిల్వ ఉంది. పీఏఓ కేంద్ర పింఛన్లు, ఆర్థిక మంత్రిత్వ శాఖ (₹ 37.99 కోట్లు), ప్రాంతీయ పీఏఓ, నౌకాయాన మరియు రవాణా మంత్రిత్వ శాఖ (₹ 30.10 కోట్లు)ల వంటి ప్రధాన సంస్థల నుండి రాష్ట్ర ప్రభుత్వానికి నిధులు రావలసి ఉంది.

### 4.9.2 అనామతు పద్దు (సివిల్)

ఖర్చులు, రాబడులకు సంబంధించిన లావాదేవీలను తగిన సమాచారం/ పత్రాలు అనగా చలాన్లు, ఓచర్లు మొదలైనవి లేని కారణంగా సంబంధిత వాస్తవ పద్దుల క్రింద నమోదు చేయలేనప్పుడు, అలాంటి వాటిని తాత్కాలికంగా ఈ అనామతు పద్దు క్రింద చూపడానికి మహాగణకులు ఈ పద్దును నిర్వహిస్తారు. రాబడులను ఈ పద్దుకు క్రెడిట్ చేసి ఖర్చులను డెబిట్ చేస్తారు. అవసరమైన సమాచారం అందిన తరువాత మైనస్ క్రెడిట్, మైనస్ డెబిట్ చేయటం ద్వారా వాటిని సర్దుబాటు చేస్తారు. ఈ పద్దు క్రింద ఉన్న డెబిట్ నిల్వలు, నిర్దిష్ట వివరాలు లేని కారణంగా వాటిని సంబంధిత వాస్తవ పద్దుకు డెబిట్ చేయలేకపోవటాన్ని సూచిస్తాయి. అలాగే కొన్ని రాబడులను తగిన వివరాలు లేని కారణంగా సంబంధిత వాస్తవ రాబడి పద్దుకు జమ చేయలేకపోవటాన్ని క్రెడిట్ నిల్వలు సూచిస్తాయి.

2022 మార్చి 31 నాటికి, ఈ పద్దు క్రింద ప్రధానమైన డెబిట్ నిల్వ ₹ 369.15 కోట్లు వర్గీకరించని అనామతుకు సంబంధించినవి కాగా ప్రధాన క్రెడిట్ నిల్వ ₹ 216.54 కోట్ల ఇతర అంశాల చెల్లింపులకు సంబంధించినవిగా ఉన్నాయి.

### 4.9.3 రిజర్వు బ్యాంకు అనామతు – సెంట్రల్ అకౌంట్స్ కార్యాలయం

ఋణాలు, సహాయక గ్రాంట్లు మొదలైనవాటి మంజూరు కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య గణనీయంగా నిల్వల బదిలీ జరిగినపుడు అటువంటి లావాదేవీలను వాటి వాస్తవ పద్దులోకి తీసుకునే ముందు, ఈ చిన్న పద్దులో నమోదు చేయటం జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికి ఋణం మంజూరైన సందర్భంలో, సంబంధిత మంత్రిత్వ శాఖలోని పీఏఓ కార్యాలయం నుంచి మంజూరు ఉత్తర్వులు అందగానే రాష్ట్ర మహాగణకులు ఆ మేరకు ఎంహెచ్ 8658 అనామతు పద్దు 110 ఆర్‌బీఎస్ (పీఏఓ)కు డెబిట్ చేసి ఎంహెచ్ 6004 – కేంద్ర ప్రభుత్వం నుంచి ఋణాలు, అడ్వాన్సుల పద్దుకు క్రెడిట్ ఇచ్చి, సీఏఎస్, ఆర్‌బీఐ, నాగపూర్ నుండి సర్దుబాటు మెమో కోసం వేచి చూస్తారు. సీఏఎస్, ఆర్‌బీఐ, నాగపూర్ నుండి సర్దుబాటు మెమో అందిన మీదట, ఆ రాష్ట్ర ఎంహెచ్ 8675–ఆర్‌బీడీ–చిన్న పద్దు 106కు మైనస్ డెబిట్ చేయడం ద్వారా అనామతు పద్దును సర్దుబాటు చేస్తారు. ఈ చిన్న పద్దు క్రింద క్రెడిట్ నిల్వ, ఋణం చెల్లింపు దాని వాస్తవ పద్దులో నమోదవ్వలేదని, డెబిట్ నిల్వ కేంద్రం నుంచి అందిన ఋణం సంబంధిత ఋణ పద్దు (ఎంహెచ్ 6004) క్రింద నమోదు కాలేదని అర్థం.
2022 మార్చి 31 నాటికి ఈ అనామతు పద్దులో ₹ 107.56 కోట్ల డెబిట్ నిల్వ ఉంది. దీనిని ఎంహెచ్ 6004 క్రింద సర్దుబాటు చేయవలసి ఉంది.

### 4.9.4 మూలం వద్ద పన్ను మినహాయింపు (టీడీఎస్) అనామతు

రాష్ట్రప్రభుత్వ పద్దులను సంకలనం చేసి సమర్పించే ఖజానా అధికారులు/రాష్ట్ర పే అండ్ అకౌంట్స్ అధికారులు/ఇతర శాఖాధికారులు రాష్ట్ర ప్రభుత్వ సెక్యూరిటీలపై వడ్డీ చెల్లింపులు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల బిల్లులు, పెన్షన్ బిల్లులు

మొదలైనవాటి నుండి వసూలు చేసే 'మూలం వద్ద మినహాయించిన ఆదాయపు పన్ను' మొత్తాలను ఉంచడం కోసం ఈ చిన్న పద్దును నిర్వహిస్తారు. అలాగే, రిజర్వు బ్యాంకుకు చెందిన ప్రజా ఋణ కార్యాలయంలో రాష్ట్రప్రభుత్వ సెక్యూరిటీలకు సంబంధించి మహాగణకులు కార్యాలయంలో నమోదైన వడ్డీ చెల్లింపులపై మినహాయించిన మూలం వద్ద పన్ను మొత్తాలను కూడా ఈ పద్దులో నమోదు చేస్తారు. ఇది కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు జోనల్ అకౌంట్స్ అధికారులతో చెక్కులు, బ్యాంకు డ్రాఫ్టుల ద్వారా లావాదేవీలను పరిష్కరించుకునే వెసులుబాటును కల్పిస్తుంది.

2022 మార్చి 31 నాటికి 8658-112-టీడీఎస్ అనామతు పద్దు క్రింద ₹ 1,452.69 కోట్ల క్రెడిట్ నిల్వ ఉంది, ఇది రాష్ట్రం వసూలు చేసిన పన్ను ఇంకా కేంద్ర ప్రభుత్వానికి బదిలీ చేయలేదని సూచిస్తుంది.

### 4.9.5 జీఎస్టీ – మూలం వద్ద మినహాయించిన పన్ను (టీడీఎస్) అనామతు

ఈ చిన్నపద్దు కేంద్రప్రభుత్వ పీఏఓ, కేంద్రపాలిత ప్రాంతాల ప్రత్యేక పద్దులు, రాష్ట్ర మహాగణకుల పద్దు పుస్తకాలలో మూలం వద్ద మినహాయించబడిన వస్తు సేవా పన్ను ఖాతాపై రాబడులను, రెవెన్యూ శాఖ ఎప్పటికప్పుడు జారీ చేసే సూచనల మేరకు, సీబీఐసీతో లావాదేవీలను పరిష్కరించుకునేందుకు ఉద్దేశించబడింది.

31 మార్చి 2022 నాటికి, '8658-139 – టీడీఎస్ అనామతు పద్దు ' క్రింద రాష్ట్ర ప్రభుత్వం ₹ 152.14 కోట్ల క్రెడిట్ నిల్వని కలిగి ఉంది, ఇది రాష్ట్ర ప్రభుత్వం మూలం వద్ద మినహాయించిన పన్ను ఇంకా సీబీఐసీతో పరిష్కరింపబడాలని సూచిస్తుంది.

### 4.9.6 జమల పద్దులు

రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పనులు, అటవీ శాఖలలో శాఖాధికారులు డివిజన్‌లలో రాబడులు, చెల్లింపులను నిర్వహించడానికి అధికారం కలిగి ఉంటారు. ఆ మేరకు, వారు '8782- నగదు జమలు పద్దును నిర్వహిస్తున్నారు. ఈ పద్దు క్రింద నికర డెబిట్ నిల్వ ప్రజా పనులు శాఖ ద్వారా ట్రెజరీ/బ్యాంక్‌లో ఎక్కువ నగదు జమను సూచిస్తుంది, అయితే ఈ పద్దు క్రింద నికర క్రెడిట్ నిల్వ సొమ్ము చేసుకోని చెక్కులు లేదా ఇతర ఖాతాల అధికారులతో డివిజన్‌లు సర్దుబాట్లు చేయాల్సిన అంశాలను సూచిస్తుంది.

2022 మార్చి 31 నాటికి ప్రజా పనులు డివిజన్‌ల క్రింద ₹ 694.23 కోట్ల డెబిట్ నిల్వ మరియు అటవీ జమలు క్రింద ₹ 178.27 కోట్ల క్రెడిట్ నిల్వ ఉంది.

### 4.9.7 నిర్వహణలో లేని రిజర్వు నిధులు

రిజర్వు నిధులను ప్రభుత్వం తన నిధుల నుండి ఉపవిభాగాలతో నిర్దిష్ట ప్రయోజనాల కోసం సృష్టించడం జరుగుతుంది. అందులో ఒకటి వడ్డీని ఇచ్చే నిధుల కోసం, మరొకటి వడ్డీ లేని నిధుల కోసం.

2022 మార్చి 31 నాటికి, వడ్డీ ఉన్న రిజర్వ్ నిధుల క్రింద ₹ 10.39 కోట్లు మరియు వడ్డీ లేని రిజర్వు నిధుల క్రింద ₹ 15.13 కోట్లు నిర్వహణ లేకుండా ఉన్నాయని మచ్చుకు తనిఖీలో వెల్లడైంది. వివరాలు ***అనుబంధం 4.1***లో చూపడమైనది.

## 4.10 భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రమాణాల అమలు

భారత రాజ్యాంగంలోని 150వ అధికరణం ప్రకారం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పద్దుల ఫార్మాట్ ను భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ సలహా మేరకు భారత రాష్ట్రపతి నిర్దేశించవచ్చు. ఈ నిబంధనను అనుసరించి, భారత రాష్ట్రపతి ఇప్పటి వరకు మూడు భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రామాణికాల (ఐజీఏఎస్) ను నిర్దేశించారు. 2021-22 లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా ఈ ప్రామాణికాల పాటింపు, అందులోని లోటుపాట్లను **పట్టిక 4.13** లో వివరించడం జరిగింది.

**పట్టిక 4.13: అకౌంటింగ్ ప్రామాణికాల పాటింపు**

| అకౌంటింగ్ ప్రమాణం | ఐజిఏఎస్ సారాంశం | రాష్ట్ర ప్రభుత్వం ప్రమాణాలపాటింపు | ప్రమాణాల పాటింపులో లోటుపాట్లు |
|---|---|---|---|
| *ఐజిఏఎస్.1: ప్రభుత్వం ఇచ్చిన పూచీకత్తులు—వాటి వెల్లడికి అవసరమైన అంశాలు* | ఈ ప్రమాణం ప్రకారం ప్రభుత్వం తన ఆర్థిక నివేదికలలో సంవత్సరంలో కొత్తగా ఇచ్చిన, తొలగించినవి, అమలు చేయబడినవి, విడుదల చేసినవి మరియు సంవత్సరం చివరిలో బాకీ ఉన్న పూచీకత్తుల వివరములతో పాటుగా, పూచీకత్తు ఇచ్చిన గరిష్ట మొత్తం పొందుపరచవలసి ఉంటుంది. | పాటించలేదు (ఆర్థిక పద్దుల్లోని ప్రకటన పట్టికలు 9, 20) | రంగాల వారీగా వివరాలు వెల్లడించినప్పటికీ, తరగతుల వారీగా వివరాలు పొందుపరచ లేదు. సంవత్సరంలో ఇచ్చిన హామీల గరిష్ట మొత్తాన్ని ప్రభుత్వం వెల్లడించింది, అయితే, అమలు చేయబడిన హామీల సంఖ్య వంటి వివరణాత్మక సమాచారం అందించలేదు. కాబట్టి ఆ మేరకు ఈ పట్టికలు అసంపూర్తిగా ఉన్నాయి (పూచీకత్తులపై మరిన్ని ఆడిట్ పరిశీలన కొరకు **పేరా** 2.8ను పరిశీలించండి). |
| *ఐజిఏఎస్.2: సహాయక గ్రాంట్ల అకౌంటింగ్ మరియు వర్గీకరణ* | సహాయక గ్రాంట్లను వాటి అంతిమ వినియోగంతో సంబంధం లేకుండా మంజూరు చేసే వారి ఖాతాలలో రెవెన్యు వ్యయం చేసినట్టు, తీసుకున్నవారి ఖాతాలలో రెవెన్యు రాబడి క్రింద జమ చేసుకోవలసి ఉంటుంది. | పాటించలేదు (ఆర్థిక పద్దుల్లోని ప్రకటన పట్టిక 10) | రాష్ట్ర ప్రభుత్వం 2021-22లో బడ్జెట్ కేటాయింపు చేసి ₹ 2.54 కోట్ల సహాయక గ్రాంట్లను రెవెన్యు విభాగంలో కాకుండా, మూలధన విభాగంలో వర్గీకరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వస్తు రూపేణా ఇచ్చిన సహాయక గ్రాంట్ల సమాచారం ఇవ్వలేదు (సహాయక గ్రాంట్లను మూలధన విభాగంలో వర్గీకరించడంవలన కలిగే ప్రభావంపై మరిన్ని ఆడిట్ పరిశీలనల సమాచారం కొఱకు **పేరా 1.8.4 లో *పట్టిక 1.9*** ను పరిశీలించండి).<br>ఈ ప్రమాణాన్ని పాటించకపోవడం వలన రెవెన్యూ లోటు తక్కువగానూ, మూలధన వ్యయాన్ని ఎక్కువగానూ చూపడమైనది. |
| ఐజిఏఎస్ 3: ప్రభుత్వం అందజేసిన రుణాలు మరియు అడ్వాన్సులు | ఈ ప్రమాణం ఆర్థిక నివేదికల్లో ప్రభుత్వం చేసిన ఋణాలు మరియు అడ్వాన్సుల గుర్తింపు, మూల్యాంకనం, మదింపు మరియు నివేదించడంకు సంబంధించినది. ఆర్థిక నివేదికలు పూర్తిగా, ఖచ్చితత్వం మరియు ఒకే తీరులో అకౌంటింగ్ ప్రక్రియకు ఉండేందుకు ఇది దోహదపడుతుంది. | పాటించలేదు (ఆర్థిక పద్దుల్లోని ప్రకటన పట్టిక 18) | రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రమాణం నిర్దేశించిన ఫార్మాట్ ను పాటించినప్పటికీ, ఇచ్చిన సమాచారం అసంపూర్తిగా ఉంది.ఎందుకంటే గడువు మించి బాకీ ఉన్న అసలు మరియు వడ్డీ సమాచారాన్ని సమర్పించలేదు. వ్యక్తిగత ఋణగ్రహీత యొక్క నిల్వల నిర్ధారణ వివరాలు సమర్పించలేదు. (లోన్లు, అడ్వాన్సులపై మరిన్ని ఆడిట్ పరిశీలను కొఱకు **పేరా** *2.5.4.2* ను పరిశీలించండి). |

***మూలం:*** *భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రామాణికాలు, ఆర్థిక పద్దులు*

అకౌంటింగ్ ప్రమాణాలను పాటించకపోవడం వలవ ఆర్థిక పారదర్శకతకు ఆటంకం కలిగించడమే కాకుండా ఆర్థిక నివేదికల లక్ష్యమైన ఆర్థిక స్థితి మరియు నగదు ప్రవాహాల గురించి నిజమైన మరియు న్యాయమైన దృక్పథాన్ని వెల్లడించడాన్ని ప్రభావితం చేస్తుంది.

## 4.11 స్వయంపాలక సంస్థల వార్షిక పద్దుల సమర్పణ

రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన స్వయం ప్రతిపత్తి సంస్థల పద్దుల ధృవీకరణను భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (విధులు, అధికారాలు, సేవా నిబంధనల) చట్టం, 1971 (సిఏజీ డీపీసీ చట్టం) లోని 19, 20 సెక్షన్ల ప్రకారం నిర్వహించడం జరుగుతుంది.

డీపీసీ చట్టం సెక్షను 19 లేదా 20 క్రింద సీఏజీ ఆడిట్ పరిధిలో 33 స్వయం ప్రతిపత్తి సంస్థలు ఉన్నాయి. ప్రతి సంవత్సరం జూన్ 30 లోపు వాటి వార్షిక పద్దులను సీఏజీకి సమర్పించవలసి ఉంది. 2022 సెప్టెంబరు నాటికి సీఏజీకి వార్షిక పద్దులను సమర్పించాల్సి ఉన్న 33 స్వయం ప్రతిపత్తి సంస్థలకు సంబంధించి పద్దులను సమర్పణలో ఏడాది నుంచి ఎనిమిదేళ్ల వరకు జాప్యం ఉంది. ఏ సంవత్సరాలకు పద్దులను సమర్పించాలి, ఎప్పటి వరకు సమర్పించాయి వంటి వివరాలు ***అనుబంధం 4.2***

లో ఇవ్వడమైనది. సంవత్సరాల వారీ జాప్యం వివరాలు **పట్టిక 4.14** లో చూపడమైనది.

**పట్టిక 4.14: వార్షిక పద్దుల సమర్పణలో జాప్యం – సంవత్సరాల వారీగా**

| క్రమ సంఖ్య | జాప్యం (సంవత్సరాలలో) | సంస్థలు / అథారిటీల సంఖ్య |
|---|---|---|
| 1 | సంవత్సరం వరకు | 14 |
| 2 | 2-3 | 02 |
| 3 | 4-5 | 06 |
| 4 | 6-7 | 06 |
| 5 | 8 అంతకన్నా ఎక్కువ | 05 |
| **మొత్తం** | | **33** |

సీఏజీ (డీపీసీ) చట్టం, 1971 లోని సెక్షన్ 14 మరియు 15 క్రింద ఆడిట్ పరిధిలోకి వచ్చే సంస్థల[53]ను గుర్తించడానికి గాను వివిధ సంస్థలకు ఇచ్చిన ఆర్థిక సహాయం, అటువంటి సహాయం యొక్క ఉద్దేశ్యం, ఆ సంస్థల మొత్తం ఖర్చు గురించి సవివరమైన సమాచారాన్ని ప్రభుత్వం/శాఖాధిపతులు ప్రతి సంవత్సరం తప్పనిసరిగా ఆడిట్‌కు సమర్పించాలని రెగ్యులేషన్ ఆఫ్ ఆడిట్ అండ్ అకౌంట్స్ (2020) లోని నియమం 88 నిర్దేశిస్తుంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వం/శాఖాధిపతులు వీటిని సమర్పించడం లేదు.

2022 సెప్టెంబరు నాటికి అటువంటి 197 సంస్థలు (1,531 ఖాతాలు), వార్షిక పద్దులను ఆడిట్‌కు సమర్పించలేదు. గతంలో సమర్పించిన పద్దుల ఆధారంగా, పద్దులు ఎప్పటివరకు సమర్పించవలసి ఉంది, సమర్పించినవి వంటి వివరాలు **అనుబంధం 4.3** లలో ఇవ్వడమైంది.

*స్వయంపాలక సంస్థలు, అభివృద్ధి సంస్థలు/అథారిటీలు వీలైనంత త్వరగా పద్దులను సమర్పించాల్సిందిగా సూచిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది.*

## 4.12 ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యు) ల వార్షిక పద్దుల సమర్పణ

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 395 ప్రకారం, ప్రతి రాష్ట్ర ప్రభుత్వం, ప్రభుత్వ సంస్థ యొక్క పని తీరు, వ్యవహారాలపై వార్షిక నివేదికను దాని వార్షిక సాధారణ సమావేశం నుండి మూడు నెలల్లోపు తయారు చేయాలి, వార్షిక నివేదిక తయారు చేసిన తర్వాత వీలైనంత త్వరగా, ఆడిట్ నివేదిక ప్రతిని ఆడిట్ నివేదికపై భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ చేసిన వ్యాఖ్యలు లేదా అనుబంధంను రాష్ట్ర శాసన సభ లేదా ఉభయ సభల ముందు ఉంచాలి.

2022 నవంబర్ నాటికి 83 పీఎస్‌యూలు (283 పద్దులు) వార్షిక పద్దులు ఆడిట్‌కు సమర్పించలేదు. పద్దులు సమర్పించవలసిన, సమర్పించిన కాలాల వివరాలు ***అనుబంధం 4.4*** లో ఇవ్వడమైనది.

2021-22 వరకు తమ వార్షిక పద్దులను సమర్పించిన 14 కంపెనీలు/చట్టబద్ద సంస్థలలో, 2021-22 ఆర్థిక పద్దులలోని పెట్టుబడులకు సంబంధించిన వివరణ పట్టికలో ఎనిమిది కంపెనీల[54] వివరాలు ప్రతిబింబించలేదు. మిగిలిన ఆరు కంపెనీలు అందించిన వార్షిక ఆర్థిక నివేదికల ప్రకారం, రాష్ట్ర ప్రభుత్వం ₹ 2,767.35 కోట్ల మొత్తాన్ని పెట్టుబడి పెట్టగా ₹ 77.93 కోట్ల మొత్తాన్ని ఋణంగా పొందడం జరిగింది. అయితే, ఆర్థిక పద్దుల ప్రకారం, ఈ కంపెనీలలో పెట్టుబడులు ₹ 2,299.54 కోట్లు కాగా, విభజనకు ముందు విభజించబడని పెట్టుబడులు, ఋణాలతో సహా ఈ కంపెనీల ఋణ బకాయిలు ₹ 44.27 కోట్లు (***అనుబంధం 4.5***) గా ఉన్నాయి. పెట్టుబడులు మరియు ఋణాలకు సంబంధించి రాష్ట్ర ప్రణాళిక ఆర్థిక పద్దులు, ఈ కంపెనీల వార్షిక ఆర్థిక నివేదికల మధ్య వరుసగా ₹ 467.81 కోట్లు మరియు ₹ 33.66 కోట్ల వ్యత్యాసం ఉంది. కాబట్టి,

---

53 విద్యా సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, స్వయం ప్రతిపత్తి సంస్థలు మొదలైనవి

54 (i) ఆంధ్రప్రదేశ్ భారీ యంత్రాలు మరియు ఇంజనీరింగ్ లిమిటెడ్ (ii) ) ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (iii) ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (iv) ) ఆంధ్రప్రదేశ్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (v) ) ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (vi) ) ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (vii) ) గోదావరి గ్యాస్ ప్రైవేట్ లిమిటెడ్ (viii) ఆంధ్రప్రదేశ్ గ్యాస్ పంపిణీ సంస్థ

ప్రభుత్వ పద్దులు, ప్రభుత్వ కంపెనీలు, చట్టబద్ధ సంస్థల వార్షిక ఆర్థిక నివేదికల పెట్టుబడులకు సంబంధించి సరిపోల్చడం అవసరం.

వార్షిక పద్దుల సమర్పణలో జాప్యాన్ని ఆడిట్ నివేదిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. పీఎస్‌యూల వార్షిక పద్దుల సమర్పణలో జాప్యం కారణంగా, ఈ సంస్థలు/అథారిటీలకు విడుదల చేసిన గ్రాంట్లు మరియు ఇచ్చిన ఋణాలు, వాటి నుండి చేసిన ఖర్చులకు సకాలంలో నిరూపణ ఇవ్వడం సాధ్యం కాదు. అనేక పీఎస్‌యులు ప్రభుత్వ నిధులతో గణనీయంగా నిధులను పొందుతున్నందున, రాష్ట్ర ప్రభుత్వం పీఎస్‌యూల పద్దులు సకాలంలో ఖరారు చేసి సమర్పించేందుకు చర్యలను ప్రారంభించాలి, అలాగే పద్దుల ఖరారులో బకాయిల పరిష్కారం కోసం కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలి.

*అన్ని పీఎస్‌యూలు త్వరగా పద్దులను సమర్పించాలని సూచిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇవ్వడం జరిగింది.*

## 4.13 స్థానిక నిధుల డిపాజిట్లు

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం 1994 ప్రకారం జిల్లా ప్రజా పరిషత్తులు (జడ్ పీపీ), మండల ప్రజా పరిషత్తులు (ఎమ్ పీపీ), గ్రామ పంచాయితీలు (జీపీ), ప్రధాన పద్దు 8448-స్థానిక నిధుల డిపాజిట్లు-109-పంచాయతీ సంస్థల ఖాతాలలో నిధులు క్రింద వారి నిధి నిర్వహణ చేస్తాయి. ఇందులో చట్టం క్రింద పంచాయితీరాజ్ సంస్థలు అందుకున్న, అందవలసి ఉన్న నిధులు, వేరే విధంగా పంచాయతీరాజ్ లు అందుకున్న మొత్తం డబ్బు అనగా కేంద్ర ఆర్థిక సంఘ గ్రాంట్లు, రాష్ట్ర ఆర్థిక సంఘం అవార్డు ద్వారా వచ్చు ఆదాయం, వాటి స్వంత ఆదాయం (పన్ను మరియు పన్నేతర రాబడులు) కలిపి ఉంటాయి.

ఆంధ్రప్రదేశ్ పురపాలక చట్టం, 1965 ప్రకారం, పురపాలక నిధులను పురపాలక సంస్థలే నిర్వహించవలసి ఉంటుంది. ఈ చట్టం క్రింద పురపాలక సంస్థలు అందుకున్న, అందవలసి ఉన్న నిధులు, వేరు వేరు మార్గాలలో అందుకున్న నిధులు పెద్ద పద్దు 8448-స్థానిక సంస్థ నిధుల డిపాజిట్లు-102 పురపాలక నిధులు క్రింద జమ చేయబడతాయి. ఈ నిధుల యొక్క నిల్వలు, రాబడుల చెల్లింపులు **పట్టిక 4.15** లో ఇవ్వబడినవి.

**పట్టిక 4.15: స్థానిక సంస్థల నిధుల డిపాజిట్లు**

(₹ కోట్లలో)

| సంవత్సరం | క్రమ సంఖ్య | | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|---|---|
| గ్రామ పంచాయతీ/విలేజ్ పంచాయితీ నిధి (8448-109-01) | 1 | ప్రారంభ నిల్వ | 2,104.93 | 1,825.39 | 1,540.04 | 2,888.32 | 2,650.05 |
| | 2 | రాబడులు | 2,185.08 | 1,764.20 | 2,717.07 | 4,255.93 | 3,444.21 |
| | 3 | చెల్లింపులు | 2,061.19 | 2,049.55 | 1,363.78 | 4,494.21 | 4,369.33 |
| | 4 | ముగింపు నిల్వ | 2,228.82 | 1,540.04 | 2,888.32 | 2,650.05 | 1,724.93 |
| మండల ప్రజా పరిషత్ నిధులు (8448-109-02) | 5 | ప్రారంభ నిల్వ | 261.92 | 297.18 | 326.32 | 230.92 | 573.12 |
| | 6 | రాబడులు | 789.06 | 1,036.60 | 372.01 | 468.69 | 481.90 |
| | 7 | చెల్లింపులు | 674.23 | 1,007.47 | 467.40 | 126.49 | 192.67 |
| | 8 | ముగింపు నిల్వ | 376.75 | 326.32 | 230.92 | 573.12 | 862.36 |
| జిల్లా ప్రజా పరిషత్ నిధులు (8448-109-03) | 9 | ప్రారంభ నిల్వ | 886.67 | 786.09 | 437.69 | 504.95 | 810.30 |
| | 10 | రాబడులు | 475.16 | 194.63 | 261.53 | 579.87 | 497.71 |
| | 11 | చెల్లింపులు | 313.74 | 543.03 | 194.27 | 274.53 | 236.06 |
| | 12 | ముగింపు నిల్వ | 1,048.09 | 437.69 | 504.95 | 810.30 | 1071.95 |
| **మొత్తం పంచాయితీ రాజ్ నిధులు** | 13 (4+8+12) | | **3,653.65** | **2,304.05** | **3,624.25** | **4,033.47** | **3,659.24** |
| పురపాలక నిధులు | 14 | ప్రారంభ నిల్వ | 3,670.50 | 3,434.47 | 2,806.92 | 4,210.06 | 4,761.98 |

| సంవత్సరం | క్రమ సంఖ్య | | 2017-18 | 2018-19 | 2019-20 | 2020-21 | 2021-22 |
|---|---|---|---|---|---|---|---|
| (8448-102) | 15 | రాబడులు | 4,236.34 | 4,431.57 | 4,021.78 | 3,052.20 | 3,893.78 |
| | 16 | చెల్లింపులు | 4,276.79 | 5,059.12 | 2,618.64 | 2,500.28 | 5,224.59 |
| | 17 | ముగింపు నిల్వ | 3,630.05 | 2,806.92 | 4,210.06 | 4,761.98 | 3,431.17 |

***మూలం:*** *ఆయా సంవత్సరాల ఆర్థిక పద్దులు; గమనిక: 2017-18* ముగింపు నిల్వ *మరియు 2018-19* ప్రారంభ నిల్వ *లో తేడాలు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ మధ్య* నిల్వల *విభజన కారణంగా వచ్చాయి*

2021-22 సంవత్సరాంతానికి స్థానిక సంస్థలు అందుకున్న ఆర్థిక సంఘ గ్రాంట్లకు సంబంధించిన నిల్వలు దిగువ పట్టికలో ఉన్నాయి:

**పట్టిక 4.16: స్థానిక నిధుల డిపాజిట్లు – ఎఫ్ సీ గ్రాంట్లు**

(₹ కోట్లలో)

| సంస్థలు | 2022 మార్చి 31 చివరి నాటికి నిల్వ |
|---|---|
| **పంచాయత్ రాజ్ సంస్థలు(పిఆర్ఐలు)** | |
| **గ్రామ/విలేజ్ పంచాయితీ నిధి** | 940.16 |
| **మండల ప్రజా పరిషత్ నిధులు** | 491.30 |
| **జిల్లా ప్రజా పరిషత్ నిధులు** | 498.24 |
| **మొత్తం పిఆర్ఐలు** | **1,929.70** |
| **పట్టణ స్థానిక సంస్థలు (యుఎల్ బీలు)** | |
| **పురపాలక నిధులు** | 818.88 |
| **మున్సిపల్ కార్పొరేషన్ నిధులు** | 808.02 |
| **మొత్తం యుఎల్ బీలు** | **1,626.90** |

పురపాలక నిధుల క్రింద ₹ 1,929.70 కోట్ల (పీఆర్ఐల వద్ద ఉన్న మొత్తం నిధులలో 52.73 శాతం) ఆర్థిక సంఘం గ్రాంట్లు ఖర్చు చేయకుండా ఉన్నట్లు **పట్టిక 4.16** లో చూడవచ్చు.

2021-22 సంవత్సరంలో, పురపాలక నిధుల క్రింద ఉన్న ₹ 3,431.17 కోట్ల ముగింపు నిల్వలో ₹ 1,626.90 కోట్ల ఆర్థిక సంఘం గ్రాంట్లు మరియు ₹ 987.50 కోట్లు ఖర్చు చేయని కేంద్ర ప్రాయోజిత పథకాల మొత్తాలు ఉన్నాయి.

## 4.14 ఆర్థిక, ఆర్థిక వ్యవస్థల నిర్వహణ

### (ఎ) చట్టబద్ధమైన అకౌంటింగ్ విధానాలను ఉల్లంఘించి ₹ 11,237.61 కోట్లు చేసిన సర్దుబాటు లావాదేవీలు

ఆంధ్రప్రదేశ్ సంపుటి I లోని టిఆర్ 16 క్రింద గల ఎస్ఆర్1 ప్రకారం, ప్రభుత్వ ఖాతా నుండి ఏదైనా మొత్తం తీసుకోవాలంటే నిర్ణీత నమూనాలో బిల్లు లేదా ఇతర వోచర్‌ను ట్రెజరీలో సమర్పించడం ద్వారా తీసుకోవలెను. ప్రతి బిల్లు లేదా ఇతర వోచర్ లో, బిల్లు మొత్తం మరియు చెల్లింపు స్వభావం, వర్గీకరణ, అధికృత అధికారి యొక్క తగిన అనుమతి, బడ్జెట్ కేటాయింపు మొదలైన వాటికి సంబంధించిన పూర్తి వివరాలు ఉండాలి.

2021-22 సంవత్సరంలో వ్యక్తిగత డిపాజిట్‌లకు సంబంధించి ₹ 11,237.61 కోట్లకు గాను 1,99,616 సర్దుబాటు లావాదేవీలు జరిగాయని గమనించడమైనది. ఆంధ్ర ప్రదేశ్ ఖజానా నియమావళిలో/ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక కోడ్ లో సూచించిన విధానానికి విరుద్ధంగా ట్రెజరీ యుపీడిఓ ద్వారా/సంబంధిత ట్రెజరీ అధికారి నుండి అవసరమైన అనుమతులు పొందకుండా ఫిబ్రవరి 2022 వరకు సమగ్ర ఆర్థిక నిర్వహణ వ్యవస్థ యొక్క సెంట్రల్ ప్రాసెసింగ్ సెల్ (సీపీసీ)[55] ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈ లావాదేవీలను అనుమతించింది. ఇంకా, పెద్ద సంఖ్యలో ఈ సర్దుబాటు లావాదేవీలకు తగిన పత్రాలు కనిపించలేదు. అయితే, ఈ లావాదేవీలు 2021-22లో రాష్ట్ర ప్రభుత్వం యొక్క నెలవారీ/వార్షిక ఖాతాలలో చేర్చడం

55 సెంట్రల్ ప్రాసెసింగ్ సెల్ (సీపీసీ) అనగా సీఎఫ్ఎమ్ఎస్ ప్రాజెక్టును అమలుచేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ ఏర్పాటు చేసిన సాధనం. ఏ రకమైన బిల్లుకైనా సీపీసీకి కేంద్ర/ట్రెజరీ పాత్ర కల్పిస్తూ రాష్ట్ర ఆర్ధిక కోడ్/ట్రెజరీ కోడ్‌ను నవీకరించలేదు

జరిగింది. లావాదేవీల వివరాలు క్రింద ఇవ్వడమైనది.

**పట్టిక 4.17: సర్దుబాటు బిల్లుల వివరాలు**

| వివరణ (సర్దుబాటు బిల్లులు) | బిల్లుల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|
| **సంఘటిత నిధి నుండి పీడీ ఖాతాకి నిధుల బదిలీ** (మునుపటి సంవత్సరంలో ఖర్చు చేయక ల్యాప్స్ చేసిన మొత్తాల రీవాలిడేషన్) | 1,79,536 | 9,082.52 |
| **ఒక పీడీ ఖాతా నుండి మరొక పీడీ ఖాతాకు బదిలీ** (పీఆర్ఐల మరియు యుఎల్ బీల విద్యుత్ బకాయిలను మినహాయించి డిస్కమ్లకు బదిలీ). | 20,014 | 1,351.47 |
| **ఒక పీడీ ఖాతా నుండి మరొక పీడీ ఖాతాకు బదిలీ** (ఆర్ఎల్ బీల స్థాయిని యుఎల్ బీలకు పెంచడం) | 63 | 103.62 |
| **ఒక పీడీ ఖాతా నుండి మరొక పీడీ ఖాతాకు బదిలీ** (ఎంజీఎన్ఆర్ఈజీఎపథకం) | 3 | 700.00 |
| **మొత్తం** | **1,99,616** | **11,237.61** |

*పైన పేర్కొన్న లావాదేవీలు అసలు నగదు అవుట్‌గో చెల్లింపులు కాని సర్దుబాటు లావాదేవీల స్వభావం మాత్రమేఅని రాష్ట్ర ప్రభుత్వం బదులిచ్చింది. సదరు సర్దుబాటు లావాదేవీలు ట్రెజరీ ద్వారా చేయడం కొరకు కావలసిన సదుపాయాలు ఆ సమయంలో సిఎఫ్ఎంఎస్ సాఫ్ట్‌వేర్‌లో అందుబాటులో లేనందువలన మరియు అటువంటి సదుపాయాలు అభివృద్ధిలో ఉండడం వలన సిఈఓ, ఏపిసిఎఫ్ఎస్ఎస్ కార్యాలయంలో సర్దుబాటు లావాదేవీలను నమోదు చేసిందని బదులిచ్చింది. సదరు విషయాన్ని పిఏజి (ఏ&ఈ) కార్యాలయానికి ఇదివరకే తెలియజేసినట్లు చెప్పింది.*

*ఈ సర్దుబాటు లావాదేవీలను సకాలంలో పూర్తి చేయడానికి సిఎఫ్ఎంఎస్ లోని కేంద్రీకృత ప్రాసెసింగ్ సాఫ్ట్‌వేర్ మాడ్యూల్‌లో ట్రెజరీ ఇంటర్‌ఫేస్ అందుబాటులో లేకపోవడమే ఈ లావాదేవీల నిర్వహణకు ప్రధాన కారణమని కూడా పునరుద్ఘాటించింది. అయినప్పటికీ, అకౌంటింగ్, ఆడిట్‌కు అవసరమైన అన్ని సపోర్టింగ్ డాక్యుమెంట్లు, డీడీఓ, హెచ్ఓఏ వివరాలు, డెబిట్/ క్రెడిట్ వివరాలు, లావాదేవీ తేదీ మొదలైనవి అన్ని సదరు లావాదేవీలకు గోచరమౌతాయని, ప్రతి బిల్లుకు సంబంధించిన మొత్తం వివరాలను చూడవచ్చు అని సమాధానమిచ్చింది.*

*ఇంకా, డిటిఏ మార్గదర్శకత్వంలో సర్దుబాటు ఎంట్రీలను ట్రెజరీ ద్వారా రూటింగ్ చేయడానికి అవసరమైన సాఫ్ట్‌వేర్ సదుపాయం 2021-22 ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికం నాటికి పూర్తయిందని శాఖ సమాధానం ఇచ్చింది. ఈ సదుపాయం విస్తృతమైన పరీక్షల తర్వాత అమలు చేయబడింది, ఆ తర్వాత సర్దుబాటు లావాదేవీలకు వెనులుబాటు పూర్తిగా నిలిపివేయబడింది. ఆడిట్ రిపోర్ట్‌లో పేర్కొన్న అన్ని సర్దుబాటు లావాదేవీలు ట్రెజరీ ఇంటర్‌ఫేస్ ద్వారా చేయడానికి సాఫ్ట్‌వేర్ సదుపాయాన్ని అభివృద్ధి చేయడానికి మరియు అమలు చేయడానికి ముందు కాలానికి సంబంధించినవి అని కూడా పేర్కొనబడింది.*

భారత ప్రభుత్వం లిక్విడిటీ ఇన్ఫ్యూజన్ పథకం ప్రకారం, రెండవ విడత (ట్రాంచే-II) విడుదల కోసం భారత ప్రభుత్వం నిర్దేశించిన ముందస్తు షరతుల్లో ఒకటి ఏమనగా (2021 మార్చి) రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ సంస్థల (డిస్కామ్‌లు)కు చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలన్నింటినీ చెల్లించాలి.

పంచాయితీ రాజ్ సంస్థల (పీఆర్ఐ) పద్దాలుగో ఆర్థిక సంఘ గ్రాంట్ల నుండి విద్యుత్ ఛార్జీల మినహాయింపు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ (2021 మార్చి) చేసింది. అలా మినహాయించిన మొత్తాల జమ కోసం ఒక పద్దును నిర్వహించడానికి ఇంధన శాఖకు అధికారం ఇవ్వడం జరిగింది. 2021-22 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఆర్థిక సంఘ గ్రాంట్ల నుండి ₹ 1,351.47 కోట్ల మొత్తాన్ని మినహాయించింది. డిస్కమ్‌ల బకాయిల చెల్లించాలని లిక్విడిటీ ఇన్ఫ్యూజన్ పథకం యొక్క ముందస్తు షరతులు నిర్దేశించినప్పటికీ, ఆర్థిక సంఘ గ్రాంట్ల నుండి మినహాయించుకోనడానికి నిర్దిష్ట షరతు/నిబంధన లేదు. 14వ ఆర్థిక సంఘం నిధుల విడుదలకు సంఘం నిర్ణయించిన షరతులు తప్ప మరే ఇతర షరతులను కేంద్రం గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ విధించరాదని ప్రత్యేకంగా నిర్దేశించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘ గ్రాంట్లను ఎలాంటి మినహాయింపులు లేకుండా అమలు చేసే సంస్థలకు బదిలీ చేయాలని, అలా బదిలీ చేయకపోతే

గత ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ ఋణాలపై విధించే వడ్డీకి సమానమైన జరిమానాని చెల్లించాలని కూడా భారత ప్రభుత్వం ఆదేశించింది.

పై ఉత్తర్వులకు విరుద్ధంగా, రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా ఆర్థిక సంఘ గ్రాంట్ల నుండి విద్యుత్ బకాయిలను మినహాయించింది, దీని వలన స్థానిక సంస్థలకు ఆ మేరకు నిధులు అందకుండా పోయాయి.

*ఆర్థిక శాఖ స్థానిక సంస్థలకు సంబంధించిన నిధులలో కోత విధించడం, స్థానిక సంస్థలకు స్వయంప్రతిపత్తి కల్పించాలనే రాజ్యాంగ ఉద్దేశానికి విరుద్ధంగా ఉంది.*

*చాలా స్థానిక సంస్థలు బకాయిలు చెల్లించనందున, డిస్కమ్‌లు ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయాయని మరియు వారి నిబంధనల ప్రకారం బకాయిలు చెల్లించని స్థానిక సంస్థలకు విద్యుత్తు సరఫరా నిలిపివేసే ప్రక్రియ అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. విద్యుత్ సరఫరా నిలిపివేయడం వలన స్థానిక సంస్థల్లో నివసించే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని, రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని స్థానిక సంస్థల ప్రస్తుత వినియోగ ఛార్జీలకు సంబంధించిన బకాయిల్లో కొంత మొత్తాన్ని అందుబాటులో ఉన్న ఎఫ్‌సి గ్రాంట్లకు సంబంధించిన నిధుల నుండి చెల్లించినట్లు సమాధానం ఇచ్చారు. అంతేకాక, కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాలలో ఒకటైన విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే కార్యక్రమాలలో భాగంగా సదరు చెల్లింపులు చేసినట్లు పేర్కొంది. స్థానిక సంస్థల విద్యుత్ ఛార్జీల చెల్లింపు కోసం స్థానిక సంస్థలకు బదిలీ చేయాల్సిన నిధుల మినహాయింపు కోసం రాష్ట్ర స్థాయి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం కూడా సమాధానం ఇచ్చింది.*

### (బి) జీపీఎఫ్ ఖాతాల నుండి ₹ 413.73 కోట్ల డీఏ బకాయిలను అనుచితంగా డెబిట్ చేయడం

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీపీఎఫ్ ఖాతాలకు డీఏ బకాయిల సర్దుబాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు[56] జారీ చేసింది. దీని ప్రకారం, 2021 జూలై నుండి 2021 నవంబర్ మధ్య జీపీఎఫ్ చందాదారుల ఖాతాకు ₹ 413.73 కోట్లు జమచేయడం జరిగింది. 2022 మార్చిలో రాష్ట్ర ప్రభుత్వం 62,003 బిల్లులలో ₹ 413.73 కోట్ల మొత్తాన్ని ట్రెజరీ ద్వారా కాకుండా/ ట్రెజరీ యొక్క అవసరమైన ఆమోదాలు పొందకుండానే సీఎఫ్ఎమ్ఎస్ యొక్క సెంట్రల్ ప్రాసెసింగ్ సెల్ (సీపీసీ) ద్వారా '8009 – జీపీఎఫ్' పద్దుకు డెబిట్ చేయడం ద్వారా ఏకపక్షంగా ఉపసంహరించడమైనది.

రాష్ట్ర ప్రభుత్వం, తన ప్రతిస్పందనలో (2022 ఆగస్టు 05) డీఏ బకాయిల క్రెడిట్ బిల్లులు వాస్తవానికి చెల్లింపు కోసం ఆమోదించబడలేదని పేర్కొంటూ ఇది సాంకేతిక లోపం అని తెలియజేయడం జరిగింది. తప్పు క్రెడిట్‌లను సరిచేయడానికి, మొత్తం క్రెడిట్‌లను కేంద్రీకృత ప్రాసెసింగ్ సెల్ ద్వారా వెనక్కి తీసుకుంది. ఈ విషయంలో, పీఏజీ (ఎ&ఈ) ద్వారా జీపీఎఫ్ చందాదారుల వ్యక్తిగత ఖాతాలలో క్రెడిట్‌లను పోస్ట్ చేయడానికి ప్రాతిపదిక అయిన ట్రెజరీలు/పీఏఓలు అందించిన నెలవారీ ఖాతాలు, ఇతర అనుబంధ ఖాతాలలో పైన పేర్కొన్న క్రెడిట్‌లు ఇప్పటికే చేరి ఉన్నాయని పేర్కొనడం ప్రస్తావనార్హం.

### (సి) సింగల్ నోడల్ ఖాతాల నిర్వహణ

కేంద్ర ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్) నిధుల విడుదల, పర్యవేక్షణ మరియు వాటి వినియోగం కోసం సవరించిన విధానాన్ని నిర్దేశిస్తూ భారత ప్రభుత్వం (2021 మార్చి) ఉత్తర్వులు[57] జారీ చేసింది. ఈ ఉత్తర్వులు 2021 జూలై 01 నుండి అమలులోకి వచ్చాయి.

సవరించిన విధానం ప్రకారం, సీఎస్ఎస్ (కేంద్ర ప్రభుత్వ వాటా, సరిపోలు రాష్ట్ర వాటా)కి సంబంధించిన నిధులను బ్యాంక్ ఖాతా అయిన సింగల్ నోడల్ ఖాతా (ఎస్ఎన్ఏ) లో జమ చేయాలి.

అలాగే పర్యవేక్షణ, కేంద్ర ప్రభుత్వ సంబంధిత మంత్రిత్వ శాఖలు ఈ బ్యాంక్ ఖాతా ద్వారా పంపించే నిధులపై పొందే వడ్డీతో

[56] ఆర్థిక (పిసి&టిఏ) శాఖ ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 51 తేదీ 2021 జూలై 31 మరియు ఆర్థిక (పిసి&టిఏ) శాఖ ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 94 తేదీ 2022 జనవరి 04

[57] జీఓఐ, ఆర్థిక మంత్రిత్వ శాఖ, ఓఎం సంఖ్య ఎఫ్ సంఖ్య 1(13) పీఎఫ్ఎమ్ఎస్/ఎఫ్ డీ/2020 తేది 2021 మార్చి 23

పాటు నిధుల వినియోగాన్ని పర్యవేక్షణ సులభతరం చేయడానికి ఎస్ఎన్ఏ ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ వ్యవస్థ (పీఎఫ్ఎమ్ఎస్) కి అనుసంధానం చేయబడింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా, కేంద్ర ప్రాయోజిత పథకాల క్రింద రాష్ట్ర ప్రభుత్వం పొందిన నిధులు రాష్ట్ర ప్రభుత్వ వినియోగించుకోకుండా పరిమితం చేయడం జరిగింది, వాటిని సంబంధిత ఎస్ఎన్ఏ ఖాతాకు అందిన 21 రోజుల లోపు బదిలీ చేయవలసి ఉంది.

భారత ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా, 2021–22 సంవత్సరంలో, రాష్ట్ర ప్రభుత్వం ₹ 12,111.52 కోట్ల మేర సీఎస్ఎస్ నిధులను ఎస్ఎన్ఏ ఖాతాలకు బదిలీ చేసింది. 2022 మార్చి 31 నాటికి, 50 పథకాలకు సంబంధించి ఎస్ఎన్ఏ ఖాతాలలో (2022 మార్చి 29 నాటికి) కేంద్ర మరియు రాష్ట్ర వాటాలతో సహా ₹ 1,390.58 కోట్లు ఖర్చు చేయకుండా ఉన్నాయి.

## 4.15 పద్దుల నాణ్యతా – సకాలంలో సమర్పించుట

ప్రధాన మహాగణకులు (ఏ&ఈ), 13 జిల్లా ట్రెజరీ (డీటీఓ)లు, 19 ప్రజా పనుల పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ (పీఏఓ(డబ్ల్యూ) (భవనం మరియు రోడ్లు, నీటి సరఫరా మరియు పారిశుధ్యం/ప్రజారోగ్య ఇంజినీరింగ్, పంచాయతీ రాజ్, అటవీ విభాగాలు, నీటిపారుదల/నీటి వనరుల విభాగం) మూడు పే అండ్ అకౌంట్స్ ఆఫీస్‌లు, మూడు తుంగభద్ర విభాగాల నుండి రాష్ట్రం యొక్క సంకలన ఖాతాలను, భారతీయ రిజర్వ్ బ్యాంక్ జమ బదిలీకు సంబంధించిన సలహాలు స్వీకరిస్తారు. 2021–22లో ఏ ప్రాథమిక పద్దులు మినహాయించలేదు.

వినియోగ ధృవ పత్రములను సమర్పించకపోవుట, వివరణాత్మక ఆకస్మిక బిల్లుల సమర్పణలో జాప్యం, వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలలో వ్యత్యాసాలు, భారత ప్రభుత్వ అకౌంటింగ్ ప్రామాణికాలను పాటించకపోవుట, సిస్టమ్ బ్యాక్ ఎండ్ ద్వారా లావాదేవీలను నిర్వహించడం ప్రభుత్వ పద్దుల సంపూర్ణతను, పారదర్శకతను, ఖాతాల వెల్లడిని ప్రభావితం చేసాయి.

## 4.16 ఆడిట్ నివేదికల మీద తదుపరి చర్యలు

ఆర్థిక, ప్రణాళికా శాఖ 1993 నవంబరులో జారీ చేసిన ఆదేశాల ప్రకారం, ప్రజా పద్దుల సంఘం నుంచి నోటీసు గానీ పిలుపు గానీ వచ్చేంత వరకు వేచి చూడకుండా, ఆడిట్ నివేదికలను శాసనసభకు సమర్పించిన మూడు నెలలలోగా సంబంధిత పాలనా శాఖలు తీసుకున్న చర్యలను లేదా ప్రతిపాదిత చర్యలను తెలియజేస్తూ వివరణాత్మక నివేదికలు సమర్పించాల్సి ఉంటుంది.

2022 డిసెంబర్ నాటికి 2016–17 మరియు 2017–18 సంవత్సరాలకు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదికలకు సంబంధించి ఆర్థిక శాఖ వివరణాత్మక నివేదికలు సమర్పించలేదు. 2014–15 మరియు 2015–16 సంవత్సరాలకు రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ఆడిట్ నివేదికలకు సంబంధించి ప్రజా పద్దుల సంఘం (పీఏసీ) చేసిన సిఫార్సులను 2019 ఫిబ్రవరి 6 న రాష్ట్ర చట్ట సభల ముందు ఉంచడం జరిగింది.

## 4.17 సారాంశం

*వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలకు ప్రస్తుత సంవత్సరంలో పెద్దమొత్తంలో నిధులను బదిలీ చేసినట్లు చూపుతున్నప్పటికీ, వాస్తవంలో సంబంధిత శాఖల సిబ్బందికి ఖర్చుల నిమిత్తం ఆ నిధులు లభ్యం కాకపోవడంతో వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల నిర్వహణలో స్పష్టత, పారదర్శకత లోపించింది. రాష్ట్ర సంచిత నిధి నుండి వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలకు నిధులను బదిలీ చేసి, ఆ నిధులను వాస్తవంగా ఖర్చు చేయకపోవడం వలన ఖర్చును ఆమేరకు ఎక్కువ చేసి చూపినట్లయింది మరియు శాసనపరమైన అజమాయిషీ లోపించింది. బడ్జెట్ ప్రక్రియ యొక్క మాన్యతను కాపాడుకోవడానికి వ్యక్తిగత డిపాజిట్ ఖాతాల వాడుకను తగ్గించడం అవశ్యం.*

*స్వయంపాలక సంస్థలు, అభివృద్ధి సంస్థలు/అథారిటీలు, ప్రభుత్వ రంగ సంస్థలు పద్దులను సమర్పించకపోవడం నిర్దేశిత ఆర్థిక నియమాలను మరియు ఆదేశాలను ఉల్లంఘించడం అవుతుంది. ఇది రాష్ట్ర ప్రభుత్వ శాఖలలో అంతర్గత నియంత్రణలు సరిగా లేకపోవడాన్ని, పర్యవేక్షణ యంత్రాంగ లోపాన్ని ఇది సూచిస్తోంది.*

2021-22 సంవత్సరంలో వ్యక్తిగత డిపాజిట్ ఖాతాలకు సంబంధించి ₹ 11,237.61 కోట్లకు గాను 1,99,616 సర్దుబాట్లకు సంబంధించిన లావాదేవీలు జరిగినవి. సదరు లావాదేవీలు రాష్ట్ర ఆర్థిక నియమావళి/ట్రెజరీ నియమావళిలో ఉన్న నిబంధనలకు విరుద్ధంగా ట్రెజరీ ద్వారా కాకుండా/ట్రెజరీ యొక్క అవసరమైన అనుమతులు లేకుండా కేంద్రీకృత ప్రాసెసింగ్ సెల్ (సీపీసీ) ద్వారా నిర్వహించడం జరిగింది. అంతేకాక, అధిక సర్దుబాటు లావాదేవీలలో సరిపడినన్ని పత్రాలు కనబడలేదు. ఇది ప్రభుత్వ పద్దుల పారదర్శకతను ప్రభావితం చేస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వం 2021-22 సంవత్సరానికి గాను స్థానిక సంస్థలు డిస్కంలకు చెల్లించవలసిన ₹ 1,351.47 కోట్ల విద్యుత్ బకాయిలను ఆర్థిక సంఘ గ్రాంట్ల నుండి మినహాయించింది. సదరు సంస్థల అనుమతి లేకుండా ఆర్థిక సంఘ గ్రాంట్ల నుండి నిధులను మినహాయించడం స్థానిక సంస్థలకు స్వయంప్రతిపత్తి కల్పించాలనే రాజ్యాంగ ఉద్దేశ్యానికి రాష్ట్ర ప్రభుత్వ చర్య విరుద్ధంగా ఉంది.

## 4.18 సిఫార్సులు

1. వినియోగ ధృవపత్రాలు, వివరణాత్మక ధ్రువీకరించిన కంటింజెంట్ బిల్లులను సమర్పించడంలో నిర్దేశిత నియమాలు, విధానాలను శాఖలు పాటించేలా పటిష్ఠమైన పర్యవేక్షణ యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన అవసరముంది.

2. స్వయంప్రతిపత్తి సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థల ఆర్థిక పరిస్థితిని అంచనా వేయడం కోసం వాటి వార్షిక పద్దుల సంకలన ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేసి నిర్దేశిత కాలపరిమితిలోగా పద్దులను సమర్పించేలా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిగణించాలి.

3. రాష్ట్ర ప్రభుత్వం ఓమ్నిబస్ చిన్నపద్దు-800' వాడుకను తగ్గించేలా చర్యలు తీసుకోవాలి. ప్రధాన మహాగణకులు (ఏ&ఈ) తో సంప్రదించి ఈ పద్దు క్రింద నమోదు అయిన అన్ని అంశాలను విపులంగా సమీక్షించి, ఇకపై అన్ని రాబడులు, ఖర్చులు సంబంధిత పద్దుల ఖాతాలకు నమోదు అయ్యేలా చూడాలి.

4. ట్రెజరీ వ్యవస్థ నియంత్రణలను దాటవేస్తూ సీఎఫ్ఎమ్ఎస్ బ్యాక్ ఎండ్ ద్వారా ప్రత్యేక బిల్లులు/సర్దుబాటు బిల్లుల నిర్వహణను నిలిపివేయాలి, వ్యవస్థ సమగ్రతను కాపాడుకోవడానికి అన్ని లావాదేవీలను నిర్ధారిత ప్రామాణిక ప్రక్రియ విధానం ద్వారా చేయాలి.

# అధ్యాయం 5 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల సామాన్య ప్రయోజనాత్మక ఆర్థిక నివేదిక

## 5.1 పరిచయం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కంపెనీలు, ప్రభుత్వం ఆధీనంలో ఉన్న ఇతర కంపెనీలు మరియు శాసనబద్ధ సంస్థలు సమర్పించిన ఖాతాల/సమాచారం మరియు భారతీయ కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సీఏజీ) పర్యవేక్షణ పాత్ర యొక్క ఫలితాల ఆధారంగా ఈ అధ్యాయం వాటి ఆర్థిక పని తీరును సంక్షిప్తంగా తెలియజేస్తుంది. ప్రస్తుత సంవత్సరంలో, సీఏజీ ఏకైక ఆడిటర్‌గా ఉన్న శాసనబద్ధ సంస్థల నుండి, పీఎస్‌యూల నుండి పొందిన వార్షిక పద్దులపై సీఏజీ నిర్వహించిన అనుబంధ తనిఖీ ఫలితంగా సీఏజీ జారీ చేసిన కొన్ని ప్రధానమైన వ్యాఖ్యలను మరియు ఈ వ్యాఖ్యల ప్రభావం, ఈ అధ్యాయంలో ప్రత్యేకంగా చూపడమైనది.

రాష్ట్ర అభివృద్ధికి దోహదపడడమే కాకుండా ప్రజల సంక్షేమానికి తోడ్పడే విధంగా వాణిజ్య కార్యకలాపాలను నిర్వహించడానికి ప్రభుత్వాలు రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థలను (పీఎస్‌యూలు) ఏర్పాటు చేయడం జరుగుతుంది.

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 2(45) ప్రకారం, ఏదైనా కంపెనీలో పెయిడ్-అప్ వాటా మూలధనం 51 శాతానికి తక్కువ కాకుండా కేంద్ర ప్రభుత్వం, లేదా ఏదైనా రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వాలు లేదా పాక్షికంగా కేంద్ర ప్రభుత్వంచే మరియు పాక్షికంగా ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ రాష్ట్ర ప్రభుత్వాలచే కలిగి యున్న యెడల అటువంటి కంపెనీని "ప్రభుత్వ కంపెనీగా" పరిగణించడం జరుగుతుంది. ప్రభుత్వ కంపెనీ ఆధీనంలో ఉన్న సబ్సిడరీ కంపెనీ కూడా ప్రభుత్వ కంపెనీగా పరిగణించబడుతుంది.

శాసనబద్ధ సంస్థలు రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడి వాటి ప్రత్యేక చట్టాల ద్వారా నడుపబడతాయి.

ఇంతేగాక, కేంద్ర ప్రభుత్వంచే లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వాలచే లేదా పాక్షికంగా కేంద్ర ప్రభుత్వంచే మరియు పాక్షికంగా రాష్ట్ర ప్రభుత్వం లేదా ప్రభుత్వాలచే ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఏర్పాటు చేయబడిన ఇతరేతర కంపెనీని[58], ఈ నివేదికలో ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలుగా ప్రస్తావించడమైనది.

ఈ నివేదికలో, ప్రభుత్వ కంపెనీలు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు శాసనబద్ధ కార్పొరేషన్లు పీఎస్‌యూలుగా పరిగణించడమైనది.

### 5.1.1 ప్రతిపత్తి

ప్రభుత్వరంగ కంపెనీలు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు తనిఖీ, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 143 తో పాటు సీఏజీ (విధులు, అధికారాలు, సేవా నిబంధనలు) చట్టం, 1971 లోని సెక్షన్ 19 మరియు వాటి క్రింద నియంత్రణల ప్రకారం సీఏజీ తనిఖీ నిర్వహించడం జరుగుతుంది. కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 139(5) మరియు (7) ప్రకారం సీఏజీ ప్రభుత్వ కంపెనీలకు చార్టెడ్ అకౌంటెంట్‌లను శాసనబద్ధ తనిఖీదారులుగా నియమించి వారికి పద్దులను ఏ విధంగా తనిఖీ చేయాలో, ఆదేశాలు జారీ చేస్తారు. కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 143 ప్రకారం, అనుబంధ తనిఖీ చేసి వ్యాఖ్యలు జారీ చేయడం లేదా శాసనబద్ధ తనిఖీదార్ల నివేదికపై అదనపు తనిఖీ చేసే హక్కు సీఏజీకి కలదు.

శాసనబద్ధ కార్పొరేషన్ల పద్దులను తనిఖీ చేసి ఒక నివేదిక శాసన సభకు సమర్పించవలసిన అవసరాన్ని ఆయా చట్టాలు తెలియజేస్తాయి.

## 5.2 రాష్ట్ర పీఎస్‌యూల సంఖ్య, వాటి పద్దుల స్థితిగతులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2022 మార్చి 31 నాటికి 118 రాష్ట్ర పీఎస్‌యూలు (విద్యుత్ రంగంలో 11 ప్రభుత్వ కంపెనీలు, విద్యుతేతర రంగంలో 101 ప్రభుత్వ కంపెనీలు, మూడు ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు మరియు మూడు

[58] కార్పొరేట్ వ్యవహారాల శాఖ జారీ చేసిన కంపెనీలు (ప్రతిబంధకాల తొలగింపు) 7వ ఆదేశం, 2014 (4-9-2014)

శాసనబద్ధ కార్పొరేషన్లు) సీఏజీ తనిఖీ పరిధిలో ఉన్నాయి. ఈ మొత్తం 118 పీఎస్‌యూలలో, 97 క్రియాశీల మరియు 21 క్రియారహిత[59] పీఎస్‌యూలు ఉన్నాయి. ఈ క్రియాశీలకంగా ఉన్న 97 పీఎస్‌యూలలో 11 విద్యుత్ రంగానికి చెందినవి కాగా ఇతర రంగాలకు చెందినవి 86 పీఎస్‌యూలు. 2021-22 సంవత్సరంలో ఆరు ప్రభుత్వ కంపెనీలు సీఏజీ తనిఖీ పరిధిలోకి వచ్చాయి. వివరాలు ***అనుబంధం 5.1*** లో ఇవ్వడమైనది.

పీఎస్‌యూల స్వభావం మరియు 2022 సెప్టెంబర్ 30 నాటికి వాటి స్థితి **పట్టిక 5.1లో** ఇవ్వడమైనది.

**పట్టిక 5.1: పీఎస్‌యూల స్థితి మరియు స్వభావం**

| పీఎస్‌యూల స్వభావం | మొత్తం పీఎస్‌యూల సంఖ్య | 2022 సెప్టెంబర్ 30 నాటికి వార్షిక పద్దులను సమర్పించిన పీఎస్‌యూల సంఖ్య | | | |
|---|---|---|---|---|---|
| | | పద్దులు అందిన సంవత్సరాలు | | | |
| | | 2021-22 | 2020-21 | 2019-20 | మొత్తం |
| **ప్రభుత్వ కంపెనీలు** | 91 | 13 | 20 | 10 | 43 |
| **ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలు[60]** | 3 | 0 | 2 | 1 | 3 |
| **శాసనబద్ధ కార్పొరేషన్లు[61]** | 3 | 1 | 0 | 0 | 1 |
| **మొత్తం క్రియాశీల పీఎస్‌యూలు** | **97** | **14** | **22** | **11** | **47** |
| **క్రియారహిత పీఎస్‌యూలు** | 21 | 0 | 1 | 0 | 1 |
| **మొత్తం** | **118** | **14** | **23** | **11** | **48** |

*మూలం:* పీఎస్‌యూలు సమర్పించిన వార్షిక పద్దుల ఆధారంగా *సంకలనం చేయబడినది.*

97 క్రియాశీల పీఎస్‌యూలలో, 2022 సెప్టెంబర్ 30 నాటికి 53 క్రియాశీల పీఎస్‌యూల వార్షిక పద్దులు (ఆరు పీఎస్‌యూల మొదటి వార్షిక పద్దులతో సహా) మూడేళ్ళ లోపు మరియు 44 పీఎస్‌యూల వార్షిక పద్దులు మూడు లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు బకాయిల్లో ఉన్నాయి. 53 పీఎస్‌యూలలో, 47 పీఎస్‌యూలు పైన పట్టికలో పేర్కొన్న విధంగా వివిధ ఆర్థిక సంవత్సరాలకు అంటే 2019-20 నుండి 2021-22 వరకు తమ వార్షిక పద్దులను సమర్పించాయి. పీఎస్‌యూలు సమర్పించిన వార్షిక పద్దులు మరియు సమాచారం ఆధారంగా 34 పీఎస్‌యూలకి సంబంధించిన ఆర్థిక పనితీరు ఈ అధ్యాయంలో విశ్లేషించడమైనది. ఇంకా, వార్షిక పద్దులు బకాయిల్లో ఉన్న సమాచారాన్ని అందించిన 54 క్రియాశీల పీఎస్‌యూలకు (34 పీఎస్‌యూలతో సహా) సంబంధించి పెట్టుబడుల విశ్లేషణ మరియు సంబంధిత ఆర్థిక స్థితిగతులను కూడా ఈ అధ్యాయంలో విశ్లేషించడమైనది.

2022 సెప్టెంబర్ 30 నాటికి, 97లో 21 పీఎస్‌యూల మొదటి పద్దులు అందవలసి ఉంది. ఇంకా, 21 క్రియారహిత పీఎస్‌యూల వివరణాత్మక విశ్లేషణ ఈ అధ్యాయంలో పొందుపరచలేదు. 2022 సెప్టెంబర్ 30 నాటికి క్రియాశీల మరియు క్రియారహిత కలిపి మొత్తం 118 పీఎస్‌యూల వార్షిక పద్దుల స్థితిని **అనుబంధం-5.1లో** ఇవ్వడమైనది.

పై **పట్టిక** 5.1 లోని గణాంకాలు వార్షిక పద్దులను ఖరారు చేయవలసిన గడువు తేదీ అనగా 2022 సెప్టెంబర్ 30 (**పేరా 5.5.2 లో** వివరించినట్లు) నాటికి వార్షిక పద్దులను సమర్పించిన స్థితిని సూచిస్తాయి.

### 5.2.1 క్రియారహిత పీఎస్‌యూల వివరాలు

2021 మార్చి 31 నాటికి ఉన్న 19 క్రియారహిత పీఎస్‌యూలతో పోల్చగా 2022 మార్చి 31 నాటికి రాష్ట్రంలో 21 క్రియారహిత పీఎస్‌యూలు[62] ఉన్నాయి. ఈ 21 క్రియారహిత పీఎస్‌యూలలో మొత్తం పెట్టుబడి ₹ 240.51 కోట్లు. ఈ 21 క్రియారహిత పీఎస్‌యూలలో ఎనిమిది పీఎస్‌యూలు కొన్ని దశాబ్దాలుగా మూసివేత ప్రక్రియలో ఉన్నాయి. ఇది వరకే

59 క్రియారహిత పీఎస్‌యూలు అంటే క్రియలో కార్యకలాపాలను నిలిపివేసినవి లేదా మూసివేత ప్రక్రియలో ఉన్నవి

60 కాకినాడ స్మార్టు నగర కార్పోరేషన్ లిమిటెడ్, మహా విశాఖపట్నం స్మార్టు నగర కార్పోరేషన్ లిమిటెడ్, అమరావతి స్మార్టు సుస్థిర నగర కార్పొరేషన్ లిమిటెడ్

61 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ గిడ్డంగుల సంస్థ

62 ఎబిసి నెక్స్ట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ మరియు రాయలసీమకు కార్పొరేషన్ లిమిటెడ్ లు తమ కార్యకలాపాలను కొనసాగించడం మానేశాయి

అధికారిక లిక్విడేటర్లను నియమించినప్పటికీ కొన్ని దశాబ్దాలు కావస్తున్నా వాటి లిక్విడేషన్ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు.

### 5.2.2 పీఎస్‌యూల ఆర్థిక పనితీరు సంగ్రహం

47 క్రియాశీల పీఎస్‌యూల ఆర్థిక పనితీరు సారాంశం **పట్టిక 5.2లో** ఇవ్వడమైనది.

**పట్టిక 5.2: రాష్ట్ర క్రియాశీల పీఎస్‌యూల పనితీరు సంగ్రహం**

| వివరాలు | పీఎస్‌యూల సంఖ్య | సొమ్ము (₹ కోట్లలో) |
|---|---|---|
| రాష్ట్ర క్రియాశీల పీఎస్‌యూల సంఖ్య | 97 | --- |
| పరిగణించిన రాష్ట్ర పీఎస్‌యూలు | 34 | --- |
| పెయిడ్-అప్ మూలధనం | 34 | 7,010.42 |
| దీర్ఘకాలిక ఋణాలు | 34 | 89,235.62 |
| నికర లాభం | 17 | 1,483.96 |
| నికర నష్టం | 17 | 3,723.98 |
| శూన్య నష్టం/లాభం | -- | --- |
| చెల్లించిన డివిడెండ్ | 2 | 1.05 |
| మొత్తం ఆస్తులు | 34 | 1,76,169.99 |
| నికర విలువ | 34 | (-)16,535.20 |

***మూలం:*** *రాష్ట్ర పీఎస్‌యూలు వార్షిక పద్దులు మరియు అవి అందించిన సమాచారం*

## 5.3 రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు పీఎస్‌యూల తోడ్పాటు

రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి (జీఎస్‌డీపీ) పీఎస్‌యూల టర్నోవర్ నిష్పత్తి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో పీఎస్‌యూల తోడ్పాటును చూపుతుంది.

2022 మార్చి 31 నాటికి ముగిసిన గత మూడు సంవత్సరాలకి సంబంధించిన క్రియాశీల పీఎస్‌యూల టర్నోవర్ మరియు స్థూల రాష్ట్ర ఉత్పత్తి వివరాలు **పట్టిక 5.3 లో** ఇవ్వడమైనది.

**పట్టిక 5.3: క్రియాశీల పీఎస్‌యూల టర్నోవర్, ఆంధ్రప్రదేశ్ స్థూల రాష్ట్ర ఉత్పత్తి పోలికల వివరాలు**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | రంగం | 2021-22 | | 2020-21 | | 2019-20 | |
|---|---|---|---|---|---|---|---|
| | | పిఎస్‌యూ ల సంఖ్య | మొత్తం | పిఎస్‌యూ ల సంఖ్య | మొత్తం | పిఎస్‌యూ ల సంఖ్య | మొత్తం |
| 1 | విద్యుత్ | 8 | 57,651.52 | 8 | 50,306.31 | 7 | 57,073.24 |
| 2 | ఆర్థిక | 5 | 3,169.45 | 5 | 1,562.11 | 4 | 1,015.64 |
| 3 | సేవా | 3 | 23,273.60 | 3 | 18,310.02 | 3 | 9,316.21 |
| 4 | మౌళిక వసతులు | 8 | 289.97 | 8 | 238.36 | 8 | 169.29 |
| 5 | ఇతరాలు | 10 | 1,716.49 | 10 | 1,731.95 | 10 | 2,097.17 |
| | **మొత్తం టర్నోవర్** | **34** | **86,101.03** | **34** | **72,148.75** | **32** | **69,671.55** |
| | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి | -- | 12,01,736 | -- | 10,14,374 | -- | 9,66,099 |
| | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో టర్నోవర్ శాతం | -- | **7.16** | -- | **7.11** | -- | **7.21** |

***మూలం:*** *సంబంధిత సంవత్సరాల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక పద్దుల ప్రకారం జీఎస్‌డీపీ గణంకాలు మరియు పీఎస్‌యూల వార్షిక పద్దులను సమకూర్చిన సమాచారం*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తి లో పీఎస్‌యూల వాటా 2019-20లో 7.21 శాతంతో పోలిస్తే 2021-22లో 7.16 శాతానికి తగ్గింది. ఇంకా, ఈ పీఎస్‌యూల టర్నోవర్ 2019-20 తో పోలిస్తే 2021-22లో 23.58 శాతం పెరిగింది. గత మూడు సంవత్సరాలలో రాష్ట్ర జీఎస్‌డీపీ యొక్క సమ్మిళిత వార్షిక వృద్ధి రేటు (సీఏజీఆర్) 11.53 శాతం కాగా ఈ క్రియాశీల పీఎస్‌యూల టర్నోవర్ యొక్క సీఏజీఆర్ 11.16 శాతంగా ఉంది.

2021-22 సంవత్సరంలో మొత్తం 34 క్రియాశీల పీఎస్‌యూల టర్నోవర్‌లో గరిష్టంగా విద్యుత్ రంగానికి చెందిన పీఎస్‌యూలు 66.96 శాతం తోడ్పడగా, దాని తరువాత సేవా రంగానికి చెందిన పీఎస్‌యూలు 27.03 శాతం తోడ్పడ్డాయి. అయితే 2021-22 సంవత్సరంలో ఇతర రంగాలలోని పీఎస్‌యూలు మొత్తం టర్నోవర్‌లో ఒక్కొక్కటి నాలుగు శాతం కన్నా తక్కువ తోడ్పడ్డాయి.

## 5.4 ప్రభుత్వ కంపెనీలు, శాసనబద్ధ సంస్థలలో పెట్టుబడి, బడ్జెటరి సహాయం

54 పీఎస్‌యూలు సమకూర్చిన వార్షిక పద్దులు, సమాచారము మేరకు 2022 మార్చి 31 ముగింపు నాటికి ఈ 54 క్రియాశీల పీఎస్‌యూల ఈక్విటి మరియు ఋణాల విశ్లేషణ **పట్టిక 5.4 లో** ఇవ్వడమైనది.

**పట్టిక 5.4: క్రియాశీల పీఎస్‌యూలలో ఈక్విటీ మరియు దీర్ఘకాలిక ఋణాలు**

**(₹ కోట్లలో)**

| పెట్టుబడి వనరులు | 31.03.2022 నాటికి | | | 31.03.2021 నాటికి | | | 31.03.2020 నాటికి | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | ఈక్విటీ | దీర్ఘకాలిక ఋణాలు | మొత్తం | ఈక్విటీ | దీర్ఘకాలిక ఋణాలు | మొత్తం | ఈక్విటీ | దీర్ఘకాలిక ఋణాలు | మొత్తం |
| 1. రాష్ట్ర ప్రభుత్వం | 4,966.32 | 881.81 | 5,848.13 | 4,366.72 | 593.46 | 4,960.18 | 4,316.85 | 610.11 | 4,926.96 |
| 2. కేంద్ర ప్రభుత్వం | 102.91 | 0.41 | 103.32 | 102.91 | 0.41 | 103.32 | 2.91 | 0.00 | 2.91 |
| 3.రాష్ట్ర పీఎస్‌యూలు | 2,079.21 | 8,897.61 | 10,976.82 | 2,028.73 | 5,603.30 | 7,632.03 | 1,577.91 | 4,103.89 | 5,681.80 |
| 4.ఇతరాలు[63] | 1,355.52 | 99,824.39 | 1,01,179.91 | 1318.47 | 95,047.94 | 96,366.41 | 967.75 | 84,690.80 | 85,658.55 |
| **మొత్తం** | **8,503.96** | **1,09,604.22** | **1,18,108.18** | **7,816.83** | **1,01,245.11** | **1,09,061.94** | **6,865.42** | **89,404.80** | **96,270.22** |
| మొత్తం పెట్టుబడిలో రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి శాతం | 58.40 | 0.80 | 4.95 | 55.86 | 0.59 | 4.55 | 62.88 | 0.68 | 5.12 |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు సమాచారం*

2021-22 ఏడాదికి గాను మొత్తం ఈక్విటీలో రాష్ట్ర ప్రభుత్వ ఈక్విటీ హోల్డింగ్ 58.40 శాతంగా ఉంది. 2019-20 నుండి 2021-22 మధ్య మూడు సంవత్సరాల కాలంలో రంగాల వారీగా 54 క్రియాశీల పీఎస్‌యూలలో రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి **పట్టిక 5.5లో** ఇవ్వడమైనది.

**పట్టిక 5.5: రంగాల వారీ పీఎస్‌యూలలో రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి**

**(₹ కోట్లలో)**

| రంగాల వారీ పెట్టుబడి | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| రంగం స్వభావం | 2021-22 | | | | 2020-21 | | | | 2019-20 | | | |
| | పీఎస్‌యూల సంఖ్య | ఈక్విటీ | ఋణాలు | మొత్తం | పీఎస్‌యూల సంఖ్య | ఈక్విటీ | ఋణాలు | మొత్తం | పీఎస్‌యూల సంఖ్య | ఈక్విటీ | ఋణాలు | మొత్తం |
| విద్యుత్ | 9 | 3,141.60 | 629.98 | 3,771.58 | 9 | 3,141.50 | 380.86 | 3,522.36 | 8 | 3,141.50 | 396.59 | 3,538.09 |
| ఆర్థిక | 7 | 1,251.94 | 45.34 | 1,297.28 | 7 | 651.94 | 45.34 | 697.28 | 5 | 602.07 | 47.28 | 649.35 |
| సేవా | 6 | 7.08 | 19.42 | 26.50 | 6 | 7.08 | 19.42 | 26.50 | 6 | 7.08 | 19.42 | 26.50 |
| మౌలిక వసతులు | 18 | 448.30 | 0.16 | 448.46 | 18 | 448.80 | 0.16 | 448.96 | 18 | 448.80 | 8.06 | 456.86 |
| ఇతర | 14 | 117.40 | 186.91 | 304.31 | 14 | 117.40 | 147.68 | 265.08 | 14 | 117.40 | 138.76 | 256.16 |
| మొత్తం | 54 | 4,966.32 | 881.81 | 5,848.13 | 54 | 4,366.72 | 593.46 | 4,960.18 | 51 | 4,316.85 | 610.11 | 4,926.96 |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు సమాచారం*

63 ఆర్థిక సంస్థలు , బ్యాంకులు మరియు కేంద్ర పీఎస్‌యూలు

2022 మార్చి 31 నాటికి ఈ 54 పీఎస్‌యూలలో మొత్తం పెట్టుబడి 84.92 శాతం ఈక్విటీగా, 15.08 శాతం దీర్ఘకాలిక ఋణాలుగా ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ పెట్టుబడి ప్రధానంగా విద్యుత్ రంగ పీఎస్‌యూలలో ఉంది. ఈ పెట్టుబడి 2021–22 సంవత్సరంలో 63.28 శాతం ఈక్విటీలో 71.44 శాతంగా దీర్ఘకాలిక ఋణాల రూపంలో ఉంది.

2022 మార్చి 31 తో ముగిసిన గత మూడు సంవత్సరాలలో క్రియాశీల పీఎస్‌యూలలో రాష్ట్ర ప్రభుత్వం, ఇతరుల (కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక సంస్థల, బ్యాంకులు మొదలైనవి) ఈక్విటీ పెట్టుబడి ***పటం 5.1లో*** చూపదమైనది.




2022 మార్చి చివరి నాటికి రాష్ట్ర పీఎస్‌యూలలో పెయిడ్–అప్ మూలధనంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన మూలధనం పెట్టుబడి (₹ 100 కోట్లు అంతకన్నా ఎక్కువ) వివరాలు **పట్టిక 5.6** లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.6 : రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన పెట్టుబడి**

| క్రమ సంఖ్య | రాష్ట్ర పీఎస్‌యూ పేరు | శాఖ పేరు | మొత్తం (₹ కోట్లలో) |
|---|---|---|---|
| | **శాసనబద్ధ కార్పొరేషన్లు** | | |
| 1 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ | పరిశ్రమలు మరియు వాణిజ్యం | 206.01 |
| | **ప్రభుత్వ కంపెనీలు** | | |
| 2 | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ | ఇంధనం | 2,106.80 |
| 3 | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సరఫరా సంస్థ | ఇంధనం | 454.44 |
| 4 | ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ | ఇంధనం | 121.23 |
| 5 | ఆంధ్ర ప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ | ఇంధనం | 358.72 |
| 6 | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక సంస్థ | ఇంధనం | 348.47 |
| 7 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సేవల సంస్థ | ఆర్థిక | 602.00 |
| | **మొత్తం** | | **4,197.67** |

***మూలం:*** *పీఎస్‌యూల వార్షిక పద్దులు మరియు సమాచారం*

54 క్రియాశీల పీఎస్‌యూలలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క మొత్తం ఈక్విటీ పెట్టుబడి పేర్కొనదగిన మొత్తంలో అంటే 84.48 శాతం పైన చెప్పిన ఏడు కంపెనీలలో ఉన్నట్లు గమనించడమైనది.

## 5.4.1 పీఎస్‌యూలకు బడ్జెట్ సాయం

రాష్ట్ర పీఎస్‌యూలకు ప్రభుత్వం వార్షిక బడ్జెట్ ద్వారా వివిధ రకాలుగా ఆర్థికంగా సాయం చేస్తుంది. 2022 మార్చి 31 నాటికి గత మూడు సంవత్సరాలలో బడ్జెట్‌లో కేటాయించిన ఈక్విటీ, ఋణాలు, గ్రాంట్లు/రాయితీలు, ఈక్విటీగా మార్చబడిన ఋణాలు, వడ్డీ మాఫీ, బకాయిపడ్డ గ్యారంటీల సంగ్రహ వివరాలు **పట్టిక 5.7లో** ఇవ్వడమైనది.

**పట్టిక 5.7: పీఎస్‌యూలకు బడ్జెట్ మద్దతుకు సంబంధించిన వివరాలు చూపే స్టేట్‌మెంట్**

| క్రమ సంఖ్య | వివరాలు | 2021-22 | | 2020-21 | | 2019-20 | |
|---|---|---|---|---|---|---|---|
| | | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) | పీఎస్‌యూల సంఖ్య | మొత్తం (₹ కోట్లలో) |
| | **విద్యుత్ రంగ పీఎస్‌యూలు** | | | | | | |
| (i) | ఈక్విటీ మూల ధనం | 0 | 0.00 | 1 | 0.10 | 0 | 0.00 |
| (ii) | ఇచ్చిన ఋణాలు | 1 | 297.66 | 0 | 0.00 | 0 | 0.00 |
| (iii) | అందించిన గ్రాంట్లు/రాయితీలు | 2 | 2,646.37 | 3 | 737.24 | 2 | 1,472.77 |
| (iv) | మొత్తం విడుదల (1+2+3) | 3 | 2,944.03 | 4 | 737.34 | 2 | 1,472.77 |
| (v) | తిరిగి చెల్లించవలసిన ఋణాల మాఫీ | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 |
| (vi) | ఈక్విటీగా మార్చబడిన ఋణాలు | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 |
| (vii) | జారీ చేసిన హామీలు | 2 | 1,458.79 | 2 | 2,982.00 | 0 | 0.00 |
| (viii) | కట్టుబడి ఉన్న హామీలు | 3 | 4,272.08 | 3 | 2,918.68 | 2 | 1,544.37 |
| | **విద్యుతేతర రంగ పీఎస్‌యూలు** | | | | | | |
| (i) | ఈక్విటీ మూల ధనం | 2 | 600.05 | 3 | 143.90 | 1 | 289.06 |
| (ii) | ఇచ్చిన ఋణాలు | 2 | 51.25 | 1 | 8.00 | 0 | 0.00 |
| (iii) | అందించిన గ్రాంట్లు/రాయితీలు | 10 | 2,109.13 | 8 | 3,435.27 | 10 | 1,989.37 |
| (iv) | మొత్తం విడుదల (1+2+3) | 14 | 2,760.43 | 12 | 3587.17 | 11 | 2,278.43 |
| (v) | తిరిగి చెల్లించవలసిన ఋణాల మాఫీ | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 |
| (vi) | ఈక్విటీగా మార్చబడిన ఋణములు | 0 | 0.00 | 0 | 0.00 | 0 | 0.00 |
| (vii) | జారీ చేసిన హామీలు | 2 | 3,168.00 | 1 | 1,000.00 | 1 | 15,741.33 |
| (viii) | కట్టుబడి ఉన్న హామీలు | 6 | 11,476.86 | 7 | 15,726.65 | 1 | 6,741.33 |

*మూలం: 51 పీఎస్‌యూలు సమకూర్చిన సమాచారం ఆధారంగా సంకలనం చేసిన సమాచారం*

బ్యాంకులు, ప్రజా ఆర్థిక సంస్థల నుండి ఋణాలను పొందడానికీ అసలు, వడ్డీ చెల్లించడానికై పీఎస్‌యూలకు హామీలు ఇవ్వడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పీఎస్‌యూలకు సహాయం అందిస్తుంది. పై పట్టిక నుండి తెలుస్తున్నట్లు ఈక్విటీ, ఋణాలు, గ్రాంట్లు, రాయితీలకు రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ సాయం విద్యుత్ రంగంలో పీఎస్‌యూలకు ₹ 737.34 (2020-21) నుండి ₹ 2,944.03 కోట్లు (2021-22) కోట్ల మధ్య ఉండగా విద్యుతేతర రంగంలో ₹ 2,278.43 (2019-20) నుండి ₹ 2,760.43 కోట్లు (2021-22) మధ్య ఉంది. గ్రాంట్లు/రాయితీల సాయం ప్రధానంగా విద్యుత్ రంగంలో ₹ 2,645.87 కోట్ల (2021-22) ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీ ఈపీడీసీఎల్)కు, ₹ 706.04 కోట్లు, ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ మరియు మౌళిక సదుపాయాల అభివృద్ధి సంస్థకు (ఏపీటిడ్కో)కు అందించడం జరిగింది. అలాగే, విద్యుతేతర రంగంలో ₹ 1,278.72 కోట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు సంక్షేమ, అభివృద్ధి సంస్థ (ఏపిఎస్‌కేడబ్ల్యూడీసీఎల్)కు ఇవ్వడమైనది. కాగా ఏపీఎస్‌కేడబ్ల్యూడీసీఎల్ వార్షిక పద్దులు 2017-18 నుండి 2021-22 వరకు బకాయిల్లో ఉన్నాయి.

విద్యుత్ రంగంలోని పీఎస్‌యూలకు సంబంధించి కట్టుబడి ఉన్న హామీల బకాయి 2020-21 సంవత్సరంలో ₹ 2,918.68 కోట్ల నుండి 2021-22లో ₹ 4,272.08 కోట్లకు పెరిగాయి. అలాగే, విద్యుతేతర రంగంలోని పీఎస్‌యూలకు సంబంధించి 2020-21లో ₹ 15,726.65 కోట్ల నుండి 2021-22 నాటికి ₹ 11,476.86 కోట్లకు తగ్గాయి. రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్న హామీలలో ప్రధాన వాటా విద్యుత్ రంగంలో ₹ 2,508.46 కోట్లు ఏపీఈపీడీసీఎల్ కు చెందినవి కాగా విద్యుతేతర రంగంలో ₹ 7,277.20 కోట్లు ఏపీ టిడ్కోకు చెందినవి.

పీఎస్‌యూలు బ్యాంకులు/ఆర్థిక సంస్థల నుండి పొందిన ఋణాలకు సంబంధించి ఇచ్చిన హామీలపై రాష్ట్ర ప్రభుత్వం హామీ రుసుమును ఏడాదికి 0.50 శాతం చొప్పున మొత్తం హామీ కాలానికి రెండు శాతం గానీ వసూలు చేస్తుంది. పీఎస్‌యూలు అందించిన సమాచారం మేరకు 2022 మార్చి 31 నాటికి రెండు పీఎస్‌యూలు అనగా ఏపీఈపీడీసీఎల్ మరియు

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఆర్థిక సంస్థ ₹ 39.40 కోట్ల హామీ రుసుమును చెల్లించగా రెండు పీఎస్‌యూలు అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ ₹ 52.08 కోట్లు హామీ రుసుమును చెల్లించవలసియున్నది.

## 5.4.2 పీఎస్‌యూల పునర్నిర్మాణం, పెట్టుబడుల ఉపసంహరణ, ప్రైవేటీకరణ

2021–22 సంవత్సరంలో ఏ ఒక్క పీఎస్‌యూలో కూడా పెట్టుబడుల ఉపసంహరణ లేదా పీఎస్‌యు ప్రైవేటీకరణ జరగలేదు.

## 5.4.3 పీఎస్‌యూలకు యిచ్చిన ఋణ బకాయిల విశ్లేషణ

### *5.4.3.1 2022 మార్చి 31 నాటికి దీర్ఘకాలిక ఋణాల బకాయి*

2022 మార్చి 31 నాటికి 54 పీఎస్‌యూలకు సంబంధించి అన్ని సాధనల నుండి మొత్తం దీర్ఘకాలిక ఋణాల బకాయిలు ₹ 1,09,604.22 కోట్లుగా ఉంది. పీఎస్‌యూల దీర్ఘకాలిక ఋణాల బకాయిలు మునుపటి సంవత్సరం 2020–21 (₹ 1,01,245.11 కోట్లు) కంటే 2021–22 సంవత్సరంలో (₹ 1,09,604.22 కోట్లు) ₹ 8,359.11 కోట్లు పెరిగాయి.

2021 మార్చి 31 నాటికి మొత్తం బకాయిపడ్డ ఋణాలలో ₹ 881.81 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి చెందినవి. అందులో ముఖ్య భాగం (₹ 745.09 కోట్లు) మూడు పీఎస్‌యూలకు అనగా, ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (₹ 620.50 కోట్లు), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ది సంస్థ (₹ 77.93 కోట్లు), వైఎస్ఆర్ ఉక్కు సంస్థ లిమిటెడ్ (₹ 46.66 కోట్లు) కు చెందినవి. సంవత్సరాల వారీగా పీఎస్‌యూల దీర్ఘకాలిక ఋణాల బకాయిలు ***పటం 5.2 లో*** వివరించడమైనది.

పటం 5.2: పీఎస్‌యూల దీర్ఘకాలిక ఋణాల బకాయిలు




### *5.4.3.2 ఋణ బాధ్యతలను నెరవేర్చడానికి తగిన ఆస్తులు*

ఒక కంపెనీ నడవడానికి తగిన ఆర్థిక స్థోమత ఉన్నదని నిర్ధారించడానికి మొత్తం ఋణాలు, మొత్తం ఆస్తుల యొక్క నిష్పత్తి అనేది ఒకటి. ఆ కంపెనీ యొక్క మొత్తం ఋణాల విలువ కన్నా ఆస్తుల విలువ ఎక్కువగా ఉన్నప్పుడే దానిని ఆర్థిక స్థోమత గల కంపెనీగా భావిస్తారు. 2022 మార్చి 31 నాటికి దీర్ఘకాలిక ఋణాల బకాయి ఉన్న మొత్తం 33 పీఎస్‌యూలకు సంబంధించిన ఆస్తులతో పోల్చగా ఋణాల కవరేజీ స్థితిని **పట్టిక 5.8**లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.8 మొత్తం ఆస్తులలో దీర్ఘకాలిక ఋణాల కవరేజి**

| రాష్ట్ర పీఎస్‌యూ స్వభావం | సానుకూల కవరేజ్ | | | |
|---|---|---|---|---|
| | పీఎస్‌యూల సంఖ్య | దీర్ఘకాలిక ఋణాలు (₹ కోట్లలో) | ఆస్తులు (₹ కోట్లలో) | ఋణాలలో ఆస్తుల శాతం |
| ప్రభుత్వ కంపెనీలు | 30 | 1,09,105.05 | 2,10,038.96 | 192.51 |
| ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఇతర కంపెనీలు | 1 | 230.46 | 723.06 | 313.75 |
| శాసనబద్ధ కార్పొరేషన్లు | 2 | 268.71 | 2,634.27 | 980.34 |
| **మొత్తం** | 33 | 1,09,604.22 | 2,13,396.29 | |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దుల మరియు సమకూర్చిన సమాచారం*

ఈ నివేదికలో పొందు పరచిన మొత్తం 33 పీఎస్‌యూలకూ సానుకూల కవరేజి ఉన్నది.

### *5.4.3.3 వడ్డీ కవరేజ్*

బకాయి ఉన్న ఋణాలపై కంపెనీ యొక్క వడ్డీ చెల్లించే శక్తిని నిర్ధారించడానికి వడ్డీ కవరేజ్ నిష్పత్తిని (ఐసీఆర్) ఉపయోగిస్తారు. కంపెనీ యొక్క వడ్డీ మరియు పన్నులు చెల్లించక ముందు ఉన్న సంపాదనను (ఈబీఐటీ) అదే కాలపు వడ్డీ ఖర్చులతో భాగించడం ద్వారా ఐసీఆర్ లెక్కించడం జరుగుతుంది. ఈ నిష్పత్తి గనుక తక్కువగా ఉంటే ఋణాలపై వడ్డీ చెల్లించే శక్తి ఆ కంపెనీకి తక్కువగా ఉంటుంది. ఐసీఆర్ గనుక ఒకటి కంటే తక్కువ ఉంటే, వడ్డీ ఖర్చులను తీర్చడానికి తగిన ఆదాయం సంస్థ చెల్లించడం లేదని సూచిస్తుంది. 2019-20 నుండి 2021-22 మధ్య కాలంలో ఋణాల బకాయిలు ఉన్న పీఎస్‌యూల సానుకూల మరియు ప్రతికూల వడ్డీ కవరేజీ నిష్పత్తి **పట్టిక 5.9** లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.9: వడ్డీ కవరేజి నిష్పత్తి**

| సంవత్సరం | వడ్డీ (₹ కోట్లలో) | ఈబీఐటీ (₹ కోట్లలో) | ఋణాలు మరియు వడ్డీ బకాయి ఉన్న పీఎస్‌యూల సంఖ్య | ఐసీఆర్ >= 1 ఉన్న పీఎస్‌యూల సంఖ్య | ఐసీఆర్ < 1 ఉన్న పీఎస్‌యూల సంఖ్య |
|---|---|---|---|---|---|
| **శాసనబద్ధ కార్పొరేషన్లు** | | | | | |
| 2019-20 | 111.33 | 183.55 | 1 | 1 | 0 |
| 2020-21 | 71.25 | 162.85 | 1 | 1 | 0 |
| 2021-22 | 44.34 | 232.42 | 1 | 1 | 0 |
| **ప్రభుత్వ కంపెనీలు** | | | | | |
| 2019-20 | 8,360.93 | 6,987.97 | 9 | 4 | 5 |
| 2020-21 | 7,462.30 | 8,125.04 | 9 | 5 | 4 |
| 2021-22 | 7,755.55 | 5,319.90 | 8 | 5 | 3 |
| **మొత్తం** | | | | | |
| 2019-20 | 8,472.26 | 7,171.52 | 10 | 5 | 5 |
| 2020-21 | 7,533.55 | 8,287.89 | 10 | 6 | 4 |
| 2021-22 | 7,799.89 | 5,552.32 | 9 | 6 | 3 |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దుల మరియు సమకూర్చిన సమాచారం.*

ఐసీఆర్ విలువ ఒకటి అంతకన్నా ఎక్కువ విలువ కలిగి ఉన్న పీఎస్‌యూల సంఖ్య 2019-20 తో పోలిస్తే 2021-22 లో పెరిగింది. ఐసీఆర్ విలువ ఒకటికన్నా తక్కువగా ఉన్న కంపెనీల సంఖ్య తగ్గినట్టు గమనించడమైనది.

## 5.5 పీఎస్‌యూల రాబడులు

### 5.5.1 పీఎస్‌యూలు ఆర్జించిన లాభాలు

మొత్తం 34 క్రియాశీల పీఎస్‌యూలకు గాను 2021-22 సంవత్సరంలో 17 పీఎస్‌యూలు లాభాన్ని ఆర్జించగా, 17 నష్టాలను చవిచూశాయి.

ఈ 17 పీఎస్‌యూల మొత్తం లాభం ₹ 1,483.96 కోట్లు. 2021-22 సంవత్సరంలో ₹ 25 కోట్ల కన్నా ఎక్కువ లాభం ఆర్జించిన పీఎస్‌యూల జాబితా **పట్టిక 5.10** లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.10: 2020-21 సంవత్సరంలో అత్యధిక లాభాన్ని ఆర్జించిన కంపెనీల జాబితా**

(₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | రాష్ట్ర పీఎస్‌యూ పేరు | నికర లాభం |
|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ | 396.78 |
| 2 | ఆంధ్రప్రదేశ్ ఖనిజ అభివృద్ధి సంస్థ | 352.12 |
| 3 | ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ సంస్థ | 242.82 |
| 4 | ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ సంస్థ | 149.61 |
| 5 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ | 142.56 |
| 6 | ఆంధ్రప్రదేశ్ స్టేట్ బేవరేజెస్ సంస్థ | 103.42 |
| 7 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ | 38.22 |
| **మొత్తం** | | **1,425.53** |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దుల మరియు సమకూర్చిన సమాచారం*

2021-22 సంవత్సరంలో, పైన పేర్కొన్న ఏడు పీఎస్‌యూలు ఆర్జించిన లాభం మొత్తం 17 పీఎస్‌యూల లాభంలో 96.06 శాతం ఉందని తెలుస్తోంది.

2021-22 సంవత్సరంలో మొత్తం రాష్ట్ర పీఎస్‌యూల ₹ 1,472.61 కోట్ల నికర లాభంలో 99.24 శాతం 10 రాష్ట్ర పీఎస్‌యూలు వలన పొందడమైనది. 2021-22 సంవత్సరంలో గరిష్టంగా లాభం సంపాదించిపెట్టిన మూడు ప్రధాన రంగాల వివరాలు **పట్టిక 5.11** లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.11: 2021-22 సంవత్సరంలో గరిష్టంగా లాభం ఆర్జించిన 3 ప్రధాన రంగాలు**

| రంగం | లాభం ఆర్జించిన పీఎస్‌యూల సంఖ్య | నికర లాభం (₹ కోట్లలో) | మొత్తం రాష్ట్ర పీఎస్‌యూల లాభంలో రంగం యొక్క లాభ శాతం |
|---|---|---|---|
| విద్యుత్ | 2 | 639.6 | 43.10 |
| ఇతర రంగాలు | 3 | 355.30 | 23.94 |
| ఆర్థిక | 4 | 292.61 | 19.72 |
| **మొత్తం** | **9** | **1287.51** | **86.76** |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దుల మరియు సమకూర్చిన సమాచారం*

### 5.5.2 నష్టాలు చవిచూసిన పీఎస్‌యూలు

2021-22 సంవత్సరంలో నష్టాలు చవిచూసిన పీఎస్‌యూలు 17 ఉన్నాయి. పీఎస్‌యూలు చవిచూసిన నష్టాలు **పట్టిక 5.12** లో చూపిన విధంగా, 2019-20 సంవత్సరంలో ₹ 1,123.82 కోట్లు కాగా అవి 2021-22 సంవత్సరానికి ₹ 3,723.98 కోట్లకు పెరిగాయి.

**పట్టిక 5.12: నష్టాలు చవిచూసిన రాష్ట్ర పీఎస్‌యూల సంఖ్య**

| సంవత్సరం | నష్టాలు చవిచూసిన రాష్ట్ర పీఎస్‌యూలు | సంవత్సరానికి నికర నష్టం (₹ కోట్లలో) | పేరుకుపోయిన నష్టాలు (₹ కోట్లలో) | నికర విలువ (₹ కోట్లలో) |
|---|---|---|---|---|
| 2019-20 | 16 | 1,123.82 | 10,191.40 | (-)3,441.79 |
| 2020-21 | 18 | 202.85 | 2,659.28 | 234.93 |
| 2021-22 | 17 | 3,723.98 | 26,531.43 | (-)18,084.34 |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దుల మరియు సమకూర్చిన సమాచారం*

17 పీఎస్‌యూలు చవిచూసిన ₹ 3,723.98 కోట్ల మొత్తం నష్టంలో, ₹ 3,387.91 కోట్ల నష్టం మూడు పీఎస్‌యూల ద్వారా వచ్చింది. ఈ నష్టాలు చవిచూసిన ప్రధానమైన మూడు పీఎస్‌యూలు ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ

సంస్థ (₹ 2,054.24 కోట్లు), ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (₹ 800.86 కోట్లు) మరియు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి సంస్థ (₹ 532.81 కోట్లు).

₹ 25 కోట్లు కంటే ఎక్కువ నష్టాలు చవిచూసిన పీఎస్‌యూల జాబితా **పట్టిక 5.13** లో ఇవ్వబడినది.

**పట్టిక 5.13: 2021-22 సంవత్సరంలో ₹ 25 కోట్ల కంటే ఎక్కువగా నష్టాలను చవిచూసిన రాష్ట్ర పీఎస్‌యూలు**

**(₹ కోట్లలో)**

| క్రమ సంఖ్య | రాష్ట్ర పీఎస్‌యూ పేరు | నికర నష్టం |
|---|---|---|
| 1 | ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ | 2,054.24 |
| 2 | ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ | 800.86 |
| 3 | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి సంస్థ | 532.81 |
| 4 | ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ | 208.77 |
| 5 | ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ | 56.40 |
| | **మొత్తం** | **3,653.08** |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దుల మరియు సమకూర్చిన సమాచారం*

2021-22 సంవత్సరంలో 17 రాష్ట్ర పీఎస్‌యూలు చవిచూసిన మొత్తం నష్టంలో పై ఐదు పీఎస్‌యూల వలన వచ్చిన నష్టం 98.10 శాతంగా ఉంది.

### 5.5.3 పీఎస్‌యూల నికర విలువ హరించుకుపోవుట

చెల్లింపు మూల ధనం, స్వతంత్ర నిల్వలు మరియు మిగులు కూడి పేరుకుపోయిన నష్టాలు, వాయిదా వేసిన రెవెన్యూ వ్యయం తీసివేయగా వచ్చేది నికర విలువ అంటారు. ఇది ఒక సంస్థ యజమానులకు ఎంత విలువైనది అని కొలిచే సాధనం. ప్రతికూల నికర విలువ అనేది పేరుకుపోయిన నష్టాలు మరియు వాయిదా వేసిన రెవెన్యూ వ్యయం వలన యజమాని పెట్టుబడి మొత్తం హరించుకుపోయింది అని తెలియజేస్తుంది.

ఈ విశ్లేషణ కోసం మొత్తం 97 క్రియాశీల పీఎస్‌యూలలో మొదటి వార్షిక పద్దులు సమర్పించని 21 పీఎస్‌యూలను మినహాయించి 76 పీఎస్‌యూలను పరిగణలోనికి తీసుకోవడమైనది. వాటి చివరి వార్షిక పద్దుల ప్రకారం, 76 పీఎస్‌యూలలో, 41 పీఎస్‌యూలలో ₹ 57,356.89 కోట్ల కూడగట్టుకున్న నష్టాలు ఉండగా, 29 పీఎస్‌యూలు ₹ 7513.16 కోట్ల మిగులును కలిగి ఉన్నాయి. ఆరు పీఎస్‌యూలు నష్టాలు లేదా మిగులును పొందలేదు. కూడగట్టుకున్న నష్టాల కారణంగా, 76 పీఎస్‌యూల మొత్తం నికర విలువ ప్రతికూలంగా ఉంది. ఇది వాటాదారుల నిధులైన ₹ 11,703.98 కోట్లకు (చెల్లించిన మూలధనం: ₹ 8,064.91 కోట్లు + స్వతంత్ర నిల్వలు: ₹ 3,639.07 కోట్లు) గాను ₹ 49,843.73 కోట్లుగా ఉంది.

76 పీఎస్‌యూలలో 25 పీఎస్‌యూలలో పేరుకుపోయిన నష్టాల వల్ల వాటాదారుల నికర విలువ సున్నా లేదా ప్రతికూలంగా ఉంది. వాటి చివరి వార్షిక పద్దుల ప్రకారం ఈ 25 పీఎస్‌యూల మొత్తం నికర విలువ ₹ 2,844.23 కోట్ల చెల్లింపు మూలధనానికి గాను ₹ 54,409.04 కోట్లతో ప్రతికూలంగా ఉంది.

వాటాదారుల నిధులు పూర్తిగా హరించుకుపోయిన ఈ 25 పీఎస్‌యూలలో (సున్నా లేదా ప్రతికూల నికర విలువ), వాటాదారుల నిధుల గరిష్ట కోత మూడు రాష్ట్రాల డిస్కంలలో గుర్తించడం జరిగింది. ఇక్కడ 2022 మార్చి 31 నాటికి ఏపీఎస్‌పీడీసీఎల్, ఏపీసీపీడీసీయల్ మరియు ఏపీఈపీడీసీయల్ ల ప్రతికూల నికర విలువ వరుసగా ₹ 13,456.10 కోట్లు, ₹ 9,406.98 కోట్లు మరియు ₹ 7,136.41 కోట్లుగా ఉంది. ఇంకా, ఈ 25 పీఎస్‌యూలలో వాటాగా చివరి వార్షిక పద్దుల ప్రకారం 21 పీఎస్‌యూలు ₹ 21,175.79 కోట్ల నష్టాలను చవిచూశాయి, మూడు పీఎస్‌యూలు ₹ 397.83 కోట్ల లాభాన్ని ఆర్జించాయి, ఒక పీఎస్‌యూ లాభం లేదా నష్టాన్ని నివేదించలేదు. 2022 మార్చి 31 నాటికి ప్రతికూల నికర విలువ కలిగిన ఐదు పీఎస్‌యూలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఋణాలు ₹ 1,148.05 కోట్లు. 2022 మార్చి 31 నాటికి ప్రతికూల నికర విలువ కలిగిన పీఎస్‌యూల వివరాలు ***అనుబంధం-5.2*** లో ఇవ్వడమైనది.

### 5.5.4 పీఎస్‌యూలు చెల్లించిన డివిడెండు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ జారీ చేసిన (2002లో) మార్గదర్శకాల ప్రకారం, ఒక సంస్థ ఎటువంటి డివిడెండునైనా ఒక ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లాభాల కంపెనీల చట్ట నిబంధనల మేరకు తరుగుదలను పరిగణలోకి తీసుకున్న తరువాత మాత్రమే ప్రకటించాలని లేదా చెల్లించాలని స్పష్టం చేస్తున్నాయి. ఐతే నిర్దిష్టమైన డివిడెండ్ రేటును పీఎస్‌యూలు చెల్లించాలని ఈ మార్గదర్శకాలు తెలియజేయటం లేదు.

2021-22 సంవత్సరంలో రెండు పీఎస్‌యూలు మాత్రమే అనగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వరుసగా ₹ 0.47 కోట్లు మరియు ₹ 0.58 కోట్ల డివిడెండును చెల్లించాయి.

### 5.5.5 వినియోగించిన మూలధనంపై రాబడి

వినియోగించిన మూలధనంపై రాబడి (ఆర్ఓసీఈ) అనేది కంపెనీ యొక్క దీర్ఘకాలిక లాభదాయకత, మూలధనాన్ని ఎంత సమర్థవంతంగా వినియోగించుకుంటుందో కొలిచే సాధనం. కంపెనీ యొక్క వడ్డీ ఖర్చులు మరియు పన్నులను తీసివేయక ముందు ఆర్జించిన ఆదాయాన్ని వినియోగించిన మూలధనంతో[64] భాగించడం ద్వారా ఆర్ఓసీఈ లెక్కించడం జరుగుతుంది.

2019-20 నుంచి 2021-22 మధ్య కాలానికి సంబంధించి పీఎస్‌యూల వారీగా ఆర్ఓసీఈ వివరాలు ***అనుబంధం 5.3*** లో ఇవ్వడమైనది. 2019-20 నుంచి 2021-22 మధ్య కాలానికి సంబంధించి క్రియాశీల పీఎస్‌యూలకు సంపుటీకరించిన ఆర్ఓసీఈను **పట్టిక 5.14** లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.14: పీఎస్‌యూలలో వినియోగించిన మూలధనంపై రాబడి**

| సంవత్సరం | పిఎస్ యూ ల సంఖ్య | ఈబీఐటీ (₹ కోట్లలో) | వినియోగించిన మూలధనం (₹ కోట్లలో) | ఆర్ఓసీఈ (శాతంలో) |
|---|---|---|---|---|
| 2019-20 | 32 | 8,073.37 | 68,407.10 | 11.80 |
| 2020-21 | 34 | 9,097.54 | 62,831.18 | 14.48 |
| 2021-22 | 34 | 6,944.60 | 72,700.42 | 9.55 |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దుల మరియు సమాచారం*

క్రియాశీల రాష్ట్ర పీఎస్‌యూల ఈబీఐటీ 2019-20 తో పోల్చితే 2021-22 లో తగ్గడం వలన ఆర్ఓసీఈ 2019-20 లో 11.80 శాతం నుండి 2021-22 లో 9.55 శాతానికి తగ్గింది.

### 5.5.6 పీఎస్‌యూల ఈక్విటీపై రాబడి

ఈక్విటీపై రాబడి (ఆర్ఓఈ) అనేది లాభాలను సృష్టించడానికి సంస్థ యొక్క ఆస్తులను యాజమాన్యం ఎంత ప్రభావవంతంగా ఉపయోగిస్తున్నదో అంచనావేయడానికి ఆర్థిక పనితీరును కొలిచే ఒక సాధనం. ఇది నికర లాభాన్ని (అంటే పన్నుల తరువాత నికర లాభం) వాటాదారుల నిధితో భాగించడం ద్వారా లెక్కించడం జరుగుతుంది. నికర ఆదాయం మరియు వాటాదారుల నిధి రెండూ సానుకూలంగా ఉన్న ఏ కంపెనీకైనా దీనిని లెక్కించవచ్చు. దీనిని శాతంలో తెలుపుతారు.

చెల్లించిన మూలధనం మరియు స్వతంత్ర నిల్వలు కూడి పేరుకుపోయిన నష్టాలు, వాయిదా వేసిన రెవెన్యూ వ్యయం తీసివేయగా ఒక కంపెనీ యొక్క వాటాదారుల నిధి లెక్కించబడుతుంది. ఆస్తులన్నీ అమ్మివేయగా, అప్పులన్నీ తీర్చగా, వాటాదారులకు ఎంత మిగులుబాటు అవుతుంది అని ఇది తెలియజేస్తుంది. సానుకూలంగా ఉన్న వాటాదారుల నిధి అనేది సంస్థకు అప్పులు తీర్చడానికి తగినన్ని ఆస్తులు ఉన్నాయి అని వెల్లడిస్తుంది, ప్రతికూలంగా ఉన్న వాటాదారుల నిధి అనేది సంస్థ యొక్క అప్పులు ఆస్తులుకన్నా ఎక్కువగా ఉన్నాయి అని వెల్లడిస్తుంది.

[64] వినియోగించిన మూలధనం = చెల్లించిన వాటా మూలధనం + ఉచిత నిల్వలు + దీర్ఘకాలిక రుణాలు – పేరుకుపోయిన నష్టాలు – వాయిదా పడిన రెవిన్యూ వ్యయం

2019-20 నుంచి 2021-22 మధ్య కాలానికి సంబంధించి పీఎస్‌యూల వారీగా ఆర్ఓఈ. వివరాలు ***అనుబంధం 5.4*** లో ఇవ్వడమైనది. ఇదే కాలానికి సంబంధించి క్రియాశీల పీఎస్‌యూల సంపుటీకరించిన ఆర్ఓఈల వివరాలు **పట్టిక** 5.15 లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.15: పీఎస్‌యూల ఈక్విటీపై రాబడి**

| సంవత్సరం | పీఎస్‌యూల సంఖ్య | నికర లాభం/నష్టం (₹ కోట్లలో) | ఈక్విటీ (₹ కోట్లలో) | ఆర్ఓఈ (శాతంలో) |
|---|---|---|---|---|
| 2019-20 | 32 | (-)415.52 | 6,278.79 | (-)6.62 |
| 2020-21 | 34 | 352.30 | 6,323.29 | 5.57 |
| 2021-22 | 34 | (-)2,240.02 | 7,010.42 | (-)31.95 |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దుల ప్రకారం*

విద్యుత్ రంగ పీఎస్‌యూలు నివేదించిన నష్టాల కారణంగా ఈ పీఎస్‌యూల ఆర్ఓఈ మునుపటి సంవత్సరం 2020-21తో పోలిస్తే 2021-22లో (-)31.95 శాతానికి తగ్గింది.

### 5.5.7 పెట్టుబడులపై వాస్తవ రాబడి రేటు

పెట్టుబడిపై వాస్తవ రాబడి రేటు (ఆర్ఓఆర్ఆర్) అనేది ఈక్విటీ, ఇతర వడ్డీ రహిత మూలధనం, వాటి విలువను కాలానుగుణంగా సర్దుబాటు చేసిన తరువాత, ఎంత లాభదాయకంగా, సమర్థవంతంగా వినియోగించారో కొలుస్తుంది. హిస్టోరిల్ కాస్ట్ ఆధారంగా తీసుకున్న అన్ని పెట్టుబడులను, పన్నులు మినహాయించిన తరువాత లాభంతో (పీఏటి) భాగించడం ద్వారా లెక్కించే సాంప్రదాయ రాబడి రేటుతో(ఆర్ఓఆర్) పోల్చగా ఆర్ఓఆర్ఆర్ అనేది చాలా ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది.

పీఎస్‌యూలలో ప్రభుత్వంతో పాటుగా ఇతరులు కూడా గణనీయమైన పెట్టుబడి పెట్టినందున అట్టి పెట్టుబడిపై వాస్తవ రాబడి రేటు అవశ్యకత ఉంటుంది. సంప్రదాయక పద్ధతిలో హిస్టారికల్ కాస్టు ఆధారంగా లెక్కించిన పెట్టుబడులపై రాబడి రేటు, పెట్టుబడుల ప్రస్తుత విలువను విస్మరిస్తుంది గనుక వాస్తవ రాబడి రేటు యొక్క ఆవశ్యకతకు పెట్టుబడుల సరియైన సూచిక కాకపోవచ్చు. కావున హిస్టారికల్ కాస్ట్ ఆధారంగా లెక్కించిన వాస్తవ రాబడి రేటును కాకుండా, పీఎస్‌యూలలో ప్రస్తుత విలువ ఆధారంగా లెక్కించిన వాస్తవ రాబడి రేటును అంచనావేయుటకు పెట్టుబడి యొక్క ప్రస్తుత విలువను గణించడమైనది. 2022 మార్చి 31 నాటికి పెట్టుబడుల హిస్టారికల్ కాస్ట్ ను, దాని ప్రస్తుత విలువకు తేవడానికి, మునుపటి పెట్టుబడులు/సంవత్సరాల వారీగా పీఎస్‌యూలలో పెట్టిన నిధులు, సంవత్సరాల వారీ ప్రభుత్వ ఋణాలపై ఉన్న సగటు వడ్డీ రేటుతో సమ్మేళనం చేయడం జరిగింది. ఎందుకనగా, ఈ వడ్డీ రేట్లు సంబంధిత సంవత్సరానికి కనిష్ట వడ్డీ రేటుగా పరిగణించడమైనది. 2017-18 నుండి 2021-22 వరకు వడ్డీ ఋణాలు లేవు.

పీఎస్‌యూలలో పెట్టుబడుల ప్రస్తుత విలువను ఈ క్రింది భావన ఆధారంగా లెక్కించడమైనది.

- వాస్తవ రాబడి రేటును తెలుసుకోవటానికి ఈక్వటీలో నుంచి పెట్టుబడుల ఉపసంహరణను తీసివేయగా వచ్చిన దానిని పెట్టుబడిగా పరిగణించడమైనది.
- వడ్డీ రహిత ఋణాల రూపంలో అందించిన నిధులను పెట్టుబడిగా పరిగణించడమైనది.
- ప్రభుత్వ ఋణాలపై ఆయా సంవత్సరాల సగటు వడ్డీ రేటును ప్రస్తుత విలువను కనుగొనడానికి సమ్మేళిత రేటుగా ఉపయోగించడమైనది. ఎందుకనగా అవి నిధుల పెట్టుబడి కోసమై ఖర్చును సూచిస్తాయి. గనుక దానిని కనీస వాస్తవ రాబడి రేటుగా పరిగణించడం జరుగుతుంది.

**పట్టిక 5.16: 2017-18 నుంచి 2021-22 కాలానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వ, రాష్ట్ర ప్రభుత్వ మరియు ఇతరుల పెట్టుబడులు మరియు వాస్తవ రాబడి రేటు.**

(₹ కోట్లలో)

| ఆర్థిక సంవత్సరం | సంవత్సర ప్రారంభంలో మొత్తం పెట్టుబడుల ప్రస్తుత విలువ | సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి | సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం, ఇతరుల పెట్టుబడి | సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వడ్డీ లేని రుణాలు | సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం & ఇతరుల & ఇచ్చిన వడ్డీ లేని రుణాలు | మొత్తం పెట్టుబడి | పెట్టుబడుల సగటు రేటు (శాతం) | సంవత్సర చివరిలో మొత్తం పెట్టుబడుల ప్రస్తుత విలువ | ఆశించదగిన కనీస రాబడి | సంవత్సరంలో మొత్తం లాభాలు / నష్టాలు | పెట్టుబడి యొక్క ప్రస్తుత విలువను అనుసరించి వాస్తవ రాబడి రేటు (శాతం) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (ఏ) | (బి) | (సీ) | (డీ) | | | (జీ) = (బి+సి+డి +ఇ+ఎఫ్) | (హెచ్) | (ఐ)=(జీ)+ (జీ★ హెచ్) /100) | (జె)=(జీ★ హెచ్) /100 | (కె) | (ఎల్) =కె ★100/ ఐ |
| 2017-18 | 5,946.85 | 97.39 | 83.73 | 5.92 | 0.00 | 6,133.89 | 6.52 | 6,533.82 | 399.93 | 1,206.18 | 18.46 |
| 2018-19 | 6,533.82 | 0.00 | 46.51 | 0.03 | 0.00 | 6,580.36 | 6.37 | 6,999.53 | 419.17 | -12,853.48 | -183.63 |
| 2019-20 | 6,999.53 | 289.06 | 142.07 | 0.00 | 0.00 | 7,430.66 | 6.31 | 7,899.53 | 468.87 | -904.82 | -11.45 |
| 2020-21 | 7,899.53 | 42.40 | 0.00 | 0.00 | 0.00 | 7,941.93 | 6.16 | 8,431.16 | 489.22 | 220.66 | 2.62 |
| 2021-22 | 8,431.16 | 0.00 | 87.14 | 0.00 | 0.00 | 8,518.30 | 6.71 | **9,089.87** | 571.58 | **-1,823.78** | -20.06 |
| **మొత్తం** | | **428.85** | **359.44** | **5.95** | **0.00** | | | | | | |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దుల మరియు సమకూర్చిన సమాచారం*

*గమనిక: ★సంవత్సర ప్రారంభంలో హిస్టారికల్ విలువ ప్రకారం వాస్తవ ఈక్విటీ. 2017-18 సంవత్సరానికి సంబంధించి ఈక్విటీపై రాబడిరేటు హిస్టారికల్ విలువ ఆధారంగా లెక్కించడమైనది.*

2017-18లో ఉన్న 18.46 శాతంతో పోలిస్తే 2021-22లో వాస్తవ రాబడి రేటు (-) 20.06 శాతానికి క్షీణించింది. ఇది ప్రధానంగా విద్యుత్ రంగంలోని రెండు పీఎస్‌యూల ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ విద్యుత్ అభివృద్ధి సంస్థ 2021-22లో భారీ నష్టాలను చవిచూడడం వలన చోటు చేసుకుంది .

**పట్టిక 5.17: 2021-22 సంవత్సరానికి 34 పీఎస్‌యూల పెట్టుబడుల ప్రస్తుత విలువపై ఏకీకృత ఆర్ఓఆర్ఆర్**

| 2021-22లో మొత్తం లాభాలు/నష్టాలు (₹ కోట్లలో) | 2017-18 నుంచి 2021-22 వరకు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇతరుల పెట్టుబడి (₹ కోట్లలో) | హిస్టారికల్ విలువ ఆధారంగా పెట్టుబడులపై రాబడివ (శాతంలో) | 2021-22 చివరి నాటికి పెట్టుబడి ప్రస్తుత విలువ (₹ కోట్లలో) | పెట్టుబడి యొక్క ప్రస్తుత విలువ ఆధారంగా వాస్తవ రాబడి రేటు (శాతంలో) |
|---|---|---|---|---|
| (ఏ) | (బీ) | (సీ) | (డీ) | (ఇ) |
| పై పట్టికలోని కాలమ్ (కె) యొక్క విలువ | పై పట్టికలోని 2017-18 సం. యొక్క మొత్తం ప్రారంభ విలువ + కాలమ్ (సీ) + కాలమ్ (ఎఫ్) | (ఎ)★100/(బి) | పై పట్టికలోని కాలమ్ (ఐ) యొక్క విలువ | (ఎ)★100/(డి) |
| -1,823.78 | 6,741.10 5,946.85+428.85+359.44+5.95+0) | (-)27.05 | 9,089.87 | (-)20.06 |

*మూలం: పీఎస్‌యూల వార్షిక పద్దుల మరియు సమకూర్చిన సమాచారం*

## 5.5.8 విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు ఏపీ డిస్కామ్‌ల బకాయిలు

2022 మార్చి 31 నాటికి, ***అనుబంధం 5.1*** లో పేర్కొన్నట్లు ఆంధ్రప్రదేశ్‌లో మూడు విద్యుత్ సరఫరా కంపెనీలు (డిస్కామ్‌లు) ఉన్నాయి. దిగువ **పట్టిక 5.18**లో వివరించినట్లు ఆంధ్రప్రదేశ్ డిస్కామ్‌ల నుండి ఏపీజెన్కో, రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి కంపెనీ, నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ), ఎన్‌టీపీసీ యొక్క అనుబంధ సంస్థలైన, ఎన్‌పీసీఐయల్ (కైగా ప్లాంట్), నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ లిమిటెడ్ మొదలైన వివిధ కేంద్ర విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు బకాయిలు 2020 మార్చి 31 నాటికి ఉన్న ₹ 3,634.69 కోట్ల నుండి 31 మార్చి 2022 నాటికి ₹ 5,836.07 కోట్లకు పెరిగాయి.

పట్టిక 5.18: గత మూడు సంవత్సరాలలో రాష్ట్ర మరియు కేంద్ర విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు ఏ పీ డిస్కామ్‌ల బకాయిలను చూపుతున్న స్టేట్ మెంట్

| | 2020 మార్చి 31 నాటికి | | | 2021 మార్చి 31 నాటికి | | | 2022 మార్చి 31 నాటికి | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| డిస్కామ్ పేరు | బకాయిల మొత్తం | ఎల్ పీఎస్★/ పెనాల్టీలు మొదలైనవి | మొత్తం బకాయిలు | బకాయిల మొత్తం | ఎల్ పీఎస్★/ పెనాల్టీలు మొదలైనవి | మొత్తం బకాయిలు | బకాయిల మొత్తం | ఎల్ పీఎస్★/ పెనాల్టీలు మొదలైనవి | మొత్తం బకాయిలు |
| ఏ. ఏపీ డిస్కామ్‌ల నుండి రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి కంపెనీకి బకాయిలు | | | | | | | | | |
| ఏపీ ఈపీడీసీఎల్ | 557.44 | 0.00 | 557.44 | 1049.29 | 0.00 | 1049.29 | 1599.51 | 0.00 | 1599.51 |
| ఏపీ ఎస్పీడీసీఎల్ | 1069.24 | 0.00 | 1069.24 | 1171.55 | 0.00 | 1171.55 | 1785.87 | 0.00 | 1785.87 |
| ఏపీ సీపీడీసీఎల్ | 0.00 | 0.00 | 0.00 | 676.16 | 0.00 | 676.16 | 1030.72 | 0.00 | 1030.72 |
| మొత్తం | 1626.69 | 0.00 | 1626.69 | 2897.00 | 0.00 | 2897.00 | 4416.10 | 0.00 | 4416.10 |
| బి. ఏ పీ డిస్కామ్‌ల నుండి రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి కంపెనీకి బకాయిలు | | | | | | | | | |
| ఏపీ ఈపీడీసీఎల్ | 292.17 | 55.86 | 348.03 | 405.64 | 67.58 | 473.22 | 363.07 | 28.25 | 391.31 |
| ఏపీ ఎస్పీడీసీఎల్ | 1513.97 | 145.99 | 1659.97 | 797.12 | 82.03 | 879.14 | 732.23 | 37.50 | 769.73 |
| ఏపీ సీపీడీసీఎల్ | 0.00 | 0.00 | 0.00 | 280.04 | 46.40 | 326.45 | 239.59 | 19.34 | 258.93 |
| మొత్తం | 1806.14 | 201.86 | 2008.00 | 1482.80 | 196.01 | 1678.81 | 1334.88 | 85.09 | 1419.97 |
| | **3432.83** | **201.86** | **3634.69** | **4379.80** | **196.01** | **4575.81** | **5750.98** | **85.09** | **5836.07** |

మూలం: పీ యస్ యూ లు / ఏ పీ విద్యుత్ సమన్వయం కమిటీ సమకూర్చిన సమాచారం ★ లేటు పేమెంట్ సర్ చార్జ్

ఏపీ డిస్కామ్‌ల నుండి రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ, వివిధ కేంద్ర విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు బకాయిలు గత సంవత్సరంతో పోలిస్తే 2021 మార్చి 31 మరియు 2022 నాటికి వరుసగా 25.89 శాతం 27.54 శాతం పెరిగాయని పై పట్టిక నుండి స్పష్టమవుతున్నది.

ఇంకా, సంబంధిత సంవత్సరంలో ఎల్‌పీఎస్, జరిమానాలను శూన్యంగా చూపినప్పటికీ, కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ 2022 జూన్ 3న జారీ చేసిన విద్యుత్ (ఆలస్య చెల్లింపు సర్‌ఛార్జ్ మరియు సంబంధిత విషయాలు) నియమం 2022 ప్రకారం, 2022 మార్చి 31 నాటికి చెల్లించవలసిన బాకీల పై ఆలస్య చెల్లింపు సర్ ఛార్జు(ఎపీపీఎస్)ని పరిగణించి తీసుకుంటే భవిష్యత్తులో ఏపీడిస్కంలు విద్యుత్ ఉత్పత్తి కంపెనీలకు ఉన్న బకాయిలు పెరుగుతాయి.

## 5.6 సీఏజీ యొక్క పర్యవేక్షణ పాత్ర

### 5.6.1 సీఏజీచే రాష్ట్ర పీఎస్‌యూల శాసనబద్ధ తనిఖీదార్ల నియామకం

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 139(5)/(7) అనుసరించి ప్రభుత్వ కంపెనీలకు, ప్రభుత్వ నియంత్రణలో ఉన్న కంపెనీలకు శాసనబద్ధ ఆడిటర్లను సీఏజీ నియమిస్తారు. ఇంతే గాక ప్రభుత్వ కంపెనీలకు లేదా ప్రభుత్వ నియంత్రణలో ఉన్న కంపెనీలకు, ఆర్థిక సంవత్సరం మొదలైన 180 రోజులలోగా శాసనబద్ధ ఆడిటర్లను నియమించవలసి ఉంటుంది. అలాగే మొట్టమొదటి ఆడిటర్ల నియామకం అయితే కంపెనీ రిజిస్టర్ అయిన 60 రోజుల లోపు శాసనబద్ధ ఆడిటర్లను సీఏజీ నియమించవలసి ఉంటుంది. అనుబంధ తనిఖీ నిర్వహించే హక్కును సీఏజీ కలిగి ఉండటమే గాక శాసనబద్ధ తనిఖీదార్లు నిర్వహించిన తనిఖీ నివేదికపై వ్యాఖ్యానించే మరో హక్కును కూడా కలిగి ఉన్నారు. శాసనబద్ధ సంస్థల స్థాపనకు సంబంధించిన చట్టాల ప్రకారం శాసనబద్ధ సంస్థల పద్దుల తనిఖీ సీఏజీ నిర్వహించి రాష్ట్ర చట్ట సభలకు ఒక నివేదికను సమర్పించవలసి ఉంటుంది.

### 5.6.2 పీఎస్‌యూలచే పద్దులు సమర్పణ

#### *5.6.2.1 సకాలంలో సమర్పించవలసిన అవసరం*

కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 394 ప్రకారం, కంపెనీ యొక్క పనితీరు మరియు వ్యవహారాలపై వార్షిక నివేదిక, వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజీఎమ్) జరిగినప్పటి నుండి మూడు నెలలలోపు తయారు చేయవలసి ఉంది. ఆ వెంటనే ఈ

విధంగా తయారు చేసిన వార్షిక నివేదికను, తనిఖీ నివేదికకు అనుబంధంగా సీఏజీ అదనపు తనిఖీలో చేసిన వ్యాఖ్యలను కలిపి రాష్ట్ర శాసన సభ ముందు ప్రవేశ పెట్టాలి. శాసనబద్ధ సంస్థలకు సంబంధించి దాదాపు ఇదే విధమైన నిబంధనలు ఉన్నాయి. ఈ ప్రక్రియ కంపెనీలలో పెట్టిన పెట్టుబడులు ప్రజా ధనం వినియోగంపై అవసరమైన శాసన నియంత్రణను కలిగి ఉంటుంది.

ప్రతి కంపెనీ కేలండర్ సంవత్సరానికి ఒకసారి వాటాదారుల వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించాలని కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 96 నిర్దేశిస్తోంది. ఇంకా, ఒక వార్షిక సర్వసభ్య సమావేశం జరిగిన పిదప మరొక వార్షిక సర్వసభ్య సమావేశం జరగడానికి మధ్య కాలం 15 మాసములకు మించి ఉండరాదని కూడా నిర్దేశిస్తోంది. అంతేగాక ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తనిఖీ చేయబడిన వార్షిక పద్దులును వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టాలని 2013 కంపెనీల చట్టంలోని సెక్షన్ 129 నిర్దేశిస్తోంది. ఫలితంగా ఒక ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక పద్దులను వచ్చే ఆర్థిక సంవత్సరంలో 30 సెప్టెంబర్ లోపు వార్షిక సర్వసభ్య సమావేశం ముందు ప్రవేశపెట్టాలి.

కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 129(7) నిర్దేశించిన నిబంధనలను పాటించకపోతే కంపెనీ డైరెక్టర్లతో సహా మిగిలిన వారిపై జరిమానా లేదా జైలు శిక్ష వంటి పెనాల్టీని విధించటానికి కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 129(7) వీలు కల్పిస్తోంది.

### *5.6.2.2 పీఎస్‌యూల పద్దుల తయారీలో సమయ పాలన*

2022 మార్చి 31 నాటికి ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 118 రాష్ట్ర పీఎస్‌యూలు సీఏజీ తనిఖీ పరిధిలో ఉన్నాయి. అయితే ఈ 118 పీఎస్‌యూలకు గాను 21 క్రియారహితంగా ఉండగా అవి లిక్విడేషన్లో లేదా పని చేయకుండా ఉన్నాయి. మిగిలిన 97 క్రియాశీలంగా ఉన్న (మూడు శాసనబద్ధ సంస్థలతో పాటుగా) పీఎస్‌యూలలో 14 రాష్ట్ర ప్రభుత్వ కంపెనీలు 2021-22 సంవత్సరానికి వాటి వార్షిక పద్దులును సీఏజీ తనిఖీ కొరకై 2022 సెప్టెంబర్ 30 లోపు సమర్పించాయి. మూడు శాసనబద్ధ సంస్థలతో పాటుగా 83 పీఎస్‌యూల వార్షిక పద్దులు వివిధ కారణాల వల్ల బకాయిపడి ఉన్నాయి. అయితే ఒక శాసనబద్ధ సంస్థతో కలిపి 39 పీఎస్‌యూలు గత సంవత్సరాలకి సంబంధించిన 52 వార్షిక పద్దులును 2022 సెప్టెంబర్ 30 లోపు సమర్పించాయి. 2022 సెప్టెంబర్ 30 నాటికి బకాయిపడిన వార్షిక పద్దుల వివరాలు **పట్టిక 5.19** లో ఇవ్వడమైనది.

**పట్టిక 5.19: పీఎస్‌యూల వార్షిక పద్దుల ఖరారు వివరాలు**

| వివరాలు | | ప్రభుత్వ కంపెనీలు[65] | | శాసనబద్ధ సంస్థలు | | మొత్తం పీఎస్‌యూలు | |
|---|---|---|---|---|---|---|---|
| 2022 మార్చి 31 నాటికి మొత్తం పీఎస్‌యూలు | | 94 | | 3 | | 97 | |
| 2021-22 సంవత్సరానికి సీఏజీ తనిఖీ కొరకు 2022 సెప్టెంబర్ 30 లోపు వార్షిక పద్దులు సమర్పించిన పీఎస్‌యూల సంఖ్య | | 13 | | 1 | | 14 | |
| గత సంవత్సరాలకు సంబంధించిన వార్షిక పద్దులు సమర్పించిన పీఎస్‌యూల సంఖ్య (పద్దుల సంఖ్య) | | 38(51) | | 1(1) | | 39(52) | |
| పద్దుల బకాయి వివరాలు | | ప్రభుత్వ కంపెనీలు | బకాయిల సంఖ్య | శాసనబద్ధ సంస్థలు | బకాయిల సంఖ్య | పీఎస్‌యూల సంఖ్య | బకాయిల సంఖ్య |
| ఇతరుల వర్గంలో సంవత్సరాల వారీగా విశ్లేషణ | ఒక సం॥ (2021-22 ) | 25 | 25 | 0 | 0 | 25 | 25 |
| | రెండు సం॥లు (2020-21, 2021-22 ) | 14 | 28 | 0 | 0 | 14 | 28 |
| | మూడు సంవత్సరాలు అంతకంటే ఎక్కువ | 42 | 220 | 2 | 10 | 44 | 232 |
| | మొత్తం | **81** | **273** | **2** | **10** | **83** | **283** |

*మూలం: పీఎస్‌యూల నుండి అందిన వార్షిక పద్దుల ప్రకారం సంకలనం చేయబడినది.*

రాష్ట్ర పీఎస్‌యూల జాబితా మరియు వాటి వార్షిక పద్దుల బకాయిల స్థితి ***అనుబంధం 5.1*** లో చూపడమైనది. ఇంకా, 30 సెప్టెంబర్ 2022 నాటికి 44 పిఎస్‌యూ లకు చెందిన 232 పద్దులు మూడు మరియు అంతకంటే ఎక్కువ సంవత్సరాలకు బకాయి ఉన్నాయి. ఇది మొత్తం బకాయిల పద్దులలో (283) 82 శాతం ఉంది. సదరు పద్దుల బకాయిలను తగ్గించటకు సంబంధిత పిఎస్‌యూలు, చట్టబద్ధ సంస్థల పరిపాలన శాఖ దృష్టికి తీసుకు రావడం జరిగినది. మూడు శాసనబద్ధ సంస్థలు,

[65] ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఇతర కంపెనీలతో సహా

అనగా ఆంధ్రపదేశ్ రోడ్డు రవాణా సంస్థ, ఆంధ్రప్రదేశ్ గిడ్డంగుల సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థల తనిఖీ వాటి సంబంధిత చట్టాలలో నిబంధనల మేరకు సీఏజీ నిర్వహిస్తారు. మూడు శాసనబద్ధ సంస్థలలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు సీఏజీ ఏకైక ఆడిటర్‌గా ఉన్నారు. ఈ మూడు శాసనబద్ధ సంస్థలలో, ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక సంస్థకు మాత్రమే వార్షిక పద్దులు బకాయిలో లేవు. అయితే, 2014-15 సంవత్సరానికి సంబంధించిన ఏపీ ఎస్ఎఫ్ సీ యొక్క చివరి ప్రత్యేక ఆడిట్ నివేదిక (ఎస్ఏఆర్) 2016 ఆగస్టులో రాష్ట్ర శాసనసభ ముందు ఉంచడమైనది. ఆ తర్వాత 2019-20 వరకు ఉన్న ఎస్ఏఆర్ లను రాష్ట్ర శాసనసభ ముందు ఉంచలేదు. రెండు శాసనబద్ధ సంస్థల వార్షిక పద్దులు (2021-22 సంవత్సరంతో కలిపి) 2022 సెప్టెంబర్ 30 నాటికి బకాయిలో ఉన్నాయి.

## 5.6.3 సీఏజీ పర్యవేక్షణ – వార్షిక పద్దుల తనిఖీ మరియు అనుబంధ తనిఖీ

### *5.6.3.1 ఆర్థిక నివేదిక విధానం*

కంపెనీల చట్టం 2013లోని షెడ్యూలు 3 నిర్దేశించిన నమూనా ప్రకారం మరియు భారతీయ చార్టెడ్ అకౌంటెంట్ సంస్థ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన అకౌంటింగ్ ప్రమాణాలను జాతీయ ఆర్థిక రిపోర్టింగ్ అథారిటీ పరిశీలించి సిఫార్సులు చేసిన ప్రమాణాల ప్రకారం కంపెనీలు తమ వార్షిక పద్దులను తయారు చేయాలి. శాసనబద్ధ సంస్థలు సీఏజీ తో సంప్రదించి జారీ చేసిన నియమాల క్రింద నిర్దేశించిన ఫార్మట్ ప్రకారం మరియు అట్టి సంస్థలను స్థాపించిన చట్టంలో పద్దులకు సంబంధించి ఉన్న ఏ ఇతర నిర్దిష్ట నిబంధన ప్రకారం పద్దులను తయారు చేయాలి.

#### 5.6.3.1.1 *శాసనబద్ధ ఆడిటర్లచే వార్షిక పద్దుల తనిఖీ*

కంపెనీల చట్టం, 2013 లో సెక్షన్ 139 క్రింద సీఏజీచే నియమించబడ్డ శాసనబద్ధ ఆడిటర్లు, ప్రభుత్వ కంపెనీల పద్దులను తనిఖీ చేసి కంపెనీల చట్టం, 2013 లో సెక్షన్ 143 ప్రకారం తమ తనిఖీ నివేదికను సమర్పిస్తారు.

శాసనబద్ధ ఆడిటర్లు, వారికి అప్పగించిన విధులను సక్రమంగా, ప్రభావశీలంగా నిర్వహించేలా చూసే ముఖ్య ఉద్దేశంతో, ప్రభుత్వ రంగ సంస్థల తనిఖీ వారి పనితీరును పర్యవేక్షించడంలో సీఏజీ ప్రధాన పాత్రను పోషిస్తారు. ఈ క్రింది అధికారాలను ఉపయోగించడం ద్వారా ఈ విధులను నిర్వహించడం జరుగుతుంది.

- శాసనబద్ధ ఆడిటర్లకు కంపెనీల చట్టం 2013, సెక్షన్ 143(5)లో పేర్కొన్న విధంగా వారికి ఆదేశాలు జారీచేయడం.
- కంపెనీల చట్టం 2013లోని సెక్షన్ 143(6)లో పేర్కొన్న విధంగా శాసనబద్ధ ఆడిటర్ల నివేదికకు అనుబంధంగా తనిఖీ చేయడం లేదా వాటిపై వ్యాఖ్యానించటం.

#### 5.6.3.1.2 *ప్రభుత్వ కంపెనీల వార్షిక పద్దుల అనుబంధ తనిఖీ*

కంపెనీల చట్టం, 2013 లేదా సంబంధిత ఇతర చట్టాల క్రింద నిర్దేశించి ఆర్థిక అంశాలను నివేదించే విధానానికి నిబంధనలకు అనుగుణంగా వార్షిక పద్దులను తయారుచేసే ప్రధాన బాధ్యత సంస్థ యొక్క యాజమాన్యంపై ఉన్నది.

కంపెనీల చట్టం, 2013, సెక్షన్ 139 క్రింద సీఏజీ చే నియమించబడే శాసనబద్ధ ఆడిటర్లు కంపెనీల చట్టం, 2013 లో సెక్షన్ 143 క్రింద వార్షిక పద్దులపై భారతీయ చార్టెడ్ అకౌంటెంట్ల సంస్థ యొక్క ప్రామాణిక తనిఖీ పద్ధతులు మరియు సీఏజీ ఇచ్చిన ఆదేశాల ప్రకారం స్వతంత్ర తనిఖీ నిర్వహించి తమ స్వంత అభిప్రాయాన్ని తెలియచేయవలసి ఉంటుంది. శాసనబద్ధ ఆడిటర్లు తమ తనిఖీ నివేదికను కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 143 ప్రకారం సీఏజీకి అందచేయవలసి ఉంది.

ఎంపిక చేసిన ప్రభుత్వ కంపెనీల ధ్రువపరచిన వార్షిక పద్దులను శాసనబద్ధ ఆడిటర్ల నివేదికతో పాటుగా సీఏజీ అనుబంధ తనిఖీను నిర్వహిస్తారు. ఈ అనుబంధ తనిఖీని ఆధారంగా చేసుకుని కంపెనీల చట్టం, 2013, సెక్షన్ 143(6) ప్రకారం

ఏవైనా ప్రాముఖ్యత ఆడిట్ పరిశీలనలు నివేదించవలసి ఉంటే వాటిని సంబంధిత పీఎస్‌యూ వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టాలి.

## 5.7 సీఏజీ పర్యవేక్షణ పాత్ర యొక్క ఫలితాలు

### 5.7.1 కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 143 ప్రకారం ప్రభుత్వ కంపెనీల పద్దుల తనిఖీ

2022 సెప్టెంబరు 30 నాటికి 2021-22 సంవత్సరానికి 14 పీఎస్‌యూలు వాటి వార్షిక పద్దులను సమర్పించాయి. ఇంకా 2016-17 నుండి 2020-21 మధ్య కాలానికి సంబంధించి గడిచిన సంవత్సరాలు 52 వార్షిక నివేదిక పద్దులను 39 పీఎస్‌యూలు సమర్పించాయి.

మొత్తం 66 వార్షిక పద్దులకు గాను, 18 వార్షిక పద్దులకు సమీక్షించని ధృవపత్రాలు జారీ చేయగా, 2022 సెప్టెంబర్ 30 నాటికి 12 వార్షిక పద్దులు సమీక్షించడమైనది. 2022 సెప్టెంబర్ 30 నాటికి, 36 వార్షిక పద్దుల సమీక్ష పురోగతిలో ఉంది. సమీక్ష ఫలితాలు ఈ క్రింద వివరించిన విధంగా ఉన్నాయి:

#### *5.7.1.1 వార్షిక పద్దుల సవరణ*

2022 సెప్టెంబర్ 30 నాటికి అందుకున్న వార్షిక పద్దులను సీఏజీ అనుబంధ తనిఖీ నిర్వహించిన ఫలితంగా ఏ ఒక్క రాష్ట్ర పీఎస్‌యూ కూడా వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టే ముందు తమ వార్షిక పద్దులను సవరించలేదు.

#### *5.7.1.2 ఆడిటర్ల నివేదిక సవరణ*

2022 సెప్టెంబర్ 30 నాటికి అందుకున్న వార్షిక పద్దులను సీఏజీ అనుబంధ తనిఖీ నిర్వహించిన ఫలితంగా, మూడు రాష్ట్ర పీఎస్‌యూలు, అనగా ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ మరియు ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, శాసనబద్ధ ఆడిటర్లు వారి నివేదికలను కంపెనీల యొక్క వార్షిక సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టక ముందు సవరించారు.

#### *5.7.1.3 రాష్ట్ర పీఎస్‌యూలపై శాసనబద్ధ ఆడిటర్లు ఇచ్చిన నివేదికలపై సీఏజీ అనుబంధ తనిఖీలో చేసిన పేర్కొనదగిన వ్యాఖ్యలు*

2022 సెప్టెంబర్ 30 నాటికి, 2021-22 సంవత్సరానికి మరియు బకాయి ఉన్న గత సంవత్సరాల వార్షిక పద్దులు శాసనబద్ధ ఆడిటర్లు తనిఖీ నిర్వహించిన పిమ్మట వాటిలో ఎంపిక చేసిన రాష్ట్ర పీఎస్‌యూలకి సంబంధించిన వార్షిక పద్దులను 12 సీఏజీ అనుబంధ తనిఖీలను నిర్వహించడం జరిగింది. దీనికి సంబంధించి ప్రభుత్వ కంపెనీలపై పేర్కొనదగిన వ్యాఖ్యలు ఈ క్రింద ఇవ్వడమైనది. లాభదాయకతపై వీటి ప్రభావం ₹ 25.54 కోట్లు ఉండగా, ఆస్తులు/అప్పులపై ₹ 2,001.68 కోట్లుగా ఉంది.

| క్రమ సంఖ్య | కంపెనీ పేరు | వ్యాఖ్య |
|---|---|---|
| **లాభదాయకతపై వ్యాఖ్యలు** | | |
| 1 | ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ | **కార్యకలాపాల నుండి రాబడి**<br>**వడ్డీ ఆదాయం: ₹ 1,278.98 కోట్లు**<br>కంపెనీ నిధుల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ₹ 2.04 కోట్ల వడ్డీని గుర్తించింది.దీనికి బదులుగా, దానిని ఇతర ఆదాయంగా పరిగణించాలి. ఫలితంగా ఇది వడ్డీ ఆదాయాన్ని ఎక్కువగా చూపడం మరియు ఇతర ఆదాయాలను ₹ 2.04 కోట్ల మేరకు తక్కువగా చూపడం జరిగింది. |
| 2 | ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ | **ఇతర ఆదాయం: ₹ 499.18 కోట్లు**<br>**మూలధన విరాళాల అమోర్టైజేషన్: ₹ 203.39 కోట్లు**<br>సంవత్సరంలో అందుకున్న ₹ 163.25 కోట్ల వినియోగదారుల విరాళాల ఆధారంగా 4.83 |

| | | |
|---|---|---|
| | | శాతం వెయిటెడ్ సగటు తరుగుదల రేటుతో లెక్కించిన ప్రకారం ₹ 7.88 కోట్లకుగా మూలధన విరాళాల అమోర్టైజేషనుకు సంవత్సరంలో చేరిన ₹ 649.33 కోట్ల ఆస్తులు కంపెనీ ₹31.38 కోట్లగా గుర్తించింది. దీని ఫలితంగా ఆదాయాన్ని ఎక్కువగా చూపడం మరియు వాయిదా వేయబడిన మూలధన విరాళాలు ₹23.50 కోట్లు తక్కువగా చూపడం, ఆ సంవత్సరానికి అదే మొత్తంలో లాభాన్ని అధికంగా చూపడమైనది. |
| **ఆర్థిక స్థితిపై వ్యాఖ్యలు** | | |
| 1 | ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ | **ఆర్థిక ఋణ బాధ్యతలు**<br>**ఇతర ఆర్థికేతర ఋణబాధ్యతలు: ₹90.86 కోట్లు**<br>కంపెనీల చట్టం, 2013 లోని షెడ్యూల్ III, సెక్షన్ 129 ప్రకారం ఆర్థిక బాధ్యతలుగా వర్గీకరించబడవలసిన మొత్తాన్ని ఇతర ఆర్థికేతర బాధ్యతలుగా ₹ 90.76 కోట్ల బాధ్యతలను కంపెనీ గుర్తించింది. దీని ఫలితంగా ఆర్థికేతర ఋణ బాధ్యతలు ఎక్కువగా చూపడమైనది. మరియు ఇతర ఆర్థిక బాధ్యతలను ₹ 90.76కోట్లు మేర తక్కువగా చూపడమైనది. |
| 2 | ఆంధ్ర ప్రదేశ్ రూరల్ అగ్రికల్చర్ పవర్ లిమిటెడ్ | **ఆర్థిక ఆస్తులు**<br>**నగదు లేదా నగదుతో సమానాలు : ₹ 9.30 కోట్లు**<br>వ్యక్తిగత డిపాజిట్ (పీడీ) ఖాతాలో ఉన్న ₹ 9.18 కోట్ల మొత్తాన్ని కంపెనీ బ్యాంకు నిల్వగా గుర్తించింది. పీడీ ఖాతాలో ఉన్న నిల్వను బ్యాంక్ నిల్వ లేదా కంపెనీ యొక్క నగదు మరియు నగదు సమానాలుగా పేర్కొనలేము కాబట్టి, అది 'ఇతర ప్రస్తుత ఆస్తులు' క్రింద వెల్లడించాలి. తప్పు వర్గీకరణ ఫలితంగా నగదు మరియు నగదు సమానాలను ఎక్కువగా చూపడం మరియు ఇతర ప్రస్తుత ఆస్తులను తక్కువగా పేర్కొనడం జరిగింది.<br>ఇంకా, పీడీ ఖాతాలోని నిధుల ఉపసంహరణపై పరిమితులు, నిధుల మూలాలపై తగిన వివరాలు చూపలేదు. |
